
'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+8 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 305

గురువారం 26-1-2023

Lalithaa
లలితా జ్యువెల్లరి

గాజువాకలో ఈరోజు బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం.
10-10-66, మెయిన్‌రోడ్, విశాఖపట్నం.
ఫోన్: 91333 23009

వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ • విజయనగరం • రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసరావుపేట • చిత్తూరు • హైదరాబాద్ • నిజామాబాద్

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



2వ పేజీలో నగారా సమాచారం

Lalithaa

లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్



నగారా సమాచారం

దయచేసి పూర్తిగా చదవండి,
తప్పకుండా డబ్బు ఆదా చేస్తారు !

కళ్లారా చూస్తున్నది నిజం కాదు, వినేవన్నీ వాస్తవాలు కావు.. ఏ విషయాన్నైనా లోతుగా విచారిస్తేనే నిజం తెలుస్తుందనే మాటను అసలు మరవకండి. ఎందుకంటే, నగల షోరూంల వారి మాటలు, ప్రకటనలు తీయగా, చెవికి ఇంపుగా ఉంటాయి. కానీ, ధరల్లో నిజాలు, వాస్తవాలు ఉన్నాయా అని తెలుసుకోవడమే ముఖ్యం!

లలితా జ్యువెల్లరి మాదిరిగా ఏ ఇతర నగల షోరూంలు నగల పరిశ్రమలో ఉన్న ఇలాంటి రహస్యాలను, ధరల వివరాలను చర్చించడం లేదు. ధరలు పోల్చి చూసేందుకు, నగ ఫొటో మరియు ఎస్టిమేట్ స్లిప్‌ను ఇవ్వడం లేదు. వాళ్లు ఎందుకలా చేయడం లేదనే కారణాన్ని మీ ఊహకే వదిలేస్తున్నానండి. మావద్ద మాత్రమే నగలు కొనాలని చెప్పడంలేదు, ఎక్కడ ధర తక్కువగా ఉందో అక్కడ కొనమని చెబుతున్నా.

ఎందుకు ఆఫర్లను నమ్మకూడదు?

ముందుగా ఓ విషయాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. ఏ నగల షోరూం వాళ్లు కూడా, ఏ వస్తువును మీకు ఉచితంగా ఇవ్వరు. సొంత డబ్బుతో వస్తువులు కొని మీకు ఉచితంగా ఇస్తారా ఏంటి? మీ డబ్బులతోనే మీకు ఉచిత వస్తువులను ఇస్తారు.

గ్రాముకు రూ.50, 100, 200 తగ్గింపు! బంగారం కొంటే వెండి ఉచితం!
ఇలా చెప్పే నగల షోరూంలు.. నగల తరుగును 4 నుంచి 8% లేదా 10% పెంచి, ఆ తర్వాత మీకు ఇలాంటి ఆఫర్లను ఇస్తున్నారని అర్థం చేసుకోండి.

ఉచిత గిఫ్ట్!
తరుగును పలు రెట్లు పెంచి, మీ వద్ద డబ్బు తీసుకునే ఆ ఉచిత గిఫ్ట్‌లను ఇస్తున్నారు! అది కూడా నాలుగు రెట్లు ధరలు పెంచి!

తరుగులో 20%, 50% తగ్గింపు!
ముందుగా ఎందుకు తరుగును పెంచాలి, ఆ తర్వాత తగ్గింపు పేరుతో ఎందుకు తగ్గించి ఇవ్వాలి?

బోర్డ్ రేటును తగ్గించడం!
బోర్డ్‌లో గోల్డ్ రేటును తగ్గించినట్లు తగ్గించి.. తరుగును పెంచేయడం! ఇది కూడా ఓ ట్రిక్!

పాత నగకు, గ్రాముకు రూ.50, రూ.100, అధికంగా ఇవ్వడం!
ఎవరూ నష్టానికి వ్యాపారం చేయరు. ఆఖరు ధరను మీరే పోల్చి చూడండి!

నగల పథకంలో ఉచితంగా కుక్కర్.. మిక్సీ.. సాధారణ వాటర్‌బాటిల్ & గ్లాసు..
వంటి వస్తువుల వల్ల మీరు పక్కదారి పట్టకండి. పథకం ఆఖరులో ఎంత బంగారం లభిస్తుందోనని లలితా జ్యువెల్లరిలో పథకంతో క్షుణ్ణంగా లెక్కగట్టండి.

అది, భేరమాడినప్పుడు ధరలు తగ్గించే షోరూంమా?

అయితే, రెండు రెట్లు జాగ్రత్తగా ఉండండి!

తరుగును, ధరలను పెంచి, మిమ్మల్ని ఎందుకు భేరమాడేలా చేయాలి? భేరమాడిన తర్వాత ధరలు తగ్గిస్తే, మీరు ఏదో రాయితీ, తగ్గింపు ఇచ్చినట్లు భావించకండి! నిజం ఏంటంటే, మీకు తెలియకుండానే మీరు మోసపోతున్నారు.

రాళ్లు పొదిగిన నగలు కొంటున్నారా?

రాళ్లు పొదిగిన నగలు కొనేటప్పుడు మీరు ముఖ్యంగా గమనించాల్సిన విషయాలు.. రాళ్ల బరువు, బంగారం బరువు విడివిడిగా చేసి, వాటి ధరను వివరంగా లెక్కగట్టారా అని సరిచూడాలి.

- బంగారం బరువు గ్రాముల్లో లెక్కగట్టి, ధరను నిర్ణయిస్తారు. (ఉదాహరణకు : రూ.5000/ గ్రాము)
- రాళ్ల బరువు, క్యారెట్‌లో లెక్కగట్టి, ధర నిర్ణయిస్తారు. రకాన్ని బట్టి, ఒక్కో రాయి, ఒక్కో ధరలో ఉంటుంది. (ఉదాహరణకు: అమెరికన్ డైమండ్ రాళ్ల ధర రూ.125 / క్యారెట్)
- 5 క్యారెట్ = 1 గ్రాము
- ఇందులో రాళ్ల బరువు, బంగారం బరువు విడివిడిగా లెక్కగట్టి, గ్రాముకు రూ.625 (5 x రూ.125)కు బదులుగా, గ్రాముకు రూ.5000 ఇవ్వకండి! (ఉదాహరణకు)
- ఒక గ్రాముకు ఇంత నష్టం ఏర్పడితే, పలు గ్రాముల బరువున్న రాళ్ల నగ కొనేటప్పుడు, ఎంత జాగ్రత్తగా ఉండాలో కాస్త ఆలోచించండి.
- అలాగే, రాళ్ల రకాన్ని బట్టి, క్యారెట్ ధర.. కరెక్టుగా ఉందా అని సరిచూసుకోండి.
- కుందన్ & యాంటిక్ నగలలో పెద్ద, బరువు ఎక్కువగా ఉన్న రాళ్లు కలిగినవి. టెంపుల్ & బ్లాక్‌బీడ్స్ నగల్లో పూసల బరువు ఎక్కువగా ఉంటుంది. కాస్త పక్కదారి పట్టినా.. రాళ్లు, పూసల ధరకు ఏకంగా బంగారం ధర చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.. జాగ్రత్త.. చాలా జాగ్రత్త!!

వజ్రాభరణాలు కొనేటప్పుడు మీరు ఎలా మోసపోతారో తెలుసా?

బంగారు నగల కన్నా వజ్రాభరణాలు పలు రెట్లు ధర ఎక్కువ అని మీకు బాగా తెలుసు. అందుకే, వజ్రాభరణాలు కొనేటప్పుడు మరింత జాగ్రత్తగా కొనాలి. కాస్త పక్కదారి పట్టినా, పెద్దమొత్తంలో నష్టం వాటిల్లుతుంది.

- వజ్రం బరువు నగలో ప్రస్తావిస్తారు. కానీ దాన్ని ప్రస్తావించినది ఎవరు, అది సరైన బరువులో ఉందా అన్నదే పెద్ద ప్రశ్న!
- మీరు వారంతట వారే ఇన్‌హౌస్ సర్టిఫికెట్ ఇచ్చే షోరూంలో వజ్రాభరణం కొంటున్నారని అనుకుందాం. 1 క్యారెట్ ధర రూ.65000 అనుకుందాం. 3 క్యారెట్లు అని నగలో ప్రస్తావించి ఉంది... కానీ, వాస్తవానికి అందులో కేవలం 2 క్యారెట్లు మాత్రమే ఉంటే...??! మీరు కోల్పోతున్న డబ్బు రూ.65,000. (క్యారెట్‌కు రూ.10,000 తగ్గింపు ఇచ్చినా... మీరు కోల్పోతున్న డబ్బు రూ.35,000.)
- షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను నమ్మకండి. గుర్తింపు పొందిన మూడోవ్యక్తి (సంస్థ) ఇచ్చే నాణ్యత సర్టిఫికెట్ కావాలని అడగండి. మీరు కొనే వజ్రాభరణాలకు E-F కలర్‌గ్రేడ్ మరియు VVS క్లారిటి ఉన్నాయా అని సరిచూసుకోండి. తక్కువ ధరకు లభిస్తున్నాయనే కారణం వల్ల G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను కొనకూడదు.


ఏ నగల షోరూం మీ నమ్మకాన్ని పొందుతుందో, ఏ షోరూం అన్ని నగల వివరాలను దాపరికం లేకుండా ప్రజలకు తెలియజేస్తుందో, ఆ నగల షోరూంలో కొనండి.

www.lalithaajewellery.com

హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్- అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్, 1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040 29334505.
సోమాజిగూడ- 6-3-883, SBR సాక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.
కూకట్‌పల్లి- 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040 - 2384 2277 / 2200 / 2299.
చందానగర్ - 2-132, ఇన్ఫినిటి మాల్ ఫోన్: 7799775815
నిజామాబాద్: ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

Customer Care
90 99 999 916

BIS 916 హాల్‌మార్క్
లక్షలాది డిజైన్లు!



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+8 వెల: ₹ 5.50

గురువారం 26-1-2023

సంపుటి: 15
సంచిక: 305

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు
సాక్షి
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు





ప్రాంతీయ భాషల్లో సుప్రీం తీర్పులు

ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నుంచి కోర్టు తీర్పులను ప్రాంతీయ భాషల్లోనూ వెలువరుస్తామని సుప్రీంకోర్టు తెలిపింది.

- వివరాలు 6లో ▶



ఈజిప్టుతో బంధం బలోపేతం

రక్షణ, భద్రతతో పాటు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో పరస్పరం సహకరించుకోవాలని భారత్, ఈజిప్టు నిర్ణయించాయి.

- వివరాలు 6లో ▶



చర్చలకు చక్కని వేదిక..

పెరుగుతున్న భూతాపం, పర్యావరణ మార్పులపై చర్చలకు, పరిష్కారానికి జీ–20 సదస్సు చక్కని వేదిక అని రాష్ట్రపతి ముర్ము అన్నారు.

- వివరాలు 6లో ▶



ప్రత్యామ్నాయం అయినందునే..

బీఆర్‌ఎస్‌లో చేరనున్న ఒడిశా మాజీ సీఎం గిరిధర్ గమాంగ్, ఆయన కుమారుడు శిశిర్ గమాంగ్ బీజేపీకి రాజీనామా చేశారు.

- వివరాలు 10లో ▶



భారీగా ఐపీఎస్‌లకు స్థానచలనం

నాన్‌కేడర్ అధికారులతో కలిపి

91 మంది బదిలీ

- చాలా జిల్లాలకు కొత్త ఎస్పీలు, పోలీసు కమిషనర్లు
- రెండు మూడు రోజుల్లో ఐఏఎస్‌ల బదిలీలు కూడా..

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం భారీ సంఖ్యలో పోలీసు అధికారుల బదిలీలు చేపట్టింది. ఏకంగా 91 మంది ఐపీఎస్, నాన్ కేడర్ అధికారులను బదిలీ చేస్తూ బుధవారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, అదనపు ఎస్పీలు, డీసీపీలతోపాటు మరికొందరు సీనియర్ ఐపీఎస్‌లు కూడా స్థాన చలనం పొందారు. చాలా జిల్లాలకు కొత్త పోలీసు బాసులు నియామకం అయ్యారు. ఎన్నికల కోడ్

మిగతా 11వ పేజీలో ▶

రాజ్‌భవన్‌లోనే వేడుక!

హైకోర్టు ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో గణతంత్ర దినోత్సవం

పోలీసు బలగాల గౌరవ వందనం, ఇతర కార్యక్రమాలు





- ఉదయం 7 గంటలకు జాతీయ జెండా ఎగురవేయనున్న గవర్నర్ తమిళిసై
- తర్వాత ప్రజలను ఉద్దేశించి ప్రసంగం
- వేడుకలపై రోజంతా ఉత్కంఠ
- రాష్ట్ర ప్రభుత్వం కరోనా పేరు చెప్పి ఆపడం సరికాదన్న హైకోర్టు
- ఘనంగా నిర్వహించాల్సిందేనని ఆదేశం
- సీఎస్ సమీక్ష.. రాజ్‌భవన్‌లో నిర్వహణకు నిర్ణయం.. శరవేగంగా ఏర్పాట్లు..
- సీఎం కేసీఆర్ హాజరుపై సందిగ్ధత

● రాష్ట్రంలో ఈసారి కూడా రాజ్‌భవన్‌లోనే గణతంత్ర వేడుకలు జరగనున్నాయి. కానీ వేడుకలను పూర్తి స్థాయిలో నిర్వహించాలని హైకోర్టు ఆదేశించడంతో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసు బలగాల కవాతు, గవర్నర్ ప్రసంగం, ఇతర కార్యక్రమాలకు రంగం సిద్ధం చేస్తున్నారు. అయితే గణతంత్ర వేడుకల నిర్వహణకు సంబంధించి బుధవారం పొద్దంతా ఉత్కంఠ నెలకొంది. దీనిపై నమోదైన పిటిషన్‌ను హైకోర్టు అత్యవసరంగా విచారించి వేడుకలు నిర్వహించాలని ఆదేశించడం, ఇదే సమయంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ తీరును తప్పుపడుతూ బీజేపీ నేతలు బండి సంజయ్, లక్ష్మణ్ విమర్శలు చేయడం, ప్రతిగా తామేమీ రాజకీయం చేయడం లేదంటూ మంత్రి తలసాని స్పందించడం చర్చనీయాంశమైంది. చివరికి రాజ్‌భవన్‌లో వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వెంటనే పోలీసు, వివిధ శాఖల ఉన్నతాధికారులు రాజ్ భవన్‌కు వెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అయితే గవర్నర్, సీఎం మధ్య విభేదాల నేపథ్యంలో కేసీఆర్ రాజ్ భవన్ వేడుకలకు వెళతారా, లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

- వివరాలు 2లో ▶

“

గణతంత్ర దినం దేశభక్తిని చాటే ముఖ్యమైన జాతీయ పండుగ. కరోనాను సాకుగా చూపి వేడుకలు నిర్వహించడం లేదన్న రాష్ట్ర ప్రభుత్వ వాదన సరికాదు. వేడుకలను అధికారికంగా, ఘనంగా నిర్వహించాలి. ఈ విషయంలో ఈ నెల 19న కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలను పాటించాలి. పరేడ్ నిర్వహించాలి, ప్రజలను కూడా అనుమతించాలి.

- హైకోర్టు



చినజీయర్‌స్వామికి పద్మభూషణ్

ఆరుగురికి పద్మవిభూషణ్, 9 మందికి పద్మభూషణ్, 91 మందికి పద్మశ్రీ



కమలేశ్ డి. పటేల్
పద్మభూషణ్



వాణీ జయరాం
పద్మభూషణ్

- ములాయం, జాకీర్ హుస్సేన్, ఎస్‌ఎం కృష్ణకు పద్మవిభూషణ్
- చినజీయర్ స్వామి, సుధామూర్తి, కుమారమంగళం బిర్లా, వాణీ జయరాంకు పద్మభూషణ్
- ఆధ్యాత్మికవేత్త కమలేశ్ డి.పటేల్‌కు తెలంగాణ కోటాలో పద్మభూషణ్
- తెలుగు రాష్ట్రాల నుంచి 10 మందికి పద్మశ్రీ ప్రకటించిన కేంద్రం
- ఎవరికీ దక్కని భారతరత్న

- 6లో

పద్మశ్రీ..



విజయ్‌గుప్తా



హనుమంతరావు



రామకృష్ణారెడ్డి

మన 'పద్మాల' నేపథ్యాలు

- 11లో



ములాయం
పద్మవిభూషణ్



జాకీర్ హుస్సేన్
పద్మవిభూషణ్



ఎస్‌ఎం కృష్ణ
పద్మవిభూషణ్



సుధామూర్తి
పద్మభూషణ్



కేఎం బిర్లా
పద్మభూషణ్



కీరవాణి
పద్మశ్రీ

NECC — NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Venco Chicken

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

Eggs Retail Rate ₹ 64 per dozen	Ex Farm Live Bird	99 kg	Dressed with Skin	175 kg
	Retail Live Bird	121 kg	Skin Less	200 kg

Issued in the interest of consumers

'ఫైర్ సేఫ్టీ' లేకుంటే కొరడా!



- బహుళ అంతస్తుల భవనాల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్
- రాష్ట్రవ్యాప్తంగా చర్యలు.. మంత్రులు కేటీఆర్, తలసాని, మహమూద్ అలీ సమీక్ష

- 10లో

దొరగారూ.. మీకో దండం..



- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి తీవ్ర వ్యాఖ్యలు
- పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటన

- 2లో

రాష్ట్రానికి 2 రాష్ట్రపతి పోలీసు విశిష్ట సేవా పతకాలు

- 13 పోలీసు ప్రతిభా పతకాలు కూడా..
- కేంద్ర హోంశాఖ వెల్లడి

- 10లో



అనిల్‌కుమార్





క్లుప్తంగా...

గవర్నర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1950లో సరిగ్గా ఇదే రోజు దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తన గణతంత్రదిన సందేశంలో గవర్నర్ పేర్కొన్నారు. దేశం స్వాతంత్ర్యం, గణతంత్రం సాధించినందుకు ఈ ఉత్సవాన్ని జరుపుకుంటున్నామని, సార్వభౌమాధికారాన్ని పొంది నందుకు గర్వపడుతున్నామని తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఉత్తమ విలువలతో దేశ రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, ఇతరులకు ఈ సందర్భంగా ఆమె నివాళులర్పించారు.

ప్రజాస్వామిక పాలనతోనే లక్ష్యం సిద్ధిస్తుంది

సీఎం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



సాక్షి, హైదరాబాద్: సమానత్వంతో కూడిన సమర్థవంతమైన ప్రజాస్వామిక పాలన ద్వారానే దేశ రాజ్యాంగం ఆశించిన లక్ష్యం పరిపూర్ణంగా సిద్ధిస్తుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర, దేశ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన మహోన్నత రాజ్యాంగాన్ని రూపొందించిన భారత రాజ్యాంగ నిర్మాతల కృషిని ఈ దేశ ప్రజలు ఎప్పటికీ స్మరించుకుంటారని తెలిపారు.

గణతంత్ర వేడుకలకు కరోనా అడ్డొచ్చిందా?

సీఎం కేసీఆర్‌పై వైఎస్ షర్మిల ధ్వజం



సాక్షి, హైదరాబాద్: బహిరంగ సభలకు అడ్డురాని కరోనా గణతంత్ర వేడుకలకు అడ్డొచ్చిందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు చెప్పడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. భారత రాజ్యాంగంపై సీఎం కేసీఆర్‌కు ఉన్న గౌరవం ఇదేనా అని నిలదీశారు. రాజ్యాంగాన్ని మార్చేయాలని చెప్పిన నాడే ఆయన దేశద్రోహి అని అర్థమవుతుందన్నారు. గవర్నర్‌తో పడకుంటే గణతంత్ర వేడుకలను ఆపేస్తారా అని సూటిగా ప్రశ్నించారు.

ఘనంగా గణతంత్రం | జరపాల్సిందే!

ఇది దేశభక్తిని చాటే ముఖ్యమైన జాతీయ పండుగ

రాష్ట్ర ప్రభుత్వం కరోనా పేరు చెప్పి ఆపడం సరికాదు: హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో గణతంత్ర వేడుకలను అధికారికంగా, ఘనంగా నిర్వహించాల్సిందేనని ప్రభుత్వానికి హైకోర్టు తేల్చిచెప్పింది. గణతంత్ర దినం దేశభక్తిని చాటే ముఖ్యమైన జాతీయ పండుగ అని.. కరోనాను సాకుగా చూపి వేడుకలు నిర్వహించడం లేదన్న ప్రభుత్వ వాదన సరికాదని తప్పుబట్టింది. ప్రతి ఏడాదిలానే ఈసారి కూడా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించింది. అయితే పరేడ్ ఎక్కడ నిర్వహించాలనే దానిపై నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది. ఈ వేడుకలకు ప్రజలను కూడా అనుమతించాలని సూచించింది. గణతంత్ర దినోత్సవానికి సంబంధించి ఈ నెల 19న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌ఓపీ) మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది.

అత్యవసర విచారణలో..

రాష్ట్రంలో ఏటా గణతంత్ర వేడుకలను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తారు. గవర్నర్ జాతీయ జెండాను ఎగురవేస్తారు. భద్రతా దళాల కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. గత ఏడాది కరోనా కారణంగా ఈ వేడుకలను రాజ్‌భవన్‌కే పరిమితం చేశారు. ఈసారీ అదే విధానం అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్ఫూర్తిదాయకమైన గణతంత్ర దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం సరికాదంటూ హైదరాబాద్‌లోని గౌలిపురాకు చెందిన కె.శ్రీనివాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అత్యవసర పిటిషన్ కావడంతో లంచ్‌మోషన్‌లో విచారణ జరపాలని కోరారు. న్యాయమూర్తి జస్టిస్ పి.మాధవీదేవి బుధవారం మధ్యాహ్నం 2.30కు దీనిపై విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫున టి.సూర్యకరణ్‌రెడ్డి, ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) బీఎస్ ప్రసాద్, కేంద్ర ప్రభుత్వం తరఫున గాడి ప్రవీణ్‌కుమార్ వాదనలు వినిపించారు.

కరోనా ప్రభావం ఉన్నందున..

రాష్ట్రంలో కరోనా ప్రభావం ఉన్నందున ఈసారి గణతంత్ర వేడుకలను రాజ్‌భవన్‌లోనే జరుపుకోవాలని విజ్ఞప్తి చేశామని.. దీనిపై ఈ నెల 13న రాజ్‌భవన్‌కు లేఖ రాశామని ఏజీ కోర్టుకు చెప్పారు. ''రాజ్‌భవన్‌లో నిర్వహించే వేడుకలకు సీఎస్, డీజీపీ సహా ప్రభుత్వ ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ప్రజలకు వెబ్ క్యాస్టింగ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించాం. రాష్ట్రంలో కరోనా ప్రభావం ఉన్న నేపథ్యంలో కేంద్ర మార్గదర్శకాలను యథాతథంగా అమలు చేయడం లేదు. గత ఏడాది తరహాలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది'' అని వివరించారు.

ప్రభుత్వం సంప్రదాయాన్ని బ్రేక్ చేసింది

గణతంత్ర వేడుకలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని టి.సూర్యకరణ్‌రెడ్డి వాదనలు వినిపించారు. ''ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో కార్యక్రమాలు ప్రారంభమయ్యేలోగా రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో వేడుకలు పూర్తి చేసేలా ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం సూచించింది. వేడుకల్లో పాఠశాల విద్యార్థులు ఎక్కువగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వీరుల గాథలకు చెప్పడం ద్వారా వారిలో స్ఫూర్తి నింపాలి. స్థానికతకు అద్దంపట్టేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలి. వందే భారత్ కార్యక్రమం కింద బృంద నృత్యాలను ప్రోత్సహించాలని కేంద్రం సూచించింది. దేశంలో అత్యంత ముఖ్యమైన పండుగ నిర్వహణకు కరోనా ప్రభావం ఉందని చెప్పడం తగదు. ప్రభుత్వ తీరు రాజ్యాంగ విరుద్ధం. ఏటా పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే వేడుకల్లో గవర్నర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం, పరేడ్ వందనం స్వీకరించడం సంప్రదాయంగా వస్తోంది. దీన్ని కూడా ప్రభుత్వం బ్రేక్ చేసింది. గొప్ప చరిత్ర, సంప్రదాయాన్ని, సంస్కృతిని, లక్ష్య సాధనను ప్రజలకు ఈ వేడుకలు చాటి చెప్తాయి. గణతంత్ర వేడుకలను అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలి..'' అని కోర్టుకు విన్నవించారు.

వేడుకలు నిర్వహించాల్సిందే..

ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. గణతంత్ర వేడుకలను నిర్వహించాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. దీనికి సంబంధించి కేంద్రం ఈనెల 19న రాష్ట్రాలకు ఇచ్చిన మార్గదర్శకాలను పాటించాలని చెప్పారు. కరోనా ప్రభావం ఉందంటున్న రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఏయే మార్గదర్శకాలను పాటిస్తుందో ఏజీ తెలియజేయలేదన్నారు. కేంద్ర మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోకుండానే రాష్ట్ర ప్రభుత్వం రాజ్‌భవన్‌కు లేఖ రాసినట్టు స్పష్టమవుతోందని పేర్కొన్నారు. గణతంత్ర స్ఫూర్తిని చాటేలా వేడుకలు జరపాలని.. పరేడ్, ఇతర కార్యక్రమాలు ఎక్కడ నిర్వహించేదీ రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. ఒక్కరోజే వ్యవధి ఉన్నందున ఈ ఆదేశాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని అడ్వొకేట్ జనరల్ (ఏజీ)ను ఆదేశించారు.

దొరగారూ.. మీకో దండం!

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై మున్సిపల్ చైర్‌పర్సన్ తీవ్ర వ్యాఖ్యలు

- కన్నీటి పర్యంతమవుతూ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన
- బీసీ మహిళనన్న చిన్నచూపుతో అడుగడుగునా వేధించారు..
- ఎమ్మెల్యేతో ఆపద పొంచి ఉంది.. మాకేదైనా జరిగితే ఆయనే కారణం



తన పదవికి రాజీనామా చేస్తూ కన్నీటి పర్యంతమవుతున్న చైర్‌పర్సన్ శ్రావణి

సాక్షి ప్రతినిధి, కరీంనగర్: 'దొరగారూ మీకో దండం. మూడేళ్లుగా అడుగడుగునా అవమానాలు, వేధింపులు భరించా. ఇక నా వల్ల కాదు, మీ గడీ సంకెళ్లు తెంపుకుని బయటికి వస్తున్నా..నా కుటుంబాన్ని, పిల్లల్ని కాపాడుకునేందుకే రాజీనామా చేస్తున్నా. మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ఆశీస్సులతో మూడేళ్ల పాటు పదవిలో కొనసాగాను. ఇక ఈ నరకం నా వల్ల కాదు. దొరా మీరే గెలిచారు..' అంటూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను ఉద్దేశించి మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కన్నీటి పర్యంతమవుతూ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఉద్వేగంగా మాట్లాడారు.

ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి..

'ఒక మహిళా బీసీ నేతగా జగిత్యాల ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మూడు నెలల పసిగుడ్డును వదిలి రాజకీయాల్లోకి వచ్చాను. కేటీఆర్, కవిత ఆశీస్సులతో బలహీనవర్గాలకు చెందిన నేను మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి పొందగలిగా. కానీ ప్రమాణ స్వీకారం చేసిన రెండోరోజు నుంచే విషం చిమ్మే కోరలు ఉన్న మనుషుల మధ్య పనిచేయాల్సి వచ్చింది. 'మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి అంటే ముళ్లకిరీటం' అని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చెబితే తన తండ్రిలాంటి వాడు, తన బాగు కోసం సలహాలు ఇస్తున్నాడని భావించానే తప్ప.. ఆయన రాక్షసత్వానికే బలవుతానని అనుకోలేదు..' అని శ్రావణి అన్నారు.

పేరుకే మున్సిపల్ చైర్‌పర్సన్‌ని..

'కరీంనగర్ రోడ్లో ఏర్పాటు చేసిన డివైడర్లు ఎందుకు చిన్నగా ఉన్నాయని ప్రశ్నిస్తే.. కాంట్రాక్టర్, కౌన్సిలర్ల ముందే అవమానించారు. పార్కులు అభివృద్ధి చేయాలని కోరితే అమరవీరుల స్తూపం సాక్షిగా తీవ్రంగా అవమానించారు. మున్సిపాలిటీలో ఎలాంటి పర్యటనలు చేయకూడదు. కనీసం రూ.10 వేల విలువ గల పనికి కూడా కొబ్బరికాయ కొట్టలేని దయనీయస్థితి. పేరుకే మున్సిపల్ చైర్‌పర్సన్‌ని. పెత్తనం ఎమ్మెల్యేదే..' అని చెప్పారు.

చైర్‌పర్సన్ పదవిని అమ్ముకోవడానికి బేరం

'నాలుగేళ్లలోపు అవిశ్వాసాలు పెట్టరాదని తెలిసినా ఎమ్మెల్యే కౌన్సిలర్లను బెదిరించి అవిశ్వాస తీర్మానం డ్రామా ఆడారు. చైర్‌పర్సన్ పదవిని అమ్ముకోవడానికి ఓ మహిళా కౌన్సిలర్ భర్తతో బేరం కుదుర్చుకున్నారు. కర్కశత్వం, మూర్ఖత్వం, క్రూరత్వం కలిపితే ఎమ్మెల్యే సంజయ్. ఆయనతో మాకు ఆపద పొంచి ఉంది. మా కుటుంబానికి ఏమైనా జరిగితే ఎమ్మెల్యేనే కారణం. మాకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఎస్పీగారిదే' అని శ్రావణి తెలిపారు.

శ్రావణికి బీఫామ్ ఇచ్చిందే నేను

చైర్‌పర్సన్ భోగ శ్రావణి ఆరోపణలు సమంజసం కాదు. ఆమెకు బీఫామ్ ఇచ్చిందే నేను. అలాంటిది నేను ఎందుకు ఆమెకు వ్యతిరేకంగా వ్యవహరిస్తాను. అవిశ్వాసం విషయంలో నా ప్రమేయం లేదు. ఈ విషయంలో ఇంతకుమించి స్పందించలేను.

– ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

వేడుకలు రాజ్‌భవన్‌లోనే..

- 7 గంటలకు జాతీయ జెండా ఎగురవేయనున్న గవర్నర్ తమిళిసై
- హైకోర్టు ఆదేశాల మేరకు అత్యవసరంగా సమీక్షించిన సీఎస్
- శరవేగంగా ఏర్పాట్లు.. కవాతు, ఇతర కార్యక్రమాల రిహార్సల్
- సీఎం హాజరవుతారా, లేదా అన్న దానిపై కొనసాగుతున్న సందిగ్ధం

సాక్షి, హైదరాబాద్: దేశ 74వ గణతంత్ర వేడుకలు ఈసారి కూడా రాజ్‌భవన్‌లోనే జరుగుతున్నాయి. గత ఏడాది సాదాసీదాగా కార్యక్రమాన్ని ముగించేయగా.. ఇప్పుడు హైకోర్టు ఆదేశాల మేరకు పరేడ్, ఇతర కార్యక్రమాలు సహా ఘనంగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 6.50 గంటల సమయంలో రాజ్‌భవన్‌లో పోలీసు బలగాల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరిస్తారు. 7 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. తర్వాత రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా హైకోర్టు న్యాయమూర్తులు, సీఎం కేసీఆర్, మంత్రులు, అధికార, విపక్ష పార్టీల ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులకు రాజ్‌భవన్ నుంచి ఆహ్వానాలు వెళ్లాయి. ఇక రాజ్‌భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం గవర్నర్ తమిళిసై ప్రత్యేక విమానంలో పుదుచ్చేరికి వెళ్లనున్నారు. తమిళిసై పుదుచ్చేరి ఇన్‌చార్జి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న నేపథ్యంలో.. అక్కడ ఉదయం 9 గంటల సమయంలో జెండాను ఆవిష్కరించనున్నారు.

సీఎస్ అత్యవసర సమీక్ష..

రాజ్‌భవన్‌లో ఏర్పాట్లు.. కవాతు కూడా..

ఘనంగా గణతంత్ర వేడుకలు జరపాలని హైకోర్టు ఆదేశించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అప్రమత్తమయ్యారు. పోలీసు, సాధారణ పరిపాలన శాఖల ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమీక్షించారు. బీఆర్‌కే భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో డీజీపీ అంజనీకుమార్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రోటోకాల్ సంచాలకుడు అర్విందర్‌సింగ్, మరికొందరు అధికారులు పాల్గొని చర్చించారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టాలని, రాజ్‌భవన్‌లోనే వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. తర్వాత పోలీసు, ఇతర శాఖల అధికారులు రాజ్‌భవన్‌కు వెళ్లి పరిశీలించారు. రాజ్‌భవన్ ప్రాంగణంలో పరేడ్, ఇతర కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు.

పలువురికి సత్కారం

గణతంత్ర వేడుకల సందర్భంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన పలువురిని గవర్నర్ తమిళిసై సన్మానించనున్నారు. సినీ సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణి, సినీ గేయ రచయిత కానుకుంట్ల సుభాష్ చంద్రబోస్, సామాజిక సేవ విభాగంలో భగవాన్ మహవీర్ వికలాంగ్ సహాయత సమితి, విద్యా, యువజనాభివృద్ధి విభాగంలో ఎం.బాలలత, పారా అథ్లెటిక్స్ విభాగంలో కుడుముల లోకేశ్వరి, క్రీడల్లో ఆకుల శ్రీజను సత్కరించి మెమెంటో, ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు.

సీఎం కేసీఆర్ వస్తారా?

రాజ్‌భవన్‌లో గణతంత్ర వేడుకలను పూర్తిస్థాయిలో నిర్వహిస్తున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ హాజరవుతారా, లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే సీఎం, గవర్నర్ మధ్య నెలకొన్న విభేదాలతో.. గణతంత్రవేడుకలను రాజ్‌భవన్‌కు పరిమితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ప్రచారంలో ఉంది. గత ఏడాది కూడా వేడుకలను రాజ్‌భవన్‌కే పరిమితం చేశారు. కేసీఆర్, మంత్రులు ఆ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు.



కేసీఆర్‌వి దిగజారుడు రాజకీయాలు

గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకునేందుకు కూడా కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



సాక్షి, న్యూఢిల్లీ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను, రాజ్యాంగ వ్యవస్థలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను అవమానపరిచే స్థాయికి తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు దిగజారారని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జి.కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో గణతంత్ర వేడుకలు నిర్వహించవద్దని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండించిన కిషన్‌రెడ్డి.. రాజ్‌భవన్‌లోనే జెండా ఎగురవేసుకోమని గవర్నర్‌కు ఉత్తరం రాసే దిగజారుడు రాజకీయాలు కేసీఆర్‌కు మాత్రమే సొంతమని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో నిజాం రాజ్యాంగం అమలవుతోందని ధ్వజమెత్తారు. తెలంగాణలో గణతంత్ర వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై కిషన్‌రెడ్డి స్పందించారు. గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు, సీఎంలు చేయని తప్పిదం కేసీఆర్ చేశారని, కేసీఆర్ అహంకారకపూరిత ఆలోచన విధానానికి గణతంత్ర దినోత్సవ నిర్ణయం ఒక ఉదాహరణ మాత్రమేనని పేర్కొన్నారు. తెలంగాణలో ఆందోళనలు, ధర్నాలకు చివరకు గణతంత్ర వేడుకలు జరుపుకునేందుకు కూడా కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. డిప్రెషన్, అభద్రతా భావంతో ఏ నిర్ణయాలు తీసుకుంటారన్నారో కేసీఆర్‌కే అర్థం కావడం లేదని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఇటీవల కేసీఆర్ నిర్వహించిన సర్వేలో బీఆర్‌ఎస్, కల్వకుంట్ల కుటుంబానికి వ్యతిరేక వాతావరణం కనిపించిందని, అందుకే ప్రజల దృష్టి మళ్లించేందుకు పార్టీ పేరు మార్పు, ఇతర రాష్ట్రాల సీఎంలు, విపక్ష నేతల్ని పిలిచి సభలు పెట్టడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. గణతంత్ర దినోత్సవానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సహా రాష్ట్రంలో జరుగుతోన్న పరిణామాలపై గవర్నర్ కేంద్ర హోంశాఖకు త్వరలోనే నివేదిక ఇస్తారని, దాని ఆధారంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఉంటుందన్నారు.

రాష్ట్రంలోని పరిస్థితులపై మేధావులు ఆలోచించాలి

కేసీఆర్ నీచ రాజకీయాలతో నానాటికీ పరిస్థితి దిగజారుతోంది: డా.కె.లక్ష్మణ్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం పరేడ్‌తో కూడిన గణతంత్ర దినోత్సవం నిర్వహించాలంటూ హైకోర్టు స్పష్టం చేయడాన్ని స్వాగతిస్తున్నామని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్ తెలిపారు. ప్రతి సంప్రదాయాన్నీ కోర్టు ద్వారానే పరిరక్షించుకోవాలంటే కష్టమన్న విషయాన్ని గుర్తెరిగి రాష్ట్రంలో దిగజారుతున్న పరిస్థితులపై మేధావులు ఆలోచించాలని ఆయన కోరారు. బుధవారం లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ రిపబ్లిక్ వేడుకల నిర్వహణకు కరోనా ఉందని సాకు చెప్పడం హాస్యాస్పదమన్నారు. దేశం గర్వించదగ్గ వేడుకకి నీచమైన రాజకీయాలు ఆపాదించడం హేయమని ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు, రాజ్యాంగానికి వ్యతిరేకం అని మరోసారి రుజువైందన్నారు. గవర్నర్ అని కూడా చూడకుండా మినిమం ప్రొటోకాల్ కూడా పాటించకుండా దారుణంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

కేసీఆర్ సర్కార్ ఓటమే లక్ష్యంగా...

పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో కేసీఆర్ సర్కార్ ఓటమే లక్ష్యంగా పోరాటం చేయాలని బీజేపీ నిర్ణయించిందని లక్ష్మణ్ చెప్పారు. 11 వేల గ్రామాల కూడళ్లలో సమావేశాలు నిర్వహించి కేసీఆర్ మోసాలు ఎండగడుతామని తెలిపారు. ఈ నెల27 న జరిగే పరీక్షా పే చర్చ సందర్భంగా తెలంగాణలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని 5 పాఠశాలల్లో మోదీ ప్రసంగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. ఇకపై ప్రతి నెలా మోదీ, అమిత్ షా, నడ్డా తెలంగాణలో పర్యటిస్తారని లక్ష్మణ్ తెలిపారు.

రిపబ్లిక్ డే వేడుకల్లో రాజకీయం లేదు: తలసాని



సాక్షి, హైదరాబాద్: రిపబ్లిక్ డే వేడుకలను తాము రాజకీయం చేయడం లేదని, నిబంధనల మేరకే గణతంత్ర వేడుకలు జరుగుతాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ బండా ప్రకాశ్‌తో కలిసి బుధవారం బీఆర్‌ఎస్ శాసనసభాపక్షం కార్యాలయంలో తలసాని మీడియాతో మాట్లాడారు. సచివాలయం ప్రారంభోత్సవాన్ని కూడా బీజేపీ తప్పు పడుతోందని, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా సెక్రటేరియట్‌ను ప్రారంభిస్తే తప్పేంటని ప్రశ్నించారు. అగ్నిప్రమాదాల నివారణకు మంత్రి కేటీ రామారావు సమక్షంలో బుధవారం జరిగిన ఉన్నత స్థాయి కమిటీ సమావేశంలో అన్ని అంశాలను చర్చించినట్లు వెల్లడించారు. అక్రమ కట్టడాలు, ఫైర్ సేఫ్టీ పాటించని భవనాలను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, త్వరలో ప్రత్యేక డ్రైవ్ చేపడతామని చెప్పారు. నల్లగుట్ట అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.5లక్షలు చొప్పున పరిహారం అందిస్తున్నట్లు వెల్లడించారు.

హైకోర్టు ఉత్తర్వులు కేసీఆర్ సర్కార్‌కు చెంపపెట్టు

పరేడ్ గ్రౌండ్‌లోనే గణతంత్ర వేడుకలు నిర్వహించాలి: బండి సంజయ్



సాక్షి, హైదరాబాద్: పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కేసీఆర్ ప్రభుత్వానికి చెంపపెట్టు వంటివని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ అన్నారు. రాజ్యాంగంపై, న్యాయస్థానాలపై కేసీఆర్‌కు గౌరవం ఉంటే హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పరేడ్ గ్రౌండ్‌లోనే గణతంత్ర వేడుకలు నిర్వహించాలని బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. సీఎం కేసీఆర్ గవర్నర్ వ్యవస్థను గౌరవించాలని, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఆ విధంగా వ్యవహరించని పక్షంలో సీఎం రాజ్యాంగ ద్రోహిగా, ప్రజాస్వామ్య ద్రోహిగా చరిత్ర పుటల్లో మిగిలిపోతారని హెచ్చరించారు.

విద్యుత్ ఉద్యోగులకు పెండింగ్ పీఆర్‌సీ విడుదల చేయాలి

గత ఏప్రిల్ నుంచి విద్యుత్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని వెంటనే విడుదల చేయాలని సంజయ్ డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగుల్ని కరివేపాకులా వాడుకున్నారని మరో ప్రకటనలో మండిపడ్డారు. కష్టపడి పనిచేసిన విద్యుత్ ఇంజనీర్లకు కేసీఆర్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ 'రివర్స్' అని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయకుండా ఆర్టిజన్ పేరుతో కేసీఆర్ వంచించారని, విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. వెంటనే విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.



ఏం చేశారో చెప్పడానికి అంతగా ఆలోచిస్తారేం!

దసరా నాటికి బీసీ ఆత్మగౌరవ భవనాలు

- ఫిబ్రవరి 5, 6 తేదీల్లో సామూహిక భూమిపూజ
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ పనులను వచ్చే నెలలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. బీసీ కుల సంఘాల ప్రతినిధులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించడంతో 32 బీసీ కులాలు ఏకతాటిపైకి వచ్చాయన్నారు. ఈ కుల సంఘాలకు రంగారెడ్డి జిల్లా కోకాపేట్, మేడ్చల్ జిల్లా ఉప్పల్ భగాయత్‌లో కేటాయించిన 87.3 ఎకరాల్లో అన్ని పనులు పూర్తిచేసుకొని నిర్మాణాలు ప్రారంభించడానికి ముహూర్తం ఖరారు చేశామన్నారు. ఫిబ్రవరి 5న కోకాపేట్‌లో, 6వ తేదీన ఉప్పల్ భగాయత్, పీర్జాదిగూడల్లో సంబంధిత కుల సంఘాల ప్రతినిధులతో కలిసి సామూహికంగా భూమిపూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని మంత్రి వివరించారు. బుధవారం మాసబ్‌ట్యాంక్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్‌లో 32 బీసీ కుల సంఘాల ప్రతినిధులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ఏక సంఘంగా వచ్చిన కులాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలను ప్రారంభించి మార్చి నెలాఖరులోగా స్లాబులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఇప్పటికే అనుమతి పత్రాలు పొందిన బీసీ కులాలు తక్షణమే బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సంప్రదింపులు జరపాలని, లేకుంటే రాష్ట్ర ప్రభుత్వమే నిర్మాణాలను చేపడుతుందన్నారు. ఏక సంఘంగా ఏర్పాటుకాని కులాలు సైతం తక్షణమే ప్రభుత్వానికి నిర్ణయాన్ని తెలపాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్సీ బండాప్రకాశ్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



చాదర్‌ను అందజేస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో మహమూద్ అలీ

అజ్మీర్ దర్గాకు ప్రభుత్వం తరపున చాదర్

సాక్షి, హైదరాబాద్: అజ్మీర్‌లోని హజ్రత్ ఖాజా మొయినుద్దీన్ చిస్తీ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఆనవాయితీ ప్రకారం ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తరఫున చాదర్‌ను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పంపించారు. ప్రగతి భవన్‌లో బుధవారం ముస్లిం మతపెద్దల సమక్షంలో ప్రార్థనల అనంతరం చాదర్‌ను సీఎం కేసీఆర్ వక్ఫ్ బోర్డు అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో హోం మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ, సాంఘిక, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, ఆర్థిక, వైద్యశాఖల మంత్రి హరీశ్ రావు, సాంస్కృతిక, పర్యాటక, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్ గౌడ్, వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీఉల్లాఖాన్, హజ్ కమిటీ చైర్మన్ మహమ్మద్ సలీం, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఖాజా ముజీబుద్దీన్, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇషాక్, ఆర్టీఐ కమిషనర్ మహమ్మద్ అమీర్ పాల్గొన్నారు. ఖాదీ బోర్డ్ చైర్మన్ మౌలానా.. యూసిఫ్ జాహిద్ తదితరులు ఈ సందర్భంగా ప్రార్థనలు జరిపారు.

విదేశీ విద్య అవగాహనపై ఎంవోయూ

సాక్షి, హైదరాబాద్: విద్యార్థుల అకడమిక్ వెరిఫికేషన్‌పై ఇండియా మ్యాటర్స్ ఫౌండేషన్‌తో రాష్ట్ర ఉన్నత విద్యామండలి, కళాశాల విద్యాశాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ మేరకు బుధవారం చైర్మన్ ఆర్.లింబాద్రి, కమిషనర్ నవీన్, గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరియర్స్ ఫోరం కార్యదర్శి హరినారాయణ్ ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఉన్నత విద్యారంగంలో సామర్థ్యాల పెంపుదల, విదేశీ విద్య సహాయ సేవలు, ప్రపంచ వేదికలతో విద్యార్థులు నైపుణ్యాల ప్రదర్శనకు ఇరువర్గాలు పరస్పరం సహకరించుకోనున్నాయి. తద్వారా విద్యార్థులు కోరుకున్న కెరీర్ మార్గాలను కొనసాగించేందుకు వీలు కలుగుతుంది. ఈ ఎంవోయూ ఉన్నత విద్యలో విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించడానికి, విద్యార్థులు విస్తృత అవకాశాలను పొందేందుకు ఒక ముందడుగు అని లింబాద్రి వ్యాఖ్యానించారు.

ఆన్‌లైన్‌లో ఇంటర్ మూల్యాంకనం

సాక్షి, హైదరాబాద్: ఇంటర్మీడియెట్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో భారీ మార్పులకు ఇంటర్ బోర్డు శ్రీకారం చుట్టింది. ఈ సంవత్సరం నుంచి ప్రయోగాత్మకంగా ఆన్‌లైన్ ద్వారా మూల్యాంకన విధానాన్ని చేపట్టనుంది. ఇందుకోసం టెండర్లు పిలిచినట్టు బోర్డ్ కార్యదర్శి నవీన్ మిత్తల్ 'సాక్షి'కి తెలిపారు. ఈ విధానం మరింత పారదర్శకంగా ఉంటుందన్నారు. కార్పొరేట్ కాలేజీల ప్రయోజనాన్ని కాపాడే విధంగా ఆన్‌లైన్ మూల్యాంకనాన్ని అడ్డుకునేందుకు యత్నించిన సంస్థలకు, వ్యక్తులకు ఏమాత్రం అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ మూల్యాంకన విధానం ద్వారా అనవసర ఖర్చును నివారించవచ్చని, మూల్యాంకనం నూటికి నూరుపాళ్లు కచ్చితంగా ఉండే వీలుంటుందన్నారు. తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ విధానాన్ని వచ్చే ఏడాది మరింత విస్తరిస్తామన్నారు.

ప్రజలపై భారం మోపడం మానండి

సాక్షి, హైదరాబాద్: బీఆర్‌ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అప్పుల భారం, ఆర్థిక సంక్షోభం తప్ప తెలంగాణకు ఒరిగింది శూన్యమని, ఇప్పుడు మళ్లీ ఏసీడీ పేరుతో విద్యుత్ చార్జీల భారం, పోలీసు లైసెన్స్ పేరుతో వ్యాపారులపై భారం మోపడం మానుకోవాలని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు.




స్టేట్ వైల్డ్‌లైఫ్ బోర్డు పునర్వ్యవస్థీకరణ...


సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ చైర్‌పర్సన్‌గా, అటవీ, పర్యావరణశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వైస్ చైర్‌పర్సన్‌గా, అటవీశాఖ చీఫ్ వైల్డ్‌లైఫ్‌వార్డెన్ సభ్యకార్యదర్శిగా రాష్ట్ర వన్యప్రాణి మండలి (స్టేట్ వైల్డ్ లైఫ్‌బోర్డు)ని ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈ బోర్డు కాలపరిమితి మూడేళ్లపాటు ఉంటుంది. ఈ మేరకు సీఎస్, అటవీశాఖ స్పెషల్ సీఎస్ ఎ.శాంతికుమారి ఉత్తర్వులు జారీచేశారు.











27వ వర్ధంతి
26 జనవరి 2023



డాక్టర్ బి.వి. రావు
~ 1935 - 1996 ~

"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."
భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 27వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP వెంకటేశ్వర హేచరీస్ గ్రూప్
NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE





సున్నితమైన చేయి ఏనుగును కూడా ఒక్క వెంట్రుకతోనడిపించగలదు.
నీ శత్రువుకు సామ్యతతో ప్రత్యుత్తరం ఇవ్వు.
– జరాతుష్ట్ర

సాక్షి

గురువారం, జనవరి, 26

ఎడతెగని ఉన్మాదం

ఎక్కడో ఒకచోట చాలా తరచుగా ఉన్మాదుల తుపాకులు పేలుతూనే ఉన్నా నిమ్మకు నీరెత్తినట్టు మనుగడ సాగిస్తున్న అమెరికాలో మరోసారి ఏడుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మధ్యాహ్నం జరిగిన రెండు ఉదంతాల్లో వీరు మరణించగా ఆదివారం ఉన్మాది కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన 22 ఏళ్ల తెలుగు విద్యార్థి దేవాశిష్ ఆ మరునాడు కన్నుమూశాడు. నూతన సంవత్సరం ప్రారంభమైన ఈ మూడు వారాల్లో ఇంతవరకూ మొత్తం ఆరు ఉదంతాలు జరగ్గా దుండగుల తుపాకులకు 39 మంది బలయ్యారంటే సమస్య ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థమవుతుంది. ప్రపంచ జనాభాలో అమెరికా వాటా అయిదు శాతం. కానీ ప్రపంచంలో ప్రైవేటు వ్యక్తుల దగ్గరుండే తుపాకుల్లో సగభాగం ఆ దేశంలోనే ఉంటాయి. అంతేకాదు...ఏటా ఉన్మాదులు తుపాకులతో రెచ్చిపోతున్న ఘటనల్లో మూడోవంతు అమెరికాలోనే చోటుచేసుకుంటాయి. కాల్పుల ఘటనల్లో మరణిస్తున్నవారినీ, తుపాకులతో కాల్చుకుని ప్రాణాలు తీసుకునేవారినీ కలుపుకుంటే ఏటా 40,620 మంది ఈ మారణాయుధాల కారణంగా చనిపోతున్నారని నిరుడు ఒక నివేదిక తెలిపింది. అంటే రోజు సగటున 110మంది తుపాకులకు బలైపోతున్నారు. తుపాకుల సంస్కృతిని అరికట్టడం తక్షణావసరమని గ్రహించడానికి ఈ గణాంకాలు చాలవా? కానీ ప్రభుత్వ విధానాలనూ, రాజకీయాలనూ తుపాకులే శాసిస్తున్నచోట ఈ విజ్ఞతను ఆశించటం దురాశే అవుతుంది. నిరుడు వరసగా వర్జీనియా, కొలరాడో, ఇల్లినాయ్, ఓక్లహమా, టెక్సాస్, న్యూయార్క్ తదితరచోట్ల విచ్చలవిడి కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నప్పుడు మూడు దశాబ్దాల్లో తొలిసారి తుపాకుల కొనుగోలుపై పరిమిత స్థాయి సంస్కరణలు తీసుకురావాలని సెనేట్‌లో ఒప్పందం కుదిరింది. దానిపై చర్చ సాగుతుండగానే న్యూయార్క్ తుపాకుల చట్టాన్ని కొట్టేస్తూ ఆత్మరక్షణ కోసం తుపాకులు కలిగి ఉండటం ప్రాథమిక హక్కని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

తుపాకులుండరాదని మెజారిటీ ప్రజానీకం భావించేచోట అవి నానాటికీ తామరతంపరగా పెరుగుతూ పోవటం ఒక వైచిత్రి. తుపాకి ఉండటం తమ హోదాకూ, గౌరవానికీ చిహ్నమని, ఆత్మరక్షణకు తప్పనిసరని భావించేలా చేయటంలో అక్కడి తుపాకి పరిశ్రమలు విజయం సాధించాయి. ఎక్కడో ఒకచోట తుపాకి పేలినప్పుడల్లా జనంలో ఆగ్రహావేశాలు రగలటం, తుపాకుల అమ్మకంపై నియంత్రణ విధించాలని కోరటం షరా మామూలే. కానీ ఆ వెంటనే తుపాకి లాబీ రంగప్రవేశం చేసి ఈ చర్చనంతటినీ తలకిందులు చేస్తోంది. మానసిక రోగులవల్ల తలెత్తుతున్న సమస్యను తుపాకుల అమ్మకానికి ముడిపెడుతున్నారని వక్రభాష్యాలకు దిగుతోంది. ఆ తర్వాత అంతా సద్దుమణుగుతోంది. తుపాకుల అమ్మకాలు మాత్రం యథావిధిగా కొనసాగుతున్నాయి. అమెరికాలో పౌరుల వద్ద మొత్తం 39 కోట్ల తుపాకులు చలామణీలో ఉన్నాయని... ప్రతి వంద మంది పౌరుల దగ్గరా సగటున కనీసం 120 తుపాకులు ఉండొచ్చని స్విట్జర్లాండ్‌కు చెందిన పరిశోధనా సంస్థ లెక్కగట్టింది. ఇది 2018 నాటి మాట. అమెరికాలో ఏ రాష్ట్రంలోనూ తుపాకుల అమ్మకానికి సంబంధించిన డేటా బేస్ లేదు. పైగా పకడ్బందీ చట్టాలు కొరవడి బ్లాక్ మార్కెట్ జోరుగా సాగుతుంటుంది. కరోనా మహమ్మారి విజృంభిస్తున్నకాలంలో ప్రతి అయిదు కుటుంబాల్లోనూ ఒక కుటుంబం తుపాకి కొనుగోలు చేసిందని మరో సంస్థ తేల్చింది. ఇదంతా చూస్తే ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల దగ్గరుండే తుపాకుల సంఖ్య ఎన్ని కోట్లు దాటివుంటుందో ఊహకందదు. హార్వర్డ్, నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీలు 2016లో తేల్చిన లెక్క ఆసక్తికరమైంది. అమెరికాలో అమ్ముడైన తుపాకుల్లో సగభాగం కేవలం 3 శాతంమంది దగ్గర కేంద్రీకృతమయ్యాయని ఆ పరిశోధన సారాంశం.

తుపాకుల విచ్చలవిడి అమ్మకానికీ, వాటి ద్వారా జరిగే హింసకూ మధ్య అవినాభావ సంబంధం ఉంటుందని చెప్పడానికి పెద్ద పరిశోధన అక్కరలేదు. కానీ అలా పరిశోధించి చెప్పే నివేదికలకు కూడా అక్కడి తుపాకి లాబీ పెద్ద ప్రాధాన్యం ఇవ్వదు. వాటికి పోటీగా నివేదికలు విడుదల చేసి పౌరులను అయోమయంలోకి నెట్టే యత్నం చేస్తుంది. కాల్పులు జరిగినచోట 'మంచి వ్యక్తి' గనుక తుపాకితో ఉంటే ఇన్ని ప్రాణాలు పోయేవికాదని ఆ నివేదికలు చెబుతుంటాయి. విచ్చలవిడి కాల్పుల ఉదంతాల నిరోధానికి పౌరుల దగ్గర మరిన్ని తుపాకులుండటమే పరిష్కారమని తుపాకుల తయారీ పరిశ్రమలకు చెందిన జాతీయ రైఫిల్ అసోసియేషన్(ఎన్‌ఆర్‌ఏ) సంస్థ చెప్పిందంటే దాని తెలివి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

బ్రిటన్, స్వీడన్, జర్మనీ, బెల్జియంలలో తుపాలకు అమ్మకంపై గట్టి నియంత్రణలున్నాయి. కెనడాలో 2020 కాల్పుల ఉదంతం తర్వాత రెండు వారాల్లోనే ఆయుధ ధారణపై కఠిన ఆంక్షలు విధిస్తూ చట్టం తీసుకొచ్చారు. న్యూజిలాండ్‌లో 51మందిని కాల్చిచంపిన క్రైస్ట్ చర్చ్ నగరం ఉదంతం తర్వాత పౌరుల దగ్గరున్న తుపాకులను ప్రభుత్వం కొని ధ్వంసం చేసేలా చట్టం తెచ్చారు. ఆస్ట్రేలియాలో 1996నాటి కాల్పుల ఘటన తర్వాత పౌరులనుంచి 6,50,000 తుపాకులు సేకరించి ధ్వంసం చేశారు. ఆ దేశాల్లో ఇలాంటి చట్టాలు తెచ్చాక హింస గణనీయంగా తగ్గింది. అయినా ఎన్‌ఆర్‌ఏ తన తర్కం వీడదు. ఫలితంగా తరచు దుండగుల తుపాకులకు పదులకొద్దీమంది నేలకొరుగుతున్నారు. అనేకులు గాయాలపాలై వికలాంగులవుతున్నారు. అక్కడ చదువుల కోసం, కొలువుల కోసం వెళ్తున్న మన పౌరులు అనేక మంది ఈ మారణహోమంలో సమిధలవుతున్నారు. అమెరికన్ సమాజం కళ్లు తెరడానికి మరెన్ని బలిదానాలు జరగాలో?!

సకల శక్తుల సాధన సబ్‌ప్లాన్



మల్లెపల్లి లక్ష్మయ్య

2013లో 'ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం' రూపొందడం వెనుక చారిత్రక నేపథ్యం, రాజ్యాంగ రక్షణ, ఉద్యమ సందర్భాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా.. సబ్‌ప్లాన్ అవసరం, దాని అమలు తీరుతెన్నులపై అసెంబ్లీలో మొదట గళం విప్పింది వైఎస్సార్ అనే వాస్తవాన్ని విస్మరించడానికి లేదు. 2001లో ప్రతిపక్ష నాయకులైన వైఎస్సార్ సబ్ ప్లాన్ గురించి ప్రస్తావించడం వల్లనే ఆ అంశం రాజకీయ ఎజెండాలోకి చేరి, చివరికి చట్టం రూపం దాల్చింది. ఇప్పుడీ చట్టం కాలపరిమితి ముగిసే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని; దాన్ని మరో ఇరవై ఎళ్ళు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్డినెన్స్ జారీకి చొరవ చూపడం ముదావహం. దళితుల, ఆదివాసుల అభివృద్ధికి... ఈ చట్టం పొడిగింపు ఉపకరిస్తుంది.

''ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టానికి 2023 జనవరి 23తో పదేళ్ళ కాలపరిమితి ముగియనున్నందున, ఆ చట్టం లక్ష్యాలు ఇంకా నెరవేరాల్సి ఉన్నందున, ఆ చట్టాన్ని మరో ఇరవై సంవత్సరాలు పొడిగిస్తున్నాం'' అంటూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనవరి 22న ఒక ఆర్డినెన్స్ జారీ చేశారు. శాసన సభ, శాసనమండలి సమావేశాలు ఆ సమయానికి జరగటం లేనందువల్ల ఈ ఆర్డినెన్స్ అవసరమైందని కూడా ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు. మరికొన్ని అవసరమైన మార్పులను సైతం ఇందులో పేర్కొన్నారు. వీటితో పాటు, చట్టం పేరును ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం' అనడానికి బదులుగా 'ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ కాంపోనెంట్, ఎస్టీ కాంపోనెంట్ చట్టం'గా మార్చారు. గతంలో ఉన్న విధంగా బడ్జెట్‌లో ప్లాన్, నాన్ ప్లాన్ లేనందువల్ల ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తున్న భాగాన్ని సబ్‌ప్లాన్‌కు బదులుగా కాంపోనెంట్‌గా పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాలపరిమితి ముగిసే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, దళిత సంఘాల, సంస్థల అభ్యర్థనలను కూడా పరిగణనలోనికి తీసుకొని చట్టం కాలపరిమితిని మరో ఇరవై సంవత్సరాలు పొడిగించాలని నిర్ణయించినందుకు ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి అభినందనీయులు. ఈ చట్టం పట్ల, అదే విధంగా రాజ్యాంగం పట్ల ఆయన తన గౌరవాన్ని ఆచరణాత్మకంగా వ్యక్తం చేయడం ప్రశంసనీయం. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం– 2013' రూపొందడం వెనుక చారిత్రక నేపథ్యం, రాజ్యాంగ రక్షణ, ఉద్యమ సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వపరంగా ఎటువంటి నిర్ణయాలు జరగాలన్నా, ప్రగతిశీల చట్టాలు అమలులోకి రావాలన్నా ప్రజల కోర్కెలు, ఉద్యమాలతో పాటు, రాజకీయ పార్టీల, సంస్థల అంగీకారం, రాజ్యాంగపరమైన ఆమోదం తప్పనిసరి. అలాంటి అన్ని రకాల మద్దతులను కూడగట్టిన చట్టాలలో సబ్‌ప్లాన్ చట్టం ఒకటి.

మొట్టమొదటి నుంచి ఇప్పటి వరకు సబ్‌ప్లాన్ ఉద్యమంతో, చట్టం రూపకల్పనతో పాటు, దాని అమలు విషయంలో భాగమున్న వారిలో నేనూ ఒకరిని. సబ్‌ప్లాన్ అమలు కోసం జరిగిన యత్నాలలో భాగంగా సబ్‌ప్లాన్ నిధుల దారి మళ్ళింపు, అమలులో లోపాలపై నేను రాసిన వార్తాకథనం 2001 మార్చి 29న ఒక దినపత్రికలో అచ్చయింది. అప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఆ వార్తాకథనాన్ని ఆనాటి ప్రధాన ప్రతిపక్ష నాయకులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో స్వయంగా పేపర్‌ని చూపించి మరీ ప్రభుత్వాన్ని నిలదీసిన సందర్భాన్ని చరిత్ర మరువదు. శాసనసభలో ఆనాడు వైఎస్ ప్రస్తావించడంతో అది రాజకీయ ఎజెండాలోకి చేరింది. సబ్‌ప్లాన్ అవసరం, దాని అమలు తీరుతెన్నులపై మొదట గళం విప్పింది వైఎస్ఆర్ అనే వాస్తవాన్ని ఎన్నటికీ విస్మరించడానికి లేదు. 2004లో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 'సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్' ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌ని కలిసి సమర్థంగా సబ్‌ప్లాన్ అమలుచేయాలని అభ్యర్థించాం.

కొత్త కోణం



ఒకవైపు ప్రభుత్వంతో ఈ విషయమై సంప్రదిస్తూనే, రెండోవైపు సబ్‌ప్లాన్ విషయంలో చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆ క్రమంలోనే 2007లో సీపీఎం నాయకత్వంలోని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో సబ్‌ప్లాన్ అమలు కోసం అప్పటి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి బి.వి. రాఘవులు నేతృత్వంలో అక్టోబర్‌లో నిరాహార దీక్షలు జరిగాయి. ఆ సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ స్పందించి, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు కోసం నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. ఆ తర్వాత నోడల్ ఏజెన్సీతో పాటు సబ్ ప్లాన్ చట్టం కోసం విశాలమైన ఉద్యమం జరిగింది. దాదాపు 150కి పైగా సంఘాలతో ఏర్పాటైన ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో 2012 మార్చిలో 72 గంటల దీక్ష జరిగింది. ఇందులో కేవీపీఎస్, డీబీఎఫ్, సీడీఎస్, ఎస్సీ, ఎస్టీ ఆఫీసర్స్ ఫోరం, దళిత, ఆదివాసీ, సంఘాలతో పాటు సీపీఎం, సీపీఐ, టీఆర్ఎస్, బీజేపీ, వైఎస్ ఆర్‌సీపీ, సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీలు తమ మద్దతును తెలియజేశాయి. వీటన్నింటితో పాటు, అధికార కాంగ్రెస్ పార్టీలోని ఎస్సీ, ఎస్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉద్యమానికి మద్దతు తెలిపారు. దీనితో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 2012 డిసెంబర్ 2న చట్టం అసెంబ్లీ ఆమోదం పొందింది. గెజిట్‌లో జనవరి 23 నుంచి అమలులోకి వచ్చింది. ఈ ఉద్యమ ప్రస్థానంలో చాలా మంది వ్యక్తులతో పాటు సంస్థలూ పాల్గొన్నాయి. ఆ వివరాలన్నీ ఇక్కడ ప్రస్తావించడం సాధ్యం కాదు. అయితే చట్టం ఏర్పడిన నేపథ్యం అర్థం కావడానికే ఈ ప్రాథమిక విషయాల ప్రస్తావన.

సబ్‌ప్లాన్ అనే ఒక అంశం రూపొందడానికి చారిత్రక నేపథ్యం ఉంది. ఈరోజు షెడ్యూల్డ్ కులాలుగా పిలువబడుతున్న అంటరాని కులాల సామాజిక, విద్య అభివృద్ధి కోసం ప్రత్యేక పాఠశాలలు, పథకాలు ఉండాలని మొదట మాట్లాడిన సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే. బ్రిటిష్ ప్రభుత్వం 1882లో ఏర్పాటు చేసిన హంటర్ కమిషన్‌కు ఆయన ఇచ్చిన విజ్ఞాపనలో అంటరాని కులాలైన మహర్, మాంగ్, మాతంగ్‌లకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. భారతదేశంలో ఇది మొట్టమొదటి ఆలోచన. ఆ తర్వాత సాహూ మహారాజ్, శాయాజీరావు గైక్వాడ్‌లు రిజర్వేషన్‌లు మొదలు పెట్టారు. అనంతర కాలంలో భారతదేశ చిత్రపటం మీదకి వచ్చిన బాబాసాహెబ్ అంబేడ్కర్ 1927లో బొంబాయి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్న సమయంలో కౌన్సిల్‌లో మాట్లాడుతూ, అణగారిన వర్గాలైన అంటరాని కులాల పిల్లల విద్యాభివృద్ధికి ప్రత్యేక హాస్టల్స్ నిర్మించాలని ప్రతిపాదించారు. నేటి మన రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థకు అదే పునాది. అలాగే 1932 సెప్టెంబర్ 24న గాంధీ–అంబేడ్కర్‌ల మధ్య కుదిరిన పూనా ఒడంబడికలోని 9వ అంశంలో అంటరాని కులాల విద్యార్థుల విద్య కోసం ప్రతి రాష్ట్రం, కేంద్రం కళాశాల నిధులను కేటాయించాలని ఉంది. ఇది ఒక రకంగా మొట్టమొదటి బడ్జెట్ ప్రస్తావన. 1944లో బాబాసాహెబ్ అంబేడ్కర్ బ్రిటిష్ ఇండియా ప్రభుత్వంలో మంత్రిగా ఉంటూ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్య ప్రోత్సాహం, ఉద్యోగాల రిజర్వే షన్లు సాధించారు. వీటన్నింటి అనుభవాలను దృష్టిలో పెట్టుకొని 1950 జనవరి 26వ తేదీన అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 46ను చేర్చి ప్రభుత్వాలు షెడ్యూల్డ్ కులాల, తెగల అభివృద్ధి కోసం సత్వరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అయితే ప్రప్రథమ ప్రధాని నెహ్రూ కాలంలో ఇటువైపు అడుగులు పడలేదు. 1970 తర్వాత అప్పటి ప్రధాని ఆనాటి రాజకీయ, ఉద్యమ ప్రభావా లతో 1974 ఎస్సీ సబ్‌ప్లాన్‌ను, 1980లో ఎస్సీ కాంపోనెంట్ ప్లాన్‌ను ప్రారంభించారు. 2006లో ఎస్సీ కాంపోనెంట్ ప్లాన్‌ను ఎస్సీ సబ్ ప్లాన్‌గా మార్చారు.

అయితే ఈ పథకాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. 2001లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి లేవనెత్తేంత వరకు దీని గురించిన అవగాహన ఎవ్వరికీ లేదనడంలో సందేహం అక్కర్లేదు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చట్టం ఏర్పడిన తర్వాత కర్ణాటకలో, ఉత్తరాఖండ్, రాజస్థాన్‌లలో ఇటువంటి చట్టాలు అమలులోకి వచ్చాయి. పంజాబ్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఈ క్రమంలో.. ఈ ఏడాదితో కాల పరిమితి తీరిన 'ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని మరో ఇరవై ఏళ్లు పొడిగిస్తూ ఏపీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆర్డినెన్స్‌కు చొరవ చూపారు. దళితుల, ఆదివాసుల అభివృద్ధికి... ప్రత్యేకించి నివాస, మౌలిక సదుపాయాల, విద్యావకాశాల మెరుగు కోసం, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలను చేపట్టడం ద్వారా వారు ప్రగతి సాధించడానికి ఈ చట్టం పొడిగింపు ఉపకరిస్తుంది. ఈ ఉన్నత లక్ష్యసాధనలో మరిన్ని ముందడుగులు పడాలని ఆశిద్దాం.

వ్యాసకర్త సామాజిక విశ్లేషకులు | మొబైల్: 81063 22077

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

బ్రిటన్‌కు చెడ్డపేరు



ఒక భారతీయ జర్నలిస్టు బీబీసీలో ఆరేళ్లు పని చేశారు. తర్వాత అక్కడ మానేసి, ప్రస్తుతం బాల్టిమోర్‌లో ఉంటున్నారు. బీబీసీని విడిచి పెట్టడానికి కారణమేంటని నేను ఆయన్ని అడిగినప్పుడు భారత్‌ను చెడుగా చూపించే కథనాలను రాయాలని తనపై వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేకపోయానని చెప్పారు.

– స్వామీ ముకుందానంద్, గ్లోబల్ గురు

మరో ఉత్పాతమా?



తదుపరి మహమ్మారిని ఎదుర్కోవడానికి సిద్ధం కావాలని బిల్ గేట్స్ ఆస్ట్రేలియాను హెచ్చరించారు. అది మనిషి సృష్టేనట.

– లిజ్ చర్చిల్, కాన్‌స్పిరసీ థియరిస్టు

అదే నిజమైతే..



అదానీ స్టాక్ మార్కెట్ మాయోపాయాల కార్పొరేట్ కుంభకోణాన్ని హిడెన్‌బర్గ్ నివేదిక బహిర్గతం చేసింది. అదానీని, హిడెన్‌బర్గ్‌ని నిందించకండి. అసలు దోషులు ఆర్బీఐ, ఎఫ్.ఎం, సెబీ.

– ముంజునాథ్ హెచ్‌కె, ట్విటిజెన్

అసమాన దర్శకత్వం



ఆస్కార్ 'ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్స్' కేటగిరీలో భారత్, పాక్‌ల అధికారిక ఎంట్రీలు.. 'చెల్లో షో, 'జాయ్‌ల్యాండ్' తాజా రౌండ్ వడపోతలో నామినేషన్‌కు నోచుకోలేదు! అయితేనేం, ఈ రెండు చిత్రాల దర్శకులు పాన్ నళిన్, సైమ్ సాధిక్ అసమానమైన ప్రతిభను కనబరిచారు. రెండు టీమ్‌లకు నా అభినందనలు.

– అసీమ్ ఛబ్రా, మూవీ క్రిటిక్

వాళ్ల పనేనా?




పది వేల మందికి పైగా ఉద్యో గులను తీసివేసిన కొద్ది రోజుల్లోనే బుధవారం నాడు మైక్రోసాఫ్ట్ విభాగాలైన ఎక్స్‌బాక్స్ లైవ్, టీమ్స్, ఔట్‌లుక్, మైన్ క్రాఫ్ట్, స్పెక్ట్రమ్ సేవల్లో తీవ్ర అంతరాయం సంభవించింది. అయినప్పటికీ.. తొలగించిన సిబ్బందిని ట్విట్టర్ తిరిగి తీసుకున్నట్టు... మైక్రోసాఫ్ట్ చేయదనే అనుకుంటున్నా.

– దీపక్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

వ్యవస్థకు రక్షణ రాజ్యాంగమే!

ఇవ్వాళ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. మన రాజ్యాంగం అతి దీర్ఘమైన రాజ్యాంగంగా పేరు పొందింది. దీని రచనను పూర్తి చేయడానికి 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు పట్టింది. రాజ్యాంగం భారతదేశ అత్యున్నత చట్టం. ఈ పత్రం ప్రాథమిక రాజకీయ నియమావళి, ప్రభుత్వ వ్యవస్థ నిర్మాణం, విధానాలు, అధికారాలు, ప్రభుత్వ సంస్థల విధులను గుర్తించేలా నిర్దేశించింది. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, పౌరుల విధులనూ నిర్దేశించింది.

రాజ్యాంగమే భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించేది. అదే ప్రభుత్వం, పౌరుల మధ్య... నమ్మకం, సమన్వయాన్ని సృష్టిస్తుంది. రాజ్యాంగాన్ని తెలుసుకోవడం భారత పౌరుని ప్రాథమిక విధుల్లో ఒకటి. అప్పుడే సార్వభౌమ గణతంత్ర సభ్యునిగా, భారతదేశంలోని ప్రతి పౌరుడూ ప్రతిరోజూ వినియోగించుకోవలసిన రాజ్యాంగ హక్కులను పొందుతాడు. ప్రతి పౌరుడి అభివృద్ధి అతని హక్కులు, విధులపై అతనికి ఉన్న అవగాహనపైనే ఆధారపడి ఉంటుంది.



ఏ దేశ రాజ్యాంగం అయినా దేశ ప్రగతి కోసం మంచి పాలన, ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వాన్ని ఇవ్వాలి. మన రాజ్యాంగం ప్రకారం జరిగిన ఈ 72 సంవత్సరాల పాలనా కాలంలో దేశం ఎంతో ప్రగతి సాధించింది. స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో మనం 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం విషయంలో 5వ ర్యాంకులో ఉన్నాం. తయారీ రంగంలో 30వ ర్యాంకులో ఉన్నాం. ఇక వివిధ ఆహార ధాన్యాల, తృణధాన్యాల ఉత్పత్తిలో మనం మొదటి 5 స్థానాన్ని ఆక్రమించాం.

కానీ దురదృష్టవశాత్తు ఇప్పటికీ మనం 20 శాతం పేదరికంలోనే ఉన్నాం. 12 శాతం నిరుద్యోగిత రాజ్యమేలుతోంది. విపరీతమైన ఆదాయ అసమానతలూ ఉన్నాయి. వివిధ ప్రపంచ సూచికలలో మనం ఆందోళనకరమైన స్థానాల్లో ఉన్నాం. ఉదాహరణకు ఉగ్రవాద సూచికలో 8వ స్థానం, అవినీతిలో 28వ ర్యాంక్, హ్యాపీ ఇండెక్స్‌లో 44 ర్యాంక్‌లో ఉన్నాం. అభివృద్ధి, సంక్షేమం – రెండింటి కోసం అమలు చేసిన కార్యక్రమాలు, పథకాలు చాలానే ఉన్నా ఇప్పటికీ దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయి. ఎందుకంటే విధానాలు ఉత్తమమైనవే కానీ వాటి అమలులో మాత్రం లోపాలు ఉన్నాయి. ఈ ఆర్థిక సమస్యలన్నింటినీ మనం ఎప్పటికప్పుడు అధిగమించాలి. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, వ్యవసాయ చట్టాలు వంటి ఇటీవలి విధానాలు ఆర్థిక వ్యవస్థలో ప్రతిష్టంభన సృష్టించాయి. అయితే ఈ సమస్యలన్నీ తగిన రాజ్యాంగ సవరణలతో పరిష్కరించబడతాయి. సానుకూల ఫలితాలను, సమాజ అభ్యున్నతికి హామీ ఇచ్చే విధానాలను సులభంగా స్థాపించగలిగే విధంగా మన చట్టాలను సవరించడం కొనసాగించాలి.

రాజ్యాంగాన్ని సముచితంగా అమలు చేయడానికి రాజకీయ రంగంలో, కార్యనిర్వాహక యంత్రాంగంలో నైతిక విలువలు ఉండాలి. ప్రజలు అవసరమైన చోట ప్రశ్నించే అవకాశం ఉండాలి. ప్రతి పౌరుడూ ఇతరుల హక్కులను గౌరవించాలి. చట్టబద్ధంగా, నైతికంగా తన విధులను నిర్వర్తించాలి. అప్పుడు ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ సారాన్ని ఆస్వాదించగలరు.

– డాక్టర్ పి.ఎస్. చారి, మేనేజ్‌మెంట్ స్టడీస్ నిపుణులు | 83090 82823

దేశ శ్రేయస్సుకు మార్పు అనివార్యం

సందర్భం



డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

భారతదేశం మతపరమైన చట్టాలు, మత బోధనల చట్రంలో ఇరుక్కోని సర్వ సత్తాక లౌకిక శ్రేయో రాజ్యం. ప్రపంచంలోనే అత్యంత బలమైన పునాదులతో భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ప్రజాస్వామిక దేశం. నిజమే! కానీ ఇప్పుడు అధికారం కోసం లౌకికవాదానికి తూట్లు పొడిచే ఎత్తుగడలు దేశ లౌకికతత్వంతో పాటు సమాఖ్య స్ఫూర్తికీ పెను ముప్పుగా నిలువబోతున్నాయి.

మతం పేరుతో, కులం పేరుతో దేశాన్ని విడగొట్టే యత్నాలతో వచ్చే సాధారణ ఎన్నికలకు రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. కానీ దీనికి పూర్తి భిన్నంగా ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) జాతీయ పార్టీ 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్)గా మారి దేశ ఎన్నికల రణ క్షేత్రంలో దూకుతోంది. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమం ఎజెండాతో వచ్చే ఎన్నికలకు వెళతామని ఖమ్మం సభలో ప్రకటించటం ఆయా వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది.

ప్రాజెక్టులు పచ్చగా మార్చాయి

దేశంలో వరుసగా రెండు సంవత్సరాలు కోవిడ్ సృష్టించిన కల్లోలంతో ప్రపంచ దేశాలన్నీ అతలాకుతలమయ్యాయి. పలు రంగాలు పూర్తిగా దెబ్బతిని ప్రభుత్వాలు నడవడం దుర్లభం అయిపోయింది. కానీ తెలంగాణ లో ఎనిమిదేళ్లుగా అమలవుతున్న సమ్మిళిత అభివృద్ధి పథకాలు తెలంగాణను కోవిడ్ నష్టం నుండి తొందరగానే విముక్తం చేశాయి.

పారిశ్రామిక రంగం కాస్త దెబ్బతిన్నా... వ్యవసాయ రంగం మాత్రం ఆశించిన దానికంటే ఎక్కువగా పురోగతి సాధించింది. అందుకు కారణం... సమృద్ధి వర్షాలతో సముద్రం పాలయ్యే నీటిని బీడు భూములకు మళ్లించటమే. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్ట్... నిరంతరం కరువుతో నకనకలాడే ఉత్తర తెలంగాణను ఇప్పుడు పచ్చని సీమగా మార్చింది. 'మిషన్ కాకతీయ' పాడుపడిన పల్లెల్లో కొత్త కళను తెచ్చింది. ఫలితంగా రాష్ట్రంలో 2021–22లో 378 శాతం వరి ఉత్పత్తి పెరిగి తెలంగాణ ఇప్పుడు 'రైస్‌బౌల్ ఆఫ్ ఇండియా'గా రూపాంతరం చెందింది.

పత్తి ఉత్పత్తి 61 శాతం పెరిగి తెలంగాణ తలసరి ఆదాయ వృద్ధిలో కీలకంగా మారింది.



2020–21లో తెలంగాణ వ్యవసాయం – అనుబంధ రంగాల అదనపు స్థూల విలువ 9.09 శాతం వృద్ధిని సాధించింది. తెలంగాణలో రైతులకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేలు అందిస్తున్నది. పండిన పంటను మద్దతు ధరతో కొనుగోలు కూడా చేస్తున్నది.

సమాఖ్య స్ఫూర్తి చెదరకుండా...

ఇక విద్య, వైద్యంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసి మిషన్ భగీరథతో నూటికి నూరుశాతం గ్రామాలకు రక్షిత మంచినీళ్లందిస్తున్న ఏకైక రాష్ట్రంగా ముందడుగు వేసింది. ఇప్పుడు దేశమంతా తెలంగాణ మోడల్ అభివృద్ధి సంక్షేమం కావాలంటే, వచ్చే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితిని ఆదరించాలని కేసీఆర్ ఇచ్చిన పిలుపును దేశం ఆసక్తిగానే గమనిస్తున్నది.

ఇదే సభలో పాల్గొన్న కేరళ, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు సైతం దేశ సమాఖ్య స్ఫూర్తికి భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఇక ప్రజలపైనే ఉందని పిలుపునిచ్చారు. ఉమ్మడి జాబితాల్లోని అంశాలపై ఇప్పటికే కేంద్రం అంతర్గత భద్రత, వ్యవసాయ, సహకారం, విద్యుత్ తదితర అంశాలపై రాష్ట్రాలతో చర్చించకుండానే చట్టాలను చేసుకుపోతోంది.

అలాగే మరోవైపు రాష్ట్రాలు చేస్తున్న శాసనాలను గవర్నర్‌లతో నియంత్రించే ప్రయత్నాలు చేస్తు న్నది. ఈ తీరు భారత సమాఖ్య స్ఫూర్తికి భంగం కలిగించేలా ఉంది. ఈ నేపథ్యంలో అనేక జాతులు, మతాలు, భాషలు, కులాలు, జీవన విధానాలూ ఉన్న సువిశాల భారత దేశ 'భిన్నత్వంలో ఏకత్వ సంస్కృతి'ని ముందుకు తీసుకు వెళ్లడం ఇప్పుడు అత్యవసరం.

ఈ విధిని నిర్వహించడంతో పాటూ... సమాఖ్య స్ఫూర్తికి దెబ్బ తగలకుండా తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అజెండా దేశమంతా విస్తరించాలంటే ఒక్కసారి భారత రాష్ట్ర సమితికి అవకాశం ఇచ్చి చూడాలి. మతం, కులం పేరుతో రాజకీయాలు చేసే చోట అభివృద్ధి–సంక్షేమంతో వచ్చే గుణాత్మక మార్పుతోనే లౌకిక స్ఫూర్తికి కొత్త శక్తి వస్తుంది.

వ్యాసకర్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ | 92465 26899

అన్నదమ్ముల బంధం

మహా భారతం నీతి కథల పుట్ట. తవ్విన కొద్దీ కొత్త కొత్తవి వింత వింతవి బయట పడుతూనే ఉంటాయి. నేటి కాలానికీ అన్వయించుకోదగ్గ సందేశం వీటిల్లో ఉండటం వీటి ప్రత్యేకత. వాటిల్లో ఒక కథ తాబేలు – ఏనుగుకు సంబంధించినది. ఆది పర్వం ద్వితీయాశ్వాసంలో కశ్యప ప్రజాపతి తన కుమారుడు గరుత్మంతునకు చెబుతాడు దీన్ని.

పూర్వం ఒకప్పుడు ఇద్దరన్నదమ్ములు ఉండేవారు. అన్న పేరు విభావసు. తమ్ముడి పేరు సుప్రతీకుడు. తండ్రి తదనంతరం తనకు సంక్రమించిన ఆస్తి మొత్తం తన దగ్గరే ఉంచుకొని, తమ్ముడికి ఇవ్వవలసింది అన్న పంచి ఇవ్వలేదు. తమ్ముడికి ఓపిక నశించి ఓ రోజు గట్టిగా అడిగాడు. అన్న శీఘ్ర కోపి. కోపం విచక్షణా జ్ఞానాన్ని హరిస్తుంది అని కదా అంటారు. తమ్ముణ్ణి తీవ్ర స్వరంతో శపిస్తాడు. 'నీవు వచ్చే జన్మలో తాబేలుగా పుడతావు' అని. తమ్ముడు ఊరుకోకుండా 'నీవు ఏనుగువై పుడతావు' అని ప్రతి శాపమిస్తాడు. ఆ విధంగా మరుజన్మలో ఒకరు సరస్సులో పెద్ద తాబేలుగా, మరొకరు దాపున ఉన్న అడవిలో పెద్ద ఏనుగుగా పుడతారు. పూర్వ జన్మ సంస్కారం ఎక్కడకు పోతుంది? వారి వెంటే వచ్చింది. ఈ జన్మలో కూడా వారు బద్ధ శత్రువులై ఒకరినొకరు ద్వేషించుకొంటూ, కలహించుకొంటూ ఉంటారు. సరస్సులో ఉన్న తాబేలును చంపాలని ఏనుగు, ఏనుగును చంపాలని తాబేలు ఎప్పుడూ విశ్వ ప్రయత్నం చేస్తుంటాయి. ఇదీ కథ.

జ్యోతిర్మయం

ఈ కథ చెప్పి కశ్యపుడు కొడుకుతో, 'నీవు వెళ్ళి నీ ఆకలి తీరేట్టు ఆ రెండింటినీ భక్షించు' అంటాడు. గరుడుడు తక్షణం ఆ పని చేస్తాడు.

ఈ కథ ఏం చెప్తుంది? సొంత అన్నదమ్ముల మధ్య చిచ్చుకు ఆస్తి పంపకాలు ముఖ్య కారణమౌతాయి. బయట వ్యక్తి ఎవరో అన్నదమ్ముల తగాదాల్లో తలదూర్చి ఇద్దరినీ నష్టపరచి, తాను లాభం పొందుతాడు – తాబేలు, ఏనుగు గొడవల్లో గరుత్మంతుడు లాభం పొందినట్లు. ఆస్తి తగాదాలు ఏళ్ళ తరబడి కొనసాగుతాయి. తరాలు మారినా ద్వేషం చల్లారకుండా రాజుకొంటూనే ఉంటుంది. అలా కాకుండా ఉండాలంటే, తమ్ముల పట్ల అన్న... తండ్రిలా ప్రవర్తించాలి. తండ్రి లేని లోటు తీర్చాలి. శ్రీరాముడు తమ్ముల పట్ల చూపిన పితృవాత్సల్యం, తమ్ములు శ్రీరాముని పట్ల చూపిన ప్రేమ, గౌరవాలు ఈ కాలంలో అందరికీ ఆదర్శం కావాలి.

– డీవీ సుబ్బారావు

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘ మాసం,, తిథి: శు.పంచమి సా.4.50 వరకు, తదుపరి షష్ఠి, నక్షత్రం: ఉత్తరాభాద్ర రా.1.11 వరకు, తదుపరి రేవతి, వర్జ్యం: ప.11.21 నుండి 12.54 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.22 నుండి 11.07 వరకు, తదుపరి ప.2.50 నుండి 3.33 వరకు, అమృతఘడియలు: రా.8.33 నుండి 9.32 వరకు, వసంతపంచమి, శ్రీపంచమి; రాహుకాలం: ప.1.30 నుండి 3.00 వరకు, యమగండం: ఉ.6.00 నుండి 7.30 వరకు, సూర్యోదయం: 6.38, సూర్యాస్తమయం: 5.48

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 425 9899

గుండెపోటుతో భూ నిర్వాసితుని మృతి

- ఇల్లు ఖాళీచేయాలని అధికారులు నోటీసు ఇవ్వడంతో మనస్తాపం
- మృతదేహంతో బీఎన్ తిమ్మాపూర్ గ్రామస్తుల ధర్నా



రోడ్డుపై ధర్నా చేస్తున్న మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు



జూపల్లి నర్సింహ

భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన బీఎన్ తిమ్మాపూర్‌లో బుధవారం విషాదం చోటుచేసుకుంది. రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న తమ భూములు, ఇళ్లకు పరిహారం ఇవ్వాలని బీఎన్ తిమ్మాపూర్ గ్రామ భూ నిర్వాసితులు 58 రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయితే ఇదేమీ పట్టించుకోకుండా ఈ నెల 24న రెవెన్యూ అధికారులు వారికి ఇళ్లు ఖాళీచేయాలని నోటీసులు ఇచ్చేందుకు వెళ్లారు. దీంతో పరిహారం ఇవ్వకుండా.. ఇల్లు ఖాళీచేయమంటున్నారని మనస్తాపం చెందిన జూపల్లి నర్సింహ(46) అనే వ్యక్తి బుధవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. మృతునికి చెందిన అర ఎకరం భూమి రిజర్వాయర్ ముంపు కింద పోతుండడంతో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.

మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా

గ్రామస్తులంతా నర్సింహ మృతదేహంతో కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గ్రామస్తులు మాసుకుంట వద్ద హైదరాబాద్‌-వరంగల్ రోడ్డుపై ఆందోళనకు దిగారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. సుమారు రెండు గంటల పాటు వీరి ఆందోళన కొనసాగింది. ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు గ్రామస్తుల వద్దకు చేరుకుని.. మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఎంపీటీసీ ఉడుత శారదా అంజనేయులు, సర్పంచ్ లతరాజు తదితరులు పాల్గొన్నారు.

1,53,05,150

రాష్ట్రంలో మొత్తం వాహనాల సంఖ్య

- రాష్ట్రం ఏర్పడ్డ ఎనిమిదిన్నరేళ్లలో రెట్టింపును మించి పెరుగుదల
- నెలకు సగటున 80 వేల కొత్త వాహనాలు రోడ్లపైకి..



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ గత ఎనిమిదిన్నరేళ్లలో రాష్ట్రంలో వాహనాలు రెట్టింపును మించి పెరిగాయి. సరిగ్గా ఆరేళ్ల క్రితం రాష్ట్రంలో వాహనాల సంఖ్య కోటి మార్కును దాటగా, ఇప్పుడది కోటిన్నరను దాటిపోయింది. రాష్ట్రం ఆవిర్భవించిన 2014 జూన్‌లో తెలంగాణ ప్రాంతంలో మొత్తం వాహనాలు 71,54,667 మాత్రమే కావడం గమనార్హం. కాగా ఈ ఎనిమిదిన్నరేళ్లలో ఏకంగా 81,50,483 పెరిగాయి. ప్రతి నెలా సగటున 80 వేల కొత్త వాహనాలు రోడ్డెక్కాయి. ఈ పెరుగుదల ఇలాగే కొనసాగితే మరో ఐదేళ్లలో రెండు కోట్లకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

పోటాపోటీగా ద్విచక్రవాహనాలు, కార్లు

గతంలో ఇంటింటికీ ఓ సైకిల్ ఉండగా, ఇప్పుడా స్థానాన్ని ద్విచక్రవాహనాలు ఆక్రమించాయి. కొందరికి రెండు కూడా ఉంటున్నాయి. కార్ల కొనుగోళ్లు కూడా పోటీ పడుతున్నట్టుగా పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 84 లక్షల గృహాలుండగా, ఈ నెల 23 వరకు అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం ద్విచక్ర వాహనాల సంఖ్య 1,12,90,406కు చేరుకుంది. 2014 జూన్‌లో తెలంగాణలో 8,84,870 కార్లు ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 19,84,059కు చేరింది. కోవిడ్ సమయంలో సెకండ్ హ్యాండ్ వాహనాల క్రయవిక్రయాలు విపరీతంగా సాగగా, కొత్త వాహనాల అమ్మకాలు కాస్త తగ్గాయి. అయితే గతేడాది కొత్త వాహనాల విక్రయం బాగా పెరగటంతో వాహనాల సంఖ్యలో పెరుగుదల ఊపందుకుంది. ఏడాదిలో 5.61 లక్షల ద్విచక్ర వాహనాలు, 1.52 లక్షల కార్లు కొత్తగా వచ్చి చేరా యి.

క్యాబ్ సంస్కృతి పెరుగుదలతో..

రాష్ట్రంలో క్యాబ్‌ల వాడకం గణనీయంగా పెరిగింది. గతంలో ఆటోలు తప్ప క్యాబ్‌లు నామమాత్రంగానే ఉండేవి. ఇప్పుడు వాటి సంఖ్య భారీగా పెరిగింది. 2014 నాటికి రాష్ట్రంలో కేవలం 49 వేలు మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.18 లక్షలకు చేరుకున్నాయి. ఆరుగురు కంటే ఎక్కువమంది ప్రయాణించే మ్యాక్సీ క్యాబ్‌లు అప్పట్లో 6,390 మాత్రమే ఉండగా, ఇప్పుడు 30,904కు చేరుకున్నాయి.

ఎలక్ట్రిక్ వాహనాల జోరు

చమురు ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో గత ఏడాది ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. వీటి కొనుగోళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా. ప్రస్తుతం రాష్ట్రంలో 45 వేల ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలుండగా, ఎలక్ట్రిక్ కార్లు 4 వేలను దాటాయి. 2014లో వాటి సంఖ్య సున్నా.

ఆర్టీసీ బస్సుల సంఖ్యే తగ్గింది..

అన్ని రకాల కేటగిరీ వాహనాలు గత ఎనిమిదిన్నరేళ్లలో దాదాపు రెట్టింపు అవటమో, అంతకుమించి పెరగటమో జరగ్గా.. ఆర్టీసీ బస్సుల సంఖ్య మాత్రం భారీగా తగ్గిపోయింది. రాష్ట్రం ఏర్పడ్డ సమయంలో తెలంగాణ ఆర్టీసీ వద్ద 10,579 బస్సులు ఉండేవి. రవాణాశాఖ లెక్కల ప్రకారం ప్రస్తుతం వాటి సంఖ్య 9,400 మాత్రమే. కొత్త బస్సుల కొనుగోలు అంతంత మాత్రంగానే ఉండటం, నడిచే పరిస్థితి లేని బస్సులను తుక్కుగా మార్చాల్సి రావటంతో వాటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. వ్యక్తిగత వాహనాల సంఖ్య పెరగటానికి ఇదీ ఒక కారణమని నిపుణులు చెపుతున్నారు.

పిల్లల్లో పోషకాహార లోపం

రాష్ట్రంలో 1.20 లక్షల మందిలో గుర్తింపు

- మొత్తం 12.18 లక్షల మంది పిల్లలకు న్యూట్రిషన్ సప్లిమెంటరీలు
- సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ కింద 4.92 లక్షల మంది తల్లుల నమోదు
- మహిళల్లో 57%, పురుషుల్లో 15% మందికి రక్తహీనత
- తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ –2022 వెల్లడి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. మొత్తం 1.20 లక్షల మందిలో పోషకాహార లోపం ఉందని తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ (గణాంక నివేదిక)-2022 వెల్లడించింది. రాష్ట్రంలో మొత్తం 19.79 లక్షల మంది పిల్లలు ఉంటే, అందులో 6.09 శాతం మంది పోషకాహార (న్యూట్రిషన్) లోపంతో బాధపడుతున్నారు. 1.83 శాతం మంది తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని నివేదిక పేర్కొంది. కాగా 12.18 లక్షల మంది పిల్లలు న్యూట్రిషన్ సప్లిమెంటరీలు (అదనపు పోషకాలు) తీసుకుంటున్నారు. అత్యధికంగా సిద్దిపేట జిల్లాలో 78.4 శాతం మంది పిల్లలు సప్లిమెంటరీలు తీసుకుంటుండగా, అత్యంత తక్కువగా కామారెడ్డి జిల్లాలో 20.9 శాతం మంది తీసుకుంటున్నారు.2021-22 లెక్కల ప్రకారం రాష్ట్రంలో 4.92 లక్షల మంది తల్లులు సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ కింద నమోదయ్యారు. అందులో 2.58 లక్షల మంది న్యూట్రిషన్ సప్లిమెంటరీలు తీసుకుంటున్నారని నివేదిక వెల్లడించింది. న్యూట్రిషన్ సప్లిమెంటరీలు తీసుకునేవారిలో అత్యధికంగా జగిత్యాలలో 62.9 శాతం మంది ఉండగా, అత్యంత తక్కువగా కామారెడ్డి జిల్లాలో 26.9 శాతం మంది ఉన్నారు.

97,448 మందికి కేసీఆర్ కిట్...

రాష్ట్రంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు నాటికి 97,448 మందికి కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. కేసీఆర్ కిట్ పథకం 2017 జూన్ రెండో తేదీన ప్రారంభమైన సంగతి తెలిసిందే. మాతృత్వ, శిశు మరణాల రేటును తగ్గించాలన్న ఉద్దేశంతో దీన్ని ప్రారంభించారు. మగ బిడ్డ పుడితే రూ.12 వేలు, ఆడపిల్ల పుడితే రూ.13 వేలు తల్లులకు అందజేస్తున్నారు. అలాగే టవళ్లు, సబ్బులు, పౌడర్‌తో కూడిన కిట్‌ను కూడా ఇస్తున్నారు.

నివేదికలోని ముఖ్యాంశాలు...

- జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 (ఎన్‌ఎఫ్ హెచ్‌ఎస్-5) ప్రకారం రాష్ట్రంలో 6-59 నెలల మధ్య చిన్నారుల్లో 70 శాతం మంది రక్తహీన తతో బాధపడుతున్నారు. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-4 ప్రకారం అది 60.7 శాతంగా ఉంది.
- ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5 ప్రకారం రాష్ట్రంలో 15-49 ఏళ్ల మధ్య వయస్సుగల గర్భిణుల్లో 53.2 శాతం మందిలో రక్తహీనత నమోదయ్యింది.
- అన్ని కేటగిరీలకు చెందిన 15-49 ఏళ్ల మధ్య వయస్సుగల మహిళల్లో 57.6 శాతం మంది, పురుషుల్లో 15.3 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు.
- మహిళల్లో అత్యంత తీవ్రమైన బ్లడ్ షుగర్ లెవల్స్ ఉన్నవారు ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-4 ప్రకారం 3.9 శాతం మంది ఉండగా, ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5 ప్రకారం 7 శాతం ఉన్నారు.
- పురుషుల్లో ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-4 ప్రకారం అత్యంత తీవ్రమైన బ్లడ్ షుగర్ లెవల్స్ ఉన్నవారు 4.1 శాతం ఉండగా, ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5 ప్రకారం రెట్టింపునకు పైగా 9.3 శాతం ఉన్నారు.
- ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-4 ప్రకారం మహిళల్లో మధ్యస్తం నుంచి తీవ్రమైన బీపీ ఉన్నవారు 1.7 శాతం ఉండగా, ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5 ప్రకారం ఏకంగా 6.3 శాతం ఉన్నారు.
- ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-4 ప్రకారం పురుషుల్లో మధ్యస్థం నుంచి తీవ్రమైన బీపీ ఉన్నవారు 3.5 శాతం ఉండగా, ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5 ప్రకారం 8.1 శాతం ఉన్నారు.
- రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ లబ్ధిదారులు 1.33 లక్షల మంది ఉన్నారు.

ముంపుపై జాయింట్ సర్వేకి ఓకే

- పోలవరం ముంపుపై తెలంగాణ విజ్ఞప్తిని అంగీకరించిన సీడబ్ల్యూసీ
- ముర్రేడు, కిన్నెరసాని సహా మరో ఆరు వాగుల నీటి ప్రవాహాల ప్రభావంపైనా సర్వే
- పోలవరంపై జరిగిన భేటీలో నిర్ణయం



ఢిల్లీలో పోలవరం ముంపు సమస్యపై చర్చిస్తున్న తెలంగాణ, ఏపీ అధికారులు

సాక్షి, న్యూఢిల్లీ: ఏపీ ప్రభుత్వం చేపట్టిన పోలవరం ప్రాజెక్టు పూర్తి నిల్వ స్థాయి సామర్థ్యం (ఎఫ్‌ఆర్ఎల్)తో తెలంగాణలో ప్రభావితమయ్యే ప్రాంతాల సర్వేకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) అంగీకరించింది. పోలవరం ఎఫ్‌ఆర్ఎల్‌తో ఉండే ముంపుపై తెలంగాణ చూపిన ఆధారాలను పరిగణనలోకి తీసుకున్న సీడబ్ల్యూసీ పోలవరం అథారిటీ ఆధ్వర్యంలో తక్షణమే జాయింట్ సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. బుధవారం సీడబ్ల్యూసీ చైర్మన్ కుష్విందర్‌వోరా అధ్యక్షతన పోలవరం ప్రాజెక్టు ముంపు సమస్యలపై అంతర్రాష్ట్ర సమావేశాన్ని ఢిల్లీలోని తన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ తరపున ఇంజనీర్ ఇన్ చీఫ్ నాగేంద్ర రావు, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, సీఎం ఓఎస్డీ శ్రీధర్ రావు దేశ్‌పాండే, ఇంటర్ స్టేట్ గోదావరి డైరెక్టర్ సుబ్రమణ్య ప్రసాద్, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ తరపున ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణ రెడ్డి, పోలవరం చీఫ్ ఇంజనీర్ సుధాకర్, ఒడిశా తరపున ఇంజనీర్ ఇన్ చీఫ్ అశు తోష్ దాస్, పోలవరం అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

ఆధారాలు ముందుకు..

తెలంగాణ కొన్నేళ్లుగా పోలవరం ముంపు ప్రాంతాల జాయింట్ సర్వేను కోరుతుండగా, దీనికి తగిన ఆధారాలు చూపించాలని ఏపీ సహా సీడబ్ల్యూసీ చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రతినిధులు అన్ని ఆధారాలను కేంద్ర జలసంఘం చైర్మన్ ముందు ఉంచారు. కొత్తగూడెం జిల్లాలో బూర్గంపాడు, భద్రాచలం మండలాల్లోని 6 గ్రామాల్లో 899 ఎకరాల భూమి ముంపు పరిధిలోకి వస్తుందని సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లలో మార్క్ చేసిన వివరాలు అందించారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న సీడబ్ల్యూసీ చైర్మన్ పోలవరం అథారిటీ ఆధ్వర్యంలో తక్షణమే సంయుక్త సర్వే చేపట్టాలని నిర్ణయించారు. దీనికి ఆంధ్రప్రదేశ్ సహకరించాలని కోరారు. ఇక భద్రాచలంలోని 8 అవుట్ ఫాల్ తూముల విషయంలో కూడా తెలంగాణ చూపించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకొని సంయుక్త సర్వే నిర్వహించాలని నిర్ణయించారు.

రెండు వాగులపై ప్రభావం

ఎన్జీటీ ఆదేశాల మేరకు గతంలో పోలవరం ప్రాజెక్టులో ఎఫ్‌ఆర్ఎల్ వద్ద నీరు నిల్వ ఉన్నప్పుడు ముర్రేడు, కిన్నెరసాని వాగుల నీటి ప్రవాహాలపై ఉండే ప్రభావాలను అంచనా వేయాలని సీడబ్ల్యూసీ ఆదేశించింది. ఎన్జీటీ ఆదేశాల మేరకు ఈ రెండు వాగులపై సంయుక్త సర్వే జరిపి ముంపు ప్రభావం ఉందని గుర్తించారు. ఆ ప్రభావిత ప్రాంతాలతోపాటు అదనంగా మొదటి దశలో మరో 6 పెద్ద వాగులపై ఉండే ప్రభావాన్ని అంచనా వేసే ప్రక్రియ చేపట్టాలని ఏపీకి సూచించింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే పోలవరం ప్రాజెక్టు వలన కలిగే ప్రభావాలను అధ్యయనం చేసి తగిన రక్షణ చర్యలు చేపట్టాలని మాత్రమే కోరుతోందని ఇంజనీర్ ఇన్ చీఫ్ నాగేంద్ర రావు స్పష్టం చేశారు. ఒడిశా ఈఎన్‌సీ అశుతోష్ దాస్ మాట్లాడుతూ, గత జూలై 22నాటి వరదలను దృష్టిలో ఉంచుకొని ఒడిశాలో పోలవరం ప్రభావాన్ని మరోసారి కొత్తగా అధ్యయనం చేసి రక్షణ చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్ ప్రతినిధులు హాజరుకాలేదు.

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ
(విద్యుత్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం పరిధిలోని చట్టబద్ధ సంస్థ)
4వ అంతస్తు, సేవా భవన్, R.K పురం, న్యూ ఢిల్లీ-110066
www.beeindia.gov.in, ఫోన్: 011-26766700

ప్రకటన

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ, న్యూ ఢిల్లీలో ఎనర్జీ డేటా మేనేజ్‌మెంట్ యూనిట్ (EDMU) కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్టార్ ఎక్స్‌పర్ట్స్ / సీనియర్ సెక్టార్ ఎక్స్‌పర్ట్స్ నియామకం కోసం 22-12-2022న వార్తా పత్రికలలో ప్రచురించబడిన ప్రకటనను రిఫర్ చేయండి.
దరఖాస్తు దాఖలు కోసం ఆఖరి తేది 06 ఫిబ్రవరి 2023 వరకు పొడిగించబడింది. ఏదేని తదుపరి అప్‌డేట్ కోసం BEE వెబ్‌సైట్ www.beeindia.gov.in ను క్రమం తప్పకుండా చూడండి.
సెక్రటరీ
CBC 34106/12/0036/2223



క్లుప్తంగా

మరోసారి 36 ఉపగ్రహాలు

ప్రయోగానికి 'వన్‌వెబ్‌' ఏర్పాట్లు

న్యూఢిల్లీ: ఒకేసారి 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించేందుకు గ్లోబల్‌ కమ్యూనికేషన్స్‌ నెట్‌వర్క్‌ సంస్థ వన్‌వెబ్‌ సిద్ధమవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఇస్రో వాహక నౌక మార్క్‌–3 నుంచి ఈ ఏడాది మార్చి తొలి వారంలో ఈ ప్రయోగం చేపట్టనున్నారు. 36 ఉపగ్రహాలు తమ ఫ్యాక్టరీ నుంచి బయలుదేరాయని, వాటి గమ్యస్థానం భారత్‌ అంటూ వన్‌వెబ్‌ చీఫ్‌ టెక్నాలజీ ఆఫీసర్‌ మాసిమిలియానో లాడోవెజ్‌ ట్వీట్‌ చేశారు. వన్‌వెబ్‌ సంస్థ గత అక్టోబర్‌ 22న శ్రీహరికోటలో ఇస్రో వాహక నౌక ఎల్‌వీఎం–3 నుంచి 36 శాటిలైట్లను అంతరిక్షంలోకి ప్రయోగించడం తెలిసిందే.

ఉక్రెయిన్‌కు అత్యాధునిక యుద్ధ ట్యాంకులు: జర్మనీ

బెర్లిన్‌: తమ మిత్ర దేశాలకు కచ్చితంగా సహకరిస్తామని జర్మనీ చాన్స్‌లర్‌ ఒలాఫ్‌ షోల్జ్‌ హామీ ఇచ్చారు. రష్యా సైన్యంపై పోరాడుతున్న ఉక్రెయిన్‌కు అత్యాధునిక లియోపార్డ్‌–2 ఏ6 యుద్ధ ట్యాంకులు అందజేస్తామని బుధవారం ప్రకటించారు. ఉక్రెయిన్‌కు తమ సొంత ఆయుధాగారం నుంచి తొలుత ఒక కంపెనీలు ట్యాంకులను (14 వాహనాలు) పంపించనున్నట్లు జర్మనీ ప్రభుత్వం ఒక తాజాగా ప్రకటనలో వెల్లడించింది. ఉక్రెయిన్‌కు మొత్తం 88 యుద్ధ ట్యాంకులను త్వరలో సమకూర్చాలని జర్మనీతోపాటు మిత్రదేశాలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఉక్రెయిన్‌కు సాయం అందించే విషయంలో తమ మిత్ర దేశాలతో కలిపి పని చేస్తున్నామని ఒలాఫ్‌ షోల్జ్‌ వెల్లడించారు. తమ దేశంలో తయారైన అత్యాధునిక యుద్ధ ట్యాంకులను ఉక్రెయిన్‌ సైన్యం మరోసారి రష్యా సేనలపై ఎక్కుపెట్టబోతోందని జర్మనీ సైనికాధికారి ఎకెహార్ట్‌ బ్రోస్‌ చెప్పారు. రష్యా దండయాత్రను అడ్డుకొనేలా ఉక్రెయిన్‌కు బాసటగా నిలవాల్సిన బాధ్యత పశ్చిమ దేశాలపై ఉందన్నారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్‌కు అందుతున్న విదేశీ సైనిక సాయంపై రష్యా అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్‌ ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ దేశాలు వినాశకరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాయని హెచ్చరించారు.

పాక్‌ ప్రభుత్వోద్యోగుల జీతంలో 10 శాతం కోత !

ఇస్లామాబాద్‌: ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్తాన్‌ ప్రభుత్వోద్యోగుల జీతభత్యాల్లో 10 శాతం కోత పెట్టాలని యోచిస్తోందట! మంత్రుల ఖర్చులను 15 శాతం తగ్గించాలని, స్వతంత్ర మంత్రులు, సహాయక మంత్రులు, సలహాదారులను 78 నుంచి 30కి కుదించాలని ప్రధాని షహబాజ్‌ షరీఫ్‌ ఏర్పాటుచేసిన జాతీయ వ్యయ నియంత్రణ కమిటీ యోచిస్తోంది. ఈ మేరకు ప్రధానికి తుది నివేదిక ఇవ్వనుందని జియో న్యూస్‌ కథనం పేర్కొంది.

గణతంత్ర పరేడ్‌లో... స్వదేశీ వెలుగులు

గర్జించనున్న మేడిన్‌ ఇండియా ఆయుధాలు ● తొలిసారి స్వదేశీ తుపాకులతో గౌరవ వందనం

74వ గణతంత్ర వేడుకలు స్వదేశీ వెలుగులతో మెరవనున్నాయి. సంప్రదాయ గౌరవ వందనంలో బ్రిటిష్‌ కాలపు 25–పౌండర్‌ గన్స్‌ స్థానంలో స్వదేశీ 105 ఎంఎం తుపాకులు సగర్వంగా గర్జించనున్నాయి. పరేడ్‌లో ప్రదర్శించే ఆయుధాలన్నీ మన దేశంలో తయారైనవే! బ్రిటన్‌ వలస పాలన నీడల నుంచి బయటపడి పూర్తిగా భారతీయత ఉట్టిపడేలా ఆత్మనిర్భర్‌ భారత్‌ సత్తాను సగర్వంగా చాటేలా గణతంత్ర వేడుకలను జరిపేందుకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. చైనాతో ఉద్రిక్తతల వేళ మన సాయుధ సత్తాను చాటడానికి కవాతులో మేడిన్‌ ఇండియా ఆయుధాలను ప్రదర్శించబోతున్నారు. ఇండిగ్రేటెడ్‌ గైడెడ్‌ మిస్సైల్‌ డెవలప్‌మెంట్‌ ప్రోగ్రాంలో భాగంగా దేశీయంగా అభివృద్ధి చేసిన అగ్ని, ఆకాశ్, నాగ్‌ క్షిపణులతో పాటు బ్రహ్మోస్, అర్జున్‌ యుద్ధ ట్యాంకులు, ప్రచండ హెలికాప్టర్లు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి...



బ్రహ్మోస్

ప్రపంచంలో మొట్టమొదటి సూపర్‌సోనిక్‌ క్రూయిజ్‌ క్షిపణి. భారత రక్షణ అభివృద్ధి పరిశోధన రంగ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన బ్రహ్మోస్‌ను విమానాలు, నౌకలు, జలాంతర్గాములు, భూ ఉపరితలం... ఇలా ఎక్కడి నుంచైనా ప్రయోగించవచ్చు. ధ్వని కంటే మూడు రెట్లు వేగంతో ప్రయాణించగలదు. వంద శాతం కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదిస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన క్షిపణిగా గుర్తింపు పొందింది. శత్రు దేశాల రాడార్‌ల నుంచి కూడా సులభంగా తప్పించుకోగల ఈ క్షిపణి శత్రు దేశాల వెన్నులో వణుకు పుట్టిస్తోంది.

అగ్ని



దివంగత రాష్ట్రపతి అబ్దుల్‌ కలాం ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన క్షిపణి. కాలక్రమేణా ఆధునిక సాంకేతితతో రూపు మార్చుకుంటూ వచ్చింది. అగ్ని 5 వెర్షన్లను రూపొందించిన తర్వాత ఇటీవల అణ్వాయుధ సామర్థ్యంతో అగ్ని ప్రైమ్‌ ఖండాంతర క్షిపణిని తయారు చేశారు. 2 వేల కి.మీ. దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలదు.

నాగ్‌



శత్రు యుద్ధ ట్యాంకులను ధ్వంసం చేయడానికి రూపొందించిన క్షిపణి. రాత్రి పూట కూడా సమర్థంగా పని చేయగలదు. 4 కి.మీ. దూరంలోని ట్యాంకుల్ని గురి తప్పకుండా నాశనం చేస్తుంది. ఒకసారి పేల్చితే లక్ష్యాన్ని దానంతట అదే వేటాడుతూ వెళ్లే సామర్థ్యం ఉంది. బరువు తక్కువ గనుక దీన్ని మోసుకుపోవడం కూడా సులభం.

ప్రచండ



ఎత్తైన పర్వత ప్రాంతాల్లో మోహరించగలిగే తేలికపాటి హెలికాప్టర్. హిందూస్తాన్‌ ఏరోనాటిక్స్‌ లిమిటెడ్‌ (హాల్‌) అభివృద్ధి చేసింది. సముద్రమట్టానికి 16,400 అడుగుల ఎత్తులో అలవోకగా టేకాఫ్, ల్యాండింగ్‌ ప్రత్యేకత. దీనితో రెండు శక్తిమంతమైన ఇంజిన్లు, అత్యంత ఆధునిక సౌకర్యాలుంటాయి. రాత్రి పూట కొండల మధ్య ప్రయాణించగలిగే సత్తాతో పాటు నిమిషానికి 800 రౌండ్లు కాల్పులు జరిపే సామర్థ్యముంది. చైనా డ్రోన్లను కూడా కూల్చివేయగలవు. నేలపై ఉన్న ట్యాంకర్లను సైతం ధ్వంసం చేయగలవు.

ఆకాశ్‌




ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించిన భారత్‌ తొలి క్షిపణి ఆకాశ్‌. భూతలం నుంచి గగనతలానికి ప్రయోగించే ఈ క్షిపణి 25 కి.మీ. దూరంలోని లక్ష్యాలను కచ్చితంగా ఛేదించగలదు. 95% పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు. ఇందుకు పాతికేళ్లు పట్టింది. 2014లో వైమానిక దళానికి, 2015లో ఆర్మీకి అందజేశారు. వీటిని విదేశాలకు విక్రయించడానికీ సన్నాహాలు జరుగుతున్నాయి.

కే–9 వజ్ర



స్వీయ చోదక శతఘ్ని వ్యవస్థ. 2018లో తొలిసారిగా ఆర్మీకి అందజేశారు. మైదాన ప్రాంతాల్లో అత్యంత సమర్థంగా పని చేస్తుంది. ప్రస్తుతం లద్దాఖ్‌ సరిహద్దుల్లో మోహరించారు. 155 ఎంఎం కెనాన్‌ కలిగిన ఈ శతఘ్ని 18 నుంచి 52 కి.మీ. దూరం దాకా గుళ్ల వర్షం కురిపించగలదు. దీనికున్న అత్యంత శక్తిమంతమైన ఇంజిన్‌ గంటకి 67 కి.మీ. వేగంతో పని చేస్తుంది.

అర్జున్‌



ఈ యుద్ధ ట్యాంకు సరిహద్దుల్ని కాపుకాసే విశ్వసనీయమైన నేస్తం. 2011లో మన అమ్ముల పొదిలో చేరింది. దీని ఫీచర్లను మరింత ఆధునీకరించి అర్జున్‌ ఎంకే1ఏను అభివృద్ధి చేశారు. రాత్రిళ్లు సమాన సామర్థ్యంతో పని చేయడం దీని ప్రత్యేకత. బరువు తక్కువ కావడంతో మైదాన, కొండ ప్రాంతాల్లో ఒకేలా కదలగలవు. చెన్నైలోని హెవీ వెహికల్స్‌ ఫ్యాక్టరీ దీన్ని తయారు చేసింది.

ఇంకా ఏఎల్‌హెచ్‌ ధ్రువ్, ఏఎల్‌హెచ్‌ రుద్ర తదితరాలను కూడా పరేడ్‌లో ప్రదర్శిస్తారు. ఇక ఈసారి రిపబ్లిక్‌ డే పరేడ్‌లో కొత్తగా సైన్యంలో చేర్చుకున్న అగ్నివీరులు అదనపు ఆకర్షణ కానున్నారు. సరిహద్దు భద్రతా బలగాల్లో పనిచేస్తున్న మహిళా కమాండర్లు, నేవీలో సేవలందిస్తున్న 144 మంది మహిళా అధికారులు నారీశక్తిని సగర్వంగా చాటనున్నారు.

రక్షణ రంగానికి స్వదేశీ హంగులు

ప్రధానిగా నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టాక రక్షణ రంగంలో స్వావలంబనకు అత్యధిక ప్రాధాన్యమిచ్చారు. ఆయుధాల కోసం విదేశాల మీద ఆధారపడటం తగ్గించి దేశీయంగా తయారు చేయడంపై దృష్టి కేంద్రీకరించారు. రష్యా వంటి దేశాల సాంకేతిక సహకారంతో దేశీయంగా ఆయుధాల ఉత్పత్తి ముమ్మరమైంది. 2021లో సాయుధ బలగాలు తమకు కేటాయించిన నిధుల్లో 64% స్వదేశీయంగా తయారైన ఆయుధాల కొనుగోలుకు వినియోగిస్తే గతేడాది 68% నిధులు వినియోగించాయి. ఆర్మీ అత్యధికంగా 72% నిధులను మేడిన్‌ ఇండియా ఆయుధాలపైనే వెచ్చించింది. దేశీయంగా రక్షణ పరికరాల ఉత్పత్తి విలువను 2025 కల్లా 2,500 కోట్ల డాలర్లకు తీసుకువెళ్లే లక్ష్యం దిశగానూ వడివడిగా అడుగులు పడుతున్నాయి.

– సాక్షి, నేషనల్‌ డెస్క్‌

ప్రాంతీయ భాషల్లో సుప్రీం తీర్పులు

నేటి నుంచే..

న్యూఢిల్లీ: ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నుంచి సర్వోన్నత న్యాయస్థానం పౌరులకు కొత్త వెసులుబాటు కల్పించనుంది. షెడ్యూల్డ్‌ భాషల్లోనూ న్యాయస్థానం తీర్పులను వెలువరిస్తామని బుధవారం సుప్రీంకోర్టు తెలిపింది. ఎలక్ట్రానిక్‌ సుప్రీంకోర్టు రిపోర్ట్స్‌(ఈ–ఎస్‌సీఆర్‌) ప్రాజెక్టులో భాగంగా ఇకపై రాజ్యాంగంలో పేర్కొన్న 22 భాషల్లోనూ తీర్పులను అందుబాటులో ఉంచుతామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ డీవై చంద్రచూడ్‌ తెలిపారు. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చబడిన తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కశ్మీరీ, కొంకణి, మలయాళం, మణిపురి, మరాఠీ, నేపాలీ, ఒరియా, పంజాబీ, సంస్కృతం, సింధీ, ఉర్దూ, బోడో, సంథాలీ, మైథిలీ, డోగ్రీ భాషల్లో తీర్పులను ప్రజలు ఉచితంగా పొందొచ్చు. ' ఈ–ఎస్‌సీఆర్‌ ప్రాజెక్ట్‌ ద్వారా 34,000 తీర్పులు పొందొచ్చు. వాటిలో ఇప్పటికే 1,268 తీర్పులు ప్రాంతీయ భాషల్లోనూ ఉన్నాయి. తీర్పుల్లో 1091 హిందీలో, 21 ఒడియాలో, 14 మరాఠీ, 4 అస్సామీ, ఒకటి గారో, 17 కన్నడ, ఒకటి ఖాసీ, 29 మలయాళం, 3 నేపాలీ, 4 పంజాబీ, 52 తమిళం, 28 తెలుగు, 3 ఉర్దూ భాషల్లో ఉన్నాయి.' గురువారం నుంచి 13 భాషల్లో 1,268 తీర్పులు సుప్రీంకోర్టు వెబ్‌సైట్, మొబైల్‌ యాప్, నేషనల్‌ జ్యుడీషియల్‌ డాటా గ్రిడ్‌ వెబ్‌సైట్‌లో జనవరి 26వ తేదీ నుంచి అందుబాటులో వస్తాయి. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీదాకా వెలువరిచిన తీర్పులను న్యాయవాదులు, లా విద్యార్థులు, సాధారణ జనం అందరూ వీటిల్లో ఉచితంగా చూసుకోవచ్చు' అని సీజే చెప్పారు.

'జామియా'లో డాక్యుమెంటరీ కలకలం

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై 'ఇండియా: ద మోదీ క్వశ్చన్‌' పేరిట బీబీసీ రూపొందించిన వివాదాస్పద డాక్యుమెంటరీని ప్రదర్శించేందుకు విద్యార్థి సంఘం నాయకులు ఏర్పాట్లు చేయడం ఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలో కలకలం రేపింది. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఈ డాక్యుమెంటరీ ప్రదర్శిస్తామని స్టూడెంట్స్‌ ఫెడరేషన్‌ ఆఫ్‌ ఇండియా(ఎస్‌ఎఫ్‌ఐ) నేతలు ప్రకటించారు. దీంతో పలువురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


డాక్యుమెంటరీ ఎందుకొచ్చింది?

తిరువనంతపురం: బీబీసీ డాక్యుమెంటరీని కేరళ గవర్నర్‌ ఆరిఫ్‌ మొహమ్మద్‌ ఖాన్‌ తప్పుబట్టారు. 'జీ20 కూటమికి భారత్‌ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన ఇదే సమయానికి బీబీసీ డాక్యుమెంటరీ తేవడం ఏంటి?' అని ప్రశ్నించారు.

ములాయంకు పద్మవిభూషణ్‌

ఆరుగురికి రెండో అత్యున్నత పురస్కారం ● 9 మందికి పద్మభూషణ్‌ ● 91 మందికి పద్మశ్రీ


మహాలనబిస్‌


శ్రీనివాస్‌ వర్ధన్‌


బాలకృష్ణ దోషీ


ఎస్‌ఎల్‌ భైరప్ప


దీపక్‌ధర్‌


సుమన్‌ కల్యాణ్‌పుర్‌


కపిల్‌ కపూర్‌

సాక్షి, న్యూఢిల్లీ: 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రతిష్టాత్మక పద్మ పురస్కారాలను ప్రకటించింది. 2023 సంవత్సరానికి ఆరుగురికి దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్‌ దక్కింది. 9 మందికి పద్మభూషణ్, 91 మంది పద్మశ్రీ అవార్డులు దక్కాయి. అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ఈసారి ఎవరికీ ప్రకటించలేదు. ఇటీవల మరణించిన ఉత్తరప్రదేశ్‌ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ దివంగత నేత ములాయంసింగ్‌ యాదవ్‌తో పాటు ప్రముఖ తబల వాయిద్య కళాకారుడు జాకీర్‌ హుస్సేన్, మాజీ విదేశాంగ మంత్రి, కర్ణాటక మాజీ సీఎం ఎస్‌ఎం కృష్ణ పద్మ విభూషణ్‌ గ్రహీతల్లో ఉన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చినజీయర్‌ స్వామితో పాటు ప్రఖ్యాత పారిశ్రామికవేత్త కుమారమంగళం బిర్లా, సుధామూర్తి, గాయకురాలు వాణీ జయరాం తదితరులు పద్మభూషణ్‌ పురస్కారానికి ఎంపికైన వారిలో ఉన్నారు. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి 10 మందికి పద్మశ్రీ పురస్కారం లభించింది. వీరిలో ఏపీ నుంచి ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, సామాజిక సేవకుడు సంకురాత్రి చంద్రశేఖర్‌ సహా ఏడుగురు, తెలంగాణ నుంచి సాహితీవేత్త బి.రామకృష్ణారెడ్డితో పాటు మొత్తం ముగ్గురున్నారు. అలాగే ఆధ్యాత్మిక రంగంలో కమలేశ్‌ డి.పటేల్‌కు కూడా తెలంగాణ కోటాలో పద్మభూషణ్‌ దక్కడం విశేషం. మిల్లెట్‌ మ్యాన్‌ ఆఫ్‌ ఇండియా దూదేకుల ఖాదర్‌ వలీకి కర్నాటక కోటాలో పద్మశ్రీ లభించింది. పద్మ అవార్డుల విజేతల్లో 19 మంది మహిళలు, ఇద్దరు విదేశీ/ఎన్‌ఆర్‌ఐ కేటగిరీకి చెందినవారున్నారు. పద్మ పురస్కారాల విజేతలను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. తమ తమ రంగాల్లో వారు చేసిన కృషి సాటిలేనిదంటూ ప్రశంసించారు. పద్మ అవార్డుల గ్రహీతలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లో ఏటా మార్చి లేదా ఏప్రిల్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేస్తారు.

పద్మ విభూషణ్‌

ములాయంసింగ్‌ యాదవ్‌ (మరణానంతరం), జాకీర్‌ హుస్సేన్, ఎస్‌ఎం కృష్ణ, ఆర్కిటెక్ట్‌ బాలకృష్ణ దోషీ (మరణానంతరం), ఓఆర్‌ఎస్‌ సృష్టికర్త దిలీప్‌ మహాలనబిస్‌ (మరణానంతరం), ఇండో–అమెరికన్‌ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్‌ వర్ధన్‌

పద్మభూషణ్‌

చినజీయర్‌ స్వామి (ఆధ్యాత్మిక రంగం), కుమారమంగళం బిర్లా (వాణిజ్యం, పరిశ్రమలు), వాణీ జయరాం (కళ), సుధామూర్తి (సామాజిక సేవ), కమలేష్‌ డి.పటేల్‌ (ఆధ్యాత్మిక రంగం), ఎస్‌ఎల్‌ భైరప్ప (కళ), దీపక్‌ధర్‌ (సైన్స్‌ అండ్‌ ఇంజనీరింగ్‌), సుమన్‌ కల్యాణ్‌పుర్‌ (కళ), కపిల్‌ కపూర్‌ (సాహిత్యం–విద్య)

పద్మశ్రీ

ఏపీ నుంచి: సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి (కళ), సంకురాత్రి చంద్రశేఖర్‌ (సామాజిక సేవ), గణేశ్‌ నాగప్పకృష్ణరాజనగర (సైన్స్‌ అండ్‌ ఇంజనీరింగ్‌), సీవీ రాజు (కళ), అబ్బారెడ్డి నాగేశ్వరరావు (సైన్స్‌ అండ్‌ ఇంజనీరింగ్‌), కోట సచ్చిదానంద శాస్త్రి (కళ), ప్రకాశ్‌ చంద్రసూద్‌ (సాహిత్యం–విద్య).

తెలంగాణ నుంచి: మోదడుగు విజయ్‌ గుప్తా (సైన్స్‌ అండ్‌ ఇంజనీరింగ్‌), హనుమంతరావు పసుపులేటి (వైద్యం), బి.రామకృష్ణారెడ్డి (సాహిత్యం–విద్య).

పద్మశ్రీ దక్కిన ప్రముఖుల్లో మిల్లెట్‌ మ్యాన్‌ ఆఫ్‌ ఇండియా ఖాదర్‌ వలీతో పాటు స్టాక్‌ మార్కెట్‌ మాంత్రికుడు రాకేశ్‌ ఝున్‌ఝున్‌వాలా (మరణానంతరం), సినీ నటి రవీనా టాండన్‌ తదితరులున్నారు.

చర్చలకు చక్కని వేదిక

- జీ20 సారథ్యంపై రాష్ట్రపతి
- జాతినుద్దేశించి ప్రసంగం



న్యూఢిల్లీ: పెరుగుతున్న భూతాపం, పర్యావరణ మార్పు వంటి కీలక అంశాలపై చర్చకు, వాటి పరిష్కారానికి జీ20 సదస్సు సరైన వేదిక అని భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభిప్రాయపడ్డారు. బుధవారం ఢిల్లీ నుంచి ఆమె భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తొలిసారిగా జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆమె ఏమన్నారంటే...

- దశాబ్దాలుగా పలు పథకాల ద్వారా భారత దేశం సాధించిన సర్వతోముఖాభివృద్ధి, పౌరుల సృజనాత్మక ఆవిష్కరణల ఫలితంగా నేడు ప్రపంచం భారత్‌కు సమున్నత గౌరవం ఇస్తోంది.
- పలు దేశాల కూటములు, ప్రపంచ వేదికలపై మన జోక్యం తర్వాత దేశం పట్ల సానుకూలత పెరిగింది. ఫలితంగా దేశానికి అపార అవకాశాలు, నూతన బాధ్యతలు దక్కాయి.
- ఈ ఏడాదికి జీ20 కూటమికి అధ్యక్షత వహించడం ద్వారా మెరుగైన ప్రపంచం, భవ్య భవిష్యత్తుకు బాటలు పరిచేందుకు భారత్‌కు సువర్ణావకాశం దొరికింది. భారత నాయకత్వంలో ప్రపంచం మరింత సుస్థిరాభివృద్ధి సాధించగలదని గట్టిగా నమ్ముతున్నా.
- ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతులు జీ20 దేశాల్లోనే ఉంది. ప్రపంచ జీడీపీకి 85 శాతం ఈ దేశాలే సమకూరుస్తున్నాయి. భూతాపం, పర్యావరణ పెను మార్పులుసహా పుడమి ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చలకు, పరిష్కారానికి జీ20 చక్కని వేదిక.
- దేశాలు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై ఎక్కువగా ఆధారపడాల్సిన తరుణమొచ్చింది. సౌర, ఎలక్ట్రిక్‌ విద్యుత్‌ సంబంధ విధాన నిర్ణయాలు అమలుచేస్తూ ఈ దిశగా వివిధ దేశాలకు భారత్‌ నాయకత్వ లక్షణాలను కనబరుస్తోంది. ఈ క్రమంలో సాంకేతికత బదిలీ, ఆర్థిక దన్నుతో సంపన్న దేశాలు ఆపన్న హస్తం అందించాలి.
- విచక్షణారహిత పారిశ్రామికీకరణ విపత్తులను తెస్తుందని గాంధీజీ ఏనాడో చెప్పారు. సాంప్రదాయక జీవన విధానాల్లోని శాస్త్రీయతను అర్థంచేసుకుని పర్యావరణ అనుకూల అభివృద్ధిని సాధించాలి.
- రాజ్యాంగ నిర్మాతలు చూపిన మార్గనిర్దేశక పథంలోని మనం బాధ్యతాయుతంగా నడవాలి. రాజ్యాంగ ముసాయిదా కమిటీకి నేతృత్వం వహించిన డాక్టర్‌ అంబేడ్కర్‌కు మనం సదా రుణపడి ఉండాలి. ఆ కమిటీలో 15 మంది మహిళలుసహా అన్ని మతాలు, వర్గాల వారికీ ప్రాధాన్యత దక్కడం విశేషం.
- దేశంలో నవతరం విడివిడిగా, ఐక్యంగానూ తమ పూర్తి శక్తిసామర్థ్యాలను సంతరించుకునే వాతావరణం ఉండాలి. దీనికి విద్యే అసలైన పునాది. 21వ శతాబ్ది సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేలా నూతన జాతీయ విద్యా విధానం(ఎన్‌ఈపీ) రూపొందించారు. విద్యా బోధనలో సాంకేతికతను లోతుగా, విస్తృతంగా వినియోగించాలని ఎన్‌ఈపీ స్పష్టంచేస్తోంది.

లఖీంపూర్‌ ఖేరీ కేసులో మిశ్రాకు బెయిల్‌

న్యూఢిల్లీ: రైతులతో పాటు మొత్తం 8 మందిని బలిగొన్న లఖీంపూర్‌ ఖేరీ కేసులో కేంద్ర మంత్రి అజయ్‌ కుమార్‌ మిశ్రా కుమారుడు ఆశిష్‌ మిశ్రాకు సుప్రీంకోర్టు బుధవారం 8 వారాల మధ్యంతర బెయిలిచ్చింది. ''పాస్‌పోర్టును ట్రయల్‌ కోర్టుకు సమర్పించాలి. బెయిల్‌ సమయంలో ఉత్తరప్రదేశ్, ఢిల్లీల్లో ఉండొద్దు. ఎక్కడ ఉండేదీ ట్రయల్‌ కోర్టుకు, స్థానిక పోలీస్‌ స్టేషన్‌కు తెలపాలి. అక్కడ వారానికోసారి వ్యక్తిగతంగా హాజరై అటెండెన్స్‌ నమోదు చేయాలి'' అని ఆదేశించింది. సాక్షులు తదితరులను ప్రభావితం చేయకుండా ఉండేందుకే ఈ షరతు విధిస్తున్నట్టు న్యాయమూర్తులు జస్టిస్‌ సూర్యకాంత్, జె.కె.మహేశ్వరి ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్‌ను, అతని కుటుంబాన్ని బెదిరించేందుకు ప్రయత్నిస్తే బెయిల్‌ రద్దు చేస్తామని హెచ్చరించింది. మరో నలుగురు నిందితులకూ మధ్యంతర బెయిల్‌ ఇచ్చింది.

ఈజిప్ట్‌తో బంధం బలోపేతం

- ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు
- అధ్యక్షుడు సిసితో మోదీ భేటీ
- ఐదు ఒప్పందాలపై సంతకాలు
- పలు రంగాల్లో మరింత సహకారం
- ఐదేళ్లలో 1,200 కోట్ల డాలర్లకు ద్వైపాక్షిక వాణిజ్యం



న్యూఢిల్లీ: ఈజిప్టుతో ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని భారత్‌ నిర్ణయించింది. గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్‌ ఫతా ఎల్‌ సిసి (68)తో ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం సమావేశమయ్యారు. రక్షణ, భద్రత, వర్తకం రంగాలతో పాటు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో కూడా పరస్పరం మరింతగా సహకరించుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా సీమాంతర ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. 700 కోట్ల డాలర్లున్న ద్వైపాక్షిక వర్తకాన్ని ఐదేళ్లలో 1,200 కోట్ల డాలర్లకు పెంచాలని నిర్ణయించారు. ఆహార, ఇంధన, ఎరువులు తదితర రంగాలపై రష్యా–ఉక్రెయిన్‌ యుద్ధం ప్రభావం తదితరాలు చర్చకు వచ్చాయి. ఐటీ, సైబర్‌ సెక్యూరిటీ, యువత, సమాచార, సాంస్కృతిక రంగాలకు సంబంధించి ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఐదు ఒప్పందాలు కుదిరాయి. ''ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక బంధం స్థాయికి పెంపొందించుకోవాలని భేటీలో నిర్ణయించాం. ఇరు దేశాల వ్యూహాత్మక సహకారం ఆసియా, ఆఫ్రికా ఖండాల్లో శాంతికి, ప్రగతికి బాటలు పరుస్తుంది'' అని మోదీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచమంతటా ఉగ్రవాదం పెచ్చరిల్లుతుండటంపై ఇరు దేశాలూ ఆందోళనతో ఉన్నాయి. ఇది మానవాళి భద్రతకు అతి పెద్ద సమస్యగా మారిందన్న వాస్తవాన్ని అంగీకరిస్తున్నాయి. ఉగ్రవాద భావజాల వ్యాప్తికి సైబర్‌ స్పేస్‌ దుర్వినియోగం చేస్తున్న తీరుకు అడ్డుకట్ట వేసేందుకు చేతులు కలపాలని నిర్ణయించాం'' అన్నారు. కరోనా, యుద్ధంతో దెబ్బ తిన్న ఆహార, ఫార్మా సరఫరాలను బలోపేతం చేయడంపై చర్చించామన్నారు. చర్చలు అత్యంత ఫలప్రదంగా సాగినట్టు విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్‌ క్వత్రా తెలిపారు.

ఇదే తొలిసారి


గణతంత్ర ఉత్సవాలకు ఈజిప్టు అధ్యక్షున్ని ఆహ్వానించడం ఇదే తొలిసారి. ఈజిప్టు సైనిక బృందం కూడా గణతంత్ర పరేడ్‌లో పాల్గొంటోంది. మూడో ఇండియా–ఆఫ్రికా ఫోరం శిఖరాగ్రంలో పాల్గొనేందుకు సిసి 2015లో తొలిసారి భారత్‌లో పర్యటించారు. తర్వాత ఏడాదికే మరోసారి పర్యటించారు.

యువతే అతిపెద్ద లబ్ధిదారులు

అభివృద్ధి చెందిన భారతదేశంలో యువతే అతి పెద్ద లబ్ధిదారులుగా మారబోతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే అతిపెద్ద బాధ్యత సైతం వారిపైనే ఉందన్నారు. గణతంత్ర పరేడ్‌లో పాల్గొననున్న ఎన్‌సీసీ కేడెట్లు, ఎన్‌ఎస్‌ఎస్‌ వాలంటీర్లను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ''అమృతకాలంలో దేశ ఆకాంక్షలు, కలలకు యువత ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నేటితరానికి ఎన్నెన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. భారతదేశం సాధిస్తున్న ఘనతల్లోనే ప్రపంచం తన భవిష్యత్తును వెతుక్కుంటోంది. జాతి లక్ష్యాలు, ఆకాంక్షలతో యువతను ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్‌ అనుసంధానిస్తున్నాయి. యువత మాట్లాడడం ప్రత్యేకమైన అనుభూతినిస్తోంది. భారత్‌ సారథ్యం వహిస్తున్న జి–20 కూటమి గురించి పాఠశాలలు, కళాశాలల్లో చర్చించుకోవాలి'' అని సూచించారు. స్వచ్ఛ భారత్‌ వంటి కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని యువతను కోరారు.

స్వలింగ సంపర్కం నేరం కాదు: పోప్‌

- వారిని చర్చిల్లోకి రానివ్వండి
- క్యాథలిక్‌ బిషప్‌లకు విజ్ఞప్తి



వాటికన్‌ సిటీ: స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించే చట్టాలను పోప్‌ ఫ్రాన్సిస్‌ తీవ్రంగా తప్పుబట్టారు. ''ఆ చట్టాలు పూర్తిగా అనైతికమైనవి. స్వలింగ సంపర్కం నేరం కాదు. దేవుడు తన పిల్లలందరినీ సమానంగా, బేషరతుగా ప్రేమిస్తాడు'' అని అసోసియేటెడ్‌ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అభిప్రాయపడ్డారు. ''స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించే చట్టాలను కొందరు క్యాథలిక్‌ బిషప్‌లు కూడా సమర్థిస్తున్నారని నాకు తెలుసు. కానీ నా విజ్ఞప్తల్లా ఒక్కటే. స్వలింగ సంపర్కుల పట్ల కాస్త మృదువుగా వ్యవహరించాలి. వారిని కూడా చర్చిల్లోకి అనుమతించాలి. వారిని స్వాగతించి గౌరవించాలి తప్ప వివక్ష చూపి అవమానించరాదు'' అని ఆయన సూచించారు. అయితే, స్వలింగ సంపర్కం పాపమేనని పోప్‌ పేర్కొనడం విశేషం. ''ఇది ఒక దృక్కోణం. కాకపోతే ఈ విషయంలో సాంస్కృతిక నేపథ్యాలు తదితరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఆ మాటకొస్తే ఇతరులపై జాలి, దయ చూపకపోవడమూ పాపమే. కాబట్టి నేరాన్ని, పాపాన్ని విడిగానే చూడటం అలవాటు చేసుకుందాం'' అన్నారు. క్యాథలిక్‌ బోధనలు స్వలింగ సంపర్కాన్ని తప్పుడు చర్యగానే పేర్కొంటున్నా స్వలింగ సంపర్కులను కూడా ఇతరులతో సమానంగా గౌరవించాలని చెబుతాయి. క్యాథలిక్‌ చర్చి ప్రకారం స్వలింగ వివాహాలు నిషిద్ధం. దాదాపు 67 దేశాల్లో స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణిస్తున్న విషయం తెలిసిందే. వీటిలోనూ 11 దేశాల్లో ఇందుకు మరణశిక్ష కూడా విధించే ఆస్కారముందని ఈ చట్టాలను రద్దు చేయాలంటూ ఉద్యమిస్తున్న హ్యూమన్‌ డిగ్నిటీ ట్రస్ట్‌ పేర్కొంది. అమెరికాలో కూడా 12కు పైగా రాష్ట్రాలు దీన్ని నేరంగానే పరిగణిస్తున్నాయి. ఇలాంటి చట్టాలను రద్దు చేయాలని ఐక్యరాజ్యసమితి కూడా ప్రపంచ దేశాలకు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసింది.

సాక్షి హైదరాబాద్

గురువారం ၊ 26 ၊ జనవరి ၊ 2023



సంతోషం..అంతలోనే విషాదం

కుమారుడు ఉన్నత చదువులకు వెళ్తున్నాడన్న ఆనందం ఆ కుటుంబంలో ఎంతో సేపు నిలవలేదు. కారు ప్రమాదంలో ఇంటి పెద్ద మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది.

-8లో



ప్రతిజ్ఞ

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ లోకేశ్‌కుమార్, ఇతర అధికారులు ప్రతిజ్ఞ చేశారు.

విధి నిర్వహణలో ప్రాణాలొదిలాడు



వాహన తనిఖీలు చేస్తున్న హోంగార్డు ఓ కంటైనర్ లారీని ఆపే ప్రయత్నం చేస్తుండగా.. అది అతివేగంతో వచ్చి అతనిపై నుంచి వెళ్లడంతో మృత్యువాత పడ్డాడు.

-8లో







మువ్వన్నెల వెలుగులు

గణతంత్ర వేడుకలకు నగరం సిద్ధమైంది. మూడు రంగుల జెండాలతో మురవనుంది. గురువారం రిపబ్లిక్ డే సందర్భంగా అసెంబ్లీ భవనం, చార్మినార్‌ను మువ్వన్నెల విద్యుద్దీపాలతో త్రివర్ణాలను తలపించేలా ముస్తాబు చేశారు. బుధవారం రాత్రి కనిపించిన ఆ వెలుగు జిలుగుల తళుకులే ఇవి.

పద్మభూషణులు





చినజీయర్‌స్వామి, కమలేష్ డి.పటేల్‌కు అరుదైన గౌరవం

- ప్రతిష్టాత్మక అవార్డులు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- హర్షం వ్యక్తంచేస్తున్న భక్తులు, అభిమానులు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: జిల్లా సిగలో పద్మాలు వికసించాయి. గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అవార్డులు ప్రకటించింది. దేశ వ్యాప్తంగా తొమ్మిది మందికి పద్మభూషణ్ అవార్డులు ప్రకటించగా.. వీరిలో ఇద్దరు ప్రముఖులు జిల్లాకు చెందిన వారే ఉండటం విశేషం. వీరిలో ఒకరు ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీత్రిదండి చినజీయర్‌స్వామి కాగా.. మరొకరు ధ్యాన గురువు కమలేష్ డి. పటేల్(దాజీ).

ఆధ్యాత్మిక, సేవాతత్పరుడు

ఆధ్యాత్మిక రంగంతో పాటు విద్య, వైద్య, సామాజిక రంగాల్లోనూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చినజీయర్‌స్వామిని పద్మభూషణ్ వరించింది. ఏపీకి చెందిన ఆయన ఇరవై ఏళ్ల క్రితం శంషాబాద్ సమీపంలో శ్రీరామనగరం పేరుతో ఆశ్రమం ఏర్పాటు చేశారు. జీవా గురుకులం, నేత్ర విద్యాలయం, దివ్యసాకేతం వంటి సంస్థలను నెలకొల్పి ఆయా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. సమతా స్ఫూర్తి కేంద్రంలో 216 అడుగుల ఎత్తైన భారీ సమతా మూర్తి విగ్రహాన్ని నెలకొల్పారు. ఇందులో 108 దివ్య క్షేత్రాలను ఏర్పాటు చేశారు. వికాస తరంగిణి పేరుతో విపత్తుల సమయంలో బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. నేత్ర విద్యాలయంలో అంధ విద్యార్థులకు వసతి, చదువు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఆయనకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ లక్షలాది మంది భక్తులు, అభిమానులు ఉన్నారు. చినజీయర్‌కు అవార్డు రావడంపై ఆయన శిష్యులు హర్షం వ్యక్తం చేశారు.

ధ్యానగురువు.. ప్రకృతి ప్రేమికుడు

గుజరాత్‌కు చెందిన ప్రముఖ ధ్యాన గురువు కమలేశ్ డి. పటేల్‌ను పద్మభూషణ్ అవార్డు వరించింది. ధ్యానం ద్వారా ఆరోగ్యం, ఏకాగ్రతను సాధించాలనే సంకల్పంతో పదేళ్ల క్రితం రంగారెడ్డి జిల్లా నంది గామ మండలానికి చేరుకున్నారు. సుమారు 1,400 ఎకరాల్లో కన్హా శాంతి వనం పేరుతో ధ్యాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్‌ను నెలకొల్పారు. ఒకేసారి లక్ష మంది కూర్చుని ఏకాంతంగా ధ్యానం చేసే అవకాశం కల్పించారు. ఇక్కడ 160 దేశాలకు చెందిన సుమారు ఐదువేల మంది అభ్యాసికులు ఉన్నారు. ఒకప్పుడు ఎడారిలా ఉన్న ప్రాంతంలో లక్షలాది మొక్కలు నాటి.. పచ్చదనం పరిఢవిల్లేలా చేశారు. మానసిక రుగ్మతలతో బాధపడుతున్న అనేక మందికి ధ్యానంతో నయం చేస్తున్నారు. 2025 నాటికి ఇక్కడ 30 బిలియన్ల మొక్కల నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ దిశగా ఇక్కడ ఏటా వేలాది మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని కాపాడుతున్నారు. ధ్యాన గురువుగా ఆయన చేస్తున్న సేవలకు ఇప్పటికే అనేక అవార్డులు అందుకున్నారు. ఈ క్రమంలో పద్మభూషణ్ రావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. 1978 గుజరాత్ వర్సిటీలో ఫార్మసీ కోర్సులో డిగ్రీ పూర్తి చేశారు. 1980లో అమెరికాలోని న్యూయార్క్‌లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశారు. కమలేశ్ పటేల్‌కు ఇద్దరు కుమారులు, ముగ్గురు మనవలు ఉన్నారు.

లాలాజీకి ప్రపంచ స్థాయి గుర్తింపు



కన్హాలో ఇన్నర్ పీస్ మ్యూజియాన్ని ప్రారంభిస్తున్న గురూజీ కమలేష్ పటేల్

నందిగామ: శ్రీరామచంద్ర మిషన్ పూర్వ గురూజీ లాలాజీ మహారాజ్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయని శ్రీ రామచంద్ర మిషన్ (హార్ట్ ఫుల్‌నెస్ కేంద్రం) గురూజీ కమలేష్ పటేల్ అన్నారు. కన్హా శాంతివనంలో లాలాజీ జయంతి ఉత్సవాలను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. 150 ఏళ్ల క్రితం లాలాజీ రూపంలో ఓ మహోన్నత వ్యక్తి జన్మించారని, అసలైన ఆనందాన్ని మనలోనే కనుగొనే మార్గాన్ని చూపారని, ఆయనే లాలాజీ అని తెలిపారు. సంగీతం దైవత్వానికి చేరువ చేస్తుందని, ఇందులో భాగంగానే దేశంలోని అత్యుత్తమ సంగీత కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశామన్నారు. పది రోజుల పాటు ఎనిమిది మంది ప్రముఖ సంగీత కళాకారులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం లాలాజీ ఇన్నర్ పీస్ మ్యూజియాన్ని ప్రారంభించారు.

ఆకట్టుకున్న సంగీతం..

ప్రముఖ సంగీత కళాకారిణి కౌశిక చక్రవర్తి గాత్రం అందరినీ ఆకట్టుకుంది. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 160 దేశాలకు చెందిన కళాకారులు, సంగీత ప్రియులు, విద్యార్థులు వేలాదిగా తరలి వచ్చారు. దీంతో చేగూరు, తిమ్మాపూర్ కన్హా శాంతివనం పరిసరాల్లో ఎక్కడ చూసిన కార్లు, బస్సులు తదితర వాహనాలతో రద్దీ నెలకొంది.



‘డెక్కన్’ కూల్చివేత నేటి నుంచే

- వారం రోజులు పట్టే అవకాశం

సాక్షి, సిటీబ్యూరో: ఇటీవ అగ్నిప్రమాదానికి గురైన డెక్కన్ కార్పొరేట్ భవనం కూల్చివేత పనులు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. దీన్ని కూల్చివేసేందుకు దాదాపు వారం వరకు పట్ట వచ్చని అంచనా. భవనం పరిసరాల్లో ఎన్నో వాణిజ్య, నివాస భవనాలున్నందున ఎవరికీ ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా అత్యంత జాగ్రత్తతో అవసరమైన అన్ని రక్షణ ఏర్పాట్లు చేసి కూల్చివేత చేపట్టనున్నారు. భవనం దగ్ధమై పూర్తిగా బలహీనమైనందున మానవ ప్రమేయం లేని లాంగ్ హైడ్రాలిక్ బ్రేకర్స్, డైమండ్ కట్టర్స్‌తో కూల్చివేత పనులు చేపట్టనున్నారు. దాదాపు 20 మంది సిబ్బంది ఈ పనుల్లో పాల్గొననున్నారు. కూల్చివేత భవనం పైఅంతస్తు నుంచి ప్రారంభించి కిందకు రానున్నారు. భవనం లోపలకు ఎవరూ వెళ్లకుండా వెలుపల నుంచే యంత్రాలనుపయోగించి కూల్చివేయనున్నారు. పోలీసు, ఫైర్, ఈవీడీఎం తదితర ప్రభుత్వశాఖల సహకారం, సమన్వయంతో కూల్చివేత జరపనున్నారు. ఎస్‌కే మల్లు కన్‌స్ట్రక్షన్స్‌కు కూల్చివేత పనులను అప్పగించారు.

అమృతమూర్తికి అశ్రునివాళి



మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం..
మీ వేలుపట్టి మేం నడచిన ప్రతి దారి స్ఫూర్తిదాయకం..
మీరు పంచిన ఆప్యాయతానురాగాలు
మా హృదయాల్లో ఎప్పటికీ సుందర సజీవ జ్ఞాపకాలు..
కానీ మాతో మీ అనుబంధం నిత్యస్మరణీయం..
మీ చల్లని దీవెనలు మాతో ఉన్నాయని విశ్వసిస్తూ..
నింగికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతున్ని ప్రార్థిస్తూ...

దహనక్రియలు:

28.01.2023వ తేది శనివారం సాయంత్రం 04.00 గం॥లకు
మహాప్రస్థానం, జె.ఆర్.సి. కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన,
హైదరాబాద్ నందు జరుగునని తెలియజేయడమైనది.

శ్రీమతి పెనాక లక్ష్మీనారాయణమ్మ

జననం: 24.10.1931 - మరణం: 25.01.2023

కుమారులు: పెనాక రామ్‌ప్రసాద్ రెడ్డి
Founder, Aurobindo Pharma Limited
పెనాక గోపినాథ్ రెడ్డి
కుమార్తెలు: బి.సరళ, టి.రమాదేవి
మనుమళ్ళు: పెనాక శరత్ చంద్రా రెడ్డి
పెనాక రోహిత్ రెడ్డి
మరియు కుటుంబ సభ్యులు

రాజ్‌భవన్ మార్గంలోకి నో ఎంట్రీ

- నేటి మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 వరకు

సాక్షి, సిటీబ్యూరో: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో జరగనున్న కార్యక్రమాల దృష్ట్యా గురువారం మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ మార్గంలోకి సాధారణ వాహనాలు అనుమతించబోమని బుధవారం ట్రాఫిక్ చీఫ్ జి.సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఈ మూసివేత కారణంగా సోమాజిగూడ, మోనప్ప ఐలాండ్, వీవీ స్టాచ్యూ ప్రాంతాల కేంద్రంగా ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

Canara Bank | భారత ప్రభుత్వ రంగ సంస్థ

మణికొండ బ్రాంచ్ (13091): ప్లాట్ నం.72, సాయిరాం కాలనీ, ఓయూ కాలనీ రోడ్, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 500089. సెల్: +919440905193/ 9515889830

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి కెనరా బ్యాంక్, మణికొండ బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనతలోకి తీసుకోబడినవని, అది **శ్రీమతి సుంకు సోనియా వైష్ణవి (రుణగ్రహీత) భర్త విష్ణు చరణ్ సుంకు,** ఫ్లాట్ నం.107, 1వ అంతస్తు, ఎల్‌బిజి బ్లాక్-2, సర్వే నం.246/1, మణికొండ జాగీర్ గ్రామం, గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 500089 మరియు ఇ.నం.6-3-713, ఫ్లాట్ నం.108, ఎమరాల్డ్ అపార్ట్‌మెంట్స్, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం - 500089 మరియు ఇ.నం.3-6-369/8/1, గల్లి నం.02, హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం - 500029 వారు **కెనరా బ్యాంక్, మణికొండ బ్రాంచ్ (13091)**కు బకాయి పడిన **రూ.16,30,680.72 (పదహారు లక్షల ముప్పై వేల ఆరు వందల ఎనభై రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) ప్లస్ 31.12.2022** నుండి వర్తించని వడ్డీ మరియు దానిపై బ్యాంకు ఛార్జీలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ ఆ విధంగానే", "ఉన్నవి ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నవో అవే ప్రాతిపదికన" 27 ఫిబ్రవరి, 2023**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఏవేని తెలిసిన తాకట్టు రుణభారాలతో స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

శ్రీమతి సుంకు సోనియా వైష్ణవి పేరున కలిగి ఉండి తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం (గతంలో రాజేంద్ర నగర్ మండలం), మణికొండ జాగీర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద గల సర్వే నం.246/1లో 20.59 చ.గజాలు లేదా 17.22 చ.మీటర్ల (ఎ॥ 67.16 గుంటల మొత్తం విస్తీర్ణం లోనిది) విస్తీర్ణం గల భూమి దామాషా అవిభాజ్య వాటా భూమితో 465 చ.అడుగుల సూపర్ బిల్టప్ ఏరియా కలిగిన ఎల్‌బిజి బ్లాక్-2లో 1వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నం.107 యావత్తు. **సరిహద్దులు: 1వ అంతస్తులోని ఫ్లాట్ నం.107 సరిహద్దులు: ఉత్తరం:** లిఫ్ట్ మరియు ఖాళీ, **దక్షిణం:** ఫ్లాట్ నం.108, **తూర్పు:** ఖాళీ, **పశ్చిమం:** కారిడార్. **ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** రాయదుర్గ్ నవ్ ఖాల్సా గ్రామం సరిహద్దు, **దక్షిణం:** మణికొండ జాగీర్ గ్రామంలోని భూమి సర్వే నం.లు 71, 244, 245, 247, 248 మరియు 246/2, **తూర్పు:** మణికొండ జాగీర్ గ్రామంలోని భూమి సర్వే నం.80, **పశ్చిమం:** ఖాజాగూడ గ్రామ సరిహద్దు.

రిజిస్ట్రేషన్ ఎస్ఆర్ఓ. శేరిలింగంపల్లి (డాక్యుమెంట్ 163/2019)

రిజర్వు ధర: రూ.26,14,000/- బయానా: రూ.2,61,400/-, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: రూ.10,000/- బయానా డిపాజిట్‌ను 24 ఫిబ్రవరి 2023న సా.5.00 గం.లకు లేదా అలోగా డిపాజిట్ చేయవలెను.

ఇ-వేలం తేదీ: 27 ఫిబ్రవరి, 2023
వేలం సమయం: ఉ॥ 11.30 గం॥ల నుండి మ॥ 12.30 గం॥ల వరకు

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన **"E-Auction"** లింక్‌ను రిఫర్ చేయండి లేదా **మేనేజర్, కెనరా బ్యాంక్, మణికొండ బ్రాంచ్ (13091), ఫోన్ నం.: +919440905193, మొబైల్ +919949777347** వారిని ఏ పనిరోజునైనా కార్యాలయ వేళలలో సంప్రదించవచ్చును.

తేదీ: 19.01.2023
ప్రదేశం: మణికొండ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సంతోషం.. అంతలోనే విషాదం

- కుమారుడిని ఫ్లైట్ ఎక్కించి.. తండ్రి అనంత లోకాలకు
- ట్రక్కును ఢీకొన్న కారు


మృతుడు పిట్ల నరేష్..

దుండిగల్: కుమారుడు ఉన్నత చదువులకు వెళ్తున్నాడన్న ఆనందం ఆ కుటుంబంలో ఎంతో సేపు నిలవలేదు. కారు ప్రమాదంలో ఇంటి పెద్ద మృతి చెందడం తీవ్ర విషాదం నింపింది. మెదక్ జిల్లా శివంపేట్ మండలం దొంతి గ్రామానికి చెందిన పిట్ల నరేష, మాణిక్యేశ్వరి దంపతులు బుధవారం తమ పెద్ద కుమారుడు నిరంజన్ విదేశాలకు వెళ్తుండటంతో అతడిని శంషాబాద్ విమానాశ్రమంలో ఫ్లైట్ ఎక్కించేందుకు వెళ్లారు. వారితో పాటు పెద్ద కుమారుడి స్నేహితులు తాటి నిఖిల్, నక్క వంశీలు సైతం వెళ్లారు. కుమారుడిని ఎయిర్‌పోర్టులో దించిన తరువాత కారులో దొంతి గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో దుండిగల్ నుంచి మేడ్చల్‌కు ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా వస్తుండగా మార్గమధ్యంలో 43.5 కెఎంహెచ్ వద్దకు రాగానే నిర్లక్ష్యంగా కారు నడిపిన డ్రైవర్ ముందు వెళ్తున్న ట్రక్కును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో పిట్ల నరేష్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మాణికేశ్వరి, నిఖిల్, వంశీలకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ విషయాన్ని క్షతగాత్రులు మృతుడి చిన్నకుమారుడు రోహిత్ కుమార్‌కు ఫోన్ చేసి తెలపగా వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించాడు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా విమానం కోసం ఎయిర్‌పోర్టులో వేచి ఉన్న నిరంజన్‌కు కూడా సమాచారం ఇవ్వడంతో ఆయన వెంటనే తిరిగి వచ్చాడు. రోహిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



కనెక్షన్ కట్ చేస్తే.. కత్తి తీశాడు

- విద్యుత్ బిల్లు చెల్లించలేదన్నందుకు వినియోగదారుడి దౌర్జన్యం
- పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు


ఇమ్రాన్‌ను కత్తితో బెదిరిస్తున్న అహ్మద్

రాజేంద్రనగర్: బిల్లు చెల్లించలేదని విద్యుత్ కనెక్షన్ కట్ చేయడంతో ఓ వినియోగదారుడు విద్యుత్ శాఖ కాంట్రాక్టు సిబ్బంది గొంతుపై కత్తి పెట్టి బెదిరించాడు. రాజేంద్రనగర్ పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అత్తాపూర్ ప్రాంతానికి చెందిన ఇమ్రాన్ రాజేంద్రనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్నాడు. చింతల్‌మెట్ ప్రాంతంలోని ఏఆర్‌కే కన్‌స్ట్రక్షన్స్ అపార్ట్‌మెంట్ 504లో అహ్మద్(30) తన కుటుంబ సభ్యులతో నివసిస్తున్నాడు. రెండు నెలలుగా విద్యుత్ బిల్లు చెల్లించలేదు. 204 రూపాయలు బాకీ ఉండడంతో ఈ నెల మొదటి వారం నుంచి బిల్లు చెల్లించాలని ఇమ్రాన్ సూచించాడు. 25వ తేదీ వరకు చెల్లించకపోవడంతో ఉదయం అపార్ట్‌మెంట్‌కు వచ్చి ఇమ్రాన్ విద్యుత్ కనెక్షన్ తొలగించాడు. విషయాన్ని వాచ్‌మెన్‌కు తెలిపి అక్కడి నుంచి వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చిన అహ్మద్ విద్యుత్ కనెక్షన్ తొలగించారని చూసి ఇమ్రాన్‌కు ఫోన్ చేసి బూతులు తిట్టాడు. అనంతరం ఉప్పర్‌పల్లిలోని బిల్ కౌంటర్ వద్దకు వచ్చాడు. ఇమ్రాన్ ఎవరు అంటూ కౌంటర్‌లో ఉన్న మహిళా ఉద్యోగిని అడిగి..తెలుసుకుని అతన్ని బయటకు లాక్కెళ్లి కత్తితీసి గొంతుకు పెట్టి దాడికి పాల్పడ్డాడు. స్థానికులు, సిబ్బంది అహ్మద్‌ను సముదాయించారు. విషయాన్ని ఇమ్రాన్ ఉన్నతాధికారులకు తెలపడంతో తోటి ఉద్యోగులు, అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం డివిజన్ ఏడీఈ సత్యనారాయణ, ఏఈ హాథీరామ్, 1104 సంఘం ప్రధాన కార్యదర్శి అజీమ్, తోటి ఉద్యోగులు కలిసి రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ చేరుకున్నారు. విషయాన్ని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకోని విచారిస్తున్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించాలని అడిగితే దాడులకు పాల్పడడం ఏమిటని డీఈ రత్నాకర్ ప్రశ్నించారు.

విధి నిర్వహణలో ప్రాణాలొదిలాడు

- కంటైనర్ కిందపడి ట్రాఫిక్ హోంగార్డు మృతి
- వాహనాన్ని తనిఖీ చేసేందుకు ప్రయత్నం
- డ్రైవర్ నిర్లక్ష్యంతో టైర్ల కిందపడి దుర్మరణం
- కండ్లకోయ జాతీయ రహదారిపై ఘటన


శ్రీనివాస్ (ఫైల్)

మేడ్చల్‌రూరల్: విధి నిర్వహణలో భాగంగా వాహన తనిఖీలు చేస్తున్న హోంగార్డు ఓ కంటైనర్ లారీని ఆపే ప్రయత్నం చేస్తుండగా.. అది అతివేగంతో వచ్చి అతనిపై నుంచి వెళ్లడంతో మృత్యువాత పడిన ఘటన బుధవారం మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కండ్లకోయ 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపలగూడేనికి చెందిన గండి శ్రీనివాస్ (34) నగరంలోని కుత్బుల్లాపూర్‌లో నివసిస్తూ మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో గత ఏడాది ఆగస్టు నుంచి హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. బుధవారం విధి నిర్వహణలో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయ చౌరస్తా వద్ద పాయింట్ డ్యూటీలో ఉన్నాడు. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కండ్లకోయ ఓఆర్‌ఆర్ సమీపంలో 44వ జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేస్తుండగా నగరం నుంచి మేడ్చల్ వైపు వేగంగా వస్తున్న మహారాష్ట్రకు చెందిన కంటైనర్ వాహనాన్ని ఆపేందుకు యత్నించాడు. డ్రైవర్ ఆపకుండా వెళ్తుండగా హోంగార్డు శ్రీనివాస్ దానిపైకి ఎక్కే ప్రయత్నం చేశాడు. దీంతో అతడు వాహనం వెనక టైర్ల కిందపడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పేట్ బషీరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించగా శ్రీనివాస్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పేట్‌బషీరాబాద్ ఏసీపీ రామలింగరాజు, మేడ్చల్ సివిల్, ట్రాఫిక్ సీఐలు రాజశేఖర్‌రెడ్డి, నర్సింహారెడ్డిలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు శ్రీనివాస్‌కు భార్య సునీత, ఏడేళ్ల కుమారుడు సాయికార్తీక్, మూడేళ్ల కూతురు సంజన ఉన్నారు. కంటైనర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆదివాసులపై వైమానిక దాడులు రాజ్యాంగ విరుద్ధం

ప్రొఫెసర్ హరగోపాల్


మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

సుందరయ్యవిజ్ఞాన కేంద్రం: దండకారణ్య ఆదివాసులపై వైమానిక దాడులు రాజ్యాంగ విరుద్ధమని, ప్రజలపై భారత ప్రభుత్వం చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుద్ధిజీవులు, ప్రజా స్వామిక వాదుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ దక్షిణ బస్తర్‌లోని కిష్టారం-పామేడు ప్రాంతంలో జరిగిన సైనిక దాడి దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఎయిర్‌లైన్స్, హెలికాప్టర్లలో కోబ్రా దళాలు, సీఆర్‌పీఎఫ్ బలగాలు వెళ్లి బాంబు దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ దాడిలో కోటం హంగి అనే ఆదివాసి యువతి మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని జీవించే హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం తానే దేశ ప్రజలపై వైమానిక యుద్ధం చేయడం భారత రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధానికి వ్యతిరేకంగా శాంతిని, మానవ హక్కులను కోరుకుంటున్న తరుణంలో ప్రభుత్వం ఇలా ప్రజలపై యుద్ధాన్ని ప్రకటించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, ప్రొఫెసర్ కల్పన కన్నాబీరన్, ప్రొఫెసర్ కోదండరామ్, కె.శివారెడ్డి, ప్రముఖ కవి ఏ.కె.ప్రభాకర్, సజయ, యాకుబ్, హెచ్‌ఆర్‌ఎఫ్ నాయకులు జీవన్‌కుమార్, ప్రొఫెసర్ లక్ష్మణ్, సాదినేని వెంకటేశ్వర్లు, అరుణోదయ విమల, పాసీ పాల్గొన్నారు.

ఓటు విలువ తెలుసుకోండి


కొత్త ఓటరుకు గుర్తింపు కార్డు అందజేస్తున్న వికాస్‌రాజ్

- మంచి పాలకులు రావాలంటే ఓటు హక్కు వినియోగించుకోవాలి
- రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజ్

బంజారాహిల్స్: ఓటు హక్కు వినియోగం ద్వారా మంచి పాలకులను ఎన్నుకునే అవకాశం లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజ్ అన్నారు. 13వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు బుధవారం బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూం ఎడ్యుకేషనల్‌సొసైటీ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులతో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించిన అనంతరం నూతనంగా ఓటు హక్కు పొందిన యువకులకు గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా తమ బంధుమిత్రులు కూడా ఓటు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఎన్నికల్లో ఓటు ఉపయోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టమవుతుందన్నారు. నోటుకు ఓటు విషయంలో కేవలం చర్చలకే పరిమితం కాకుండా ఎక్కడైనా అక్రమాలు జరుగుతుంటే వాటిని ఫొటోలు, వీడియోల రూపంలో పంపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకున్న వారవుతారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్న ఉద్దేశంతోనే తాము మహిళలు, గిరిజనులు, ట్రాన్స్‌జెండర్లు ఇలా ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల్లో 30 శాతం మంది ఇంకా ఓటింగ్‌కు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది కాలమంతా ఎన్నికల నామ సంవత్సరంగా పిలవవచ్చన్నారు. ఈ ఏడాది చివరలో అసెంబ్లీ, వచ్చే ఏడాది ప్రారంభంలో పార్లమెంటు, ఆ తర్వాత మున్సిపల్ ఇలా ఎన్నికలన్నీ వరుసగా జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్ వ్యాప్తంగా 304 విద్యాసంస్థల్లో ఓటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఓటు నమోదు నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఎన్నికల అదనపు కమిషనర్ పంకజ కూడా పాల్గొన్నారు.

'కంటి వెలుగు'తో పేదలకు మేలు

- హోంమంత్రి మహమూద్ అలీ



బంజారాహిల్స్: రాష్ట్రంలోని 119 నియోజక వర్గాల్లో 43 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించాలనే లక్ష్యంతో రెండో విడత కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేశామని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. బుధవారం సోమాజిగూడ డివిజన్ పరిధిలోని ఎంఎస్ మక్తాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి వెలుగుతో పేదలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ఈ పథకానికి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కేంత అర్హత ఉందన్నారు.

డ్రగ్ సప్లయర్ ఇమ్మానుయేల్ అరెస్టు

- కొకైన్ స్వాధీనం చేసుకున్న హెచ్-న్యూ

సాక్షి, సిటీబ్యూరో: ఉత్తరాది నుంచి సిటీకి డ్రగ్స్ సరఫరా చేస్తున్న నైజీరియన్‌ను హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ) అధికారులు అరెస్టు చేశారు. ఇతడి నుంచి కొకైన్, నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ చక్రవర్తి గుమ్మి వెల్లడించారు. నైజీరియాకు చెందిన ఇమ్మానుయేల్ ఒసాండు 2016లో స్టూడెంట్ వీసాపై భారత్‌కు వచ్చాడు. ముంబైలో స్థిరపడిన ఇతగాడు తేలిగ్గా డబ్బు సంపాదించడం కోసం డ్రగ్స్ దందా మొదలెట్టాడు. 2020 డిసెంబర్‌లో అక్కడి పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లాడు. బయటకు వచ్చిన తర్వాత డ్రగ్స్ పెడ్లర్ నుంచి సప్లయర్‌గా మారాడు. ముంబైకే చెందిన డ్రగ్ డీలర్ లెవల్ అరుమ్ నుంచి కొకైన్ ఖరీదు చేసి దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పెడ్లర్స్‌కు సరఫరా చేస్తున్నాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ పెడ్లర్ కోరడంతో 5 గ్రాముల కొకైన్‌తో నగరానికి వచ్చాడు. దీనిపై సమాచారం అందుకున్న హెచ్-న్యూ ఇన్‌స్పెక్టర్ పి.రాజేష్ నేతృత్వంలో ఎస్సై జీఎస్ డానియల్‌తో కూడిన బృందం వలపన్ని బహదూర్‌పుర ప్రాంతంలో పట్టుకుంది. ఇతడి నుంచి కొకైన్‌తో పాటు రూ.60 వేల నగదు స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం బహదూర్‌పుర పోలీసులకు అప్పగించింది.

27న 'రాగా రాసా ఔర్ పుర్సత్'

సాక్షి, సిటీబ్యూరో: 'రాగా రాసా ఔర్ పుర్సత్' పేరుతో దేశంలోని విభిన్న నగరాల్లో నిర్వహించనున్న హిందుస్థానీ క్లాసికల్ కన్సర్ట్ టూర్‌కు నగరం ప్రారంభ వేదిక కానుంది. ముంబైకి చెందిన ప్రఖ్యాత శాస్త్రీయ గాయకులు నిరాలీ కార్తీక్, ఢిల్లీకి చెందిన సితార్ స్టార్ మెహతాబ్ అలీ నియాజీ సంగీత ప్రదర్శనతో శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు బంజారాహిల్స్‌లోని సప్తపర్ణి వేదికగా 'రాగా రాసా ఔర్ పుర్సత్' కచేరీ నిర్వహించనున్నారు. ముంబైకు చెందిన త్వమ్ ఆర్ట్స్, తాజ్ మహల్ టీతో పాటు నగరంలోని సూర్మండల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ క్లాసికల్ టూర్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

28న నీటి సరఫరాకు అంతరాయం

సాక్షి, సిటీబ్యూరో: ఈ నెల 28న నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనుందని బుధవారం జలమండలి ప్రకటించింది. మైలార్‌దేవ్‌పల్లి ఫేజ్-2లోని 5 ఎంఎల్ రిజర్వాయర్ 1200 ఎంఎం డయా స్లూయిజ్ మరమ్మతు పనులను శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు చేపడుతున్నట్లు తెలిపింది. నీటి సరఫరాకు అంతరాయం కలిగే ప్రాంతాలివే: డివిజన్ -1: శాస్త్రిపురం, డివిజన్-2 : బండ్లగూడ, డివిజన్ -3 : భోజగుట్ట, డివిజన్-4 : ఆళ్లబండ, డివిజన్-16 : మధుబన్, దుర్గా నగర్, బుద్వేల్, సులేమాన్ నగర్, గోల్డెన్ హైట్స్, 9 నంబర్, డివిజన్ -18 : కిస్మత్‌పూర్, గంధం గూడ, డివిజన్-20 ధర్మసాయి.

జాతీయ మైనారిటీ కమిషన్ ప్యానెల్ లీడర్‌గా కిరణ్ కుమార్

సాక్షి, సిటీబ్యూరో: జాతీయ మైనారిటీ కమిషన్ రాష్ట్రాల ప్యానెల్ లీడర్‌గా హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ నేసి కిరణ్ కుమార్‌ను నామినేట్ చేస్తూ జాతీయ మైనార్టీ కమిషన్ కార్యదర్శి ఉత్తర్వ్యులు జారీ చేశారు. మైనారిటీ కమ్యూనిటీ సమస్యలపై కమిషన్‌కు సలహాలు, సూచనలు అందజేయాలని సూచించారు.

నగరంలో నేడు...

- కుల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇందిరా పార్క్ వద్ద 'కులాంతర మతాంతర వివాహితుల మేళా' జరుగుతుంది.
- వసంత పంచమి సందర్భంగా కర్మన్‌ఘాట్ శ్రీ సరస్వతీ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం జరుగుతుంది.
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉదయం 10 గంటలకు లోటస్‌పాండ్‌లోని వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.

గోవా, బెంగళూరుకు ఆకాశ ఎయిర్‌లైన్ సర్వీసులు



శంషాబాద్: ఆకాశ ఎయిర్‌లైన్స్ సంస్థ హైదరాబాద్ నుంచి గోవా వెళ్లేందుకు తొలి విమాన సర్వీసును బుధవారం ప్రారంభించింది. మధ్యాహ్నం 12.30 గంటలకు ఇక్కడి నుంచి గోవాకు తొలి సర్వీసు బయలుదేరింది. అదే విధంగా బెంగళూరుకు కూడా విమాన సర్వీసును ప్రారంభించింది. దేశీయ గమ్యస్థానాలను పెంచే దిశగా రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు సీఈఓ ప్రదీప్ ఫణికర్ పేర్కొన్నారు. విమానాశ్రయ విస్తరణతో ప్రయాణికుల సామర్థ్యాన్ని కూడా పెంచుకుందన్నారు. దేశీయ విమానయానం గణనీయంగా పుంజుకుంటోందన్నారు. దక్షిణ భారతదేశానికి హైదరాబాద్ కేంద్ర బిందువుగా విమానయానం పెరుగుతోందన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ రాజాపూర్ @NH-44 దగ్గర 0% ఇంట్రెస్ట్‌తో 30 నెలల EMIతో అన్ని డెవలప్‌మెంట్స్‌తో 147 గజాల MUDA=(HMDA) లేఔట్లో PLOT కలదు. ఫ్రీ సైట్ విజిట్‌కు సంప్ర. Ph: 9949695027 [HA-902]

■ రామోజీఫిల్మ్ సిటీ దగ్గరలో ఇప్పు నిర్మిస్తున్న HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో కంపెనీ డైరెక్ట్ ప్లాట్లు ఇంట్రెస్ట్ గలవారు మాత్రమే. సంప్ర: 9515438614 [G-3060]

■ యాదగిరిగుట్ట @ వంగపల్లిలో వరంగల్ హైవే ఫేసింగ్‌కు DTCP అప్రూవల్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. గజం॥ 10,999/- రూ॥ ఫిక్స్‌డ్ ప్లాట్ కొనుగోలుపై 20 గ్రా॥లు గోల్డ్ లక్కీడ్రా కలదు. 96666 95886 [G-3062]

■ Happy independence Day Commercial & ready to construct plots @ Yadadri YTDA, Bibinagar & Koltur HMDA & EMI. 99081 78629. [HA-1481]

LAND FOR SALE

■ అద్భుత అవకాశం ప్రాపర్టీ. షాద్‌నగర్ బెంగుళూరు హైవే 2వ బిట్ వద్ద ఆషియానా హోటల్ సమీపంలో 6 ఎకరాలు 20 గుంటలు అమ్మకానికి భూమి. ఫోన్: 76718 86273 [V-6050]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-792810]

BUSINESS OFFER

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్: 9494995999 [H-787429]

■ బిజినెస్ అవకాశం. తక్కువ పెట్టుబడి ఎవరికైనా చేయాలని ఇంట్రెస్ట్ ఉన్న వ్యక్తులు ఈ నెంబర్‌కి కాల్ చేయగలరు. సెల్: 9063518087 [K-1141940]

■ ఒక సరైయిన రోజువారి ఆదాయ అవకాశం. కేవలం అతి తక్కువ పెట్టుబడితో ఒక మంచి ప్రయత్నం ఇప్పుడే ప్రారంభించండి. Dont Miss. సంప్ర॥ 7793987988 [G-776147]

HOME NEEDS

PEST CONTROL

■ వాసనలేని మరకలు పడని ISI కెమికల్స్‌తో చెదలు (బొద్దింకలు, నల్లులు, బల్లులు) నివారించే సంస్థ, హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్. సంప్ర: Ph: 7981533849, 9490179238 [HA-749]

■ చెదలు, బొద్దింకలు నివారణ, న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282 / 8333080227. [HA-10064]

SOFA REPAIR

■ నైస్ సోఫా రిపేరు మీ ఇంటి వద్దనే అన్ని రకాల సోఫాలు, కర్టెన్స్, పాలిష్, కంప్యూటర్ చైర్స్, హెడ్ బోర్డ్స్ రిపేరు చేయబడును. Ph: 9177233997, 9666231072 [HA-10732]

PERSONAL CARE

CHANGE OF NAME

■ అభినయ్ రాజ్ తండ్రి దేవేందర్ గౌర్ మోహన్ రాజ్ R/o. E207, ఆదిత్య సన్‌షైన్, ఇజ్జత్‌నగర్, కొండాపూర్, హైదరాబాద్ అను నేను నా పేరును దేవేందర్ అభినయ్ రాజ్ నుండి భవిష్యత్ అవసరాలు అన్నింటి కొరకు అభినయ్ రాజ్ అని మార్చుకున్నాను. [WB-50472]

■ I, Banda Dhanraj S/o. Banda Narsimha, R/o. H.No.1-38/9/1, Raipole Village, Ibrahimpatnam Mandal, RR(D), T.S, I have Changed My Name as Banda Sai [H-792645]

■ I, Kruthi Reddy T & T.Kruthi D/o. Tappeta Adinarayana Reddy & Tappeta Sunita, R/o. C1101 Mahindra Ashvitha apartments KPHB Colony -500072 has Changed my name as Tappeta Kruthi. [H-792816]

■ I, Reddy Nitya Poreddy & Poreddy Nitya Reddy & P.Nitya Reddy & P.Nitya D/o. Bhaskara Poreddy reddy & Sudha Poreddy Reddy R/o. C1108 Ashvitha Mahindra apartments, KPHB Colony -500072 has Changed My Name as Nitya Reddy [H-792817]

■ I, T.Sunita & T.Sunitha & Tappeta Sunita Reddy & Sunita Tappeta, W/o. Tappeta Adinarayana Reddy R/o. C305 Ashvitha Mahindra apartments KPHB Colony -500072 has Changed My Name as Tappeta Sunita [H-792815]

■ I, Gogisetty Thanuja (Old Name) D/o Gogisetty Malakonda Rayudu, R/o :Flat no 208,prime Heights,Nizampet Road,Opp Sangamitra School,Kukatpally, Hyd 85, Have Changed My Name as Gogisetty Venkata Thanuja (New Name) For All Purposes. [HA-2922]

■ I, Mohamed Faseeur Rahaman S/o: M E Rahaman, R/o : Plot No -04, H. no -8-3-993/3, Srinagar Colony Main Road, Opp Nikhil Hospital, Srinagar Colony, Hyderabad Andhra Pradesh-500073, have changed my name and shall hereafter be Known as Mohammad Fasee Ur Rahaman. [UA-28423]

LOST

■ I, Vijil Komanthakkal Rahulan S/o: KK Rahulan Have Lost my Two passports Nos: Z1528456 and Z2826095 while house Shifting on 15/01/2022. If found please Contact : 9445060066. [HA-28581]

TOURS & TRAVELS

■ మహర్షియాత్రలు॥ ఫిబ్రవరిలో కర్ణాటక, 3/4 గుజరాత్ మ.ప్ర.జ్యో.13రో.18వే, 18/4 నేపాల్-ముక్తినాథ్, కాశి 14రో.18వే, 11/5 & 25/5 & 10/6 చార్ధామ్ యాత్రలు 16రో.18వే, శర్మ. ఫోన్. 8019821107 [G-6133]

■ 15/5, 16/5, బద్రీ, కేదార్, గంగోత్రి, యమునోత్రి, 14/6 అమర్‌నాథ్, వైష్ణవి. 22/3, 22/4, శ్రీలంక, శాంకరీదేవి ప్రతీ 10 టికెట్ల బుకింగ్‌పై గోల్డ్ కాయిన్ ఫ్రీ. సంప్ర॥ 8121682275/9849747098 [H-792649]

Wanted

■ 10th, ఇంటర్, డిగ్రీ, ITI, డిప్లొమా, BE, B Tech, MBA: టెలికాలర్స్ కలెక్షన్, డ్రైవర్లు, DTP, పాస్టర్లు, ADVT, సేల్స్, రిపోర్టర్లు, సూ॥వైజర్స్, హెల్పర్లు. జీ॥8-16K + హాస్టల్. @ 9505288777 [H-792901]

■ షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-10046]

■ మహేశ్వరం హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీకి అవసరమైన సహాయకులు (స్త్రీ/పురుష) డ్యూటీ-8 గంటలు. నికర చెల్లింపు 11,000/- + PF, ESIC, పని 26 రోజులు,. సంప్రదించండి 9676419993 [HA-08591]

■ సెక్యూరిటీ గార్డ్స్ అ"కా" వాచ్‌మెన్ కా" ఇస్నాపూర్, బాలాపూర్, సుల్తాన్‌పూర్, కర్మన్ ఘాట్, ఎల్బీనగర్, మణికొండ, కాళీ మందిర్, బండరావిరాల, శాలిబండ చౌరస్తా. రూం+భో, జీ: 10K-15K. Ph: 7702770830 [HA-10065]

■ హైదరాబాద్‌లో ఇంటిపని, వంటపని, తోటపని, పెంపుడు జంతువులను చూసుకొనుటకు స్త్రీలు, పురుషులు, భార్యాభర్తలు & డ్రైవర్లు కావలెను. జీతం: 9 వేలు -12 వేలు. ఉచిత వసతి + భోజనం కలదు. సంప్ర: 9550071630, 9701391347 [H-786824]

■ అన్నపూర్ణ హోమ్ కేర్ Govt Reg:లో బేబీ కేర్, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్ స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. Ph: 9390427694 [H-778961]

■ హౌస్ కీపింగ్ & సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ 3సం॥ Exp. Hyd. లో వర్క్ చేయుటకు & సదాశివపేట కొరకు ASO 3సం॥ Exp. తో కావలెను. సంప్ర. : 8688420544, 8688420243. [H-793354]

■ అజీజ్‌నగర్, అప్పాజంక్షన్ ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు, జీతం: 10,000+ఉచిత భోజనవసతి, హౌస్ కీపింగ్ సూపర్ వైజర్లు కావలెను, M.J. మూర్తి: 9849079995, నరేష్: 9848503670. [HA-10063]

■ మహిళలకు గొప్ప సువర్ణ అవకాశం మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంటి వద్ద నుండే స్థిరమైన ఆదాయాన్ని పొందండి ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై ఫోన్: 6309527444. [H-787430]

■ అర్జెంటుగా జంట నగరాల పరిసర ప్రాంతాలలో పని చేయుటకు RTC కార్గో వెహికల్స్ పై అటెండర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను, మంచి జీతం, వసతి కలదు. ఫోన్:040-66666684. 9393663777, 9502728639, 9246663777. [HA-1325]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 7569965551/ 9848571888 [H-786823]

■ హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ (బాయ్స్) కావలెను. జీతం: 15,000+రూమ్, భోజనం ఫ్రీ. ఫోన్: 9059135749, 8886414541. [HA-10062]

■ Wanted Pharmacist, Assistant Pharmacist, Trainee Experience: 1 yr to 3 Yrs and also Fresher Qualification: B.Pharm, D.Pharm, Any Degree, Inter/SSC Location: BHEL, Hyderabad. Interested candidates may send their CVs to Email: jobs@ahcpharmacy.in [WB-50308]

■ Wanted Female: TeleCallers, Male:- Field Executives + Managers + Office Incharge + Jr. Accountant, (B.Com Mandatory) Qly: 10th - MBA, Fixed Salary + Incentives + Bonanzas. Details Call @ 9948453000 [H-787428]

■ Work From Home in MNC, Training and Support System Provided, Any Background People Can Work with us. Whats App: Name, Age, Qly. Ph: 9603221166. [HA-917]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక: ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

		జోన్ సెంటర్స్	
దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

క్లుప్తంగా

29న ఘంటసాల సంగీత విభావరి

లిబర్టీ: గాన గంధర్వుడు ఘంటసాల సంగీత విభావరిని ఈనెల 29న కొండాపూర్‌లో ఆదిలీలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఆదినారాయణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, 29న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పలువురు గాయకులు సంగీత విభావరిలో పాల్గొని ఘంటసాలకు అంజలి ఘటిస్తారన్నారు.

174 మంది శస్త్ర చికిత్సలకు సిఫార్సు

బంజారాహిల్స్: జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ పరిధిలోని ఖైరతాబాద్ సర్కిల్–17 పరిధిలో ఆరు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాల్లో 832 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 282 మందికి కళ్లద్దాలు అందజేశారు. 76 మందిని శస్త్ర చికిత్సల కోసం సిఫార్సు చేశారు. అలాగే జూబ్లీహిల్స్ సర్కిల్–18 పరిధిలోని 6 కంటివెలుగు కేంద్రాల్లో 725 మందికి పరీక్షలు చేయగా, వారిలో 338 మందికి కంటి అద్దాలు అందజేశారు. మరో 92 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించిన వైద్యులు శస్త్ర చికిత్సల కోసం సిఫార్సు చేశారు. జోన్ పరిధి కిందకు వచ్చే 5 సర్కిళ్ల పరిధిలో 4348 మందికి పరీక్షలు నిర్వహించి 1639 మందికి అద్దాలు పంపిణీ చేశారు. 420 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని రిఫర్ చేశారు.

బాబాకు తేనెతో అభిషేకం



బంజారాహిల్స్: బంజారాహిల్స్‌లోని విశ్వాసా యి మందిరంలో కొలువు దీరిన సాయిబాబా మాఘ మాస మహోత్సవంలో భాగంగా బుధవారం బాబాకు తేనెతో అభిషేకం వైభవంగా జరిగింది.

నేడు కంటి వెలుగు శిబిరాలకు సెలవు

బంజారాహిల్స్: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గురువారం కంటి వెలుగు శిబిరాలకు సెలవని సర్కిల్–18 ఉప కమిషనర్ రజనీకాంత్ రెడ్డి తెలిపారు. తిరిగి యథావిధిగా శుక్రవారం శిబిరాలు అందుబాటులో ఉంటాయన్నారు.

సర్పంచులకు కనీస గౌరవం దక్కడం లేదు

- మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ధ్వజం

లక్డీకాపూల్: కేసీఆర్ పరిపాలనలో సర్పంచులకు కనీస గౌరవం దక్కడం లేదని మాజీ ఎంపీ, బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో సర్పంచులు సెక్యూరిటీ గార్డు, వాచ్ మెన్లుగా పని చేస్తున్నారన్నారు. బుధవారం లక్డీకాపూల్‌లోని ఓ హోటల్‌లో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంపై అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం నుంచి పంచాయతీలకు వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని ఆరోపించారు. బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడారు. వైఎస్సార్‌టీపీ నేత గట్టు రామచంద్రరావు, ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీశైలం, సర్పంచుల సంఘం జాతీయ అధ్యక్షుడు ఎలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్, ఆప్ నేత సుధాకర్, బీఎస్పీ నేత విజయానంద్,.సీపీఐ కార్యదర్శి సాంబశివ రావు, అరుణోదయ విమలక్క పాల్గొన్నారు.

నేటి నుంచి 'సీపీఆర్'పై అవగాహన కార్యక్రమాలు

గాంధీ ఆస్పత్రి: గాంధీ మెడికల్ కాలేజీ అలుమ్నీ అసోసియేషన్, గ్లోబల్ అలియన్స్, అమెరికన్ హర్ట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ ప్రాంగణంలోని అలుమ్నీ భవనంలో ఈ నెల 26 నుంచి మూడ్రోజుల పాటు కమ్యూనిటీ హ్యాండ్స్ ఆన్ కార్డియోపల్మనరీ రిసక్టేషన్ (సీపీఆర్) అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం నిర్వాహకులు ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో ప్రతి ఏటా లక్ష మందిలో 4280 మంది సడెన్ కార్డియాక్ అరెస్ట్‌తో మరణిస్తున్నారని, వీటి శాతాన్ని తగ్గించేందుకు సీపీఆర్ అవగాహన కార్యక్రమాలను గత ఐదేళ్ల నుంచి నిర్వహిస్తున్నామని డాక్టర్ మహేశ్వర్, రవీందర్ సురకంటి, రాజశేఖర్ తెలిపారు. హఠాత్తుగా కుప్పకూలడం, అపస్మారకస్థితికి వెళ్లడం, శ్వాస అందకపోవడం, నాడీ కొట్టుకోకపోవడం, ఛాతీలో నొప్పి తదితర లక్షణాలు గుండె పోటుకు దారి తీస్తాయన్నారు. సడెన్ కార్డియాక్ అరెస్ట్‌కు గురైతే రెండు చేతులతో సీపీఆర్ ప్రక్రియ చేపట్టి బతికించవచ్చన్నారు. బలంగా, వేగంగా ఛాతీ మధ్యలో నిమిషానికి 100–120 సార్లు, 5 సెంటీమీటర్ల లోతులో మర్దన చేయడాన్నే సీపీఆర్ అంటారన్నారు.

ఓటుతో సమాజంలో మార్పు

- తప్పనిసరిగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ
- యువ చైతన్యంతోనే ఓటింగ్ శాతం పెంపు



గౌతంనగర్‌లో వృద్ధులను సన్మానిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్



ముఫకంజా కాలేజీలో ప్రతిజ్ఞ చేస్తున్న వివిధ వర్గాల వారు

బంజారాహిల్స్: జాతీయ ఓటరు దినోత్సవాన్ని బుధవారం పలు విద్యాసంస్థలు, కాలనీల సంక్షేమ సంఘాలు, జీహెచ్ఎంసీ సామాజిక భవనాల్లో ఘనంగా నిర్వహించారు. ఓటు హక్కు వినియోగించుకుంటామని ఈ సందర్భంగా ఓటర్లతో ప్రతిజ్ఞలు చేయించారు. ఓటు వినియోగంపై విద్యార్థులు, కాలనీవాసులు, ఉద్యోగులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయడమే కాకుండా అర్హులైన వారితో ఓటు నమోదు చేయిస్తామని హామీ ఇచ్చారు. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్ ఉద్యోగులతో ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు.

వృద్ధులకు సన్మానం ..

ఎక్కువసార్లు క్రమం తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులను ఓటరు దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ భగత్‌సింగ్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సత్కరించారు. వీరు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఓటుతో సమాజంలో మార్పు వస్తుందని, ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవడం వల్ల ఓటింగ్ శాతం పెరిగి మంచి నాయకులను ఎన్నుకునే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిజ్ఞ..

బంజారాహిల్స్ రోడ్ నం. 3లోని ముఫకంజా ఇంజినీరింగ్ కాలేజీలో ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తప్పనిసరిగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. దేశ భవిత యువత చేతుల్లో ఉందని ఈ సందర్భంగా గౌరవ కార్యదర్శి జాఫర్ జావెద్ అన్నారు. మరో వైపు థర్డ్ జెండర్ ఓటర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు...



ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న జెడ్సీ రవి కిరణ్

గౌతంనగర్‌లో..

ఫిలింనగర్‌లోని గౌతంనగర్ కమ్యూనిటీ హాల్‌లో వద్ద నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లను బీఎల్‌ఓలు సత్కరించారు. 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయించేలా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా నూతన ఓటర్లకు బీఎల్ఓలు సూచించారు.

రాజీవ్‌నగర్‌లో..

శ్రీనగర్‌కాలనీ: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్‌నగర్ కాలనీ సామాజిక భవనంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సర్కిల్ డీఎంసీ రమేష్ సూచించారు. ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. కాలనీ ప్రతినిధులు కృష్ణశర్మ, చంద్రశేఖర్‌రెడ్డి, సుందరి పాల్గొన్నారు.

ఓటు విలువ తెలుసుకోవాలి

లిబర్టీ: రాజ్యాంగం కల్పించిన ఓటును వినియోగించుకొని ప్రజల కోసం పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు డి.కుమారస్వామి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఓటర్లు ఆలోచించి దేశాభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల కోసం పాటుపడే నాయకులను ఎన్నుకుంటేనే ఓటుకు విలువ ఉంటుందన్నారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం బీసీ దళ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

రాజ్యాంగబద్ధంగా ఓటు వేస్తాం..

పంజగుట్ట: ప్రేమ్‌నగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో బుధవారం జై జవాన్ జై కిసాన్ యువజన సంఘం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఓటు హక్కుపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, రాజ్యాంగబద్ధంగా ఓటును వేస్తామని, ఓటును అమ్ముకోమని, ప్రలోభాలకు లోనై ఓటు వేయమని ప్రమాణం చేశారు. కార్యక్రమంలో భగవాన్‌దాస్, మున్నా, నర్సింగ్‌రావు, బాబూ రావు, జకీర్ హుస్సేన్, బాబు, ఖలీలుల్లా పాల్గొన్నారు.



ప్రేమ్‌నగర్ అంబేడ్కర్ భవన్‌లో...



కొత్తగా ఓటు హక్కు పొందిన యువకులు



గౌతంనగర్‌లో కొత్త ఓటర్లకు సత్కారం



పాల్గొన్న థర్డ్ జెండర్ ఓటర్లు



రాజీవ్‌నగర్‌లో పాల్గొన్న సర్కిల్ డీఎంసీ రమేష్, కృష్ణశర్మ

అభివృద్ధిని చూడలేని బీజేపీ నేతలు

వారి కోసం ప్రత్యేక కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేయిస్తాం: దానం



గౌతంనగర్ కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేని బీజేపీ నేతల కోసం ప్రత్యేక కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడతానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బీజేపీ నాయకులను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. బుధవారం వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లోని గురుబ్రహ్మనగర్‌లో నూతన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ మన్నె కవితారెడ్డితో కలిసి ప్రారంభించడంతో పాటు ఫిలింనగర్‌లోని గౌతంనగర్ కమ్యూనిటీ హాల్‌ను జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌తో కలిసి ఆయన సందర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వాళ్ల కళ్లకు కనబడటం లేదని, ఈ శిబిరాల్లో పాల్గొనడం ద్వారా వారికి కంటి అద్దాలతో పాటు శస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా చేయిస్తామని హితవు పలికారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి మీ కళ్లకు కనిపించడం లేదా అని నిలదీశారు. ఇలా ఉండగా , ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఆరు కంటి వెలుగు శిబిరాలకు బుధవారం కూడా స్థానికులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. రోజురోజుకు కంటి పరీక్షల కోసం ప్రజల సంఖ్య అంతకంతకు పెరుగుతుండటంతో కొత్త శిబిరాల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించారు.

నయనానందకరం.. తిరుకల్యాణోత్సవం



హోమాలు నిర్వహిస్తున్న అర్చకులు

బంజారాహిల్స్: పంజగుట్ట దుర్గా నగర్‌లోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం నిత్య హోమం, ఉత్సవ ప్రధాన హోమాలు, శ్రీవారికి అష్టోత్తర శతకలశాభిషేకం, స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన శ్రీ భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి దివ్య తిరుకల్యాణోత్సవం నయనానందకరంగా సాగింది. భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి ఈ వేడుకలను తిలకించి పులకించిపోయారు. ఈ నెల 22వ తేదీన బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.

నీరూస్‌లో నూతన కలెక్షన్ల సందడి



బంజారాహిల్స్: పర్వదినాలు, వివాహాది శుభకార్యాల సందర్భంగా బంజారాహిల్స్ రోడ్ నం. 1లోని నీరూస్ షోరూంలో అరుదైన, కనువిందు చేసే డిజైన్లతో కూడిన నూతన కలెక్షన్లను బుధవారం మోడల్స్ ప్రదర్శించారు. ముఖ్యంగా వధూవరులకు ఆకట్టుకునే రీతిలో ఈ దుస్తులను తీర్చిదిద్దారు. చీరలు, లెహంగాలు, గౌన్లు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

విదేశీ విద్యార్థుల ప్రవేశ ప్రకటన విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో 2023–24 విద్యా సంవత్సరానికి విదేశీ విద్యార్థుల ప్రవేశాల ప్రకటన బుధవారం విడుదల చేశారు. డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు ఫిబ్రవరి 1 నుంచి మే 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఫారెన్ రిలేషన్ డైరెక్టర్ ప్రొ.అప్పారావు తెలిపారు. ఏప్రిల్ నుంచి ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు జరగనున్నట్లు వెల్లడించారు.

బాల బాలికలకు కొండంత భరోసా

తపాలా శాఖ పథకాలు

బంజారాహిల్స్: చిన్నారుల కోసం తపాలా శాఖ బాలికలకు సుకన్య సమృద్ధి యోజన పథకం, బాలురకు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకాలను తీసుకొచ్చింది. ఈ పథకాలపై ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కలిగించడమే కాకుండా పేద విద్యార్థులకు తన సొంత డబ్బులతో ఫిలింనగర్ పోస్టాఫీస్‌లో పని చేస్తున్న పోస్ట్‌మెన్ ఇస్లావత్ రమేష్ ఖాతాలు తెరుస్తున్నాడు. ఫిలింనగర్‌లోని రౌండ్‌టేబుల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పది మంది పేద బాలికలకు తానే స్వయంగా డబ్బులు చెల్లించి ఈ అకౌంట్లు తెరిచాడు. ఎన్నో ప్రయోజనాలు ఉన్న తపాలా శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయా పాఠశాలల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నాడు. మన దోస్తు... మన పోస్టు అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రమేష్ తెలిపారు. రూ.100కే ఐపీపీబీ ఖాతా, బాలికలకు 'రూ. 250లకే సుకన్య సమృద్ధి యోజన ఖాతా, బాలురకు రూ. 500లకే పీపీఎఫ్ ఖాతా తెరుస్తున్నామన్నారు. ఖాతాలో జమ చేసిన సొమ్ము మొత్తానికి వడ్డీతో సహా 80 సీ కింద ఆదాయ పన్ను మినహాయింపు లభిస్తుందన్నారు.



పోస్ట్‌మెన్ ఇస్లావత్ రమేష్

రాజ్యాంగ హక్కులకు భంగం కల్గించరాదు



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న వద్దిరాజు రవిచంద్ర తదితరులు

పంజగుట్ట: రాజ్యాంగ హక్కులు సామాన్యులకు అందిననాడే ప్రజాస్వామ్యం పరుఢవిల్లుతుందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఎర్రమంజిల్ లోని మానవ హక్కుల పరిరక్షణ ఉద్యమ సంస్థ నూతన సంవత్సర కేలండర్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ .. రాజ్యాంగం ప్రతి భారతీయుడికీ హక్కులు కల్పించిందని, వాటికి భంగం కలిగించే హక్కు ఏ ఒక్కరికీ లేదన్నారు. కార్యక్రమంలో సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మిడివెల్లి సంపత్, ప్రధాన కార్యదర్శి పుటం విజయేందర్, ఉపాధ్యక్షుడు మామిళ్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధి గుజ్జ రమేష్, విజయరంగ, కృష్ణచైతన్య, వేలుపుల శ్రీనివాస్, వెంకన్న, మహేందర్, నరేష్, శంకర్ పాల్గొన్నారు.

బస్తీవాసుల గోడు ... వినండి సారూ..

కంటోన్మెంట్: రక్షణ, ఎయిర్‌పోర్టు భూముల్లో వెలిసిన బస్తీ వాసులకు యాజమాన్య హక్కులు కల్పించాలని టీఆర్ఎస్ నేత ఎస్. శ్రీగణేశ్ డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ జీహెచ్ఎంసీలో విలీనం వేళ ఆయా బస్తీల సమస్యను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ మేరకు బుధవారం విలీన కమిటీ సభ్య కార్యదర్శి, సీఈఓ మధుకర్ నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుమారు నాలుగు దశాబ్దాల క్రితమే రసూల్‌పురా, అన్నానగర్ పరిధిలోని ఎయిర్‌పోర్టు భూముల్లో బస్తీలు వెలిసినా నేటికీ పట్టాలకు నోచుకోలేదన్నారు. ఆక్రమిత స్థలాల్లో ఉన్నారన్న సాకుతో ఈ బస్తీల్లోని సుమారు 45 వేల మంది ఓట్లను తొలగించారని ఇప్పుడు తగిన హామీ ఇవ్వకపోతే నివాసాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ స్పందించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ అంశంపై విలీన కమిటీలోని సభ్యులందరికీ లేఖలు రాస్తామన్నారు.

పైప్‌లైన్ పగిలి నీరు వృథా

లైన్‌మెన్ తీరుపై కార్పొరేటర్ ఆగ్రహం



పగిలిన పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న సీఎన్ రెడ్డి

రహమత్‌నగర్: తాగునీటి పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతు చేస్తుండగా పైప్‌లైన్ ఒక్కసారిగా పగిలి నీరు రహదారిపై వృథాగా పోయింది. స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డికి ఈ సమాచారం తెలియడంతో వెంటనే అక్కడికి వెళ్లి జలమండలి అధికారులనును పిలిపించి నీటి సరఫరాను నిలిపి వేయించారు. వివరాలిలా ఉన్నాయి... రహమత్‌నగర్ మసీదు ముందు బుధవారం జలమండలి సిబ్బంది మంచినీటి ప్రధాన పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేపట్టారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు పైప్ పగిలి తాగునీరు రోడ్డుపై దాదాపు గంట సేపు వృథాగా పోయింది. మసీదు వద్దకు చేరుకున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, జలమండలి మేనేజర్ రమేశ్, లైన్‌లైన్ నరసింహలకు సమాచారం అందించారు. మేనేజర్ రమేశ్ ఘటనా స్థలానికి వెళ్లి నీటి సరఫరాను నిలిపివేయించారు. అయితే ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన లైన్‌మెన్ రాక పోవడంతో మేనేజర్ రమేశ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డిలు అతడి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరమ్మతు పనులు జాగ్రత్తగా చేయాలని జలమండలి సిబ్బందికి వారు సూచించారు. బీఆర్ఎస్ నాయకులు విజయ్‌కిరణ్, రఘు, అమనగంటి కృష్ణ, బస్తీ వాసులు పాల్గొన్నారు.

హుండీల ఆదాయం లెక్కింపు

అమీర్‌పేట: బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం హుండీలను బుధవారం అధికారుల సమక్షంలో లెక్కించారు. 28 రోజుల మొత్తం హుండీల ద్వారా రూ.30,01,779 ఆదాయం వచ్చినట్లు ఈఓ అన్నపూర్ణ తెలిపారు.

దుర్వాసనతో ఉక్కిరి బిక్కిరి!

- అపరిశుభ్రంగా గ్రంథాయ పరిసరాలు
- అవస్థలు పడుతున్న పాఠకులు



గ్రంథాలయం పక్కనే మూత్ర విసర్జన చేస్తున్న దృశ్యం

రహమత్‌నగర్: గ్రంథాలయానికి వస్తున్న పాఠకులను దుర్వాసన ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. బయటి నుంచి వస్తున్న కంపు భరించలేక పాఠకులే కాదు.. గ్రంథాలయ సిబ్బంది సైతం ముక్కు మూసుకోవాల్సి వస్తోంది. ఇదీ రహమత్‌నగర్ గ్రంథాయల దుస్థితి. వివరాలు.. రహమత్‌నగర్ గ్రంథాలయానికి ఆనుకుని ఉన్న భవనంలో మద్యం షాపు కొనసాగుతోంది. లైబ్రరీకీ వైన్ షాపునకు మధ్య ఖాళీ స్థలం ఉంది. మందు బాబులు ఈ స్థలంలో మూత్ర విసర్జన చేస్తుండటంతో అక్కడ నుంచి వస్తున్న కంపును లైబ్రరీకి వస్తున్న పాఠకులు భరించలేకపోతున్నారు. ముఖానికి చేతిరుమాలు కట్టుకొని లోపలికి వస్తున్నారు. దుర్వాసన భరించలేక లైబ్రరీయన్ అప్పుడప్పుడు జీహెచ్ఎంసీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నప్పటికీ ప్రయోజనం ఉండటం లేదు. ఇటీవల గ్రంథాలయానికి వచ్చిన నగర కార్యదర్శి పద్మజ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడం విశేషం

ప్రహరీ నిర్మించాలి

దుర్వాసనతో పాఠకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.మందుబాబుల వల్లే గ్రంథాలయ ఆవరణ అపరిశుభ్రంగా మారుతోంది. మూత్ర విసర్జన చేయకూడదని ఎన్ని సార్లు వారించినా ఫలితం ఉండటం లేదు. గ్రంథాలయానికి ప్రహరీ నిర్మాణం చేపడితే దుర్వాసన సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉంది.

–శ్రీనివాస్, లైబ్రరీయన్





ఓయూ గేట్ల మూసివేత సమయం పొడిగించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో ప్రవేశానికి గేట్ల మూసివేత సమయాన్ని పొడిగించాలని విద్యార్థులు, ఉద్యోగులు వీసీ ప్రొ.రవీందర్‌ను కోరారు. రాత్రి 8 గంటలకే గేట్లు మూసేస్తే వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లి వచ్చేవారు ముఖ్యంగా మహిళలు, వికలాంగులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. గేట్ల మూసివేతతో అడిక్‌మెంట్–తార్నాక రూట్ నుంచి రావడంతో ట్రాఫిక్ జామ్‌తో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాంపస్‌లో హాస్టల్ మెస్‌లు 9.30 వరకు కొనసాగుతున్నందున రాత్రి 10 గంటల వరకు గేట్ల మూసివేత సమయాన్ని పొడిగించాలన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220379
9640081203

రాష్ట్రానికి 2 రాష్ట్రపతి పోలీసు విశిష్ట సేవా పతకాలు

- 13 పోలీసు ప్రతిభా పతకాలు కూడా
- కేంద్ర హోంశాఖ వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు కేంద్రప్రభుత్వం పతకాలను ప్రకటించింది. తెలంగాణకు 2 రాష్ట్రపతి పోలీసు విశిష్ట సేవా పతకాలు, 13 పోలీసు ప్రతిభా పతకాలు లభించాయి. అదే సమయంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ రాజారాంకు రాష్ట్రపతి పోలీసు విశిష్ట సేవా పతకం లభించింది. తెలంగాణలో విశిష్ట సేవలందించినందుకు అనిల్ కుమార్ (ఏడీజీ), బ్యాంగి రామకృష్ణ (అడిషనల్ కమాండెంట్, టీఎస్ఎస్పీ 12 బెటాలియన్)లకు రాష్ట్రపతి పోలీసు విశిష్ట సేవా పతకాలు లభించాయి. కాగా ఈ ఏడాది మరో 13 మంది అధికారులు పోలీసు ప్రతిభా పతకాలకు ఎంపికయ్యారు. తరుణ్ జోషి (వరంగల్ పోలీసు కమిషనర్), పేర్ల విశ్వ ప్రసాద్ (జాయింట్ పోలీసు కమిషనర్, స్పెషల్ బ్రాంచ్, హైదరాబాద్), గంగసాని శ్రీధర్ (ఏసీపీ, సైబర్ క్రై ం), పి.నర్సింహ (డీఎస్పీ, రీజినల్ ఇంటెలిజెన్స్), ఆర్.అరుణ్ రాజ్ (డీఎస్పీ, బేగంపేట్), జి.వెంకటేశ్వర్లు (ఇన్స్పెక్టర్, సిటీ స్పెషల్ బ్రాంచ్), ఎం.శ్రీధర్ రెడ్డి (ఇన్స్పెక్టర్, ఐటీ సెల్), ఎస్ఎస్ జైశంకర్ (ఏఆర్ఎస్ఐ, మూడో బెటాలియన్), కరుకొండ దయశీల (ఆర్ఐ, వరంగల్), జి.అచ్యుత రెడ్డి (ఏఏసీ గ్రేహౌండ్స్), ఎస్.రాందేవ్ రెడ్డి (ఇన్స్పెక్టర్, ఇంటెలిజెన్స్), వీర రామాంజనేయులు (ఏఆర్ ఎస్ఐ, ఇంటెలిజెన్స్), బి.వి.సన్యాసిరావు (ఇన్స్పెక్టర్, టీఎస్పీఎస్ హైదరాబాద్)లకు పోలీసు ప్రతిభా పురస్కారాలు దక్కాయి. ఈ పతకాలు సాధించిన పోలీసు అధికారులను డీజీపీ అంజనీకుమార్ అభినందించారు.

'ఫైర్ సేఫ్టీ' లేకుంటే కొరడా!

బహుళ అంతస్తుల భవనాల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్

- హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా కఠిన చర్యలు
- ఫైర్‌సేఫ్టీపై ఉన్నతాధికారులతో కమిటీ
- అవసరమైతే ఫైర్‌సేఫ్టీ చట్టానికి సవరణలు
- మంత్రులు కేటీఆర్, తలసాని, మహమూద్ అలీ ఉన్నతస్థాయి సమీక్ష
- దక్కన్ మాల్‌లో మరణించిన ముగ్గురి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం



బీఆర్‌కేఆర్ భవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో పాల్గొన్న మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ తదితరులు

సాక్షి, హైదరాబాద్: బహుళ అంతస్తుల భవనాల్లో అగ్నిప్రమాదాల నియంత్రణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించని భవనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రుల బృందం ఉన్నతాధికారులను ఆదేశించింది. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని ఇతర అన్ని ప్రధాన నగరాల్లోని బహుళ అంతస్తుల భవనాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసు కునే చర్యలకు సంబంధించి 'ఫైర్ సేఫ్టీ ఆడిట్' నిర్వహించాలని నిర్దేశించింది. అగ్నిమాపక శాఖకు ఆధునిక సామగ్రిని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రస్తుతం శాఖకు అవసరమైన అత్యవసర సామగ్రికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించింది. బహుళ అంతస్తుల భవనాల్లో అగ్ని మాపక చర్యలపై సందేహాలు తలెత్తిన నేపథ్యంలో బుధవారం మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ బీఆర్‌కేఆర్ భవన్‌లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అర్వింద్‌కుమార్, సునీల్‌శర్మ, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి విపత్తులు సంభవించకుండా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. సికింద్రాబాద్‌లోని డెక్కన్ మాల్‌లో ఇటీవల జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ముగ్గురు బలైన నేపథ్యంలో ప్రభుత్వం ఈమేరకు చర్యలు చేపట్టింది. డెక్కన్ మాల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన ముగ్గురి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని నిర్ణయించింది.

డ్రోన్ సాంకేతికతను వినియోగించండి

మునిసిపల్ నిబంధనల ప్రకారం ఐదంతస్తులు, ఆపై నిర్మించే భవనాల విషయంలో నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు జరపడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌తోపాటు ఇతర నగరాలలోని వ్యాపార, వాణిజ్య భవనాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, ఎత్తైన అపార్ట్‌మెంట్లలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అవసరమైతే ప్రస్తుతమున్న ఫైర్‌సేఫ్టీ చట్టాలను సవరించాలని చెప్పారు. హైదరాబాద్‌లో భారీగా నిర్మాణమవుతున్న బహుళ అంతస్తుల భవనాల ఫైర్ సేఫ్టీకి సంబంధించి డ్రోన్లు, రోబోటిక్ సాంకేతికతను వినియోగించుకునే అంశాలను పరిశీలించాలన్నారు. ఈ మేరకు పాశ్చాత్య దేశాలతోపాటు దేశంలోని ఇతర నగరాల్లో ఉన్న మెరుగైన పద్ధతులపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న అగ్నిమాపక సిబ్బందికి మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, వారిని నిష్ణాతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా భవనాల యజమానులను కూడా భాగస్వాములను చేసుకునే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో ఇంకా జలమండలి ఎండీ దానకిషోర్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర , రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్, హైదరాబాద్ కలెక్టర్ అమేయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం అయినందునే..

- నెలాఖరులోగా బీఆర్ఎస్‌లో చేరికకు ముహూర్తం
- వచ్చే నెలలో ఒడిశాలో బీఆర్ఎస్ బహిరంగ సభ
- ఒడిశా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా గిరిధర్ గమాంగ్!
- 'సాక్షి'తో ఒడిశా నేత శిశిర్ గమాంగ్



సాక్షి, హైదరాబాద్: త్వరలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో చేరేందుకు సన్నద్ధమవుతున్న ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్, ఆయన కుమారుడు శిశిర్ గమాంగ్ బుధవారం బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. 2015లో కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన తాను కొన్నేళ్లుగా ఒడిశా ప్రజలకు సేవలు అందించలేకపోతున్నందున పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు పంపిన లేఖలో గిరిధర్ గమాంగ్ పేర్కొన్నారు. తన తండ్రితో పాటు తాను కూడా బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశానని, బీజేపీకి ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్‌ను భావిస్తున్నందున ఆ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నామని గిరిధర్ గమాంగ్ కుమారుడు శిశిర్ గమాంగ్ వెల్లడించారు. బీఆర్ఎస్‌లో చేరికకు సంబంధించిన పలు అంశాలపై బుధవారం శిశిర్ గమాంగ్ 'సాక్షి'తో ఫోన్‌లో మాట్లాడారు. 'తొలుత ఈ నెల 23న బీఆర్ఎస్‌లో చేరాలనుకున్నా. కానీ కుదరలేదు. మరో రెండు మూడు తేదీలు పరిశీలనలో ఉన్నాయి. జనవరి నెలాఖరులోగా బీఆర్ఎస్‌లో చేరేందుకు అనువైన తేదీ కోసం చూస్తున్నాం. బీఆర్ఎస్ ఒడిశా శాఖ అధ్యక్షుడిగా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ నియమితులయ్యే అవకాశముంది. ఫిబ్రవరి 17న కేసీఆర్ జన్మదిన వేడుకలు, హైదరాబాద్ సభ ముగిసిన తర్వాత ఒడిశాలోనూ బీఆర్ఎస్ సభ నిర్వహించాలనే యోచనలో ఉన్నాం. మాతో పాటు ఒడిశాకు చెందిన సుమారు 15 మంది మాజీ ఎమ్మెల్యేలు, మరికొందరు ముఖ్య నేతలు కూడా బీఆర్ఎస్‌లో చేరే అవకాశముంది' అని శిశిర్ వెల్లడించారు.

సమర్థులకు అవకాశం లభించడంలేదు..

'సమర్థులైన నేతలకు బీజేపీలో అవకాశం లభించడం లేదు. వివిధ పార్టీల్లో ఉన్న క్రియాశీల నేతలతో పాటు పలు సంఘాల నేతలతో సంప్రదింపులు జరుపుతున్నాం. మాజీ సీఎం గిరిధర్ గమాంగ్‌కు ఎస్సీ, ఎస్టీల్లో మంచి ఆదరణ ఉంది. ఒడిశాలో బీఆర్ఎస్ అడుగు పెడుతుండటంతో సమర్థులైన నేతలు, రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న వారికి మంచి వేదిక దొరుకుతుందని భావిస్తున్నాం. ఒడిశా రాజకీయాలు, సమస్యల గురించి కేసీఆర్‌కు ఉన్న అవగాహన వల్లే బీఆర్ఎస్‌పై మొగ్గు చూపుతున్నాం' అని శిశిర్ గమాంగ్ 'సాక్షి'కి చెప్పారు.

తొమ్మిదిసార్లు వరుసగా ఎంపీ..

కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన గిరిధర్ గమాంగ్ 1972 నుంచి 2004 వరకు 9 సార్లు వరుసగా ఎంపీగా ఎన్నికయ్యారు. లోక్‌సభ సభ్యుడిగా ఉంటూనే 1999 ఫిబ్రవరి నుంచి డిసెంబర్ వరకు ఒడిశా 13వ ముఖ్యమంత్రిగా పని చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేంద్రంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఎదుర్కొన్న అవిశ్వాస పరీక్షలో చివరి నిమిషంలో పార్లమెంట్‌కు వచ్చి ఓటు వేయడంతో ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం కూలింది. 2009 లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయిన గిరిధర్ గమాంగ్ 2015లో బీజేపీలో చేరారు. బీజేపీ ఒడిశా కార్యదర్శిగా పనిచేసిన శిశిర్ 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

మూగ జీవాలకు కొండంత భరోసా



ఏపీలో పశువుల ఆరోగ్య సంరక్షణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ కింద రెండో దశలో రూ.111.62 కోట్ల వ్యయంతో 165 పశు అంబులెన్స్ వాహనాలను అందుబాటులోకి తెచ్చింది. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జెండా ఊపి ఈ అంబులెన్స్‌లను ప్రారంభించారు. తొలిదశలో రూ.129.07 కోట్లతో నియోజక వర్గానికి ఒకటి చొప్పున 175 పశు అంబులెన్స్‌లు ఏర్పాటు చేయగా, తాజాగా రెండో దశలో మరో 165 పశు అంబులెన్స్‌లను ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి తెచ్చింది. మొత్తంగా రూ.240.69 కోట్లతో 340 పశు అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

– సాక్షి, అమరావతి

విద్యుత్ సంస్థల మనుగడకు ఏసీడీ చార్జీలు తప్పనిసరి

- కట్టకుంటే విద్యుత్ సరఫరా నిలిపివేత: విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ శ్రీరంగారావు



కొత్తపల్లి(కరీంనగర్): విద్యుత్ పంపిణీ సంస్థల మనుగడ కోసం అడిషనల్ కన్‌జంప్షన్ డిపాజిట్ (ఏసీడీ)చార్జీలను తప్పక చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ శ్రీరంగారావు కోరారు. బుధవారం ఆయన కరీంనగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఏసీడీ చార్జీలపై వినియోగదారులు ఆందోళనలు, పలుచోట్ల విద్యుత్ ఉద్యోగులను నిర్బంధించడం వంటివి చేయడం సమంజసం కాదన్నారు. వినియోగదారుల అపోహలను తొలగించే బాధ్యత ఈఆర్సీపై ఉందని చెప్పారు. సెక్షన్ 47 ఏపీ విద్యుత్ నియంత్రణ చట్టం 2003 రెగ్యులేషన్ నంబర్ 6 ప్రకారం వినియోగదారుల నుంచి విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏసీడీ చార్జీలు వసూలు చేసుకొనే బాధ్యత ఉందన్నారు. విద్యుత్ చట్టం నియమ నిబంధనలకు లోబడే వినియోగదారుడు గత సంవత్సరంలో వాడుకున్న యూనిట్ల సరాసరి నెలకు లెక్కించి రెండు నెలల డిపాజిట్‌ను ఏసీడీగా జనవరి బిల్లులో చూపించడం జరుగుతోందని తెలిపారు. ఈ డిపాజిట్ వినియోగదారుడి పేరిట విద్యుత్ సంస్థల వద్ద ఉంటుందని, ఈ మొత్తానికి సంస్థలు వడ్డీ చెల్లిస్తాయని చెప్పారు. ఎన్‌పీడీసీఎల్ పరిధిలోని 7.16 లక్షల విద్యుత్ సర్వీసుల ద్వారా రావల్సిన రూ.305 కోట్ల బకాయిలను రాబట్టుకునేందుకే ఈ ఏసీడీ చార్జీలను వసూలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించేందుకు రూ.35 వేల కోట్లు అదనంగా వెచ్చించి విద్యుత్‌ను కొనుగోలు చేశామని, అదేవిధంగా గత ఏప్రిల్‌లో బహిరంగ మార్కెట్‌లో రూ.3,800 కోట్లు అదనంగా వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా మెరుగైన విద్యుత్‌ను అందించామని తెలిపారు. విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈఆర్సీ నిర్ణయం తీసుకుంటుందని, వినియోగదారులు అర్థం చేసుకొని తప్పకుండా చార్జీలు చెల్లించాలని అన్నారు. లేనిపక్షంలో విద్యుత్ సర్వీసులకు సరఫరా నిలిపివేస్తామని శ్రీరంగారావు స్పష్టం చేశారు. హైదరాబాద్ పాతబస్తీలో సైతం విద్యుత్ బకాయిలను వసూలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

నగర వార్తలు

సాహితీ పురస్కార గ్రహీతలు వీరే...

నాంపల్లి: తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం (పీఎస్‌టీయూ) 2020వ సంవత్సరానికి గాను సాహితీ పురస్కారాలను ప్రకటించింది. పద్య కవితా ప్రక్రియలో కుంతీపురం కొండిన్య తిలక్ (మహా పరిణయము), వచన కవితా ప్రక్రియలో అఫ్సర్ (ఇంటివైపు), బాల సాహిత్యంలో పుప్పాల కృష్ణమూర్తి (వెన్నెల వాకిలి), కథానిక ప్రక్రియలో జి.వెంకటకృష్ణ (దేవరగట్టు), నవలా ప్రక్రియలో నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్ (దుల్దుమ్మ), సాహిత్య విమర్శలో సంగిశెట్టి శ్రీనివాస్ (దుర్భిణి), నాటక ప్రక్రియలో అద్దేపల్లి భరత్‌కుమార్ (నవ్వించే నాటికలు), అనువాదంలో ఎ.ఎం.అయోధ్యరెడ్డి (ఏడవకు బిడ్డా), వచన రచన విభాగంలో పి.భాస్కరయోగి (హిందువుల పండుగలు), గేయ కవిత్వంలో వడ్డె ముద్దంగుల ఎల్లన్న (సబ్బండనాదం), రచయిత్రి ఉత్తమ గ్రంథ విభాగంలో మందరపు హైమవతి (నీలిగోరింట) అనే గ్రంథాలు సాహితీ పురస్కారానికి ఎంపికయ్యాయని రిజిస్ట్రార్ ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో జరిగే ప్రత్యేక ఉత్సవంలో పురస్కారాలు ప్రదానం చేస్తామన్నారు. ఒక్కొక్కరికి రూ. 20,116 నగదు బహుమతి అందజేసి సత్కరిస్తామని చెప్పారు. సాధారణ పాఠకులు, కవులు, రచయితలు, విమర్శకులు, నాటకకర్తల నుంచి సూచనలు స్వీకరించి 2017, 2018, 2019వ సంవత్సరాల్లో వెలువడిన పుస్తకాలను సేకరించి న్యాయ నిర్ణేతల చేత వివిధ దశల్లో పురస్కారాల ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తారని ఆయన స్పష్టం చేశారు.

దర్శకుడు రాంగోపాల్‌వర్మపై ఏబీవీపీ నేతల ఫిర్యాదు

గచ్చిబౌలి: దర్శకుడు రాంగోపాల్‌వర్మపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. స్వామి వివేకానంద, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లను కించపరిచేలా వరుసగా ట్విట్టర్‌లో పోస్టులు పెట్టిన రాంగోపాల్‌వర్మపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వారు ఫిర్యాదు చేశారు. రాంగోపాల్ వర్మను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో అందరూ ఎంతో గౌరవించే, యూత్ ఐకాన్‌గా పేరొందిన వివేకానందుడిని కించపరిచేలా చేయడం తగదన్నారు.

రాష్ట్ర వర్సిటీల్లో ముగిసిన పీజీ ప్రవేశాలు

22 వేలలో 16 వేల మంది అమ్మాయిలే...

- ఓయూకు అధిక ప్రాధాన్యం
- ఫిబ్రవరిలో టీఎస్‌పీజీఈటీ-2023 నోటిఫికేషన్
- టీఎస్ సీపీజీఈటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి



ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణలోని వివిధ విశ్వవిద్యాలయాలలో పీజీ, పీజీ డిప్లొమా, ఐదేళ్ల పీజీ కోర్సుల్లో 2022-23 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని టీఎస్ సీపీజీఈటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం ఆయన 'సాక్షి'కి వివరించారు. రాష్ట్ర ఉన్నత విద్య మండలి, ఓయూ సంయుక్తంగా నిర్వహించిన టీఎస్‌సీపీజీఈటీ-2022 ద్వారా 8 విశ్వవిద్యాలయాలలోని మొత్తం 50 వేల సీట్లలో 22 వేల మంది విద్యార్థులు ప్రవేశం పొందారన్నారు. అందులో 16 వేల మంది అమ్మాయిలు కాగా 6 వేల మంది అబ్బాయిలు ఉన్నారన్నారు. విద్యార్థులు యూనివర్సిటీల క్యాంపస్ కాలేజీలకు అందులో అన్ని రకాల మౌలిక వసతులున్న ఓయూకు అధిక ప్రాధాన్యతమిచ్చినట్లు తెలిపారు. ప్రైవేటు కాలేజీలతో పాటు పలు ప్రభుత్వ పీజీ కాలేజీల్లో 28 వేల సీట్లు మిగిలి ఉన్నట్లు కన్వీనర్ పేర్కొన్నారు.

- ఎంఏ ఇంగ్లిష్, ఎంకాంతో పాటు ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్ తదితర ప్రధాన కోర్సుల్లో అధిక సంఖ్యలో సీట్లు మిగిలాయన్నారు.

స్కాలర్‌షిప్ విద్యార్థుల డాటా సమర్పణ

- టీఎస్‌సీపీజీఈటీ-2022 కౌన్సెలింగ్‌లో వివిధ కోర్సుల్లో కన్వీనర్ కోటలో సీట్లు పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూసీ, ఈబీసీ స్కాలర్‌షిప్ విద్యార్థుల డాటాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించినట్లు కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి వివరించారు.
- రాష్ట్రంలోని 8 వర్సిటీలలో 20 వేల మంది విద్యార్థులు పీజీ స్కాలర్‌షిప్‌లకు అర్హులని స్పష్టం చేశారు.

ఫిబ్రవరిలోనే టీఎస్‌సీపీజీఈటీ-2023 నోటిఫికేషన్

- కరోనా మహమ్మారి కారణంగా గడచిన మూడేళ్లుగా విద్యా సంవత్సరం వెనకబడినందున ఏడాది నుంచి వర్సిటీల ప్రవేశాలను త్వరగా నిర్వహించాలని నిర్ణయించిన్నట్లు కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు.
- రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్, వివిధ వర్సిటీల వీసీలు, ఇతర అధికారులతో చర్చించి అకడమిక్ కేలండర్ ముందుకు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అందుకుగాను ఈ ఏడాది ఫిబ్రవరిలో టీఎస్‌సీపీజీఈటీ-2023 నోటిఫికేషన్ విడుదల చేసి ఏప్రిల్‌లో 8 వర్సిటీలకు కామన్ ఎంట్రన్స్ నిర్వహించి జులైనాటికి పీజీ అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేసి ఆగస్టు నుంచి తరగతులు జరిగేలా ప్రణాళికను రూపొందించామన్నారు.
- ఏటా మిగులుతున్న వేలాది పీజీ సీట్ల విషయంపై నిర్ణయాధికారం రాష్ట్ర ఉన్నత విద్య మండలి అధికారులదే అని ఆయన స్పష్టం చేశారు.

శెభాష్ జునియా!

- సాహస బాలిక జునియా ఈవ్‌లిన్‌కు నేషనల్ బ్రేవరీ అవార్డు



అవార్డు అందుకున్న జునియా

అల్వాల్: ఆడపిల్ల అబల కాదు సబల అని నిరూపించింది అల్వాల్‌కు చెందిన జునియా ఈవ్‌లిన్. బాలిక జునియా ప్రదర్శించిన ధైర్య సాహసాలకు ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్ (ఐసీసీడబ్ల్యూ) సంస్థ ఏటా అందించే సాహస బాలల పురస్కారాన్ని అందజేసింది. గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జునియా ఈవ్‌లిన్‌కు ఈ నెల 17న ఢిల్లీలో పురస్కారాన్ని అందజేసింది. ప్రమాదం జరిగిన సమయంలో ఎలాంటి భయందోళనకు గురికాకుండా తనను తాను రక్షించుకొని తండ్రి, తమ్ముడిని కాపాడుకోవడంతోపాటు తోటివారిని రక్షించించి సాహస బాలల పురస్కారాన్ని అందుకుంది. వివరాలివీ... మచ్చబొల్లారంలో నివసించే జోసఫ్‌రాయ్, అభిజేర్‌ల కుమార్తె జునియా ఆవ్‌లిన్(14) అల్వాల్‌లోని సెయింట్ మైఖేల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. 2022 ఆగస్టు 15న జునియా తన తండ్రి, తమ్ముడితో కలిసి ఆర్టీసీ బస్సులో హైదరాబాద్ నుంచి నంద్యాలకు బయలుదేరింది. మార్గమధ్యలో బస్సు ప్రమాదానికి గురైంది. ఈ సమయంలో జునియా తలకు గాయమైంది. తండ్రి అపస్మారక స్థితికి చేరాడు. తమ్ముడు స్పృహ తప్పి పడిపోయారు. ఈ సమయంలో జునియా ధైర్యాన్ని కోల్పోకుండా తనను తాను రక్షించుకొని తండ్రి, సోదరుడికి సపర్యలు చేసి వారు స్పృహ లోకి వచ్చేలా చేసింది. అనంతరం ఆటోలో ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించింది. మరో ప్రయాణికురాలు, ఇద్దరు చిన్నారులను బయటకు తీసుకురావడానికి ప్రయత్నించి సఫలం అయింది. అనంతరం ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న జునియా తలకు అయిన గాయానికి మూడు కుట్లు వేశారు. ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్ సంస్థ ఏటా అందించే సాహస బాలల పురస్కారాన్ని జునియా ఈవ్‌లిన్‌కు అందజేసింది. తన కూతురి ధైర్య సాహసానికి గర్వపడుతున్నానని ఈ సందర్భంగా తండ్రి జోసఫ్‌రాయ్ ఆనందం వ్యక్తం చేశారు.

పరిసరాలను శోధిస్తే సరికొత్త ఆవిష్కరణలు



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న లక్ష్మీఈశ్వరి, డాక్టర్ శుభానందరావు

నిజాంపేట్: బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (వీఎన్ఆర్ వీజేఐఈటీ) కళాశాలలో 23వ వార్షిక సాంకేతికోత్సవం బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి సి–డాక్ హైదరాబాద్ సంస్థ సంచాలకులు పి.ఆర్.లక్ష్మీఈశ్వరి, స్కైరూట్ ఏరోస్పేస్ సలహాదారు డాక్టర్ ఎ.శుభానందరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

మొత్తం 113 సాంకేతిక పరిశోధనా పత్రాలను విద్యార్థులు సమర్పించగా 41 ఉత్తమ పత్రాలను ఎంపిక చేశామని సదస్సు ప్రధాన సమన్వయకర్త డాక్టర్ వి.నాగేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీఈశ్వరి, శుభానందరావులు మాట్లాడుతూ... ఉన్నత విలువలతో కూడిన సాంకేతిక విద్య సార్థకం అవుతుందన్నారు. ప్రతి విద్యార్థిలో సృజనాత్మక శక్తి ఉంటుందని, తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని గమనిస్తే సరికొత్త ఆవిష్కరణలకు ప్రేరణ లభిస్తుందని వారు వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ సి.డి.నాయుడు, సంచాలకులు డాక్టర్ బి.చెన్నకేశవరావు, విద్యార్థి పురోగతి డీన్ డాక్టర్ పద్మశాయి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఓయూ యూఎఫ్ఆర్వో పేరు మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలోని యూనివర్సిటీ ఫారిన్ రిలేషన్ ఆఫీస్ (యూఎఫ్ఆర్వో) పేరును మార్చినట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ అప్పారావు తెలిపారు. గత నెల 20న జరిగిన 171వ పాలక మండలి సమావేశంలో పేరు మార్పుపై సభ్యుల ఆమోదం పొందినట్లు చెప్పారు. యూఎఫ్ఆర్వోను ఇక నుంచి ఆఫీస్ ఆఫ్ ద ఇంటర్నేషనల్ అఫైర్స్‌గా పిలువనున్నట్లు వెల్లడించారు. విదేశీ విద్యార్థుల ప్రవేశాలతో పాటు అంతర్జాతీయంగా ఒప్పందాలు, ఇతర అంశాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. త్వరలో వెబ్‌సైట్‌ను మార్చనున్నట్లు డైరెక్టర్ స్పష్టం చేశారు.

త్వరలో డిగ్రీ అధ్యాపకుల సమస్యల పరిష్కారం!

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కాలేజీల్లో పని చేస్తున్న అధ్యాపకుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టీబీఎల్ఎఫ్) రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్మినెంట్ అధ్యాపకుల సమస్యల పరిష్కరించడంతో పాటు అతిథి (గెస్ట్ లెక్చరర్స్) అధ్యాపకుల వేతనాలు గంటల చొప్పునకాకుండ ఏకీకృత (కన్సలిడేట్) విధానం చెల్లించేందుకు తర్వతో జీవోను తీసుకరానున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫోరం అధ్యక్షుడు డాక్టర్ కిశోర్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి నాగేశ్వర్‌రావు, కరుణాకర్, వెంకటేశ్వర్లు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి తదితరులు

వైభవంగా భక్త రామదాసు జయంతి



మాట్లాడుతున్న బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కృష్ణమోహన్‌రావు

కవాడిగూడ: భద్రాచలం రామదాసు జయంతి ఉత్సవాలను ట్యాంక్‌బండ్‌పై ఉన్న భక్త రామదాసు విగ్రహం వద్ద బుధవారం వైభవంగా జరిగాయి. హరిహర ఫౌండేషన్ అధ్యక్షుడు మారగాని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో భాగంగా నాదనీరాజనం, వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు, టీటీడీ నాదస్వర బృంద కచేరీలను నిర్వహించారు. ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు డాక్టర్ రమాప్రభ, సరస్వతి సంగీత శిక్షణాలయ నిర్వాహకురాలు ప్రతిమాశశిధర్‌ల శిష్య బృందం నవరత్న కీర్తనల గోష్ఠిగానాన్ని నిర్వహించారు. వేడుకలకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కృష్ణమోహన్‌రావు, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పుష్కరకాలంపాటు జైలు జీవితం గడిపిన భక్త రామదాసు భక్తి పారవశ్యంతో 300లకు పైగా కీర్తనలు రచించి గానం చేశారన్నారు. భక్త రామదాసు జయంతి ఉత్సవాలను ప్రతి జిల్లాలో జరిగేలా భాషా సంస్కృతిక శాఖ చొరవ తీసుకోవాలన్నారు. సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి జె.భవానీశంకర్, ఎం.వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ కె.రామదాసు, వెంకటరమణ, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్

మలక్‌పేట: క్రీడా రంగంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధిస్తోందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ అన్నారు. దిల్‌సుఖ్‌నగర్ షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన 17వ ఇన్విటేషనల్ రిపబ్లిక్‌డే బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. విజేతలకు బహుమతుల ప్రదానోత్సవాన్ని మూసారంబాగ్ ఎస్‌బీహెచ్ ప్లేగ్రౌండ్స్‌లో నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, అసోయేషన్ చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ... అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర క్రీడాకారులు రాణిస్తున్నారన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తి నింపి, వారికి ప్రోత్సాహం అందిస్తామన్నారు. డిసిప్లినరీ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, చీఫ్ కంట్రోలర్ రాజగోపాల్, కన్వీనర్ కరెడ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ అనిల్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశం, ఈసీ మెంబర్ మోహన్‌రెడ్డి, చీఫ్ కోర్డినేటర్ పి.కృష్ణారెడ్డి, టీఆర్ఎస్ నేతలు తీగల అజిత్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

మన పద్మాలు

డీఎన్‌ఏ గుట్టుతేల్చే పనిలో కేఎస్ గణేశ్

సాక్షి, అమరావతి: శాస్త్రవిజ్ఞాన రంగంలో పరిశోధనలు చేసిన శాస్త్రవేత్త కేఎస్ గణేశ్‌కు పద్మశ్రీ పురస్కారం దక్కింది. ఆయన బయో ఆర్గానిక్స్ శాస్త్రవేత్త. తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐఐఎస్ఈఆర్) వ్యవస్థాపక డైరెక్టర్‌గా ఉన్నారు. కేంబ్రిడ్జ్ వర్సిటీలో పీహెచ్‌డీ చేసిన ఆయన భారత్‌కు తిరిగి వచ్చి 1980లో హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాలిక్యులర్ బయాలజీలో చేరారు. దేశంలో మొదటి డీఎన్‌ఏ సింథసిస్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. డీఎన్‌ఏ గుర్తింపులో రసాయన సూత్రాలు, డీఎన్‌ఏ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై విశేష పరిశోధనలు నిర్వహించారు.

అణుభౌతిక శాస్త్రవేత్త పీసీ సూద్‌కు..



అణుభౌతిక శాస్త్రంలో చేసిన విశేష కృషికి గాను ప్రవీణ్‌చంద్ర (పీసీ) సూద్‌కు పద్మశ్రీ లభించింది. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్‌లో ఆయన పనిచేస్తున్నారు. న్యూక్లియర్ ఫిజిక్స్, థియోరాటికల్ ఫిజిక్స్, ఎలిమెంటరీ పార్టికల్ ఫిజిక్స్‌ల్లో పరిశోధనలు చేశారు. న్యూక్లియర్ స్ట్రక్చర్ అంశంలో 300కుపైగా పరిశోధన పత్రాలు సమర్పించారు. వాటిలో 158 పత్రాలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి.

హరికథా సార్వభౌముడు సచ్చిదానందశాస్త్రి



తెనాలి: తెలుగునాట ప్రసిద్ధి చెందిన హరికథకుడు కోట సచ్చిదానందశాస్త్రి భాగవతార్ పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన స్వస్థలం ప్రకాశం జిల్లా అద్దంకి. తల్లిదండ్రులు వెంకట శివయ్య, సుబ్బమ్మ. తండ్రి దగ్గరే వేదవిద్య అభ్యసించారు. చిన్నవయసు నుంచే పౌరోహిత్యం చేస్తూ, హరికథాగానం సాధన చేశారు. తర్వాత అదే జీవనాధారమైంది. రామాయణ, భారత, భాగవతాలను శ్రావ్యంగా, జనరంజకంగా గానం చేస్తూ విశేష ప్రాచుర్యం కల్పించారు. ఏడు దశాబ్దాల్లో దేశ, విదేశాల్లో వేలాది ప్రదర్శనలిచ్చారు. ఆకాశవాణిలో పనిచేశారు. 'హరికథా సామ్రాజ్య సార్వభౌమ', 'కథాగాన కళాకోవిద', 'హరికథాగాన కళారవ'వంటి బిరుదులెన్నో దక్కాయి. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు కూడా అందుకున్నారు.

సేవామూర్తి సంకురాత్రి చంద్రశేఖర్



కాకినాడ రూరల్: సామాజిక సేవకు మారుపేరుగా నిలిచిన సంకురాత్రి చంద్రశేఖర్‌కు పద్మశ్రీ లభించింది. ఏపీలోని కాకినాడకు చెందిన ఆయన పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతోపాటు విద్య, వైద్య రంగాల్లో అండగా నిలుస్తున్నారు. చంద్రశేఖర్ 1943 నవంబర్ 20న సింగరాయకొండలో అప్పల నరసయ్య, రామయ్యమ్మ దంపతులకు జన్మించారు. ఆంధ్రా యూనివర్సిటీతోపాటు కెనడాలో చదువుకున్నారు. తొలుత కెనడాలోనే స్థిరపడిన ఆయన.. 1985లో జరిగిన విమాన ప్రమాదంలో భార్య, కుమారుడు, కుమార్తె మృతిచెందడంతో స్వస్థలానికి తిరిగొచ్చారు. 1989లో సంకురాత్రి ఫౌండేషన్‌ను స్థాపించారు. కుమారుడు శ్రీకిరణ్ పేరిట కంటి ఆస్పత్రి, కుమార్తె శారద పేరిట విద్యాలయం స్థాపించారు. 3.40 లక్షల మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేశారు. 3,500 మందికిపైగా పిల్లలకు ఉచిత విద్యను అందించారు.

వ్యవసాయ సేవలకు..



సాక్షి ప్రతినిధి, బాపట్ల: వ్యవసాయ శాస్త్రవేత్త విజయగుప్తా అందించిన సేవలకు పద్మశ్రీ దక్కింది. విజయగుప్తా మంచినీటి చేపల పెంపకం కోసం తక్కువ ఖర్చుతో కూడిన పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేశారు. నీలి విప్లవం ద్వారా చేపల ఉత్పత్తిని పెంచిన ఘనతను సొంతం చేసుకున్నారు. ఆయన చేసిన విశిష్ట పరిశోధనలకు ఇప్పటికే దేశ, విదేశాల్లో పురస్కారాలను అందుకున్నారు. బాపట్లలో జన్మించిన ఆయన గుంటూరు ఏసీ కళాశాలలో బీఎస్సీ, బెనారస్ హిందూ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ చదివారు. పశ్చిమ బెంగాల్ మత్స్యశాఖలో వివిధ హోదాల్లో పని చేశారు. 22 దేశాల్లో పరిశోధనలు నిర్వహించారు.

దివ్యాంగుల డాక్టర్‌కు పద్మశ్రీ

కంటోన్మెంట్: దివ్యాంగుల డాక్టర్ పసుపులేటి హనుమంతరావుకు పద్మశ్రీ అవార్డు దక్కింది. ఆయన సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్‌స్టేషన్ సమీపంలో 1977లో స్వీకార్–ఉపకార్ పేరిట సేవా కార్యక్రమాలను మొదలుపెట్టారు. పాతబస్తీ లాల్‌దర్వాజ ప్రాంతానికి చెందిన హనుమంతరావు 1945 సెప్టెంబర్ 16న జన్మించారు. 1964లో కాకతీయ మెడికల్ కాలేజీలో వైద్య విద్యనభ్యసించారు. నగరానికి వచ్చాక నిలోఫర్ ఆసుపత్రిలో పీడియాట్రిస్ట్ విభాగంలో ఎండీగా చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రీహ్యాబిలిటేషన్ సైకాలజీలో పీహెచ్‌డీ పొందారు. 1977లో ఓ చిన్న క్లినిక్, రీహ్యాబిలిటేషన్ సెంటర్‌గా ప్రారంభించిన స్వీకార్–ఉపకార్ ఈ రంగంలో ఎన్నో స్కూళ్లు, రిహ్యాబిలిటేషన్ సెంటర్‌లకు మార్గదర్శిగా నిలిచింది. స్వీకార్–ఉపకార్‌తోపాటు ఆశ్రయ్, సురక్ష అనే స్వచ్ఛంద సంస్థలను కూడా నెలకొల్పి మానసిక, శారీరక, వినికిడి సమస్యలతోపాటు మాదక ద్రవ్యాలకు బానిసలైన వారికి రీహ్యాబిలిటేషన్‌తో పాటు చికిత్స అందిస్తున్నారు. ఈయన అందిస్తున్న సేవలకు ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో 37 అవార్డులు దక్కాయి.

సంగీతం.. దేవుడిచ్చిన వరం



తన సంగీతంతో శ్రోతలను ఉర్రూతలూగిస్తూ ఇటీవల '80వ గోల్డెన్ గ్లోబ్ అవార్డు', '28వ క్రిటిక్స్ చాయిస్ అవార్డు'అందుకున్న ఎంఎం కీరవాణి తాజాగా పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. కీరవాణి నాలుగో ఏటనే తండ్రి వేలు పట్టుకుని సంగీతం వైపు తొలి అడుగులేశారు. ఆరేళ్లప్పుడు రాయచూరులోని దత్తప్ప అనే విద్వాంసుడి వద్ద సంగీతం అభ్యసించారు. వయోలిన్‌పై పట్టు సాధించారు. ఇంజనీర్ కావాలని శ్రమించినా సీటు రాలేదు. దాంతో తండ్రి శివశక్తి దత్తా 'నీకు దేవుడిచ్చిన వరం సంగీతం.. దాన్ని మెరుగుపర్చుకో'అన్నారు. ఆ తర్వాత కీరవాణి'జాలీ ఫ్రెండ్స్'అనే ఆర్కెస్ట్రా ట్రూపులో చేరి, పాటలు పాడారు. సినిమాల్లోకి వెళ్లి మంచి గాయకుడు కావాలని ఆశపడినా, ఆర్థిక పరిస్థితులు సహకరించలేదట. ఆ సమయంలో చెన్నైకి వెళ్లి అవకాశాల కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆ తర్వాత రోజుకి ముప్పై రూపాయల జీతంతో ఓ ట్రూప్‌లో చేరారు. ఆ తర్వాత సంగీత దర్శకుడు చక్రవర్తి వద్ద అసిస్టెంట్‌గా చేరారు. తర్వాత వేటూరి వద్ద అసిస్టెంట్‌గా చేరారు. వేటూరి సిఫార్సుతో కీరవాణికి 'మనసు–మమత'సినిమాకి సంగీత దర్శకునిగా తొలి అవకాశం వచ్చింది 'సీతారామయ్యగారి మనవరాలు'చిత్రం మంచి గుర్తింపు తెచ్చింది. ఆయన ఇప్పటివరకు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో 250కి పైగా సినిమాలకు సంగీతం అందించారు. 'అన్నమయ్య'చిత్రానికి జాతీయ అవార్డు అందుకున్నారు. తాజాగా 'ఆర్ఆర్ఆర్'చిత్రంలోని 'నాటు నాటు..'పాట ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో ఆస్కార్‌కు నామినేట్ అయిన సంగతి తెలిసిందే.

ఏ భాషలో పాడినా...

'తెలి మంచు కరిగింది తలుపు తీయనా ప్రభూ'.. ఎంత కమ్మని గొంతు. ఉషోదయం వేళ మనసుని ఉల్లాసంగా తట్టిలేపే మృదు మధురమైన కంఠస్వరం వాణీ జయరామ్ సొంతం. 'స్వాతి కిరణం'లోని ఈ పాటను తమిళ పొన్ను (అమ్మాయి) వాణీ జయరామ్ స్పష్టంగా తెలుగులో పాడిన తీరు అద్భుతం. 'శంకరాభరణం'సినిమాలో 'పలుకే బంగారమాయెనా..'అని పాడితే 'మీ పాటే మధురమాయెనే..'అని శ్రోతలు కితాబునిచ్చారు. 'అందెల రవమిది పదములదా..'అంటూ 'స్వర్ణకమలం'కి పాడితే శ్రోతల మనసులు నాట్యం చేశాయి. ఐదు దశాబ్దాలకు పైబడిన కెరీర్‌లో వాణీ జయరామ్ పదివేల పాటలు పాడారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, గుజరాతీ, మరాఠీ, బెంగాలీ.. ఇలా దాదాపు 20 భాషల్లో పాడారు. ఎనిమిదవ ఏటనే ఆమె ఆల్ ఇండియా రేడియో కార్యక్రమంలో పాల్గొన్నారు. కర్ణాటక సంగీతం, హిందుస్తానీ అభ్యసించిన ఆమె చదువుని నిర్లక్ష్యం చేయలేదు. డిగ్రీ పూర్తయ్యాక చెన్నైలో ఆమెకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం వచ్చింది. ఆ తర్వాత హైదరాబాద్‌కి బదిలీ అయ్యారు. 1969లో జయరామ్‌ని పెళ్లి చేసుకున్నాక కొన్నేళ్ల పాటు ముంబైలో ఉన్నారు. ఏ భాషలో పాడితే అదే ఆమె మాతృభాష అన్నట్లుగా పాడిన వాణీ జయరామ్‌కి ఎన్నో అవార్డులూ రివార్డులూ దక్కాయి. తాజాగా ఆమెను 'పద్మ భూషణ్'వరించింది.

ఆధ్యాత్మికత, ఆధునికతల కలబోత..

సాక్షి హైదరాబాద్: 'దాజీ'అని అందరూ ముద్దుగా పిలుచుకునే గుజరాత్‌కు చెందిన కమలేష్ పటేల్ ఆధ్యాత్మిక వేత్త, రచయిత. ఆయన శ్రీ రామ్‌చంద్ర మిషన్ గురువుల వంశంలో నాల్గవ వ్యక్తి. 'నువ్వే ప్రయోగం, నువ్వే ప్రయోగి, నువ్వే ఫలితం'అని దాజీ ప్రవచిస్తారు. శ్రీరామ్ చంద్ర మిషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి దాజీ సంస్థ సిద్ధాంతాలను పవిత్రతతో నడిపిస్తున్నారు. ఆయన సారథ్యంలో సులభతరమైన ధ్యానయోగ సాధన కోసం హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థను స్థాపించారు. దాజీ బోధనలను ఆధునిక ప్రపంచంలోని సామాన్యులు సైతం సులభంగా అర్థం చేసుకోగలరు. రంగారెడ్డి జిల్లా నందిగామలోని కన్హా శాంతి వనంలో ఉన్న హార్ట్‌ఫుల్‌నెస్ కార్యాలయంలో ప్రయోగశాల ఉంది. దాజీ తాజా పుస్తకం 'ది విజ్‌డమ్ బ్రిడ్జ్'విడుదలైన కొన్ని రోజుల్లోనే విశేష పాఠకాదరణ పొందింది.

బాధ్యత పెరిగింది



సాక్షి, హైదరాబాద్: గత పాతికేళ్లుగా చిరుధాన్యాలపై పరిశోధన చేస్తున్న తనకు అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరంలో పద్మశ్రీ పురస్కారం రావటం చాలా ఆనందంగా ఉందని మిల్లెట్ మాన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన స్వతంత్ర శాస్త్రవేత్త డా.ఖాదర్ వలి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి మైసూరులోని తన నివాసంలో ఉన్న ఆయన 'సాక్షి'తో ఫోనులో తన సంతోషాన్ని పంచుకున్నారు. ఆయన డా.వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు.

రామానుజుల స్ఫూర్తిని చాటుతూ...

సాక్షి, హైదరాబాద్: ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ఉభయ వేదాంత ఆచార్య పీఠం నిర్వాహకులు చినజీయర్ స్వామిని పద్మభూషణ్ పురస్కారం వరించింది. చిరుప్రాయంలోనే రామానుజుల స్ఫూర్తిని ప్రపంచానికి చాటే క్రమంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రసిద్ధి గాంచిన ఆయన తొలుత విజయవాడలో జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు, వేద విశ్వవిద్యాలయం ప్రారంభించి సామాజిక సేవాకార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టారు. అనతి కాలంలోనే జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు శాఖలు పలు దేశాల్లో ఏర్పాటయ్యాయి. తర్వాత శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్ గ్రామంలో జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమీ (జీవా), వేద పాఠశాల, నేత్ర విద్యాలయం, ఆసుపత్రి ప్రారంభించి ఇటు ఆధ్యాత్మిక, అటు సామాజిక కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. ప్రాణికోటి అంతా సమానమే అన్న రామానుజాచార్యుల స్ఫూర్తిని ప్రపంచానికి ప్రత్యేక తరహాలో చాటే క్రమంలో వారి సహస్రాబ్ది ఉత్సవాల్లో భాగంగా గత ఏడాది 216 అడుగుల ఎత్తున్న రామానుజుల విగ్రహాన్ని ప్రారంభించారు. అలాగే, 108 దివ్యదేశ (ఆలయాల) రూపాలను, రామానుజుల స్వర్ణమయ మూర్తిని ఏర్పాటు చేసి సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం పేరుతో భారీ ఆధ్యాత్మిక కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పుడు రాష్ట్రంలో అదో ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారింది. ఆయన ప్రవచనాలతో లక్షల మంది సేవా కార్యక్రమాలకు ముందుకొస్తున్నారు.

భాషా శాస్త్రవేత్తకు పట్టం

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ లింగ్విస్టిక్ డిపార్టుమెంట్‌కు చెందిన రిటైర్డు ప్రొఫెసర్ బి.రామకృష్ణారెడ్డిని సాహిత్యం, విద్యా భాషా శాస్త్రం విభాగంలో పద్మశ్రీ పురస్కారం వరించింది. ఆయన గిరిజన, దక్షిణాది భాషల పరిరక్షణకు అనేక సేవలందించారు. కువి, కూయ్, మాండా భాషల శాస్త్రవేత్తగా కూడా రామకృష్ణారెడ్డి పేరు తెచ్చుకున్నారు. గిరిజన భాషలను ఇతర భాషలతో కలుపుతూ భాషా సాంస్కృతిక వారధిగా నిలిచారు.

● ప్రొఫెసర్ బి.రామకృష్ణారెడ్డి (82) చిత్తూరు జిల్లా మండివెంకనపల్లిలో జన్మించారు. అదే జిల్లా కార్వేటి నగరంలో టెన్త్, ఇంటర్ వరకు చదివారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీలో బీఏ, ఎంఏ పూర్తి చేశారు. ● అప్పుడు వచ్చిన కామన్వెల్త్ స్కాలర్‌షిప్‌తో స్కాట్‌లాండ్‌లో లింగ్విస్టిక్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. అనంతరం 1974లో ఓయూ లింగ్విస్టిక్ విభాగంలో ప్రొఫెసర్‌గా చేస్తూ 20, ఏళ్ల క్రితం (2003లో) రిటైర్ అయ్యారు. ● నాంపల్లిలోని తెలుగు యూనివర్సిటీ, కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో ఫౌండేషన్ రిజిస్ట్రార్‌గా పని చేశారు. ద్రవిడ యూనివర్సిటీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. పద్మశ్రీ అవార్డు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఏటికొప్పాక కళాకారుడు



సాక్షి, అనకాపల్లి: అనకాపల్లి జిల్లా ఏటికొప్పాక గ్రామానికి చెందిన సీవీ రాజు (చింతలపాటి వెంకటపతి రాజు)కు పద్మశ్రీ పురస్కారం లభించింది. ఆయన రూపొందించిన ఏటికొప్పాక బొమ్మలు బాగా ప్రాచుర్యం పొందాయి. మొదట సీవీ రాజుది వ్యవసాయ వృత్తే అయినా... 1988లో బొమ్మల తయారీని చేపట్టారు. పిల్లల ఆట వస్తువులు, కుంకుమ భరణిలు డిజైన్ చేసి ఎగుమతి చేశారు. 2020లో మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి మోదీ.. రాజుతో సంభాషించారు. మళ్లీ గత ఆదివారం కూడా రాజు తయారుచేసిన బొమ్మలను ప్రధాని ప్రశంసించారు. బొమ్మల తయారీలో నైపుణ్యానికి రాష్ట్రపతి అవార్డు రాజుకు లభించింది. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లోనూ చోటు దక్కించుకున్నారు.

ఆర్కిడ్ మొక్కలపై పరిశోధనలకు...



ఏలూరుకు చెందిన డాక్టర్ అబ్బారెడ్డి నాగేశ్వర రావు పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన ఆర్కిడ్ రకానికి చెందిన అరుదైన మొక్కలపై పరిశోధనలు చేస్తున్నారు. సెంటర్ ఫర్ ఆర్కిడ్ జీన్ కన్జర్వేషన్ ఆఫ్ ఈస్టర్న్ హిమాలయన్ రీజియన్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. శాస్త్రవేత్తగా చేసిన పరిశోధనలకు గాను లిమ్కాబుక్ ఆఫ్ రికార్ట్స్‌లో ఇప్పటికే తన పేరును నమోదు చేసుకున్నారు. 35 రకాల నూతన ఆర్కిడ్ జాతి మొక్కలను కనుగొన్నారు.

తెలుగు రాష్ట్రాల సీఎంల అభినందన

సాక్షి, హైదరాబాద్/అమరావతి: వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచి ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులకు ఎంపికైన తెలుగు ప్రముఖులకు తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఎంచుకున్న రంగాల్లో అత్యంత ప్రతిభను కనబరుస్తూ, చిత్తశుద్ధితో బాధ్యతను గుర్తెరిగి తమవంతుగా సమాజాన్ని గుణాత్మక దిశగా ముందుకు నడిపించడంలో 'పద్మ'పురస్కారాలకు ఎంపికైన వారి పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు.

కొత్తగా నలుగురికి కరోనా

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో బుధవారం 4,428 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, వారిలో నలుగురు వైరస్ బారిన పడినట్లు ప్రజారోగ్య సంచాలకుడు శ్రీనివాసరావు తెలిపారు. దీంతో రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన మొత్తం కరోనా కేసుల సంఖ్య 8.41 లక్షలకు చేరిందని వెల్లడించారు. ఒక్కరోజులో కరోనా నుంచి ముగ్గురు కోలుకోగా, ఇప్పటి వరకు కోలుకున్నవారి సంఖ్య 8.37 లక్షలకు చేరిందని వివరించారు.

అన్నిపార్టీల్లోనూ కేసీఆర్ కోవర్టులు: ఈటల



సాక్షి, హైదరాబాద్: అన్ని రాజకీయ పార్టీల్లోనూ సీఎం కేసీఆర్ కోవర్టులు, ఇన్‌ఫార్మర్లను పెట్టుకున్నారని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. కేసీఆర్ మనుషులు అన్ని పార్టీల్లోనూ ఉంటారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ అంతా కూడా ఈటల ఏం చేస్తున్నాడు, ఆయనను ఎవరెవరు కలుస్తున్నారనేది తెలుసుకోవడంలోనే నిమగ్నమైందని నిందించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో గెలిచి 13 నెలలు గడిచినా ఇప్పటివరకు తనను ఒక్క అధికార కార్యక్రమానికి కూడా మంత్రులు ఆహ్వానించలేదని ఆవేదన వెలిబుచ్చారు. కేసీఆర్ అధికార దుర్వినియోగంతో పోలీసులను వాడుకుంటూ... ఎన్నికల్లో రూ. వందల కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో స్వతంత్రంగా వ్యవహరించక పోవడంతో పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. ఫిబ్రవరి 3 నుంచి జరిగే బడ్జెట్ సమావేశాలు కూడా గవర్నర్ ప్రసంగం లేకుండానే నిర్వహించాలని చూడడం కేసీఆర్ రాచరికపు పోకడలకు పరాకాష్ట అని మండిపడ్డారు. కనీసం సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు కలిసే పరిస్థితి కూడా లేదని, పార్టీల మధ్య ఇనుప గోడలు పెట్టి, రాచరికపు పోకడలను అణువణువునా అమలు చేస్తున్న నీచమైన, నికృష్టమైన సీఎం అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎన్ని పంపులు మునిగాయో.. ఎంత నష్టం వచ్చిందో... శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. బీహార్, యూపీ, తమిళనాడుల్లో ఖర్చు పెట్టే డబ్బు కేసీఆర్‌ది కాదనీ ప్రజల నుంచి దోచుకున్న సొమ్మని ఈటల ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని చెరబట్టి, రాచరికపుపాలన చేస్తున్న మీకు.. త్వరలోనే చరమగీతం పాడుతాం' అని హెచ్చరించారు.

రైతులపై పన్ను ప్రతిపాదన విరమించుకోవాలి: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశ రైతాంగంపై పన్ను వేయాలనుకోవడం దుర్మార్గమని, ఈ ఆలోచనను వెంటనే వెనక్కి తీసుకోవాలని రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల ఆదాయంపై పన్ను వేయాలని ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ వివేక్ దేబ్‌రాయ్ సూచించడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎగ్గె మల్లేశంతో కలిసి బుధవారం బీఆర్ఎస్ శాసనసభా పక్షం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతాంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు వ్యవసాయాన్ని అప్పగించేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని ధ్వజమెత్తారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను ఒక్కొక్కటిగా రద్దు చేస్తున్న కేంద్రం రైతుల ఆదాయం పన్ను విషయంలో మాత్రం నాటి పద్ధతులనే అనుసరిస్తారా అంటూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించారు. వివేక్ దేబ్‌రాయ్‌ను వెంటనే పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. గణతంత్ర దినోత్సవం ఎలా జరపాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఇష్టమనీ, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గవర్నర్ ఇబ్బందులకు గురి చేస్తున్నా సంయమనం పాటిస్తున్నామని చెప్పారు.

భారీగా ఐపీఎస్‌ల బదిలీ

▶ మొదటి పేజీ తరువాయి

నిబంధనల ప్రకారం ఒకే జిల్లాలో మూడేళ్లు, ఆపై పనిచేసిన కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులను.. ఎన్నికల సమయంలో ఆయా జిల్లాల్లో కొనసాగించడానికి వీలు ఉండదు. చాలా జిల్లాల ఎస్పీలతో పాటు డీసీపీలు, పోలీసు కమిషనర్లు మూడేళ్లకుపైగా ఒకేచోట పనిచేస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం వారందరినీ బదిలీ చేసింది. కొత్త చోట్ల బాధ్యతలు స్వీకరించే అధికారులు ఎన్నికల సమయం నాటికి ఆయా పోస్టుల్లో కుదురుకోవడానికి అవకాశం ఉంటుంది. దీనితోపాటు ఎన్నికల సమయంలో వారిని అక్కడే కొనసాగించడానికి ఇబ్బందులు ఉండవు. ఇదే తరహాలో మరో రెండు మూడు రోజుల్లో పెద్ద సంఖ్యలో ఐఏఎస్ అధికారులను బదిలీ చేయనున్నట్టు తెలిసింది. మొత్తంగా ఈ ఏడాది చివర్లో జరగనున్న శాసనసభ ఎన్నికలకు ముందస్తు సన్నద్ధతలో భాగంగా బీఆర్ఎస్ సర్కారు ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు చేపట్టిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

'పాపిలాన్'కు పరేషాన్!

రష్యా తయారీ పోలీస్ ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ నిర్వహణకు ఆర్థిక చిక్కులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర పోలీసుశాఖకు కీలక సాంకేతిక అస్త్రమైన 'పాపిలాన్'టెక్నాలజీకి గ్రహణం పట్టే పరిస్థితి వచ్చింది. నేరస్తులను వేలిముద్రల సాయంతో పట్టుకోవడంలో దోహదపడే అధునాతన సాంకేతిక పరిజ్ఞాన వ్యవస్థ ఆటోమేటెడ్ ఫింగర్‌ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం (ఏఎఫ్ఐఎస్) నిర్వహణకు నిధుల్లేక గాలిలో దీపం చందంలా మారింది. రష్యాకు చెందిన పాపిలాన్ సంస్థ రూపొందించిన ఈ సాఫ్ట్‌వేర్‌ను తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే తొలిసారిగా 2017లో సమకూర్చుకుంది. నాటి నుంచి ఈ టెక్నాలజీ ద్వారా తెలంగాణ పోలీసులు 4 వేలకుపైగా కేసులను పరిష్కరించారు. ఇంత కీలకమైన టెక్నాలజీని అప్‌డేట్ చేయడంలో మాత్రం తెలంగాణ ప్రభుత్వం తాత్సారం చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి.

ఐదేళ్లపాటు కేంద్రం ఆర్థిక తోడ్పాటు...
పోలీసు దళాల ఆధునీకరణ నిధుల కింద కేంద్ర హోంశాఖ ఐదేళ్ల క్రితం తెలంగాణ పోలీసు శాఖ ఏఎఫ్ఐఎస్ కొనుగోలు కోసం నిధులు సమకూర్చింది. అలాగే ఐదేళ్లపాటు దాని నిర్వహణకు నిధులు సైతం సమకూర్చింది. ఈ నిధులనే రష్యా సంస్థ 'పాపిలాన్'కు మెయింటెన్స్ నిధులుగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తూ వచ్చింది. అయితే పోలీసు దళాల ఆధునీకరణ నిధులను కేవలం నూతన ఆవిష్కరణలకు మాత్రమే కేంద్ర హోంశాఖ కేటాయించే నిబంధన ఉండటంతో ప్రస్తుతం ఆ సాఫ్ట్‌వేర్ మెయింటెన్స్‌కు అడ్డంకి ఏర్పడింది. గతేడాది మే నుంచి పాపిలాన్ సంస్థతో యాన్యువల్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్‌ను పునరుద్ధరించాల్సి ఉన్నా రాష్ట్ర పోలీసు శాఖ నిధుల లేమి కారణంగా అది జరగడం లేదు. దీంతో ఆ కంపెనీ ఈ టెక్నాలజీ నిర్వహణను పట్టించుకోవట్లేదు. ఫలితంగా ఇప్పటికే ఒక టూల్ (వేలిముద్రలను గుర్తించే సాంకేతికతలో ఒక అంశం) పనిచేయకుండా మొరాయించినట్లు సమాచారం. రానున్న రోజుల్లో మరిన్ని సాంకేతికత లోపాలు తలెత్తే పరిస్థితి నెలకొందని తెలుస్తోంది.

ఒక్కో పోస్టుకు ముగ్గురు

సాక్షి, హైదరాబాద్: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ అన్ని జిల్లాల్లోనూ మొదలైంది. ఇందుకు సంబంధించిన జీవో, మార్గదర్శకాలు వెలువడకపోయినా జిల్లా విద్యాశాఖాధికారులు అవసరమైన డేటా సేకరణలో నిమగ్నమయ్యారు. ఉపాధ్యాయులను డీఈవో కార్యాలయాలకు రప్పించుకుని ధృవపత్రాల పరిశీలన చేపట్టారు. ఒకట్రెండు రోజుల్లో సీనియారిటీ జాబితాను సిద్ధం చేయాలని పాఠశాల విద్య కమిషనర్ అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో డీఈవోలు సీనియారిటీ జాబితాపై ప్రధానంగా దృష్టి పెట్టారు. పదోన్నతి పొందే స్కూల్ అసిస్టెంట్ల (ఎస్ఏలు) ధ్రువ పత్రాలు, సర్వీస్ పుస్తకాలను మంగళవారం పరిశీలించారు. బుధవారం సెకండరీ గ్రేడ్ టీచర్ల (ఎస్‌జీటీ) పత్రాలను పరిశీలించారు. బదిలీల ప్రక్రియ పూర్తయ్యే వరకూ టీచర్లకు సెలవులివ్వొద్దని ఇప్పటికే అధికారులు ఆదేశించారు. ఈ నెల 27న ఖాళీల వివరాలను ప్రకటించే వీలుంది.

ప్రతీ పోస్టుకు ముగ్గురు: జిల్లాల్లో ఉండే ఖాళీలను బట్టి టీచర్లకు ప్రమోషన్లు ఇస్తారు. ఇందుకోసం ఉపాధ్యాయుల సీనియారిటీని ప్రామాణికంగా తీసుకుంటారు. ఇందులోనూ సబ్జెక్టులవారీగా, ప్రత్యేక కేటగిరీ టీచర్లు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలను కంప్యూటర్‌లో పొందుపరుస్తున్నారు. వీటికి సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులకు టీచర్లు సమర్పిస్తున్నారు. ప్రతీ జిల్లాలో ఖాళీల సంఖ్యపై అధికారులు ఒక అవగాహనకు వచ్చారు. ప్రభుత్వ, లోకల్ బాడీ యాజమాన్య పరిధిలోని తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ మాధ్యమాల వారీగా మొత్తం 36 కేటగిరిలకు సమాచారం సేకరిస్తున్నారు. 1998 డీఎస్సీతో పాటు, 2017లో టీఆర్ టీ ద్వారా ఎంపికైన టీచర్ల నుంచి ధ్రువపత్రాలు సేకరిస్తున్నారు.

టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ షురూ

- ధ్రువపత్రాల పరిశీలన మొదలు
- ప్రమోషన్ల కోసం ఎస్జీటీలకు పిలుపు
- డీఈవో కార్యాలయాల్లో అర్హత పత్రాల పరిశీలన



'75 నాటి ఉత్తర్వుల ప్రకారమే..'

1975లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారమే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని లోకల్ కేడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం వీరాచారి డిమాండ్ చేశారు. ఈమేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే కోర్టును ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు.

'ఓడీ టీచర్లను ప్రాధాన్యత వద్దు'

జిల్లాల్లో నిర్మాణమే లేని ఉపాధ్యాయ సంఘాలకు ఓడీలు ఇచ్చారని, ఇప్పుడు బదిలీల్లోనూ అదనపు పాయింట్లు ఇవ్వడం సరికాదని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య, ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలా ఇవ్వడం వల్ల అర్హులు అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.

లోకల్ కేడర్‌లో ఆందోళన
జిల్లాల పునర్విభజనలో భాగంగా 317 జీవోతో స్థానికేతర జిల్లాలకు వెళ్లిన టీచర్ల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఈ కారణంగా సంబంధిత టీచర్ల ధ్రువపత్రాలను పరిశీలించాలా? వద్దా? అనేదానిపై డీఈవోలు నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. జీరో సర్వీస్ ఇవ్వాల్సిందేనని అన్ని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయి. 317 జీవో ద్వారా బలవంతంగా వేరే జిల్లాకు పంపారని, ఇప్పుడు బదిలీల్లో అవకాశం ఇస్తే అదే జిల్లాలో కనీసం వేరే స్కూలుకు మారాలనుకునే వారికైనా న్యాయం జరుగుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. మార్గదర్శకాలు వెలువడితే తప్ప ఈ అంశాన్ని పరిశీలించలేమని తమను ఆశ్రయించిన ఉపాధ్యాయులకు డీఈవోలు చెబుతున్నారు. పదోన్నతులు కల్పించడం వల్ల కొన్ని పాఠశాలల్లో ఖాళీలు అవుతాయని, వాటిల్లో ఇష్టమొచ్చిన పాఠశాలలను ఎంచుకునే అంశాన్ని పరిశీలించే వీలుందని డీఈవోలు అంటున్నారు. బదిలీకి రెండేళ్ల సర్వీస్ నిబంధన ఉంటే ఇది కూడా వీలు కాదని ఉపాధ్యాయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
(రాష్ట్ర చట్టం క్రింద నెలకొల్పబడిన యూనివర్సిటీ)
040-23489000/9244, 040-23396552
ఫ్యాక్స్: 040-23310076
పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ.
www.nims.edu.in
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Rc No. PL-II/02/2022/equipments to NS dept./Tender file
తేది: 19-01-2023
న్యూరో సర్జరీ డిపార్ట్‌మెంట్, NIMS, హైదరాబాద్‌కు ఎండోక్రేనియల్ మరియు స్పైనల్ ఎక్విప్‌మెంట్స్ మరియు ICP మానిటరింగ్ సిస్టమ్ సేకరణ కోసం బిడ్లు కోరబడుతున్నవి. వివరాలను http://www.eprocurement.telangana.gov.in లో చూడవచ్చును.
సం/- మెడికల్ సూపరింటెండెంట్
DIPR RO No.3285-DP/CL/Advt/1/2022-23, Dt: 25/01/2023

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED
"Energy saved is Energy produced"
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన-21/2022-23
www.tender.telangana.gov.in ... www.tssouthernpower.com ...
DIPR RO No.11819-PP/CL/Advt/1/2022-23, Dt:25.01.2023
TSSPDCL, మింట్ కాంపౌండ్, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సమగ్ర శిక్షా
స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీస్, KBC బాయ్స్ హైస్కూల్ క్యాంపస్, రైతు బజార్ ఎదురుగా, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్
టెండరు ప్రకటన
e-procurement Notice No.SS-16/34/2022-CMO SEC-SSA, తేది: 25.01.2023
సమగ్ర శిక్షా, ఆంధ్రప్రదేశ్ వారు 2023-24 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యా మరియు సంక్షేమ శాఖలకు చెందిన ప్రభుత్వ/ MPP/ ZPP/ మున్సిపల్/ KGBVs/ మోడల్ స్కూల్స్/ రెసిడెన్షియల్/ ఎయిడెడ్ స్కూల్స్‌లో తరగతులు VI నుండి X వరకు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు (సుమారుగా 23.23 లక్షల మంది) అందరికీ "జగనన్న విద్యా కానుక" పథకం క్రింద నోట్ బుక్స్ సరఫరా కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరుతున్నారు. వివరాల కోసం 26-01-2023 నుండి దర్శించండి https://tender.apeprocurement.gov.in. సంప్రదించవలసిన నం.:0866-2428599.
సం/- స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్షా, ఆంధ్రప్రదేశ్
DIPR RO No.1518PP/CL/Advt/1/1/2021-22, Dt:25.01.2023

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ
TTWRCOE CET - 2023 ప్రకటన
Rc. No.3177/OSD/OPE/2023 తేది: 25.01.2023
తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న (14) ప్రతిభా కళాశాలలయందు (COE) 2023-2024 విద్యా సం॥నకు గాను ఇంటర్ ప్రథమ సం॥ నందు, M.P.C, Bi.P.C. అడ్మిషన్ల కొరకు March 2023 సం॥లో, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న తెలంగాణ రాష్ట్ర, గిరిజన బాల, బాలికల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి. బోధన ఆంగ్ల మాధ్యమమున ఉండును. ఈ ప్రతిభా (COE) కళాశాలలో ప్రవేశం పొందిన వారు ఇంటర్‌తో పాటు IIT, NIT, NEET మొదలగు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణతో పాటు చక్కని వసతిసౌకర్యములు కల్పించబడును. అర్హులైన అభ్యర్థులు, https://tgtwgurukulam.telangana.gov.in/ వెబ్‌సైట్ ద్వారా రూ. 100.00 చెల్లించి దరఖాస్తు పూరించి మరియు పూర్తి వివరములు పొందగలరు. దరఖాస్తు తేది: 27-01-2023, దరఖాస్తు చేరుటకు చివరి తేది: 17-02-2023 మరిన్ని వివరములకు, సంస్థ వెబ్‌సైట్‌ను మరియు సంస్థ Toll free: 91 21174434 నెంబర్‌కు సంప్రదించండి.
సం/-డి.రోనాల్డ్ రోస్.,IAS
కార్యదర్శి (FAC)
DIPR RO No.11818-PP/CL/Advt/1/2022-23, Dt: 25.01.2023

అనుబంధం - I
తెలంగాణ ప్రభుత్వం
ఆర్థిక శాఖ
21 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వ స్టాక్ (సెక్యూరిటీస్) 2044 వేలం
మొత్తం : రూ.500.00 కోట్లు
జారీ ధర : ప్రతి రూ.10,000.00 లకు రూ.10,000.00
కరెన్సీ : 21 సంవత్సరాలు
రుణ దరఖాస్తు స్వీకరణ వ్యవధి : మొత్తం అందిన వెంటనే నోటీసు లేకుండా 31.01.2023న వ్యాపార వేళల తరువాత తక్షణమే ముగుస్తుంది.
పైన తెలిపిన రుణానికి తెలంగాణ ప్రభుత్వం సబ్‌స్క్రిప్షన్లను అభ్యర్థిస్తోంది. పూర్తి వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మరియు ముంబై నుండి ప్రభుత్వ వ్యాపార వేళలలో పొందవచ్చును.
కె. రామకృష్ణా రావు
స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్
DIPR RO No.3275-DP/CL/Advt/1/2022-23, Dt: 25.01.2023

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ శాఖ
రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయం, రాజేంద్రనగర్ డివిజన్, రంగారెడ్డి జిల్లా
ఫారం-VII
(చట్టం 30/2013)లోని సెక్షన్ 19(1) మరియు రూల్ 25లోని సబ్‌రూల్ (1) చూడండి)
No. 1/LA/1966/2021 తేది: 23.11.2022
Gazette No.2 తేది: 24.01.2023
G2/2232/2021
శాస్త్రిపురం వద్ద JNNURM-9 ML క్రింద GHMC, రాజేంద్రనగర్ సర్కిల్‌లోని ప్రయారిటీ జోన్లలో సివరేజ్ నెట్ వర్క్ అమలు చేయుట మరియు సమగ్రమైన నీటిసరఫరా డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ కొరకు భూసేకరణ కోసం మొత్తం 3448 చ.గజాల విస్తీర్ణం గల భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టర్ రంగారెడ్డి జిల్లా వారు భావిస్తున్నారు.
అందువలన మైలార్ దేవ్‌పల్లి గ్రామం, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లాలో పైన తెలిపిన సదరు ప్రాజెక్టుకోసం సేకరణ క్రింద గల కొద్దిగా హెచ్చుతగ్గులతో 3448 చ.గజాల ప్రామాణిక కొలతలు గల భూభాగం అవసరమై ఉన్నదని ప్రకటించడమైనది. వాటి వివరాలు దిగువ తెలియజేయడమైనది.

క్ర. సం.	సర్వే నం.	టైటిల్ రకం	భూమి రకం	సేకరణ క్రింద గల విస్తీర్ణం	ప్రయోజనం గల వ్యక్తి పేరు/చిరునామా	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పశ్చిమం	చెట్లు: చెట్ల రకం	సంఖ్య	కట్టడాలు: కట్టడాలు	సంఖ్య
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	14	పట్టా	మెట్ట	3448 చ.గజాలు	ఎం.వసంత రెడ్డి మరియు ఎం.జయంత్ రెడ్డి వీరి ఇద్దరి తండ్రి అగ్ రెడ్డి	సర్వే నం. 17	సర్వే నం. 10	సర్వే నం. 15	సర్వే నం. 13		-	భూమి పైన HMWS & SB వాటర్ ట్యాంక్ ఉంది	
		మొత్తం		3448 చ.గజాలు									

చట్టం నం. 30/2013లోని సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ప్రయోజనం గల వ్యక్తుల అభ్యంతరాలు విచారించిన తరువాత మరియు తగిన విచారణ జరిపిన తరువాత ఇట్టి ప్రకటన చేయడమైనది. భూసేకరణ కారణంగా పునరావాసం కల్పించవలసిన కుటుంబాల సంఖ్య లేదు వారి కొరకు పునరావాసం కల్పించేందుకు ఏరియా గుర్తించబడింది. వాటి సంక్షిప్త వివరణ దిగువ తెలియజేయబడినది.
ఏ అవసరం నిమిత్తం అయితే భూమి సేకరించబడుతున్నదో అట్టి ప్రాజెక్టు యొక్క నిర్మాణ దిశలో త్రవ్వడానికి లేదా తొలగించడానికి లేదా ఉపయోగించడానికి అవసరమైన గనులు మరియు మినరల్స్ యొక్క అట్టి భాగాలు మినహా, సదరు భూమి క్రింద లేదా సదరు భూమిలోని ఏవైనా నిర్దిష్ట భాగం క్రింద ఉన్నటువంటి బొగ్గుగనులు, ఐరన్ స్టోన్, స్లేట్ లేదా ఇతర మినరల్స్ అవసరం లేదు.
భూమి యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు జిల్లా కలెక్టర్, రంగారెడ్డి కార్యాలయంలో తనిఖీ చేసుకోవచ్చును
సం/- రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, రాజేంద్రనగర్ డివిజన్
సం/- అడిషనల్ కలెక్టర్ (Rev), రంగారెడ్డి జిల్లా
సం/- కలెక్టర్, రంగారెడ్డి జిల్లా
DIPR RO No.1164/LA-PP/ADVT/PUB/2022-23

హైదరాబాద్‌లోని సిటీ లైబ్రరీలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు



'శిక్షణ' కాలం!

సర్కారు కొలువుల కోసం ముమ్మరంగా సిద్ధమవుతున్న యువత

- కోచింగ్ తీసుకుని అయినా కొలువు కొట్టాలన్న లక్ష్యంతో కసరత్తు
- పెద్ద సంఖ్యలో శిక్షణ కేంద్రాల్లో చేరుతున్న ఆశావహులు
- ఆఫ్‌లైన్‌తోపాటు ఆన్‌లైన్ క్లాసులు చెప్తున్న ప్రముఖ కోచింగ్ సెంటర్లు
- అభ్యర్థుల అవసరాలను బట్టి ఫీజులు.. గ్రూప్-1 మెయిన్స్‌కు కనిష్టంగా రూ. 50 వేలు, గ్రూప్-2కు రూ. 25 వేలు
- సబ్జెక్టుల వారీగా కోచింగ్‌కు ఒక్కోచోట ఒక్కో రకమైన ఫీజు
- స్టడీ మెటీరియల్ లేకుండా కేవలం నోట్స్, తరగతులకే వేలల్లో వసూళ్లు

సాక్షి, హైదరాబాద్

వరుసగా ప్రభుత్వ ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్లు వెలువడటం, మరికొన్ని పోస్టులకూ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో.. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కోచింగ్ సెంటర్లు కిటకిటలాడుతున్నాయి. ఇటీవలే డిగ్రీ పూర్తి చేసిన వారి నుంచి ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న వారిదాకా పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఎలాగైనా జాబ్ కొట్టాలన్న లక్ష్యంతో వ్యక్తిగతంగా సిద్ధమవడం కంటే కోచింగ్ సెంటర్‌లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో తెరిచిన చిన్నపాటి శిక్షణ కేంద్రాలు మొదలు.. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత కోచింగ్ సెంటర్ల దాకా అన్నీ అభ్యర్థులతో కిటకిటలాడుతున్నాయి. కొందరు నిర్దిష్ట సబ్జెక్టులను ఎంచుకుని శిక్షణ తీసుకుంటుండగా.. మరికొందరు ప్యాకేజీ రూపంలో అన్నిరకాల కోచింగ్ పొందుతున్నారు. ఈ అవసరాలను గుర్తిస్తున్న కోచింగ్ సెంటర్లు అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నాయి.

ఆదరాబాదరాగా తరగతులు..

చాలాచోట్ల గ్రూప్-1 మెయిన్స్ శిక్షణ ఇప్పటికే ప్రారంభమైంది. మా ఇన్‌స్టిట్యూట్‌లో దాదాపు 40 శాతం సిలబస్ పూర్తిచేసినట్టు నిర్వాహకులు చెప్తున్నారు. వాస్తవానికి వేగంగా సిలబస్ పూర్తి చేయాలన్న తొందర కోచింగ్ సెంటర్ నిర్వాహకుల్లో కనిపిస్తోంది. ఆదరాబాదరాగా సిలబస్ పూర్తి చేస్తున్నట్టు అనిపిస్తోంది. పరీక్షలు ప్రారంభమయ్యే వరకు శిక్షణ ఇస్తామని, రివిజన్ కూడా ఉంటుందని అంటున్నారు.

- పి.అనూష,
గ్రూప్-1 మెయిన్స్ అభ్యర్థి

లోతైన అవగాహన అవసరం

గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు ప్రత్యేక కోచింగ్ ఏమీ తీసుకోలేదు. మెయిన్స్ కోసం వారం రోజులుగా శిక్షణ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఫీజు అధికంగా చెప్తుండటంతో కాస్త ఆలోచనలో పడ్డాను. రెండు సబ్జెక్టులకు నిపుణుల వద్ద శిక్షణ తీసుకుంటున్నా.. పూర్తిస్థాయి శిక్షణకు కోచింగ్ కేంద్రాల కోసం చూస్తున్నాను. చాలాచోట్ల లోతైన అవగాహన లేకుండా సాధారణ పద్ధతిలోనే శిక్షణ ఇస్తుండగా.. కొన్నిచోట్ల అంశాలను వివరిస్తూ చదువుకోవాలని సూచిస్తున్నారు. ఏ విధానం సరైనదో అర్థంగాక గందరగోళంగా ఉంది.

- షెహనాజ్,
గ్రూప్-1 మెయిన్స్ అభ్యర్థి

ఎక్కువగా గ్రూప్-1 అభ్యర్థులు

ప్రస్తుతం గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించిన రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్.. మెయిన్స్ పరీక్షలకు 25 వేల మందిని ఎంపిక చేసింది. ఈ అభ్యర్థుల్లో 65 శాతం మంది కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటున్నట్టు అంచనా. గ్రూప్-1 మెయిన్స్ శిక్షణ కోసం కోచింగ్ సెంటర్లు సగటున రూ.50 వేల ఫీజు వసూలు చేస్తున్నాయి. ప్రఖ్యాత కోచింగ్ సెంటర్లలో ఈ ఫీజు మరింత ఎక్కువగా ఉంది. ఇప్పటికే అడ్మిషన్లు పూర్తిచేసి శిక్షణ మొదలుపెట్టిన మెజారిటీ కోచింగ్ సెంటర్లు.. కొత్తగా అడ్మిషన్లు తీసుకోవడం లేదు. కొన్నిచోట్ల ఇంగ్లిష్ మీడియం శిక్షణ ప్రారంభిస్తామని చెప్తున్నప్పటికీ స్పష్టత లేదని అభ్యర్థులు అంటున్నారు. కొన్ని సెంటర్లు ప్రత్యక్ష తరగతులతోపాటు ఆన్‌లైన్ శిక్షణకు అనుమతిస్తున్నాయి.

సబ్జెక్టుల వారీ శిక్షణకూ డిమాండ్

గ్రూప్-2, గ్రూప్-3 కేటగిరీల్లో 2వేలకుపైగా ఉద్యోగ ఖాళీలకు టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. గ్రూప్-4 కేటగిరీలో అయితే 8 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేయనుంది. ఈ క్రమంలో గ్రూప్-2కు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు గ్రూప్-3తో పాటు గ్రూప్-4 కొలువులకూ కోచింగ్ తీసుకుంటున్నారు. ఒకే తరహా సిలబస్ అన్నింటికీ వర్తించనుండటమే దీనికి కారణం. ప్రధాన శిక్షణ కేంద్రాలు కూడా గ్రూప్-2 శిక్షణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. గ్రూప్-2 శిక్షణలో అన్ని సబ్జెక్టులకు ప్యాకేజీ రూపంలో సగటున రూ.25 వేల మేర ఫీజు వసూలు చేస్తుండగా.. కొన్నిచోట్ల రూ.30-40 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఫీజులు ఎక్కువగా ఉండటంతో కొందరు అభ్యర్థులు సబ్జెక్టుల వారీగా శిక్షణ తీసుకుంటున్నారు. ప్రధాన కేంద్రాలు మినహా మిగతాచోట్ల ఇలా సబ్జెక్టు వారీ శిక్షణ ఇస్తున్నారు. ఒక్కో సబ్జెక్టుకు రూ.5వేల నుంచి రూ.10 వేల వరకు ఫీజు తీసుకుంటున్నారు.



మెటీరియల్ కోసమూ ఖర్చు

మరోవైపు పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నా చాలా కోచింగ్ సెంటర్లు ఎలాంటి స్టడీ మెటీరియల్ ఇవ్వడం లేదు. దీనితో అభ్యర్థులు బయటే కొనుక్కోవాల్సి వస్తోంది. గ్రూప్-1 మెయిన్స్ మెటీరియల్ కోసం ఒక్కో అభ్యర్థి రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు ఖర్చు చేస్తుండగా.. గ్రూప్-2, ఇతర పరీక్షల మెటీరియల్ కోసం రూ.10 వేల నుంచి రూ.18వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. అదనంగా నోట్స్ కోసం మరో రూ.5 వేల వరకు వ్యయం అవుతోంది.

సెల్ఫీ తీసుకుంటుండగా కోబ్రా కాటేసింది


మణికంఠరెడ్డి

కందుకూరు: నాగుపాముతో సెల్ఫీకి ప్రయత్నించిన ఓ యువకుడు ఆ పాము కాటేయడంతో ప్రాణాలొదిలాడు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరులో మంగళవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలంరెడ్డి సాయిమణికంఠరెడ్డి (22) స్థానికంగా జ్యూస్ షాపు నిర్వహిస్తున్నాడు. మంగళవారం రాత్రి పాములు పట్టి ఆడించే వెంకటస్వామి అనే వ్యక్తి ఆ షాపు వద్దకు వచ్చాడు. పాము కోరలు తీసేశానని, విషం ఎక్కదని చెప్పడంతో సెల్ఫీలు తీసుకునేందుకు మణికంఠరెడ్డి ప్రయత్నించాడు. పామును మెడలో వేసుకోగా.. కిందపడింది. దీంతో పాము తోక పట్టుకునేందుకు యత్నించగా.. అది వెనక్కి తిరిగి కాటేసింది. స్నేహితులు ఏరియా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఒంగోలు తరలిస్తుండగా మార్గంమధ్యలో చనిపోయాడు.





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.



'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+8 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 305

గురువారం 26-1-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

10+ YEARS OF EXCELLENCE

AMACON

AMACON

VENTURES PVT. LTD.

Unite we stand for a republic nation
that is inspired with unity in diversity

On this special occasion, let us make a promise to
our motherland that we will do all we can to enrich and preserve our heritage
and our national ethos. Wishing you all a very

Happy Republic Day



LAUNCHING SOON

400+ premium villas
CHEVELLA

DTCP Approved Plots
PUDUR
(MANNEGUDA, NEAR CHEVELLA)

1.5 lakh + Sft. Commercial Complex
SADASIVPET

GET IN TOUCH WITH US 89 89 89 89 39

Ide Advt 87906 20300


సంప్రదించండి: 040 – 4753 5555
vijay sales
Shop On www.vijaysales.com
షోరూమ్ ఉదయం 10 గం॥లకు తెరవబడుతుంది
మెగా
రిపబ్లిక్ డే
సేల్
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని ఆకర్షణీయమైన ఆఫర్ల కొరకు మా 'స్టోర్'కు విచ్చేయండి!
12 Pcs Dinner Set Free
on ₹15,000 & above purchase. (For First 20 Customers only)
Offer Valid at Hastinapuram Showroom
NEWLY OPENED: Opp. GSR Conventions, Hastinapuram, HYD.
LG 4K UHD LED TV
EMI STARTS FROM ₹2,999/-
CASHBACK UP TO ₹3,500/-
SAMSUNG 4K NEO QLED TV
Free Galaxy A23 (4G|6GB)
EMI STARTS FROM ₹1,990/-
CASHBACK UP TO ₹7,500/-
32 (80cm) LED TV
Republic Day Offer
₹6,990
VISE LED TV
Also available Range
43 (108cm) | 50 (125cm)
55 (138cm) | 65 (164cm)
No hidden cost & till stocks last
SANSUI
4K QLED TV
PRICE ₹79,990/-
65 (164cm) 4K QLED TV
VSP ₹52,999
Also available in:
55 (138cm) 4K QLED TV OFFER PRICE ₹34,990/-
MacBook Air M1
8GB | 256GB
PRICE ₹84,900/-
Instant Cashback ₹10,000
Trade in Value ₹13,000
Trade in Bonus ₹10,000
Effective Price ₹51,900*/-
iPad 9th Gen Wi-Fi 64GB
PRICE ₹31,599/-
Instant Cashback ₹3,000
Effective Price ₹28,599*/-
hp
Also Get Up To ₹14,000/- Exchange Bonus On Select Laptops
• On Select HP Laptops Get Up To ₹10,000/- Cashback
• One month EMI off on Bajaj Finance
*T&C – Offers applicable on Select Banks CC/DC EMI transactions.
Lenovo
LEGION GAMING, SLIM 5, FLEX 5 & YOGA SERIES
5% Cashback Up To ₹ 5,000/- On Select Bank Cards (CC / DC)
Avail 3|0, 6|0, EMI on Select Bank Cards (CC / DC)
DELL
• Get 2 Years Dell Warranty Starting @ 399*
• JBL Buds OR JBL Speakers @ 999*
• Get UP TO 5000 Cashback*
iPhone 13 (128GB)
PRICE ₹64,900/-
Instant Cashback ₹2,000
Trade in Value ₹15,000
Trade in Bonus ₹6,000
Effective Price ₹41,900*/-
(Price inclusive of offer)
SAMSUNG
GALAXY S20FE 5G
8GB | 128GB
Cashback Up To ₹5,000/- Leading Banks
VSP ₹33,999/-
REDMI NOTE 12 PRO 5G
6GB | 128GB
Cashback Up To ₹3,000/- ICICI Bank CC/DC
New Arrival
VSP ₹24,999/-
OPPO A78 5G
8GB | 128GB
10% Cashback Up To ₹1,500/- Leading Banks
New Arrival
VSP ₹18,999/-
Watch Series 8
41mm GPS
PRICE ₹42,900/-
Instant Cashback ₹3,000
Trade in Value ₹3,000
Trade in Bonus ₹2,000
Effective Price ₹34,900*/-
Latest Models - Large Capacity with Bubble Storm & Hygiene Steam
UP TO 50% OFF
Latest Models - Convertible and Inverter Technology
Chimney & Cooktop
UP TO 50% OFF
elica FABER BOSCH KAFF Whirlpool
41% Savings
V-GUARD
GEYSER VINSTA 3L
PRICE ₹5,090/-
OFFER PRICE ₹2,999/-
39% Savings
BAJAJ
2 Ltrs WET GRINDER WITHOUT ARM
PRICE ₹6,850/-
OFFER PRICE ₹4,199/-
38% Savings
BOSCH
MIXER GRINDER 1000 W 4 JAR
PRICE ₹10,590/-
OFFER PRICE ₹6,599/-
EUREKA FORBES
Your friend for life
AQUAGUARD Water Purifier EDEN RO+UV+MTDS+SS
PRICE ₹36,500/-
40% Savings
OFFER PRICE ₹21,990/-
Smart Watches Starting ₹1,399/-
Portable Speaker Starting ₹999/-
Earphone, Bluetooth Neckband & True Wireless Buds Starting ₹349/-
Bluetooth Headphone Starting ₹499/-
Mobile & IT Accessories Starting ₹199/-
Up To ₹7,500/- Instant Discount, Cashback on Banks & Paper Finance
ICICI Bank
AMERICAN EXPRESS
one card
HSBC
Bank of Baroda
YES BANK
BAJAJ FINSERV
kotak
HDB
IDFC FIRST Bank
Scan to Shop Online
విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ | వరంగల్ | విజయవాడ | విశాఖపట్నం | రాజమండ్రి | తిరుపతి | కాకినాడ | ముంబై | ఢిల్లీ | థానే | నవీ ముంబై | పూనే | సూరత్ | వడోదర | అహ్మదాబాద్ | గురుగ్రామ్ | ఫరీదాబాద్ | నోయిడా | ఇందిరాపురం
ఏ.ఎస్.రావు నగర్: VRK సిల్క్స్ పక్కన
అత్తాపూర్: పిల్లర్ నెం. 143 ఎదురుగా
జీడిమెట్ల: SBI పక్కన, కానుకుంట
పీర్జాదిగూడ: హోటల్ తులిప్స్ గ్రాండ్ ప్రక్కన, (బోడుప్పల్)
చందానగర్: ఓజస్ హాస్పిటల్ పక్కన
కొత్తపేట: మెట్రో పిల్లర్ నెం. 1632 ఎదురుగా
కొండాపూర్: కిమ్స్ హాస్పిటల్ దగ్గర
కూకట్‌పల్లి: మెట్రో పిల్లర్ నెం. 771 ఎదురుగా, వివేకానంద నగర్
మలక్‌పేట్: మెట్రో పిల్లర్ నెం. 1441 ఎదురుగా
మదీనాగూడ: సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎదురుగా
నాగోల్: గ్రీన్ హోండా షోరూమ్ ఎదురుగా
నల్లకుంట: పద్మ కాలనీ, శంకర్ మఠం దగ్గర
నాచారం: స్పార్ హైపర్ మార్కెట్ దగ్గర
షాలిబండ: సయ్యద్ అలీ చబుత్ర, మస్జిద్-ఈ-ఉరూబ్ ఎదురుగా
సుచిత్ర X రోడ్స్: HDFC బ్యాంక్ పక్కన
సన్ సిటీ: విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ పక్కన
టోలీచౌకి: వరుణ్ మోటార్స్ పక్కన
వనస్థలిపురం: VRK సిల్క్స్ పక్కన
వరంగల్: SBI బ్యాంక్ ఎదురుగా, నక్కలగుట్ట, హన్మకొండ
*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. *Processing Fee is applicable as per Financier.
For Paper Finance: Please bring Adhaar Card, Pan Card, Electric Bill & Cancelled Cheque. Offer is based on minimum transactions slabs defined by Finance Com Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank.
For corporate bookings or bulk orders, please mail us at corporatesales@vijaysales.com



'పారిశ్రామిక రంగానికి దీటుగా సేద్యరంగం ఎదగాలి. వ్యవసాయ ఫలాలు పదింతలు పెరగాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+8 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 305

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



పరేడ్‌లో మహిళా శక్తి..

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే రిపబ్లిక్ పరేడ్‌లో ఈ సారి మహిళా శక్తికి విశేష ప్రాధాన్యం లభించింది.

- వివరాలు 3లో ▶



అతివల క్రికెట్‌కు అందలం

ఉమెన్ ప్రీమియర్ లీగ్ కోసం బీసీసీఐ ప్రకటించిన ఐదు జట్ల కోసం ఫ్రాంచైజీలు మొత్తం రూ. 4669.99 కోట్లు చెల్లించాయి.

- వివరాలు 5లో ▶

15 ఏళ్లలో

‘40 ప్లస్ తెలంగాణ’

రాష్ట్రంలో క్రమంగా పెరగనున్న 40 ప్లస్ వయస్కులు

- 2036 నాటికి రాష్ట్రం మొత్తం జనాభా 3.99 కోట్లు
- అందులో 40 ఏళ్లు పైబడిన వారే 1.88 కోట్లు
- 2021తో పోల్చుకుంటే దాదాపు 56 లక్షల మంది పెరుగుతారని అంచనా
- తగ్గనున్న యువత సంఖ్య
- తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్‌లో వెల్లడి



సాక్షి, హైదరాబాద్: నవ యువ తెలంగాణ వయసు మళ్లిపోతోంది. భవిష్యత్తు తెలంగాణ 40 ప్లస్‌గా మారనుంది. రాష్ట్రంలో 40 ఏళ్లకు పైబడిన వారి జనాభా క్రమంగా పెరగనుండగా, యువకుల సంఖ్య తగ్గిపోనుందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నిజానికి 2021 నాటికి రాష్ట్రంలో 40 ఏళ్ల లోపు వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. కానీ 2036 నాటికి 40 ఏళ్లకు పైబడిన వారే ఎక్కువగా ఉంటారని తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ (అట్లాస్) గణాంకాలు చెపుతున్నాయి. ప్రస్తుతం (2021) మన రాష్ట్రంలో 3.82 కోట్లకు పైగా జనాభా ఉంటారనే లెక్కల నేపథ్యంలో 2026 నాటికి ఆ జనాభా 3.86 కోట్లు దాటుతుందని, 2031 నాటికి 3.96 కోట్లు, 2036 నాటికి 3.98 కోట్లు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ 3.98 కోట్ల జనాభాలో 40 ఏళ్లు దాటిన జనాభా 1.88 కోట్లు ఉంటుందని అంచనా. ఇందులో 40–49 ఏళ్ల మధ్య వయస్కులు 65 లక్షల మంది అయితే, 50–59 ఏళ్ల మధ్య వయస్కులు

మిగతా 2వ పేజీలో ▶

తగ్గుతున్న యువ సైన్యం

రానున్న 15 ఏళ్లలో రాష్ట్రంలో యువకుల సంఖ్య తగ్గిపోతుందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ లెక్కల ప్రకారం ప్రస్తుతం తెలంగాణలో 40 ఏళ్ల లోపు యువకులు 2.48 కోట్ల మంది ఉంటే, 2036 నాటికి 2.10 కోట్లకు తగ్గిపోనున్నారు. 40 ఏళ్ల పైబడిన వారు ప్రస్తుతం 1.32 కోట్ల మంది ఉండగా, 2036 నాటికి 1.88 కోట్లకు పెరగనున్నారు. అంటే 40 ఏళ్లకన్నా ఎక్కువ వయసున్న వారు 56 లక్షల మంది పెరగనున్నారన్న మాట. ఇక స్త్రీ, పురుషుల కోణంలో పరిశీలిస్తే 2021 నాటికి పురుషుల జనాభా 1.90 కోట్లు, స్త్రీల జనాభా 1.87 కోట్లు ఉందని అంచనా. 2031 నాటికి పురుషుల జనాభా 1.96 కోట్లుగా, స్త్రీల జనాభా 1.95 కోట్లుగా ఉంటుందని, అదే 2036 నాటికి పురుషుల జనాభా 1.97 కోట్లు ఉంటే స్త్రీల జనాభా 1.96 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.



ఫిబ్రవరిలో ఫుల్ ఫోకస్!

రాష్ట్రానికి ముగ్గురు బీజేపీ అగ్రనేతలు

- వచ్చే నెల 13న మోదీ బహిరంగ సభ
- ఎన్నికల శంఖారావం పూరించే అవకాశం
- 17వ తేదీ తర్వాత అమిత్ షా, నడ్డా సభలు!
- 17న బీఆర్ఎస్ సభలో నేతలు చేసే విమర్శలు తిప్పికొట్టేలా వ్యూహం
- ఆదిలాబాద్ జిల్లాకు షా.. ఖమ్మం సభకు నడ్డా!

2లో





మీడియాలో జెండర్ సెన్సిటైజేషన్‌పై ఫిబ్రవరి 3న కీలక సదస్సు

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న గవర్నర్
- సదస్సుకు ముఖ్య భాగస్వామిగా 'సాక్షి' మీడియా గ్రూప్

సాక్షి, హైదరాబాద్: ఇంటర్నేషనల్ అడ్వర్టైజింగ్ అసోసియేషన్ (ఐఏఏ)– ఇండియా చాప్టర్ ఆధ్వర్యంలో మీడియా రంగంలో జెండర్ సెన్సిటైజేషన్ (లింగ సున్నితత్వం)పై ఫిబ్రవరి 3న కీలక సదస్సును నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ సదస్సును నగరంలోని టీ–హబ్ వద్ద నిర్వహించనున్నారు. పలువురు మీడియా ప్రముఖులు మీడియా రంగంలో లింగవివక్షతపై కీలకోపన్యాసం చేయనున్నారు. లింగవర్ణన విషయంలో మీడియా రంగంలో కనిపించే ధోరణులపై చర్చించనున్నారు. ఈ సదస్సుకు 'సాక్షి' మీడియా గ్రూప్ ముఖ్య భాగస్వామిగా వ్యవహరిస్తుండగా.. నాలెడ్జ్ భాగస్వామిగా యూనిసెఫ్ వ్యవహరించనుంది. కాగా గతేడాది సెప్టెంబర్‌లో ఇంటర్నేషనల్ అడ్వర్టైజింగ్ అసోసియేషన్ కమ్యూనికేషన్ రంగంలో లింగ వివక్షతపై వెయ్యికి పైగా యాడ్స్‌ను పరిశీలించి నిర్ధారించినట్లు నిర్వాహకులు తెలిపారు.

అంబేడ్కర్ వర్సిటీ ట్యూషన్ ఫీజు చెల్లింపు గడువు పెంపు

బంజారాహిల్స్ (హైదరాబాద్): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ 2, 3వ సంవత్సరం, పీజీ 2వ సంవత్సరం కోర్సులకు ట్యూషన్ ఫీజు సకాలంలో చెల్లించని వారు రూ.500 ఆలస్య రుసుముతో ఫిబ్రవరి 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో చెల్లించాలని విశ్వవిద్యాలయం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ, ఏపీకి చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో, 7382929570 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

27న 'నిధి ఆప్‌కే నికత్' పేరుతో ఈపీఎఫ్ అవగాహన సదస్సులు

సాక్షి, హైదరాబాద్: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 27న రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 'నిధి ఆప్‌కే నికత్' పేరుతో ఉద్యోగులు, సంస్థల యజమానులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఈపీఎఫ్ –2 ప్రాంతీయ కమిషనర్ అర్జున్ ధుక్రాల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుల్లో సమస్యల పరిష్కారంతో పాటు పలు సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. 27న ఉదయం 9 నుంచి సాయంత్రం 5.45 వరకు ఈపీఎఫ్ కార్యాలయం బర్కత్‌పురా, ఎంవీఎస్ఆర్ కాలేజీ నాదర్‌గుల్, సూర్యాపేట మిల్లర్స్ అసోసియేషన్స్ చౌటుప్పల్ వినీత్ ల్యాబొరేటరీ, హబ్సిగూడ ఎస్‌హెచ్‌జెడ్ఎం హైస్కూల్, నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రిలో ఈ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.

'కల్యాణలక్ష్మి దరఖాస్తులకు వారంలోగా పరిష్కారం'

సాక్షి, హైదరాబాద్: వివిధస్థాయిల్లో పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మి దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని మంత్రి గంగుల కమలాకర్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లి భారం కాకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను రూపొందించిందని, ఇలాంటి పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, దరఖాస్తులను పెండింగ్ లేకుండా తక్షణమే పరిష్కరించాలని సూచించారు. కల్యాణలక్ష్మి పథకం అమలుపై బుధవారం మంత్రి కమలాకర్ బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఈబీసీలకు కల్యాణలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.5,369 కోట్లను 5.89 లక్షల కుటుంబాలకు అందజేసినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుత వార్షిక సంవత్సరంలో 1.11 లక్షల దరఖాస్తులు వచ్చాయని, ఇందులో పరిశీలన కోసం ఆర్డీవోల వద్ద 10,364, ఎమ్మార్వోల వద్ద 21,906 అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

'40 ప్లస్ తెలంగాణ'

▶ మొదటి పేజీ తరువాయి

54 లక్షల మంది ఉండనున్నారు. ఇక 60 ఏళ్ల పైబడిన వారు 66 లక్ష మంది వరకు ఉంటారని గణాంకాలు పేర్కొంటున్నాయి.

స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ అంచనాల ప్రకారం 2021, 2031, 2036 సంవత్సరాల్లో జనాభా వివరాలు వయసుల వారీగా (లక్షల్లో)


వయసు	2021	2031	2036
0-9	58.13	49.16	44.66
10-19	59.55	52.37	49.06
20-29	68.10	58.45	53.83
30-39	64.98	66.70	63.25
40-49	52.75	63.03	65.01
50-59	37.41	49.70	55.30
60-69	22.95	32.65	38.64
70-79	13.95	16.89	20.29
80 ప్లస్	4.70	7.43	8.56

రాలుతున్న రాజసం

పూసపాటి విజయ్‌కుమార్/సాక్షి సిటీ డెస్క్

అర్ట్స్ కాలేజ్..ఇప్పటివరకు దాదాపు కోటి మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన చారిత్రక భవనం. దీని నిర్మాణ శైలి మహాద్భుతం. ఎన్నో చారిత్రక ఘట్టాలకు నిలువెత్తు సాక్ష్యం. దిక్కులు పిక్కటిల్లే నినాదాలకు నిలయం. ఉవ్వెత్తున ఎగిసిపడిన/పడే ఉద్యమాలకు వేదిక. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి ప్రతిరూపం. సామాజిక, సాంస్కృతిక చైతన్యంతో జాతిని జాగృతం చేసిన రణస్థలం. ఉన్నత చదువులు చదవాలనుకునే విద్యార్థులకు ఇప్పటికీ ఓ కలల సౌధం. ఇటీవలే శతాబ్ది ఉత్సవాలు జరుపుకొని 105 ఏండ్లు పూర్తి చేసుకున్న ఓయూకే వన్నె తెచ్చే ఓ ఆభరణం. ఎందరికో చదువు నేర్పి బతుకునిచ్చిన, దేశానికి ఎందరో మేధావులు, పరిశోధకులు, రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు, ఉద్యమకారులను అందించిన ఈ ఓయూ ఆర్ట్స్ కళాశాల క్రమంగా తన వైభవాన్ని కోల్పోతోంది. భవనం కళావిహీనంగా మారుతుండగా, కళాశాలను అనేక సమస్యలు పట్టి పీడిస్తున్నాయి.


రాతి కట్టడానికి పగుళ్లు



ఓయూ ఆర్ట్స్ కాలేజ్ అలనాటి వైభవానికి తూట్లు

ఊడుతున్న పెచ్చులు, రాతి కట్టడాలకు పగుళ్లు, పాకురు పట్టిన గోడలు

- చీకటి గదులు, పాతకాలం నాటి ఫర్నిచర్, మొరాయించే ఫ్యాన్లు
- చారిత్రక భవనాన్ని కాటేస్తున్న నిర్లక్ష్యం

5 ఏళ్ల పాటు నిర్మాణం

ఏడవ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ నిర్ణయం మేరకు ఆనాటి ప్రముఖ ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు వివిధ దేశాలను పర్యటించి వచ్చి ఆర్ట్స్ కాలేజీ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇంజనీర్ అలీ నవాజ్ జంగ్, ఆర్కిటెక్ట్ నవాబ్ సైన్ యార్ జంగ్‌ల నేతృత్వంలో ఓ బృందం యూరప్, అమెరికా, జపాన్, ఈజిప్టు, టర్కీ దేశాలను సందర్శించి అక్కడి నిర్మాణాలను పరిశీలించింది. బెల్జియం ఆర్కిటెక్ట్ మాయిసర్ జస్పర్ 1931లో హైదరాబాద్‌కు విచ్చేసి భవనం డిజైన్లపై చర్చించారు. చివరకు 1934 జూలై 5న 7వ నిజాం నవాబు చేతుల మీదుగా ఆర్ట్స్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాల తర్వాత 1939, డిసెంబర్ 4న భవనాన్ని ప్రారంభించారు. 140 తరగతి గదులు, లైబ్రరీ, సెమినార్ హాలు ఉండగా.. తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. 1973 నుంచి పీజీ, పీహెచ్‌డీ కోర్సులను ప్రవేశపెట్టారు. ప్రస్తుతం 24 కోర్సులు కొనసాగుతున్నాయి. సుమారు 2,000 మంది వరకు పీజీ, 1,000 మంది వరకు పీహెచ్‌డీ విద్యార్థులు చదువును అభ్యసిస్తున్నారు.




నాచుపట్టి.. కళావిహీనంగా

సమస్యలతో సహవాసం..



ఎన్నో ప్రత్యేకతలు, ఆకర్షణీయమైన కళాకృతులతో నిర్మితమైన ఆర్ట్స్ కాలేజ్ క్రమంగా నిరాదరణకు గురవుతూ వస్తోంది. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా భవనం అక్కడక్కడా శిథిలావస్థకు చేరుకుంటోంది. పిచ్చుకల గూళ్లు..పావురాల రెట్టలు..పాముల సంచారం.. ఊడి పడుతున్న పైపెచ్చులు, బీటలు వారుతున్న రాతి కట్టడం, పగుళ్ల మధ్య మొక్కలు, పాకురు పట్టిన కారిడార్ పైకప్పులు, ఎప్పుడో మసకబారిపోయిన రంగు, విరిగిన కుర్చీలు, టేబుళ్లు, తిరగని ఫ్యాన్లు, తెరుచుకుని ఉండే మ్యాన్‌హోల్స్.. ఇదీ ఆర్ట్స్ కాలేజ్ ప్రస్తుత పరిస్థితి. బయటకు ఎంతో అందంగా కనిపించే ఈ చారిత్రక కట్టడం లోపల కనీస మరమ్మతులు లేక, సౌకర్యాల కొరతతో అల్లాడుతోంది. తెలుగు, లింగ్విస్టిక్స్, ఇంగ్లిష్ తదితర గదులు వర్షం వస్తే తడిసిపోతాయి. సుందరీకరణ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలు పనిచేయడం లేదు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని జర్నలిజం, సైకాలజీ విభాగాలు చాలీచాలని వెలుతురులో కొనసాగుతున్నాయి. అయినప్పటికీ వర్సిటీ పాలకులు గానీ, ప్రభుత్వం కానీ పట్టించుకోవడం లేదని విద్యార్థులు విమర్శిస్తున్నారు.

హెరిటేజ్ హోదా వస్తే..

ఓయూ ఆర్ట్స్ కాలేజీ భవనానికి హెరిటేజ్ బిల్డింగ్ హోదా వస్తే నిధులు లభిస్తాయి. దీని రూపురేఖలు మారే అవకాశం ఉంది. ఈ హోదా కోసం అధికారులు గత పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు. భారత ప్రభుత్వం పురాతన కట్టడంగా పరిగణిస్తున్నా యునెస్కో నుంచి అధికారికంగా గుర్తింపు లభించాల్సి ఉంది. హెరిటేజ్ హోదా వస్తే మరమ్మతులకు నిధులు లభిస్తాయి. దీంతో ఈ భవనాన్ని పునరుద్ధరించవచ్చు. – వర్సిటీ అధికార వర్గాలు

"ఆర్ట్స్ కాలేజ్ భవన పరిరక్షణకు చర్యలు



కళాశాల మరమ్మతులకు చర్యలు చేపట్టాం. వీటి కోసం తొలుత హెచ్ఎండీఏ అధికారులు ముందుకు వచ్చినా అది కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం వీసీ ప్రొ.రవీందర్ నేతృత్వంలో పనులకు శ్రీకారం చుట్టారు. రూ.3 కోట్ల వ్యయానికి పాలక మండలి సభ్యుల ఆమోదం తీసుకున్నాం. టీఎస్ఈడబ్ల్యూఐడీసీ సంస్థకు పనులు అప్పగించారు. ఆరు నెలల్లో మరమ్మతు పనులు పూర్తవుతాయి.
– ప్రిన్సిపాల్ ప్రొ.గణేష్, ఆర్ట్స్ కాలేజ్

నిధులే ప్రధాన సమస్య



భవన మరమ్మతులకు నిధులు ప్రధాన సమస్యగా మారాయి. పురాతన భవనాల పరిరక్షణకు, దేశంలోని యూనివర్సిటీల పాత భవనాల మరమ్మతులకు యూజీసీ నిధులు అందజేస్తుంది. భారత ప్రభుత్వం నిధులిచ్చినా, యునెస్కో నుంచి హెరిటేజ్ హోదా లభించినా నిధుల కొరత ఉండదు. కానీ ఓయూ అధికారులు ఈ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు.
– డాక్టర్ కె.ప్రవీణ్‌రెడ్డి, ఓయూ పరిశోధన విద్యార్థి"

ప్రభుత్వాలకు శ్రద్ధ లేదు



భవనం పరిరక్షణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు శ్రద్ధలేదు. ఇక్కడ చదివి ఉన్నత స్థానంలో ఉన్న వారు కూడా చేసిందేమీ లేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా దీనిపై దృష్టి పెట్టాలి. – అశ్విని, పీజీ విద్యార్థిని

పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి



ప్రభుత్వంతో పాటు ఇక్కడ చదివిన పూర్వ విద్యార్థులు, విశ్రాంత అధ్యాపకులు, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులు, ఎన్నారైలు ముందుకు రావాలి. పీవీ నర్సింహారావు, జైపాల్ రెడ్డి, సినారె, సంజయ్ బారు వంటి ప్రముఖులు ఇక్కడ చదివినవారే. ఎవరూ అంతగా పట్టించుకోలేదు. ఇప్పటికైనా స్పందించాలి. – శరత్‌నాయక్, పరిశోధన విద్యార్థి

ఫిబ్రవరిలో ఫుల్ ఫోకస్!

రాష్ట్రానికి ముగ్గురు బీజేపీ అగ్రనేతల రాక



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో మరింత రాజకీయ వేడిని రగిల్చేలా ఫిబ్రవరిలో బీజేపీ అగ్రనేతల పర్యటనలు కొనసాగనున్నాయి. బీజేపీతో పాటు అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటికే ఎన్నికలు లక్ష్యంగా కార్యాచరణను అమలు చేస్తున్నాయి. తాజాగా బీజేపీ జాతీయ నాయకత్వం ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు సిద్ధమవుతోంది. ఈ ఏడాది చివరిలోగా రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. కాగా కేంద్ర ప్రభుత్వపరంగా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్ర పార్టీకి సంబంధించిన ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాష్ట్రానికి రానున్నారు. ఇప్పటికే సంస్థాగత పటిష్టతకు సంబంధించిన వివిధ కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్‌తో ఫిబ్రవరి రాష్ట్ర పార్టీకి అత్యంత కీలకంగా మారింది. వచ్చేనెల మొదటి వారానికల్లా 119 నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్ కమిటీల నియామకం పూర్తి చేయడంతో పాటు శక్తి కేంద్రం (3, 4 బూత్‌లు ఒక శక్తి కేంద్రం) వారీగా 9 వేల వీధిమూల సమావేశాలు (స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్), ఎంపీ స్థానాల పరిధిలో కేంద్ర మంత్రుల పార్లమెంట్ ప్రవాస్ యోజన, 'ప్రజల గోస– బీజేపీ భరోసా' బైక్ ర్యాలీలు, 'కేసీఆర్ హటావో.. తెలంగాణ బచావో' నినాదంతో కార్యక్రమాలు, 10 వేల వీధి సభలు, ఆ తర్వాత నియోజకవర్గ స్థాయి సభలు, అనంతరం ప్రజా చైతన్య సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాలు కొన్నిటిలో అమిత్‌షా, నడ్డాలు పాల్గొనే అవకాశం ఉందని సమాచారం.

13న మోదీ రాక

వచ్చేనెల 13న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ బహిరంగసభలో, వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో, జాతికి అంకితం వంటి కార్యక్రమాల్లో మోదీ పాల్గొననున్నారు. ఈ పర్యటన సందర్భంగా తెలంగాణకు కేంద్రం వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కింద ఇప్పటివరకు చేసిన కేటాయింపులు, అలాగే 13 నాటికి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడతారు కాబట్టి..అందులో రాష్ట్రానికి చేసిన కేటాయింపుల గురించి ప్రధాని వివరిస్తారని పార్టీవర్గాల సమాచారం.

విమర్శలు తిప్పికొట్టేలా..

తెలంగాణ పట్ల మోదీ సర్కార్ సవతితల్లి ప్రేమ చూపుతోందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, బీఆర్ఎస్ ముఖ్యులు చేస్తున్న విమర్శలకు మోదీ గణాంకాలతో సహా సమాధానాలు చెబుతారని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించడంతో పాటు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాల్లో విజయం చేకూర్చాలని కోరుతూ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టే అవకాశాలున్నాయని చెబుతున్నారు.

17 తర్వాత ఖమ్మంలో పోటీ సభ

వచ్చేనెల 17న రాష్ట్ర నూతన సచివాలయం ప్రారంభోత్సవంతో పాటు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభ నిర్వహణకు బీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు, జార్ఖండ్‌ల సీఎంలు, బిహార్ డిప్యూటీ సీఎం, తదితరులను ఆహ్వానించారు. బీజేపీ లక్ష్యంగా వారంతా చేసే విమర్శలను తిప్పికొట్టేలా 17వ తేదీ తర్వాత రాష్ట్రంలో అమిత్‌షా, జేపీ నడ్డాల బహిరంగ సభలు నిర్వహించే అవకాశం ఉందని పార్టీవర్గాల సమాచారం. తెలంగాణ శాసనసభ ఎన్నికలు ముగిసేదాకా నెలకు రెండురోజులు రాష్ట్రంలో పర్యటిస్తానని, ఇందుకు సంబంధించిన కార్యక్రమాలను రూపొందించాలంటూ గతంలోనే రాష్ట్ర పార్టీని అమిత్‌షా ఆదేశించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో 17 తర్వాత అమిత్‌షా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆ మేరకు మహబూబ్‌నగర్ జిల్లాకూ షా వెళతారని సమాచారం. మరోవైపు ఇటీవల ఖమ్మంలో బీఆర్ఎస్ సభ నిర్వహించిన నేపథ్యంలో దానికి ధీటుగా బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీజేపీలో చేరే సభను ఖమ్మంలోనే నిర్వహించాలని బీజేపీ భావిస్తోంది. ఫిబ్రవరి 13న మోదీ పరేడ్ గ్రౌండ్స్ సభకు పోటీగా 17న అక్కడే బీఆర్ఎస్ సభను నిర్వహిస్తున్నందున, ఖమ్మంలోనూ అదే విధంగా పోటీ సభను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సభలో జేపీ నడ్డా పాల్గొంటారని సమాచారం.

63 మార్కులొస్తే గట్టెక్కినట్టే

తగ్గుతున్న జేఈఈ కటాఫ్

- రెండో రోజూ తేలికగానే పేపర్
- ప్రిపేర్ అయిన వాళ్లలో సంతృప్తి



సాక్షి, హైదరాబాద్: గత రెండు రోజులుగా జరుగుతున్న జేఈఈ మెయిన్స్‌లో జనరల్ కేటగిరీ అభ్యర్థులు గరిష్టంగా 63 మార్కులు తెచ్చుకుంటే అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించే వీలుంది. గతంలో 90పైన కటాఫ్ ఈసారి 86 నుంచి 88 పర్సంటైల్ మధ్య ఉండొచ్చని చెబుతున్నారు. ఓబీసీలకు 67 వచ్చినా, ఈడబ్ల్యూఎస్ కోటాలో దరఖాస్తు చేసిన అభ్యర్థి 65 పర్సంటైల్ తెచ్చుకున్నా నిస్సంకోచంగా అడ్వాన్స్‌డ్‌కు వెళ్ళే వీలుందని అధ్యాపక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎస్సీ కేటగిరీ 42, ఎస్టీ కేటగిరీ 29 పర్సంటైల్‌తో గట్టెక్కే ఆస్కారం కన్పిస్తోందని తెలిపారు. అంతిమంగా రిజర్వేషన్ కేటగిరీ (ఎస్సీ, ఎస్టీలు) 15 నుంచి 30 మార్కులు సాధిస్తే అడ్వాన్స్‌డ్ పరీక్షకు వెళ్ళే వీలుందని విశ్లేషిస్తున్నారు. జేఈఈ మెయిన్స్‌కు గతంలో దేశవ్యాప్తంగా 10 లక్షల మంది హాజరైతే, ఈ సంవత్సరం ఈ సంఖ్య 8 లక్షలు దాటలేదు. గణితం కాస్త కష్టంగా ఉన్నా, ఫిజిక్స్ మధ్యస్తంగా ఉండటం, కెమిస్ట్రీ తేలికగా ఉండటంతో మెయిన్స్ మొదట్నుంచీ ప్రిపేర్ అయిన అభ్యర్థులు తేలికగానే పోటీ పడుతున్నారు.

రెండో విడతపై దృష్టి

తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఎక్కువగా ఏప్రిల్ 6 నుంచి జరిగే రెండో విడతపై దృష్టి పెట్టారు. త్వరలో ఇంటర్ పరీక్షలు జరుగుతున్న కారణంగా విద్యార్థులంతా ఈ సన్నద్ధతలోనే ఉన్నారు. జేఈఈ టార్గెట్‌గా పెట్టుకున్న కొంత మంది విద్యార్థులు మాత్రమే సీరియస్‌గా పరీక్షలు రాస్తున్నట్టు అధ్యాపకులు చెబుతున్నారు. ఇది కూడా కటాఫ్ తగ్గటానికి ప్రధాన కారణమని అంచనా వేస్తున్నారు. పరీక్ష రాసేవారు పొందే గరిష్ట మార్కులు, హాజరయ్యే విద్యార్థుల సంఖ్యను బట్టి కటాఫ్ మారుతుంటుంది. దీనికి తోడు గతంలో వచ్చిన ప్రశ్నలు ఎక్కువగా ఈసారి రావడం.. ప్రిపేరయిన విద్యార్థులకు పరీక్ష తేలికగా అన్పిస్తోంది. ఎక్కువ భాగం ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌ను జేఈఈలో అనుసరించారు. జేఈఈ ప్రిపరేషన్‌లో ఈ తరహా మార్గదర్శకత్వం తీసుకున్నవారు సుదీర్ఘ ప్రశ్నలున్న గణితంలోనూ ఎక్కువ స్కోర్ చేసే వీలుందని తెలుస్తోంది. జేఈఈ మెయిన్స్‌లో సాధించిన అర్హతను బట్టి అడ్వాన్స్‌డ్‌కు వెళ్ళే వీలుంది. దేశవ్యాప్తంగా దాదాపు 2.5 లక్షల మందిని అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక చేస్తారు. తాజా అంచనాలను బట్టి ఓపెన్ కేటగిరీలో 88 పర్సంటైల్ వరకూ అడ్వాన్స్‌డ్ ఛాన్స్ ఖాయమని గణిత శాస్త్ర నిపుణులు ఎంఎస్‌రావు తెలిపారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు కటాఫ్ ఇలా ఉండొచ్చు...

కేటగిరీ	పర్సంటైల్	మార్కులు
ఓపెన్	86-88	58-63
ఓబీసీ	66-67	40-44
ఈడబ్ల్యూఎస్	63-65	38-41
ఎస్సీ	40-42	25-30
ఎస్టీ	26-29	15-20

డిపాజిట్ల కన్నా అప్పులే ఎక్కువ

- 2022–23 తొలి త్రైమాసికం నాటికి తెలంగాణ బ్యాంకుల్లో రూ.6.4 లక్షల కోట్ల డిపాజిట్లు
- అదే సమయానికి మొత్తం రుణాలు రూ.6.43 లక్షల కోట్లు
- అప్పుల్లో, డిపాజిట్లలో హైదరాబాదే టాప్
- అతి తక్కువ డిపాజిట్లు, అప్పులు ఉన్న జిల్లా ములుగు
- తెలంగాణలో మొత్తం 5,582 బ్యాంకులు



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ బ్యాంకుల్లో డిపాజిట్ల కంటే అప్పులే ఎక్కువగా ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. రాష్ట్ర ఆర్థ గణాంక శాఖ రూపొందించిన తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ లెక్కల ప్రకారం ఈ ఏడాది అంటే 2022–23 మొదటి త్రైమాసికం నాటికి రాష్ట్రంలోని అన్ని షెడ్యూల్డ్ బ్యాంకుల్లో కలిపి రూ.6,40,566 కోట్ల మేర డిపాజిట్లు ఉండగా, రూ.6,43,750 కోట్ల మేర అప్పులున్నాయి. మొత్తం అన్ని షెడ్యూల్డ్ బ్యాంకులకు కలిపి దేశవ్యాప్తంగా 1,52,530 శాఖలుండగా, తెలంగాణలో 5,582 ఉన్నాయి. జిల్లాల వారీగా చూస్తే అప్పుల్లో అయినా, డిపాజిట్లలో అయినా హైదరాబాద్ తొలి స్థానంలో ఉండగా, ములుగు చివరి స్థానంలో ఉంది. హైదరాబాద్ తర్వాత మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో అప్పులతో పాటు డిపాజిట్లు కూడా భారీగానే ఉన్నాయి. అయితే రంగారెడ్డి జిల్లాలో అప్పులతో పోలిస్తే డిపాజిట్లు ఎక్కువగా ఉండగా, సూర్యాపేట జిల్లాలో డిపాజిట్లతో పోలిస్తే అప్పులు ఎక్కువగా ఉన్నాయని ఈ లెక్కలు చెపుతున్నాయి.

అప్పల కంటే డిపాజిట్లు ఎక్కువగా ఉన్న 5 జిల్లాలు

జిల్లా	డిపాజిట్లు (రూ.కోట్లలో)	అప్పులు (రూ.కోట్లలో)
రంగారెడ్డి	35,496	23,984
మేడ్చల్	1,02,010	71,845
పెద్దపల్లి	5,240	3,906
కుమురం భీం	1,646	1,267
మంచిర్యాల	5,593	4,603

డిపాజిట్ల కంటే అప్పులు ఎక్కువగా ఉన్న 5 జిల్లాలు

జిల్లా	డిపాజిట్లు (రూ.కోట్లలో)	అప్పులు (రూ.కోట్లలో)
సూర్యాపేట	3,631	8,045
మహబూబాబాద్	1,690	3,281
జనగామ	1,613	3,053
నల్లగొండ	6,704	12,673
మెదక్	2,492	4,506

బ్యాంకింగ్ గణాంకాల్లో టాప్ 9 జిల్లాలివే..

జిల్లా	బ్యాంకుల సంఖ్య	డిపాజిట్లు (రూ.కోట్లలో)	అప్పులు (రూ.కోట్లలో)
హైదరాబాద్	1,210	3,70,356	3,79,026
మేడ్చల్	665	1,02,010	71,845
రంగారెడ్డి	426	35,496	23,984
నిజామాబాద్	252	8,256	12,262
నల్లగొండ	214	6,704	12,673
ఖమ్మం	211	8,099	12,322
హనుమకొండ	201	16,928	16,033
సంగారెడ్డి	207	11,880	13,778
కరీంనగర్	197	11,365	10,171

ఇప్పటికీ వ్యవసాయ అనుబంధమే 'ఉపాధి'

- రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధం, మైనింగ్ రంగాల్లో 46 శాతం ఉపాధి
- ఆ తర్వాత తయారీరంగంలోనే అత్యధికంగా 11%.. ఐటీ ఉపాధి 3%
- తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్‌లో వెల్లడి


నివేదికను విడుదల చేస్తున్న వినోద్‌కుమార్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర అభివృద్ధికి ఆలంబనగా నిలిచే ఉపాధి రంగంలో వ్యవసాయ అనుబంధ రంగాలే కీలకపాత్ర పోషిస్తున్నాయి. వృత్తుల్లో, వృత్తి నైపుణ్యంలో విప్లవాత్మక మార్పులు వచ్చినప్పటికీ ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్నది మాత్రం వ్యవసాయ అనుబంధ రంగాలేనని తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీనిప్రకారం వ్యవసాయ అనుబంధ, మైనింగ్ రంగాలు కలిపి 46 శాతం ఉపాధి కల్పిస్తున్నాయి. ఆ తర్వాత అత్యధికంగా వ్యాపారం, హోటళ్లు, రెస్టారెంట్ల రంగం ద్వారా 11 శాతం, తయారీ రంగం ద్వారా 11 శాతం ఉపాధి దక్కుతోంది. ఇక, విద్య, వైద్యం, రవాణా రంగాల ద్వారా ఐదు శాతం చొప్పున, నిర్మాణ రంగం ద్వారా 9 శాతం ఉపాధి లభిస్తోంది. వేతనాలు ఎక్కువగా ఉండే ఐటీ, వృత్తి విద్యారంగాల ద్వారా కేవలం 3 శాతం మందికి మాత్రమే ఉపాధి లభిస్తోందని, అన్ని రంగాల ద్వారా రాష్ట్రంలో 1.5 కోట్ల మందికి పైగా ఉపాధి పొందుతున్నారని ఈ లెక్కలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో రూ.11.5 లక్షల కోట్లకు పైగా స్థూల ఉత్పత్తి ఉండగా, అందులో 21 శాతం వ్యవసాయ అనుబంధం, 21 శాతం రియల్‌ఎస్టేట్, ఐటీ, వృత్తి విద్యా రంగాల ద్వారా, 17 శాతం హోటళ్లు, రెస్టారెంట్లు, వ్యాపార రంగాల ద్వారా జీఎస్‌డీపీ సమకూరుతోంది. రవాణా రంగం ద్వారా 5, నిర్మాణ రంగం ద్వారా 4, తయారీ రంగం ద్వారా 12, ఆర్థిక సేవల రంగం ద్వారా 5 శాతం జీఎస్‌డీపీ సమకూరుతోందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

వినోద్‌కుమార్ చేతుల మీదుగా...

రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పురోగతి, జీడీపీ, అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ (అట్లాస్)ను రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ విడుదల చేశారు. తెలంగాణ అర్థ గణాంక శాఖ రూపొందించిన ఈ గణాంకాల పుస్తకాన్ని బుధవారం గణాంక భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆర్థిక సలహాదారుడు డాక్టర్ జి.ఆర్.రెడ్డి, ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డైరెక్టర్ జి.దయానందర్, రాష్ట్ర రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ అదనపు డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే రిపబ్లిక్ పరేడ్‌లో ఈసారి మహిళా శక్తికి విశేష ప్రాధాన్యం లభించింది. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లోనికవాతు బృందాలకు మహిళా ఆఫీసర్లు నాయకత్వం వహించనున్నారు. మొదటిసారి మహిళా ఒంటె దళం కవాతు చేయనుంది. డేర్ డెవిల్స్‌గా స్త్రీల బృందం మోటర్ సైకిల్ విన్యాసాలుచేయనుంది. అనేక శకటాలు మహిళా శక్తిని చాటనున్నాయి. మును పెన్నడూ లేని విధంగా స్త్రీ ప్రభావ శక్తికి ఈ పరేడ్ వేదిక కానుంది.



పరేడ్‌లో మహిళా శక్తి

గణతంత్ర దినోత్సవం నాడు మన దేశం తన సైనిక తేజాన్ని, సాంస్కృతిక సౌభ్రాతృత్వాన్ని, అంతర్గత వైవిధ్యాన్ని చాటుకుంటుంది. ప్రతి సంవత్సరం జనవరి 26న రిపబ్లిక్ డే పరేడ్‌లో రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు జరిగే సైనిక కవాతు, రాష్ట్ర ప్రభుత్వాల శకటాల విన్యాసం, కళా బృందాల ఆటపాటలు. చూడటానికి కళ్లు చాలవు. ఇదంతా కలిసి మన దేశం... మనమంతా కలిసి మన శక్తి అనే భావన ఈ సందర్భంలో కలుగుతుంది. అయితే ఈసారి ఈ 'మన శక్తి'లో స్త్రీ శక్తికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, త్రివిధ దళాలు ప్రాధాన్యం ఇచ్చాయి. అందువల్ల ఈ పరేడ్ స్త్రీ శక్తికి నిదర్శనంగా నిలువనుంది.

ముగ్గురు మహిళా సైనికాధికారులు

పరేడ్‌లో పాల్గొనే త్రివిధ దళాల కవాతు బృందాలకు పురుష ఆఫీసర్లు నాయకత్వం వహించి ముందు నడవడం ఆనవాయితీ. ఈసారి ముగ్గురు మహిళా ఆఫీసర్లకు నాయకత్వ స్థానం దొరికింది. నావికా దళంలో నావల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్‌గా పని చేస్తున్న లెఫ్టినెంట్ కమాండర్ దిశా అమృత్ (29) 144 మంది నావికులతో కూడిన కవాతు బృందాలకు నాయకత్వం వహించనుంది. బెంగళూరుకు చెందిన దిశ అమృత్ 2016లో నావికా దళంలో చేరక ముందు ఐటి రంగంలో పని చేసింది. ఎన్‌సిసి కాడెట్‌గా ఉన్నప్పటి నుంచి రిపబ్లిక్ డే పరేడ్ పాల్గొంటున్న ఆమె ఈసారి ఈ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో మిగ్- 17 పైలెట్‌గా ఉన్న స్క్వాడ్రన్ లీడర్ సింధు రెడ్డి తన దళం తరఫున 144 మంది గగన యోధులతో కవాతు నిర్వహించనుంది. ఇక మేడ్ ఇన్ ఇండియా ఆకాశ్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ సిస్టమ్‌కు లెఫ్టినెంట్ ఆకాష్ శర్మ నాయకత్వం వహించనుంది. 'చిన్నప్పటి నుంచి టీవీలో చూసిన పరేడ్‌లో ఈసారి నేను పాల్గొనడం సంతోషంగా ఉంది' అని శర్మ అంది. ఈ ముగ్గురు కాకుండా లెఫ్టినెంట్ డింపుల్ భాటి మోటార్ సైకిల్ విన్యాసాల దళంలో, మేజర్ మహిమ 'కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్' బృందాల నాయకత్వంలో పాల్గొనున్నారు.



లెఫ్టినెంట్ ఆకాష్ శర్మ



స్క్వాడ్రన్ లీడర్ సింధు రెడ్డి



లెఫ్టినెంట్ కమాండర్ దిశా అమృత్

మహిళా శకటాలు

ఈసారి పరేడ్‌లో 17 రాష్ట్రాల నుంచి, 6 మంత్రిత్వ శాఖల నుంచి, త్రివిధ దళాల నుంచి శకటాలు పాల్గొననున్నాయి. ఇవి కాకుండా డిఆర్‌డివో శకటం ఉంటుంది. అయితే వీటిలో చాలా శకటాలు ఈసారి మహిళా శక్తికి ప్రాధాన్యం, ప్రాముఖ్యం ఇచ్చాయి. మూడు సైనిక దళాలు ఈసారి మహిళా కేంద్రిత శకటాలను నడుపుతున్నాయి. టూరిజంలోనూ, సేంద్రియ వ్యవసాయంలోనూ స్త్రీల భాగస్వామ్యంలో వారి స్వయం సమృద్ధికి పాటుపడతాం అనే థీమ్‌తో త్రిపుర శకటం ఉండనుంది. పశ్చిమ బెంగాల్ శకటం యునెస్కో గుర్తింపు పొందిన దుర్గా పూజను 'మానవత్వానికి అమూర్త వారసత్వ సంపదగా' అభివర్ణిస్తూ ముందుకు సాగనుంది. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ 'సకల సజీవిత్వాలను సమృద్ధి చేసే అమృత స్త్రీతత్వం' థీమ్‌తో శకటం నడపనుంది. కేంద్ర హోమ్ శాఖ అయితే ఆరు కేంద్ర బలగాలలో స్త్రీ పోరాట పటిమను ప్రదర్శించే శకటంను ఎంచుకుంది. కేరళ మహిళా సాక్షరత శకటాన్ని, కర్నాటక మహిళా స్వయం సమృద్ధి శకటాన్ని ఈ పరేడ్ దారుల్లో నడిపించనున్నాయి.

కళకళలాడే నృత్యాలు

వీరందరూ కాకుండా వివిధ రాష్ట్రాల సాంస్కృతిక బృందాలలో విద్యార్థునులు, యువతలు, మహిళా కళాకరులు విశేష సంఖ్యలో పాల్గొనున్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి మొదలు వీరంతా తమ సాంస్కృతిక విన్యాసాలను ప్రదర్శించనున్నారు.

చారిత్రక దృశ్యం



ఆకట్టుకునే యూనిఫాం: ప్రముఖ డిజైనర్ రాఘవేంద్ర రాథోడ్ డిజైన్ చేశారు



మేము సైతం: ఉమెన్ రైడర్స్

ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ నేత్రపర్వంగా ఉండటమే కాదు, దేశభక్తి భావాలు ఉప్పొంగేలా కూడా చేస్తుంది. ఈసారి రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రత్యేకత... సరిహద్దు భద్రతాదళం (బీఎస్‌ఎఫ్) 'క్యామెల్ కాంటింజెంట్'లో తొలిసారిగా పాల్గొంటున్న మహిళా సైనికులు...

ఢిల్లీలో ఘనంగా జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్‌ఎఫ్)కు చెందిన 'క్యామెల్ కాంటింజెంట్' 1976 నుంచి భాగం అవుతోంది. ఈసారి జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో మహిళా సైనికులు 'క్యామెల్ కాంటింజెంట్'లో భాగం కావడం చారిత్రక ఘట్టం కానుంది.

గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌కు చెందిన ఇరవై నాలుగు మంది మహిళా సైనికులకు రాజస్థాన్‌లోని జోథ్‌పూర్‌లో క్యామెల్ రైడింగ్‌లో శిక్షణ ఇచ్చి పన్నెండు మందిని ఎంపిక చేశారు.

'రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనడం ఒక సంతోషం అయితే క్యామెల్ కాంటింజెంట్‌లో భాగం కావడం మరింత సంతోషం కలిగిస్తుంది' అంటుంది బృందంలో ఒకరైన అంబిక. 'రిపబ్లిక్ డే ఉత్సవాల్లో క్యామెల్ రైడర్స్‌ను చూసి అబ్బురపడేదాన్ని. ఇప్పుడు నేను అందులో భాగం కావడం గర్వంగా ఉంది' అంటుంది సోనాల్.

విజయ్‌చౌక్ నుంచి ఎర్రకోట వరకు కర్తవ్యపథ్ మీదుగా క్యామెల్ రైడర్స్ కవాతు నిర్వహిస్తారు. రిపబ్లిక్‌డే తరువాత జరిగే రీట్రీట్ సెరిమనీలో కూడా ఈ బృందం పాల్గొనబోతోంది. అమృత్‌సర్‌లో జరిగిన బీఎస్‌ఎఫ్ రైజింగ్ డే పరేడ్‌లో ఈ బృందం పాల్గొని ప్రశంసలు అందుకుంది.

ఉమెన్ రైడర్స్ కోసం ఆకట్టుకునే యూనిఫాంను కూడా రూపొందించారు. ప్రముఖ డిజైనర్ రాఘవేంద్ర రాథోడ్ దీన్ని డిజైన్ చేశారు. మన దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రాఫ్ట్ ఫామ్స్‌ను ఈ డిజైన్ ప్రతీకాత్మకంగా ప్రతిబింబిస్తుంది. రాజస్థాన్‌లోని మెవాడ్ సంప్రదాయానికి చెందిన తలపాగా మరో ఆకర్షణ.

మన దేశంలో భద్రతావసరాలు, సాంస్కృతి కార్యక్రమాల్లో ఒంటెలను ఉపయోగిస్తున్న ఏకైక సైనిక విభాగం బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్‌ఎఫ్)

సాంస్కృతిక కార్యక్రమాల్లో బీఎస్‌ఎఫ్ క్యామెల్ కాంటింజెంట్ కవాతులకు ప్రత్యేకత ఉంది. ఉమెన్ రైడర్స్ రాకతో కవాతులలో రాజసం ఉట్టిపడుతుంది.

● కళ

డ్యాన్సింగ్ విత్ ది కెమెరా

– గల్లీ నుంచి దిల్లీ వరకు

'మనిషి చూడలేనివి కెమెరా మాత్రమే చూడగలదు' అనే సూత్రాన్ని నమ్మిన దయనితసింగ్ 'గుడ్ ఫొటోగ్రాఫర్'గా ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకుంది. జర్మనీలోని మ్యూనిక్‌లో జరుగుతున్న సింగ్ లార్జెస్ట్ ఫొటో ఎగ్జిబిషన్ విలువైన టైమ్ మిషన్....



జరగబోయే సంగీతకచేరి కోసం సాధన చేయడం ఒక ఎత్తయితే, కచేరి జరుగుతున్న ప్రదేశానికి చేరుకోవడానికి చేసే ప్రయాణం మరో ఎత్తు. నిండు బస్సులో, సీటు దొరకని కష్టంలో, సంగీత వాయిద్యాలను భద్రంగా చూసుకుంటూ చేసే ఆ ప్రయాణం, కచేరి ముగిసి బసకు చేరిన తరువాత వెల్లివిరిసే నవ్వుల పువ్వులు....ఇలాంటి దృశ్యాలు ఎన్నింటినో తన కెమెరాలోకి తీసుకువచ్చింది సింగ్.

సింగ్ కెమెరా ఎన్నో దశాబ్దాల చారిత్రక అందాలకు సజీవ సాక్ష్యంలా నిలిచింది.

ఫొటోగ్రఫీ రంగానికి సంబంధించిన ప్రతిష్ఠాత్మకమైన హసెల్‌బ్లాడ్(స్వీడిష్ కెమెరా డెవలపర్ విక్టర్ హసెల్‌బ్లాడ్ పేరు మీద ఇచ్చే పురస్కారం) అవార్డ్ అందుకోవడం ద్వారా సింగ్ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. సింగ్ గత కొన్ని దశాబ్దాలుగా హసెల్‌బ్లాడ్ కెమెరానే ఉపయోగిస్తుంది.

ఢిల్లీలో పుట్టిన సింగ్ అహ్మదాబాద్‌లో చదువుకుంది. న్యూయార్క్ సిటీలోని 'ఇంటర్ నేషనల్ సెంటర్ ఫర్ ఫొటోగ్రఫీ'లో చేరడంతో తన జీవితం కొత్త మలుపు తీసుకుంది. చదువు పూర్తయిన తరువాత ది న్యూయార్క్ టైమ్స్, ది టైమ్స్ ఆఫ్ లండన్... మొదలైన పత్రికల్లో పనిచేసింది. ఎన్నో అనుభవాలను సొంతం చేసుకుంది.

> కెమెరా, పఠనం అనేవి రెండు వేరు, వేరు విషయాలు కాదు. సాహిత్యాన్ని నిరంతరం చదవడం ద్వారా వచ్చే శక్తి కెమెరాకు కొత్త వెలుగు ఇస్తుంది.

ఏ దేశంలో పని చేసినా, ఎక్కడ పనిచేసినా సింగ్ ఫొటోగ్రఫీకి ప్రధాన కేంద్రం...భారతదేశం.

మధ్యతరగతి, సంపన్న వర్గాల జీవనశైలి సింగ్ ఫొటోలలో కనిపిస్తుంది. దిల్లీ నుంచి గల్లీ వరకు ఎన్నో దృశ్యాలను కెమెరాలో బంధించింది.

'ఒక రోజు మంచి ఫొటో తీస్తే ఆరోజు వరకు మాత్రమే నన్ను నేను గుడ్ ఫొటోగ్రాఫర్ అనుకుంటాను' అంటున్న 61 సంవత్సరాల సింగ్ నిరంతర విద్యార్థి.

'డ్యాన్సింగ్ విత్ మై హసెల్‌బ్లాడ్' పేరుతో ఈతరం కోసం అవగాహన తరగతులు కూడా నిర్వహిస్తుంటుంది సింగ్.

'కెమెరా, పఠనం అనేవి రెండు వేరు, వేరు విషయాలు కాదు. సాహిత్యాన్ని నిరంతరం చదవడం ద్వారా వచ్చే శక్తి కెమెరాకు కొత్త వెలుగు ఇస్తుంది' అని యువతరానికి చెబుతుంది సింగ్.

'ఆమెతో మాట్లాడడమే ఒక ఎడ్యుకేషన్' అనే వాళ్లకు కొదవ లేదు.

కోవిడ్ విరామాన్ని ఉపయోగించుకొని 'లెట్స్ సీ' పేరుతో ఫొటో-నావెల్ బుక్ తీసుకు వచ్చింది. నిజానికి దీన్ని పుస్తకం అనడం కంటే కాలయంత్రం అనడం సబబు.

ఆర్టిస్ట్ బుక్స్‌ను అందంగా, అద్భుతంగా డిజైన్ చేయడంలోనూ సింగ్ మంచి పేరు తెచ్చుకుంది. తన దృష్టిలో అవి 'పోర్టబుల్ మ్యూజియమ్స్'

వివిధ ప్రాంతాలలో మొబైల్ మ్యూజియమ్‌ల ద్వారా కూడా ఛాయాచిత్ర ప్రేమికులను ఆకట్టుకుంది సింగ్.

దయనితసింగ్ లార్జెస్ట్ ఫొటోఎగ్జిబిషన్ 'డ్యాన్సింగ్ విత్ మై కెమెరా' జర్మనీలోని మ్యూనిక్‌లో జరుగుతోంది.

'ఇంతకీ ఫొటోగ్రఫి మీకు ఏం ఇచ్చింది?' అనే ప్రశ్నకు–

'జీవితాన్ని అర్థం చేసుకోవడం నేర్పించింది' అనే అర్థవంతమైన జవాబు చెబుతుంది సింగ్.

రచ్చే కాదు... ఇంట కూడా గెలిచా!!



నాకు తిక్కుంది కానీ దానికో లెక్కుంది అన్నట్లుగా ఆమె ఎంబీఏ చేసింది. ఢిల్లీలో చక్కటి జీతంతో సకల సదుపాయాలతో పెద్ద పేరున్న బహుళజాతి సంస్థలో ఉద్యోగం ఆమెది. అలాంటిది, బంగారంలాంటి ఉద్యోగాన్ని, అందులో కంపెనీ ఇచ్చిన హోదాని, ఆ హోదాకు తగ్గ సౌకర్యాలనూ వదులుకుని బిహార్‌లోని మారుమూల ప్రాంతమైన గయ జిల్లా షాదిపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేసి గెలిచింది. తాను మెట్టిన గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతోంది. ఆమే డాలీ. ఎందుకలా చేశావని అడిగితే ఇలా చెప్పింది.

"నిజానికి నేనీ పని ఎప్పుడో చేసుండాల్సింది, చేశాను కూడా. అయితే అప్పుడు కుదరలేదు. 2015లో మా పెళ్లయింది. భర్త, మామగారు చాలా మంచివారు. అయితే అది పల్లెటూరు కావడంతో నేను అక్కడ ఉండలేకపోయాను. తిరిగి ఢిల్లీ వెళ్లిపోయి, ఎప్పటిలాగే నా ఉద్యోగం చేసుకుంటూ సెలవ దొరికినప్పుడు వచ్చి కొద్దిరోజులు గడిపి వెళ్లేదానిని. అలా కొద్దికాలం గడిచింది. ఇంతలో పంచాయతీ ఎలక్షన్లొచ్చాయి. అంతవరకు జనరల్ స్థానంగా ఉన్న మా గ్రామ పంచాయతీని మహిళలకు కేటాయించారు. మా మామగారు, మా వారు ఆ స్థానానికి నన్ను పోటీ చేయమన్నారు. నేను ముందు ఆశ్చర్యపోయాను. తర్వాత చాలా ఆలోచించాను. ఢిల్లీ వంటి మహానగరంలో పెద్ద మల్టీనేషనల్ కంపెనీలో మంచి జాబ్ చేసుకుంటున్న నేను మారుమూల పల్లెటూళ్లో సర్పంచ్‌గా పోటీ చేయడమా? అనుకున్నాను. మా వారు, మా వారు నన్ను 13 వార్డులున్న ఈ పంచాయతీకి సర్పంచ్ పోటీ చేయడం ఆషామాషీ వ్యవహారమేమీ కాదని, గెలవడం కూడా అంత తేలికేమీ కాదని, అయితే బాగా ఆలోచించుకోమన్నారు.ఆ ఊరికి నేను కొత్త. పైగా అప్పటికే నేను ఢిల్లీలో పెద్ద ఉద్యోగం చేస్తున్నాను. నా వేషభాషలు, మాటలు చూసిన గ్రామస్థులు ఇంత ఆధునికంగా ఉన్న ఈమె ఈ ఊరికి ఎంపికై ఏం చేస్తుంది అనుకున్నారో ఏమో, మా కుటుంబానికి ఎంతో పలుకుబడి, డబ్బు ఉన్నప్పటికీ వాళ్ళెవరూ నన్ను నమ్మేలా కనిపించలేదు. దాంతో నేను దానిని సవాల్‌గా తీసుకున్నాను. ఉద్యోగంలో వచ్చే సవాళ్లను ఏ విధంగా అయితే అధిగమించే దానినో, ఈ సర్పంచ్ పదవికోసం అదేవిధంగా కృషి చేయాలనుకున్నాను. గ్రామీణుల నుంచి ఇతరులను వేరు చేసే వాటిలో ముఖ్యమైనవి వస్త్రధారణ, భాష, సంస్కృతి. మా కుటుంబానికి రాజకీయాలు ఏమీ కొత్తకాదు. నేను అడుగుపెట్టేటప్పటికే మా అత్తగారు లేరు కానీ, మా అత్తగారు గతంలో సర్పంచిగా పని చేసినట్లు విన్నాను. అందుకే అప్పటివరకూ చాలా ఆధునికంగా ఉన్న నేను నా వస్త్రధారణను, ఆహార్యాన్ని పూర్తిగా మార్చుకున్నాను. నిండుగా చీరకట్టు, నుదుట బొట్టు, చేతులకు గాజులు, కంటికి కాటుక, తలపై ముసుగుతో నేను పూర్తిగా అక్కడి అమ్మాయిలా మారిపోయాను. మాట తీరును కూడా మార్చుకున్నాను. కనిపించిన వారినందరినీ ఆప్యాయంగా పలకరించడం, వారి కష్టసుఖాలను కనుక్కోవడం, పెద్దవాళ్లకు గౌరవప్రదంగా నమస్కరించడం వంటి పద్ధతులతో వారికి నా పట్ల నమ్మకం కలిగించాను. ఇదంతా నేను సర్పంచ్ పదవిని ఆశించి చేసినవి కాదు. ఎంత పెద్ద చదువులు చదివినా, ఉద్యోగంలో రకరకాల సవాళ్లు ఎదురుకాకుండా ఉండవు కదా... మన తెలివితేటలు, ఓర్పు, నేర్పుతో వాటిని ఏ విధంగా అధిగమిస్తామో, అలాగే ఇది కూడా అనుకున్నాను. అందుకే వారికి తగ్గట్టు నన్ను నేను తీర్చిదిద్దుకున్నాను. ఆ గ్రామానికి మౌలిక వసతులు కల్పించడం, అందరూ చదువుకునేలా చేయడం, గ్రామస్థుల సమస్యలు పరిష్కరించడం ముఖ్యలక్ష్యాలుగా ఎంచుకున్నాను.అంతే! వారు నన్ను మంచి మెజారిటీతో గెలిపించారు. అప్పటినుంచి నేను పూర్తి సమయాన్ని గ్రామాభివృద్ధి కోసమే కేటాయిస్తున్నాను.





నన్ను నమ్మి నాకు ఓటు వేసి గెలిపించిన వారందరూ నా వారే అనుకున్నాను.

రకరకాల కుటుంబ సమస్యలతో నా దగ్గరకొచ్చిన వారికి నాకు చేతనైన రీతిలో కౌన్సిలింగ్ ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించాను. గ్రామంలో స్త్రీ విద్య కోసం కృషి చేశాను. పంచాయతీకి నిధుల కేటాయింపు కోసం కృషి చేశాను. అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాకు చేతనైన రీతిలో ఆధునికీకరించాను. రోడ్లు మరమ్మతు చేయించడం, వీధి దీపాలు వెలిగేలా చూడటం, పంచాయతీకి రావలసిన పన్నులను సక్రమంగా వసూలయేలా చర్యలు తీసుకోవడం వంటివన్నీ చేస్తూ పోయాను. పురుషాధిక్య భావనలు ఉన్న ఆ గ్రామంలో అందరూ నన్ను గౌరవించడం, వారి ఇళ్లలో జరిగే శుభకార్యాలకు నన్ను ఆహ్వానించడం వంటి వాటితో చిత్రంగా నా కార్పొరేట్ ఉద్యోగంలో ఉన్న పోటీ, పరుగులు తీయడం, చికాకు, ఆందోళన, టెన్షన్లు వంటివి ఇక్కడ లేవు. నేను ఉద్యోగం చేస్తే కేవలం డబ్బు మాత్రమే వచ్చేది. అదే ఇక్కడ సర్పంచ్‌గా ఉండటం వల్ల ఎందరో గ్రామీణుల జీవితాలను బాగు చేయగలిగానన్న ఆత్మసంతృప్తి, మానసిక ప్రశాంతత కలిగాయి. అప్పుడు అనిపించింది...ఇంట గెలిచి రచ్చగెలువు అన్న సామెత ఉట్టిది కాదని... నేను బయటే కాదు, ఇంట కూడా గెలిచాననీ"

పెద్ద చదువులు చదువుకున్న ప్రతి వారూ పెద్ద కంపెనీలలోనే పని చేసి రెండు చేతులా సంపాదించాలని ఏమీ లేదు, పెద్ద మనసుతో సొంత వూళ్లో సొంత ప్రజలకు సేవ చేసినా తృప్తితో గుండెలు నింపుకోవచ్చునని డాలీ ఉదంతం చెబుతోంది.

పుడమి సాక్షిగా
2023
3RD EDITION

ఈ రోజు మధ్యాహ్నం
12.00 గంటల నుండి
మీ 'సాక్షి' టీవీలో
సాక్షి SAKSHI TV



హైదరాబాద్‌లో జరిగిన 'పుడమి సాక్షిగా' మెగా టాకథాన్ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ, సినీ ప్రముఖులు, పర్యావరణ ప్రేమికులతో సాక్షి బృందం

రెడ్యూస్.. రీయూస్.. రీసైకిల్!
వాడకం తగ్గించుకోవడం... వాడేసినవే మళ్లీ వాడటం...
పడేసిన వాటితో కొత్తవి తయారు చేసుకుని వాడుకోవడం..!
ఏమిటీ కర్మ! అవును కర్మే. మనిషి వల్ల పుడమికి పట్టిన కర్మ!
అవసరం ఉన్నవీ లేనివి కొని, అవసరం తీరీ తీరకుండానే పడేస్తున్నాం.
కొత్తవి కొంటున్నాం. కుండెడన్నం కోసం బండెడన్నం వండేస్తున్నాం.
ఫ్రిజ్‌ని రైతుబజార్‌ని చేస్తున్నాం.
వార్డ్‌రోబ్ పొట్ట పగిలేలా బట్టల్ని కుక్కేస్తున్నాం.
భారీ ఫర్నీచర్‌తో ఇంటినంతా నింపేస్తున్నాం.
బకెట్‌ల కొద్దీ నీళ్ల ట్యాంకుల్ని ఖాళీ చేస్తున్నాం!
ఇ.ఎం.ఐ.ల కొద్దీ మన దగ్గర డబ్బుంటే ఉండొచ్చు.
పుడమి దగ్గర ఇప్పుడు.. దాదాపుగా నో స్టాక్!
పంచభూతాల షార్టేజ్!!
తక్షణం మన వేస్టేజ్ తగ్గితేనే పుడమికి మనుగడ!

వేస్టేజ్ తగ్గితేనే పుడమికి మనుగడ

ఈ కఠోర వాస్తవంపై 'పుడమి సాక్షిగా..' మెగా టాకథాన్‌తో గత మూడేళ్లుగా సమాజానికి అవగాహన కల్పిస్తూ వస్తున్న.. 'సాక్షి మీడియా గ్రూప్' ఈ ఏడాది 'రెడ్యూస్..రీయూజ్.. రీసైకిల్..' అనే థీమ్‌తో ఈవెంట్‌ని నిర్వహించింది.

వాడకం తగ్గించి, వృథాను నివారించి, వ్యర్థాలను తగ్గిస్తేనే పుడమి తిరిగి జవసత్వాలు పుంజుకుంటుందని ఈ టాకథాన్ ద్వారా పర్యావరణ వేత్తలు, రాజకీయ నేతలు, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులు, కళాకారులు, సినీ హీరోల చేత చెప్పించింది. హైదరాబాద్‌లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ఇటీవల జరిగిన **ఈ కార్యక్రమం నేటి మధ్యాహ్నం 12 గంటల నుంచి సాక్షి టీవీలో ప్రసారం అవుతుంది.**

•••

ధరిత్రిని కాపాడుకోవాలి, భూమిని కాలుష్య కాసారం కానీయకుండా భవిష్యత్తరాలకు అందించాలి అనే లక్ష్యంతో సాక్షి మీడియా గ్రూపు చేపట్టిన ప్రచారోద్యమమే 'పుడమి సాక్షిగా..'

ఇప్పటివరకు రెండు ఎడిషన్‌లను పూర్తి చేసుకున్న ఈ కార్యక్రమం మొదటి ఎడిషన్‌లో... ప్రమాదం అంచుకు ఎలా చేరాం? పుడమికి మనం ఏం తిరిగి ఇవ్వాలి? పర్యావరణానికి ఏం అవసరం? అనే అంశాలకు ప్రాధాన్యం ఇచ్చింది.

రెండోఎడిషన్‌లో స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, సకల ప్రాణులకూ ఆవాసంగా నేల, తక్కువ కాలుష్యంతో విద్యుత్ ఉత్పాదన అనే అంశాలను ప్రధానంగా చర్చించింది. ఈ మూడో ఎడిషన్‌లో 'రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్' అనే థీమ్‌ను ఎంపిక చేసుకుంది. ప్రముఖుల సూచనలను, సలహాలను స్వీకరించింది. సాక్షి 'ఫన్‌డే' ద్వారా వాటిని పాఠకులకు అందించింది. సాక్షి టీవీ ద్వారా నేడు వీక్షకులకు అందిస్తోంది.



నాకు నచ్చిన ప్రోగ్రాం

సామాజిక బాధ్యతను కర్తవ్యంగా తీసుకుని సాక్షి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది, అందులో నాకు బాగా నచ్చిన ప్రోగ్రామ్.. పుడమి సాక్షిగా. భగవంతుడు మనకిచ్చిన వరం పర్యావరణం. ఈ వరాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మానవాళి అందరిదీ. నేటి తరాలు బాధ్యతగా జీవిస్తేనే భావితరాలకూ ఈ వరం అందుతుంది.

- రోజా, పర్యాటక, యువజనాభివృద్ధి శాఖ మంత్రి, ఏపీ

బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉంది



సాక్షి తీసుకున్న 'పుడమి సాక్షిగా..' అనే ఈ గొప్ప ఇనీషియేటివ్‌లో అందరం భాగస్వాములం కావాలి. పుడమి అంటే తల్లి. తల్లిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి మనిషిదీ. ఏపీ ప్రభుత్వం ఇటీవలే 'పార్లే ఫర్ ది ఓషన్స్' అనే అమెరికన్ ఎన్జీవోతో ఎం.ఓ.యు. కుదుర్చుకుని విశాఖ బీచ్‌లో పోగయ్యే ప్లాస్టిక్‌ని రీయూజ్ చేయిస్తూ గొప్ప సంస్కరణకు నాంది పలికింది. పుడమి సంరక్షణకు ప్రజల్ని చైతన్యం చేస్తోంది.

- గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమల శాఖ మంత్రి, ఏపీ



రైతు.. భూమి.. పుడమి

సాక్షి మీడియా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతను గుర్తుచేస్తోంది. వ్యవసాయం విషయానికి వస్తే.. ప్రకృతి సాగు విధానాల వల్ల పుడమికి ఎంతో మేలు జరుగుతోంది. ఏపీలో రైతు భరోసా కేంద్రాలు, రైతు సాధికార సంస్థల ఏర్పాటుతో రైతుకు, భూమికి, పుడమికి ప్రయోజనకరమైన ఫలితాలను సాధిస్తున్నాం.

- కాకాని గోవర్ధన్, వ్యవసాయశాఖ మంత్రి, ఏపీ



గ్రీన్ వెజిటేషన్‌కు ప్రాధాన్యం

సాక్షి చేపట్టిన 'పుడమి సాక్షిగా..' ఒక మంచి ప్రయత్నం. ప్రపంచ వ్యాప్తంగా నేడు కలవరం కలిగిస్తున్న ప్రధాన సమస్య పర్యావరణ కాలుష్యం. అందుకు అనుగుణంగానే తెలంగాణ ప్రభుత్వం పలు ప్రత్యేకమైన పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టి పచ్చదనాన్ని పెంపొందిస్తోంది. కోటీ యాభై ఎకరాల వ్యవసాయ భూమి సాగు అయ్యేలా నీటి అందించి, గ్రీన్ వెజిటేషన్‌ని సాధిస్తోంది.

- నిరంజన్‌రెడ్డి, సహకార శాఖ మంత్రి, తెలంగాణ

పిల్లలకు క్లీన్‌లీనెస్ నేర్పాలి



తిన్నామా, పడుకున్నామా, తెల్లారిందా.. ఇదే తెలుసు మనోళ్లకి. కానీ, రాబోయే తరానికి మనం ఏం ఇస్తున్నాం అనేది ఒక్కసారి మన మనస్సాక్షిని అడగాలి. పుడమి సాక్షిగా.. నేను ప్రతి మనిషికీ చెప్పేది ఒకటే.. మనం ఇవ్వాల్సింది మన పిల్లలకి విద్య, నేర్పాల్సింది క్లీన్లీనెస్. పర్యావరణాన్ని మనం శుభ్రంగా ఉంచితే మన రాష్ట్రం శుభ్రంగా ఉంటుంది. మన దేశం శుభ్రంగా ఉంటుంది. మనం అందరికీ ఇన్స్పిరేషన్ అవుతాం.

- అలీ, మీడియా అడ్వైజర్, ఏపీ

పాఠశాల స్థాయి నుంచే



కలెక్టివ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లేకపోవడం వల్ల మనం పర్యావరణాన్ని పరిరక్షించుకోలేకపోతున్నాం. ఇది ఏ ఒక్కరి వల్లో సాధ్యం అయ్యేది కాదు. అందరూ బాధ్యత తీసుకుని సమాజాన్ని చైతన్యవంతం చేయాలి. పాఠశాల నుంచే పిల్లల్లో పర్యావరణ స్పృహ కలిగించడానికి ఇన్సెంటివ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ఉంటే బాగుంటుంది. ఉదా.. క్లాస్ రూమ్‌ని శుభ్రంగా ఉంచిన వారికి ప్రోత్సాహకాలు ఇవ్వడం వంటివి. ఇప్పుడు మనం ప్రకృతి పట్ల శ్రద్ధ వహిస్తేనే భవిష్యత్ తరాలు పచ్చగా ఉంటాయి.

- అడివి శేష్, సినీ హీరో

ఎకో-ఫ్రెండ్లీ స్కూల్ క్యాంపస్



'పుడమిసాక్షిగా..' టాకథాన్‌కు నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. వాతావరణ మార్పులు భూతాపానికి కారణం అవుతున్నాయనే అంశంపై హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ తరపున ఈజిప్ట్‌లో జరిగిన కాప్ 27 సదస్సుకు హాజరై అధ్యయన పత్రం సమర్పించాను. మా స్కూల్ క్యాంపస్ లో కూడా ఎన్విరాన్‌మెంట్ పిట్స్, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకున్నాం. ప్లాస్టిక్ వినియోగం కూడా తగ్గించుకున్నాం.

- అంకిత్ సుహాస్, కాప్-27 డెలిగేట్

వస్తు వినియమం బాగా తగ్గాలి



గత దశాబ్దంగా మన దగ్గర ఉన్న గణాంకాలని బట్టి చూస్తే అర్బన్‌కి, రూరల్‌కు మధ్య వస్తు వినియోగ సంస్కృతిలో ఏ విధమైన తేడా కనిపించని పరిస్థితి. గ్రామ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు రెండిటినీ స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ హ్యాండిల్ చేస్తోంది. వీటిని కంపేర్ చేసినప్పుడు.. కొనే రాశిలో తేడా ఉందేమో కానీ, ఇంటింటి నుంచీ వచ్చే రోజువారీ వ్యర్థాలు దాదాపు ఒకే మొత్తంలో ఉంటున్నాయి. వ్యర్థాలు ఎక్కువైతే పుడమికి ముప్పు కనుక రెడ్యూస్, రీయూస్, రీసైకిల్ మన తక్షణ అవసరం.

- సంపత్ కుమార్, ఐ.ఎ.ఎస్. స్వచ్ఛాంధ్ర ఎండీ

మెటీరియలిజం వల్లే ఇదంతా..!



మన జీవన విధానం ఎకో ఫ్రెండ్లీగా ఉండాలి. పుడమికి హితంగా మన అలవాట్లు మార్చుకోవాలి. ఆర్టీసీలో మేము రీయూజ్ అనే కాన్సెప్ట్‌ని అవలంబిస్తున్నాం. మెటీరియలిజంకి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం కోసం సాక్షి మీడియా గత మూడేళ్లుగా 'పుడమి సాక్షిగా..' అనే ప్రచారోద్యమాన్ని కొనసాగిస్తూ, టాకథాన్‌ని నిర్వహించడం అభినందనీయం.

- వి.సి.సజ్జనార్, ఐపీఎస్, టి.ఎస్.ఆర్టీసీ ఎండీ

త్రిబుల్ 'ఆర్' ప్రస్తుతావసరం



ఇటువంటి ముఖ్య అంశంపై డిబేట్ ఏర్పాటు చేసిన సాక్షికి ధన్యవాదాలు. 25 ఏళ్ల క్రితం గూంజ్ సంస్థ ప్రారంభమైంది. తిండి, బట్ట, నివాసం అనే కనీస అవసరాలలో మేము దుస్తులపై దృష్టి పెట్టాం. దుస్తులను విరాళంగా సేకరించి దేశవ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు అందిస్తున్నాం. ఆ విధంగా సంపన్నుల దగ్గరి వేస్టేజ్‌ని రీయూజ్‌కు అందిస్తున్నాం. సంపన్నులను పరోక్షంగా రెడ్యూస్‌కు ప్రేరేపిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్‌ఆర్ ఆర్‌తోనే పుడమిని సంరక్షించుకోగలం.

- మీనాక్షీ గుప్తా, 'గూంజ్' సంస్థ

సాధికారత

పచ్చటి గెలుపు సంతకం



• అంజు శ్రీవాస్తవ

కోట్ల విలువైన కార్పొరేట్ రంగం నుంచి కష్టాలు మాత్రమే కనిపించే వ్యవసాయ రంగంలోకి వచ్చింది అంజు శ్రీవాస్తవ.

అర ఎకరం భూమిని కౌలుకు తీసుకొని రకరకాల మొక్కలను పెంచడం ప్రారంభించింది.

'విన్‌గ్రీన్స్ ఫామ్స్'తో ఎంటర్‌ప్రెన్యూర్‌గా ప్రయాణం మొదలుపెట్టింది. ఈ కంపెనీకి అర ఎకరం భూమి ప్రాణవాయువు అయింది. తాజాదనంతో వినియోగదారులను ఆకట్టుకుంది. చిన్న కంపెనీగా మొదలైన 'విన్‌గ్రీన్స్ ఫామ్స్' '500 కోట్ల క్లబ్'లోకి చేరడానికి వేగంగా అడుగులు వేస్తోంది...

అమెరికాలో అడ్వర్‌టైజింగ్ రంగంలో ఉద్యోగం చేస్తున్న అంజు శ్రీవాస్తవకు మొదటి నుంచి వ్యవసాయం అంటే ఇష్టం. ఆ రంగానికి సంబంధించిన మంచి చెడులు ఎప్పటికప్పుడు తెలుసుకోవడం అంటే ఆసక్తి. ఆ ఆసక్తే ఆమెను కుదురుగా ఒక చోట ఉండనివ్వలేదు.

వ్యవసాయరంగం కేంద్రంగా కంపెనీ ప్రారంభించాలనే కోరికతో ఇండియాకు వచ్చింది. స్వదేశంలో ఆమెకు ఎకరం పొలం కూడా లేదు. మొదట అర ఎకరం వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని గురుగ్రామ్ (హరియాణా) కేంద్రంగా 'విన్‌గ్రీన్స్ ఫామ్స్' కంపెనీ ప్రారంభించింది. ఆ తరువాత పదిహేను ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నారు.



• గ్రామీణ మహిళలతో అంజు శ్రీవాస్తవ

సాస్‌ల తయారీకి సంబంధించిన కంపెనీ ఇది. మన దేశంలో డిప్స్ అండ్ సాస్ మార్కెట్‌కు మంచి డిమాండ్ ఉంది. 2026లో ఇప్పుడున్న మార్కెట్ విలువ రెట్టింపు కానుందనే అంచనాలు ఉన్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకునే సాస్ మార్కెట్‌ను ఎంపిక చేసుకుంది అంజు శ్రీవాస్తవ.

తాము పండించిన మొక్కలతోనే సాస్‌ల తయారీ మొదలుపెట్టారు.

'సంతోషంగా లేని వారి జీవితాలు పదేపదే గుర్తుకు వస్తుంటే మనం మాత్రం ఎలా సంతోషంగా ఉండగలం!' అంటూ స్వదేశానికి వచ్చిన అంజు శ్రీవాస్తవకు వ్యవసాయరంగంపై ఆసక్తి ఉన్నప్పటికీ, ఆ రంగంలో ప్రత్యక్షంగా పనిచేసిన అనుభవం గానీ, వ్యాపార అనుభవం కానీ పెద్దగా లేవు. అమెరికాలో ఉన్నప్పుడు మాత్రం కుండీలో మొక్కలు ఇరుగు పొరుగు వారికి అమ్మేది. ఏ కంపెనీ ఉత్పత్తులు ఆదరణ పొందాలన్నా 'క్వాలిటీ' అనేది ప్రధాన విషయం అవుతుంది. అందుకే క్వాలిటీనే ముఖ్యం అనుకుంది.

సీక్వోయా క్యాపిటల్ పెట్టుబడులు పెట్టడంతో 'విన్‌గ్రీన్స్'కు రెక్కలు వచ్చి ముందుకు దూసుకెళ్లింది. డిప్స్ అండ్ సాస్ మార్కెట్‌లో తనదైన ప్రత్యేకతను నిలుపుకుంది.

అంజు శ్రీవాస్తవ తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించింది.

'డబ్బే ప్రధానం అయితే నేను అమెరికా నుంచి ఇక్కడికి వచ్చేదాన్ని కాదు. నా మొదటి ప్రాధాన్యత రైతుల సంక్షేమం. రైతుల దగ్గర విలువైన భూమి ఉన్నా, చేతిలో చిల్లిగవ్వ కూడా లేని పరిస్థితులు ఉంటాయి. ఒక వ్యక్తి కష్టపడితే దానికి తగిన ప్రతిఫలం లభించడం అనేది సహజ విషయం. అయితే రైతుల విషయంలో మాత్రం ఇది విరుద్ధంగా ఉంది. రాత్రనకా, పగలనకా రైతు ఎంత కష్టపడినా ఆ కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదు' అంటున్న అంజు శ్రీవాస్తవ తన కంపెనీ ద్వారా ఎంతోమంది రైతులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తుంది.

గురుగ్రామ్ చుట్టుపక్కల గ్రామాలలోని రైతులు నెలకు రెండు వేలకు మించి సంపాదించలేకపోతున్నారనే విషయం అంజు శ్రీవాస్తవను ఆశ్చర్యానికి గురిచేసింది. 'విలువైన భూమి వారికి ఉన్నప్పుడు ఆ భూమి ద్వారానే మంచి ఆదాయం ఎందుకు సంపాదించకూడదు?' అని ఆలోచించింది అంజు. తీవ్రమైన పేదరికం ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు ఇళ్లు దాటి బయటికి వచ్చేవారు కాదు. ఇలాంటి పరిస్థితులలో అంజు శ్రీవాస్తవ ప్రతి ఇంటికి వెళ్లి మహిళలను చైతన్యవంతం చేసింది. ఆర్థికస్వాతంత్ర్యం ప్రాముఖ్యత గురించి తెలియజేసింది. వారిలో కదలిక మొదలైంది. ఇప్పుడు 'విన్‌గ్రీన్స్'లో చాలామంది మహిళలు పనిచేస్తున్నారు. గౌరవప్రదమైన ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. కంపెనీ పేరు 'విన్‌గ్రీన్స్'లో winకు పూర్తి రూపం... ఉమెన్ ఇనిషియేటివ్ నెట్‌వర్క్.

వ్యవసాయానికి సంబంధించిన శాస్త్రీయ జ్ఞానం కరువై ఒకే రకమైన పంటలు పండిస్తున్న రైతులకు అవగాహన సదస్సుల రూపంలో కొత్తదారి చూపిస్తోంది అంజు శ్రీవాస్తవ.

'కొన్ని సందర్భాల్లో అజ్ఞానానికి మించిన అదృష్టం లేదు. దీనికి నేనే ఉదాహరణ' అని చమత్కరిస్తుంది అంజు.

ఎందుకంటే ఆమె ఎంటర్‌ప్రెన్యూర్‌గా ప్రయాణం మొదలుపెట్టినప్పుడు ఏమీ తెలియదు. ప్రతి అడుగులో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటూ వెళ్లి ఘన విజయం సొంతం చేసుకుంది.

ఉమెన్ ఫ్రెండ్లీ

ఇవిగోనండీ మన నేస్తాలు!

ఎలక్ట్రానిక్ పరికరాలు గొంతు విప్పి మనతో మాట్లాడలేకపోవచ్చు.

మన 'సంక్షేమం' విషయంలో మాత్రం ఆత్మీయ నేస్తాల్లా ఆసరాగా నిలుస్తాయి.

వేలుకు ఉన్న అందమైన రింగ్ మన ఆరోగ్యానికి సంబంధించి విలువైన సూచనలు చేస్తుంది.

బేబీ బెడ్ మీద ఉన్న 'క్యూబియర్' పాప ఎందుకు ఏడ్చిందో సవివరంగా తెలియజేస్తుంది....



అనేక కంపెనీలు 'హెల్త్-టెక్' గ్యాడ్జెట్స్‌పై దృష్టి సారిస్తున్నాయి. వినియోగదారులు కూడా వాటిపై ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. మన దేశంలో 'అవంతరీ టెక్నాలజీస్' లాంటి కంపెనీలు మెడిటేషన్, హార్ట్‌రేట్‌కు సంబంధించిన రింగ్‌లను తయారు చేశాయి.

'ధ్యానం చేయాలంటే సరియైన సమయం, ఏకాగ్రత, నిశ్శబ్ద వాతావరణం కావాలనుకుంటాం. ధ్యానం చేయాలనుకోవడం సులభమే కానీ చేయడం కష్టం. ఇలాంటి పరిస్థితుల్లో సరియైన సమయాన్ని ఎంపిక చేసుకోవడానికి ధ్యాన రింగ్ ఉపకరిస్తుంది' అంటుంది కంపెనీ.

'ధ్యానం చేయడానికి ఇది సరియైన సమయం' అని సూచించేలా రింగ్‌పై ఉన్న చిన్న ఎల్ ఈడీ లైట్ వెలుగుతుంది. దీంతోపాటు ఈ రింగ్ ధ్యానానికి సంబంధించిన నాణ్యతను ట్రాక్ చేస్తుంది. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 'ఈవీ' అనే రింగ్‌ను తయారు చేసింది మోవానో కంపెనీ. ఈ రింగ్‌ను ఇటీవల లాస్ వేగాస్‌లో జరిగిన సీయిఎస్ (కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ షో)లో ప్రదర్శించారు. గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఈ రింగ్ ట్రయల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి.

అల్యూమినియంతో తయారు చేసిన ఈ రింగ్ హార్ట్ రేట్ వేరియబిలిటీ, పీరియడ్, కేలరీలు, మెన్‌స్ట్రువల్ సింప్టమ్ ట్రాకింగ్... మొదలైన విషయాల్లో మహిళలకు సహాయపడుతుంది. 'ఈవి' రింగ్ ద్వారా 'మెడికల్ గ్రేడ్ హెల్త్ డాటా'ను పొందవచ్చు.




• ఈవీ రింగ్

'ఈవీ' రింగ్ కంపెనీ యాప్‌తో అనుసంధానమై ఉంటుంది. యాక్సెస్ కోసం మంత్లీ సబ్‌స్క్రిప్షన్‌లాంటివేవీ ఉండవని మోవానో కంపెనీ తెలియజేసింది.

పసిపిల్లలు ఎందుకు ఏడుస్తున్నారనేది మిలియన్ డాలర్‌ల ప్రశ్న. 'ఎందుకు?' అనేది తెలుసుకోవడానికి రకరకాలుగా ప్రయత్నిస్తూనే ఉంటాం. అయితే 'క్యూబియర్'తో పిల్లలు ఎందుకు ఏడుస్తున్నారనేది తెలుసుకోవడం సులభం అవుతుంది.

ఆకలి, డైపర్ వల్ల అసౌకర్యం... శిశువు ఎందుకు ఏడుస్తుందో తెలియజేసే ఎన్నో కారణాల గురించి ఈ ఎఐ ఆధారిత పరికరం సెకండ్ల వ్యవధిలో తెలియజేస్తుంది. యాప్‌తో అనుసంధానమైన 'క్యూబియర్' పసిపిల్లల కంఫర్ట్ లెవెల్, గది ఉష్ణోగ్రతకు సంబంధించిన అప్‌డేట్స్‌ను తల్లిదండ్రులకు తెలియజేస్తుంది.



• క్యూబియర్

వాల్ హ్యాంగింగ్, టేబుల్ ట్యాప్, క్రిబ్ స్టాండ్... మూడు రకాల ప్లేస్‌మెంట్ ఆప్షన్స్ ఉన్నాయి. పసిపిల్లల 'క్రయింగ్ డాటా'ను ఆధారం చేసుకొని 18-లేయర్ డీప్ లెర్నింగ్ ఆర్కిటెక్చర్‌తో రూపొందించిన 'క్యూబియర్'ను క్వాంటమ్ మ్యూజిక్ కంపెనీ తయారు చేసింది. లాస్‌వేగాస్‌లో జరిగిన సీయిఎస్ (కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ షో)లో ప్రదర్శించారు.

రంగస్థలం


నారీమణుల నాటక వైభవం

జెండర్ హింస నుంచి అధికార దుర్వినియోగం వరకు, గృహహింస నుంచి రాజ్యహింస వరకు...మహిళలు ఎదుర్కొనే రకరకాల సమస్యలపై... మహిళలే రచించి, నటించి, దర్శకత్వం వహించిన నాటకాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. నాటకరంగంలో రాణించాలనుకునే మహిళలకు కొత్త శక్తిని ఇచ్చాయి. కొత్త దారి చూపాయి...

ఇరవై నాలుగు సంవత్సరాల క్రితం కేరళ సంగీత, నాటక అకాడమీ ఆధ్వర్యంలో 'ఉమెన్ థియేటర్ ఫెస్టివల్' ఘనంగా జరిగింది. సుదీర్ఘ విరామం తరువాత ఇటీవల తిరువనంతపురంలో జరిగిన 'ఉమెన్ థియేటర్ ఫెస్టివల్' నాటకరంగ ప్రేమికులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది.

కేరళకు చెందిన ఉమెన్స్ థియేటర్ గ్రూప్ 'నిరీక్ష' ఈ నాటక ఉత్సవాలను నిర్వహించింది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పద్నాలుగు మంది మహిళా దర్శకులు ఆ నాటక ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు. లింగవివక్ష, సామాజిక అసమానత, రాజ్యహింస, అధికార దుర్వినియోగం, స్త్రీలపై జరిగే హింస... మొదలైన అంశాలపై నాటకాలు ప్రదర్శించారు.

'నాటకరంగానికి సంబంధించి మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. అందువల్ల ప్రాతినిధ్యం మరింతగా పెరగడానికి ఇలాంటి నాటక ఉత్సవాలు కచ్చితంగా ఉపయోగపడతాయి. ఇక నుంచి ప్రతి సంవత్సరం ఈ నాటక ఉత్సవాలను నిర్వహించాలనుకుంటున్నాం. దీన్ని ఇంటర్నేషనల్ ఉమెన్స్ థియేటర్ ఫెస్టివల్ స్థాయికి తీసుకువెళ్లాలనేది మా లక్ష్యం' అంటుంది 'నిరీక్ష' సహ-వ్యవస్థాపకులలో ఒకరైన రాజేశ్వరి. 1999లో సుధి దయంతితో కలిసి 'నిరీక్ష ఉమెన్స్ థియేటర్స్ గ్రూప్' స్థాపించింది రాజేశ్వరి.



• నాటకరంగ ప్రతిభ

'రంగశ్రీ' ఉమెన్ థియేటర్ గ్రూప్‌కు కేరళలో పన్నెండు జిల్లాల్లో శాఖలు ఉన్నాయి. వివిధ సామాజిక అంశాలపై 'రంగశ్రీ' ప్రదర్శించిన స్ట్రీట్‌ప్లేలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. రకరకాల అంశాలపై వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించారు. 'తమలోని నాటక కళానైపుణ్యాలకు మెరుగు పెట్టుకోవడానికి ఇలాంటి వర్క్‌షాప్‌లు ఉపకరిస్తాయి. ఔత్సాహికులకు కొత్త దారి చూపిస్తాయి. స్క్రిప్ట్ రైటింగ్ నుంచి లైటింగ్ వరకు ఎన్నో విషయాలు నేర్చుకునేలా చేస్తాయి' అంటుంది ఉత్సవ నిర్వాహక కమిటీలో సభ్యురాలైన సోయా థామస్.



13 ఏళ్ల తర్వాత సెమీస్‌లోకి జర్మనీ

పురుషుల ప్రపంచకప్ హాకీ టోర్నమెంట్‌లో జర్మనీ జట్టు 13 ఏళ్ల తర్వాత మళ్లీ సెమీఫైనల్లోకి అడుగు పెట్టింది. భువనేశ్వర్‌లో బుధవారం జరిగిన మూడో క్వార్టర్ ఫైనల్లో జర్మనీ 'షూటౌట్'లో 4–3తో ఇంగ్లండ్ జట్టును ఓడించింది. నిర్ణీత సమయం వరకు రెండు జట్లు 2–2తో సమంగా నిలిచాయి. 2010 తర్వాత ఈ మెగా టోర్నీలో జర్మనీ సెమీఫైనల్ చేరింది. 1982, 2002, 2006, 2010లలో ఫైనల్ చేరిన జర్మనీ జట్టు 2002, 2006లలో టైటిల్ గెలిచింది. 1982, 2010లలో రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

సెమీఫైనల్లో భారత మహిళల జట్టు



అండర్–19 మహిళల టి20 ప్రపంచకప్ టోర్నీలో షఫాలీ వర్మ నాయకత్వంలోని భారత జట్టు సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. దక్షిణాఫ్రికాలో బుధవారం 'సూపర్ సిక్స్' దశ మ్యాచ్‌లు ముగిశాయి. గ్రూప్–1లో ఉన్న భారత్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా జట్లు 6 పాయింట్లతో సమఉజ్జీగా నిలిచాయి. అయితే మెరుగైన రన్‌రేట్ కారణంగా తొలి రెండు స్థానాల్లో నిలిచిన భారత్ (+2.844), ఆస్ట్రేలియా (+2.210) సెమీఫైనల్లోకి ప్రవేశించాయి.

నంబర్‌వన్ మొహమ్మద్ సిరాజ్

ఐసీసీ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో హైదరాబాదీకి అగ్రస్థానం



దుబాయ్: పేస్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ తన తొలి వన్డేను 2019 జనవరిలో ఆడాడు. 10 ఓవర్లలో 76 పరుగులిచ్చి వికెట్ తీయలేకపోయిన అతను భారత వన్డే జట్టులో చోటు కోల్పోయాడు. మూడేళ్ల తర్వాత అదృష్టవశాత్తూ 2022లో ఫిబ్రవరిలో మళ్లీ వన్డే అవకాశం దక్కింది! అంతే... ఆ తర్వాత అద్భుత బౌలింగ్‌తో దూసుకుపోయిన అతను ఇప్పుడు ఏడాది తిరిగేలోగా శిఖరానికి చేరాడు. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) బుధవారం ప్రకటించిన తాజా వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో సిరాజ్ వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. 729 రేటింగ్ పాయింట్లు సాధించిన సిరాజ్... ఇప్పటి వరకు అగ్రస్థానంలో ఉన్న ట్రెంట్ బౌల్ట్ (708 పాయింట్లు)ను మూడో స్థానానికి నెట్టి 'టాప్' ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇటీవల శ్రీలంక, న్యూజిలాండ్‌లపై ఐదు వన్డేల్లో కలిపి 14 వికెట్లు తీయడం ద్వారా సిరాజ్ దూసుకొచ్చాడు. ఓవరాల్‌గా ఇప్పటి వరకు 21 వన్డేల్లో 20.73 సగటుతో సిరాజ్ 38 వికెట్లు పడగొట్టాడు. కపిల్‌దేవ్, మణీందర్ సింగ్, కుంబ్లే, జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా తర్వాత ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ స్థానానికి చేరిన ఆరో భారత బౌలర్‌గా సిరాజ్ చోటు దక్కించుకున్నాడు.

అతివల క్రికెట్‌కు అందలం...

మహిళల క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయం. మన దేశంలో ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన లీగ్ పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు తొలి అంకం పూర్తయింది. అదీ అలాంటి ఇలాంటి తరహాలో కాదు. బీసీసీఐకి కాసుల వర్షం కురిపించేలా, అతివల ఆటను అందలం ఎక్కించేలా లీగ్ దూసుకొచ్చింది. అనూహ్య రీతిలో ఐదు జట్లను ఏకంగా రూ. 4669.99 కోట్లకు అమ్మిన బోర్డు తమ ఖజానాను మరింత పటిష్టం చేసుకోగా... ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా క్రికెటర్లు బంగారు భవిష్యత్తును ఆశించేలా ఉన్న లీగ్ విలువ కొత్త ఆశలు రేపింది. పురుషుల లీగ్‌తో పోలిస్తే 'ఇండియన్' లేకుండా 'ఉమెన్ ప్రీమియర్ లీగ్' అనే కొత్త పేరుతో లీగ్ జరగనుంది. ఇక మిగిలింది వేలం ద్వారా ప్లేయర్ల ఎంపిక... ఆపై తొలి టోర్నీ సమరానికి సర్వం సిద్ధం!

'ఉమెన్ ప్రీమియర్ లీగ్' జట్ల ప్రకటన

బీసీసీఐ ఖాతాలో రూ.4669.99 కోట్లు

మూడు జట్లు కొన్న ఐపీఎల్ టీమ్‌లు

అత్యధిక మొత్తం అదానీ గ్రూప్‌దే

జట్లు	యాజమాన్యం	మొత్తం
అహ్మదాబాద్	అదానీ స్పోర్ట్స్‌లైన్ ప్రైవేట్ లిమిటెడ్	రూ. 1289 కోట్లు
ముంబై	ఇండియావిన్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్	రూ. 912.99 కోట్లు
బెంగళూరు	రాయల్ చాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్	రూ. 901 కోట్లు
ఢిల్లీ	జేఎస్‌డబ్ల్యూ జీఎంఆర్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్	రూ. 810 కోట్లు
లక్నో	క్యాప్రి గ్లోబల్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్	రూ. 757 కోట్లు



ముంబై: దాదాపు ఐదున్నరేళ్ల క్రితం వన్డే వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరిన నాటినుంచి అంతకంతకూ తమ స్థాయిని పెంచుకుంటూ వచ్చిన భారత మహిళల క్రికెట్‌లో ఇదే మేలిమలుపు... పురుషుల ఐపీఎల్ తరహాలోనే తమకంటూ ఒక లీగ్ ఉండాలంటూ కోరుకుంటూ వచ్చిన మహిళల స్వప్నం భారీ స్థాయిలో సాకారం కానుంది. ఐపీఎల్ తరహాలో నిర్వహించే తొలి లీగ్ కోసం జట్లను సొంతం చేసుకునేందుకు బీసీసీఐ నిర్వహించిన వేలం అద్భుతం చేసింది. మొత్తం రూ. 4666.99 కోట్లకు ఐదు టీమ్‌లను వేర్వేరు సంస్థలు సొంతం చేసుకున్నాయి. లీగ్‌కు 'హోం గ్రౌండ్'లుగా నిలిచే ఐదు నగరాలుగా అహ్మదాబాద్, ముంబై, బెంగళూరు, ఢిల్లీ, లక్నో ఖరారయ్యాయి. ఇందులో అహ్మదాబాద్ ఫ్రాంచైజీ కోసం అదానీ సంస్థ అత్యధికంగా రూ. 1289 కోట్లు వెచ్చించింది. మూడు పురుషుల ఐపీఎల్ టీమ్ యాజమాన్యాలు ముంబై, బెంగళూరు, ఢిల్లీ ఇక్కడా భారీ మొత్తాలను మహిళల టీమ్‌లను సొంతం చేసుకోగా... ఐదో జట్టును క్యాప్రి గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ గెలుచుకుంది.

భారీ డిమాండ్‌తో...

మహిళల లీగ్ జట్లను సొంతం చేసుకునేందుకు 17 సంస్థలు బిడ్‌లను కొనుగోలు చేసి పోటీ పడ్డాయి. 2008లో తొలిసారి పురుషుల ఐపీఎల్ ప్రకటించినప్పుడు జట్ల కొనుగోలుకు సంబంధించి బీసీసీఐ కనీస విలువను నిర్ణయించింది. ఈసారి అలాంటిది లేకుండా ఆసక్తి ఉన్నవారు తాము అనుకున్న మొత్తానికి బిడ్‌లు వేశారు. ఇటీవలే మహిళల లీగ్ ప్రసార హక్కులను రూ. 951 కోట్లకు వయాకామ్ 18 గ్రూప్ సొంతం చేసుకోవడం మహిళల మ్యాచ్‌లకూ పెరిగిన ఆదరణను చూపించింది. దాంతో ఫ్రాంచైజీలపై కూడా ఆసక్తి నెలకొంది. నిబంధనల ప్రకారం లీగ్ ప్రసార హక్కుల్లో 80 శాతం మొత్తాన్ని ఐదేళ్ల పాటు ఐదు ఫ్రాంచైజీలకు పంచుతారు. అందువల్ల కూడా ఎలా చూసినా నష్టం లేదని భావన బిడ్డర్లలో కనిపించింది. పురుషుల లీగ్‌లో టీమ్‌ను దక్కించుకోవడంలో విఫలమైన అదానీ గ్రూప్ ఈసారి మహిళల క్రికెట్‌లో అడుగు పెట్టగా, గుజరాత్ టైటాన్స్ స్పాన్సర్లలో ఒకటైన క్యాప్రి గ్రూప్ కూడా టీమ్‌ను సొంతం చేసుకుంది. 2008లో తొలిసారి పురుషుల ఐపీఎల్‌లో ఎనిమిది జట్లకు కలిపి రూ. 28,943.6 కోట్లు (అప్పటి డాలర్ విలువ ప్రకారం) బోర్డు ఖాతాలో చేరాయి. ఇప్పుడు మారిన విలువ ప్రకారం చూసినా మహిళల లీగ్‌లో వచ్చిన మొత్తం చాలా ఎక్కువని, నాటి రికార్డు బద్దలైందని బీసీసీఐ కార్యదర్శి జై షా ప్రకటించారు.

మార్చిలో టోర్నీ...

డబ్ల్యూపీఎల్ నిర్వహణకు సంబంధించిన తేదీల విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. అయితే ఫిబ్రవరి 26న దక్షిణాఫ్రికాలో మహిళల టి20 వరల్డ్ కప్ ముగిసిన వెంటనే సాధ్యమైనంత తొందరగా మ్యాచ్‌లు జరిపే అవకాశం ఉంది. ఫిబ్రవరిలో దీనికి సంబంధించి వేలం నిర్వహిస్తారు. ఒక్కో జట్టుకు ప్లేయర్ల కోసం గరిష్టంగా రూ. 12 కోట్లు ఖర్చు చేయవచ్చు. కనీసం 15 మందిని, గరిష్టంగా 18 మందిని టీమ్‌లోకి తీసుకోవచ్చు. ఇందులో ఐదుగురు విదేశీ ప్లేయర్లు ఉంటారు. తొలి సీజన్‌లో మొత్తం 22 మ్యాచ్‌లు జరుగుతాయి. మహిళల క్రికెట్‌లో ఈ రోజునుంచి కొత్త ప్రయాణం మొదలైందంటూ వ్యాఖ్యానించిన బోర్డు కార్యదర్శి జై షా కొత్త లీగ్‌కు 'మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)'గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. 'ఉమెన్ బిగ్‌బాష్ లీగ్' తరహాలో 'ఉమెన్ ఐపీఎల్' అంటూ ఇప్పటి వరకు ప్రచారంలో ఉండగా... డబ్ల్యూఐపీఎల్ అని కాకుండా కాస్త భిన్నంగానే పేరును 'డబ్ల్యూపీఎల్'కే బోర్డు పరిమితం చేసింది.

'మిక్స్‌డ్' ఫైనల్లో సానియా–బోపన్న జోడీ

మెల్‌బోర్న్: తన గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ కెరీర్‌ను టైటిల్‌తో ముగించేందుకు భారత స్టార్ సానియా మీర్జా విజయం దూరంలో నిలిచింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీలో భారత్‌కే చెందిన సీనియర్ స్టార్ రోహన్ బోపన్నతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో సానియా మీర్జా ఫైనల్లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన సెమీఫైనల్లో సానియా మీర్జా–రోహన్ బోపన్న ద్వయం 7–6 (7/5), 6–7 (5/7), 10–6తో 'సూపర్ టైబ్రేక్'లో మూడో సీడ్ డెసిరె క్రాజిక్ (అమెరికా)–నీల్ స్కుప్‌స్కీ (బ్రిటన్) జోడీపై అద్భుత విజయం సాధించింది. గంటా 52 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సానియా–బోపన్న నాలుగు ఏస్‌లతోపాటు 27 విన్నర్స్ కొట్టింది. తమ సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది. శుక్రవారం జరిగే ఫైనల్లో లీసా స్టెఫాని–రాఫెల్ మటోస్ (బ్రెజిల్) జోడీతో సానియా–బోపన్న ద్వయం తలపడుతుంది.



5 ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్‌డబుల్స్ విభాగంలో సానియా మీర్జా ఫైనల్ చేరడం ఇది ఐదోసారి. 2009లో మహేశ్ భూపతితో కలిసి ఆమె టైటిల్ సాధించింది. మిగతా మూడుసార్లు (2008, 2014, 2017) సానియా రన్నరప్‌గా నిలిచింది.

రోహిత్ రాయుడు సెంచరీ



సాక్షి, హైదరాబాద్: రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్ 'బి'లో ఢిల్లీతో జరుగుతున్న మ్యాచ్‌లో హైదరాబాద్ బ్యాటర్ రోహిత్ రాయుడు (153 నాటౌట్; 14 ఫోర్లు, 3 సిక్సర్లు) అజేయ సెంచరీ సాధించాడు. దీంతో ఓవర్‌నైట్ స్కోరు 247/4తో రెండో రోజు బుధవారం ఆట కొనసాగించిన హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 355 పరుగుల వద్ద ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఢిల్లీ ఆట నిలిచే సమయానికి 5 వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసింది. కెప్టెన్ యశ్ ధుల్ (72; 16 ఫోర్లు), ఆయుశ్ బదోని (78 బ్యాటింగ్; 11 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధసెంచరీలతో రాణించారు. హైదరాబాద్ బౌలర్లలో అజయ్‌దేవ్ గౌడ్, అనికేత్ రెడ్డి చెరో 2 వికెట్లు పడగొట్టారు.

పదోసారి సెమీఫైనల్లో జొకోవిచ్

క్వార్టర్ ఫైనల్లో ఐదో సీడ్ రుబ్లెవ్‌పై గెలుపు



మెల్‌బోర్న్: సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సెర్బియా స్టార్ నొవాక్ జొకోవిచ్ పదోసారి సెమీఫైనల్లోకి దూసుకెళ్లాడు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో నాలుగో సీడ్ జొకోవిచ్ 6–1, 6–2, 6–4తో ఐదో సీడ్ రుబ్లెవ్ (రష్యా)పై అలవోకగా గెలిచాడు. 2 గంటల 3 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో జొకోవిచ్ 14 ఏస్‌లు సంధించాడు. 32 విన్నర్స్ కొట్టడంతోపాటు రుబ్లెవ్ సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేశాడు. మరో క్వార్టర్ ఫైనల్లో టామీ పాల్ 7–6 (8/6), 6–3, 5–7, 6–4తో అమెరికాకే చెందిన బెన్ షెల్టన్‌ను ఓడించి తన కెరీర్‌లో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెమీఫైనల్ చేరాడు. మహిళల సింగిల్స్ విభాగంలో 30 ఏళ్ల మగ్దా లినెట్ (పోలాండ్) 30వ ప్రయత్నంలో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెమీఫైనల్ చేరింది. క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 45వ ర్యాంకర్ లినెట్ 6–3, 7–5తో ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్)పై గెలిచింది. మరో క్వార్టర్ ఫైనల్లో ఐదో సీడ్ సబలెంకా (బెలారస్) 6–3, 6–2తో డొనా వెకిచ్ (క్రొయేషియా)ను ఓడించి తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సెమీస్ చేరింది.

2022 'ఐసీసీ టి20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్'గా సూర్యకుమార్



దుబాయ్: గతేడాది పొట్టి ఫార్మాట్‌లో అసాధారణ మెరుపులతో చెలరేగిన సూర్యకుమార్ యాదవ్ 2022 'ఐసీసీ టి20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికయ్యాడు. గత ఏడాది సూర్య 31 మ్యాచ్‌లు ఆడి 1164 పరుగులు చేసి 'టి20 స్పెషలిస్టు'గా పేరు సంపాదించుకున్నాడు. భారత మహిళల జట్టు పేసర్ రేణుక సింగ్ 'ఐసీసీ మహిళల ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ద ఇయర్' అవార్డుకు ఎంపికైంది. రేణుక గతేడాది రెండు పరిమిత ఓవర్ల ఫార్మాట్లలో 29 మ్యాచ్‌లు ఆడి 40 వికెట్లను పడగొట్టింది. స్మృతి మంధాన టి20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ రేసులో ఉన్నప్పటికీ తాహ్లియా మెక్‌గ్రాత్ (ఆస్ట్రేలియా) జోరుతో అవార్డుకు దూరమైంది.

సినిమా

రీల్ గూఢచారి

దేశం కోసం కొందరు గూఢచారులు 'మేరా భారత్ మహాన్' అంటూ ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. అయితే ఇవి సిల్వర్ స్క్రీన్ గూఢచారుల కథలు. భారత రాజ్యాంగం అమలులోకొచ్చిన రోజు (జనవరి 26)న స్వాతంత్య్రం కోసం ప్రాణాలను లెక్కచేయని సమర యోధులను గుర్తు చేసుకుంటూ... సిల్వర్ స్క్రీన్‌పై దేశం కోసం పోరాడే ఈ రీల్ గూఢచారుల గురించి తెలుసుకుందాం.


● కల్యాణ్ రామ్

ఓ రహస్యాన్ని ఛేదించేందుకు 'డెవిల్'గా గూఢచార్యం చేస్తున్నారు కల్యాణ్ రామ్. నవీన్ మేడారం దర్శకత్వంలో కల్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న సినిమా 'డెవిల్'. 'ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్' అనేది ఉపశీర్షిక. 1945లో బ్రిటిష్ పరిపాలనలో ఉన్న మద్రాస్ ప్రెసిడెన్సీ నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది. ప్రేమ, ద్రోహం, మోసం.. ఈ మూడు అంశాలు ఏ విధంగా ఓ గూఢచారి జీవితాన్ని ప్రభావితం చేశాయన్నదే ఈ సినిమా ప్రధానాంశం. మరోవైపు దేశం కోసం అజ్ఞాతంలో ఉండనున్నారు విజయ్ దేవరకొండ. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇందులో అజ్ఞాత గూఢచారి పాత్రలో కనిపిస్తారట విజయ్ దేవరకొండ. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ఆరంభం కానుంది. ఇక 2018లో 'గూఢచారి'గా కనిపించి సక్సెస్‌ఫుల్‌గా మిషన్‌ను పూర్తి చేసిన అడివి శేష్ మళ్లీ ఓ కొత్త మిషన్‌ను ఆరంభించారు. 'గూఢచారి' సీక్వెల్ 'జీ 2' (గూఢచారి 2)లో హీరోగా నటిస్తున్నారు. సిరిగినీడి వినయ్ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు యాక్షన్ 'ఏజెంట్'గా మారారు అఖిల్. సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో అఖిల్ హీరోగా నటిస్తున్న సినిమా 'ఏజెంట్'. దేశం కోసం ఎంతకైనా తెగించే ఓ ఏజెంట్ నేపథ్యంలో సాగే ఈ సినిమా ఈ వేసవిలో రిలీజ్ కానుంది. కాగా మంచు పర్వతాల్లో తుపాకులను దాచిపెట్టారు హీరో నిఖిల్. ఎందుకంటే దేశం కోసం గూఢచారిగా మారారు. ఎడిటర్ గ్యారీ బీహెచ్ దర్శకత్వంలో నిఖిల్ హీరోగా నటిస్తున్న సినిమా 'స్పై'. దేశానికి సంబంధించిన ఓ సీక్రెట్‌ను కనిపెట్టి, దేశ ద్రోహులను ఓ స్పై ఏ విధంగా మట్టుపెట్టాడన్నదే ఈ సినిమా అని తెలుస్తోంది. 'స్పై'ను ఈ ఏడాదే రిలీజ్ చేయాలనుకుంటున్నారు. వీరితో పాటు మరికొందరు కూడా గూఢచారులుగా కనిపించనున్నారు.


● అడివి శేష్


● అఖిల్



● విజయ్ దేవరకొండ


● నిఖిల్


● కమల్‌హాసన్

కోలీవుడ్ లోనూ కొందరు హీరోలు దేశం కోసం సాహసాలు చేస్తున్నారు. దేశభక్తి నేపథ్యంగా హీరో కమల్‌హాసన్, దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో 1996లో వచ్చిన 'ఇండియన్' సినిమా సూపర్ డూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'ఇండియన్ 2' చేస్తున్నారు కమల్ అండ్ శంకర్. పూర్తి దేశభక్తి బ్యాక్‌డ్రాప్‌లో, ఈ కాలంతోపాటు 1920 కాలం నేపథ్యంలో ఈ చిత్రం సాగుతుందని తెలిసింది. ఇక దర్శకుడిగా 'తుపాకీ', 'స్పైడర్' వంటి స్పై మూవీస్‌ను తీసిన ఏఆర్ మురుగదాస్ నిర్మాతగా ప్రస్తుతం '1947, ఆగస్టు 16' అనే సినిమా నిర్మించారు. గౌతమ్ కార్తీక్ హీరోగా నటించిన ఈ సినిమాకు ఎన్ఎస్ పొన్‌కుమార్ దర్శకుడు. ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది. అలాగే మరో తమిళ హీరో అరుణ్ విజయ్ నటించిన సినిమా 'బోర్డర్'. మిలిటరీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే చిత్రం ఇది. ఎ. వెంకటాచలం దర్శకత్వం వహించిన ఈ సినిమా వచ్చే నెలలో రిలీజ్ కానుంది. ఇక విష్ణు విశాల్ హీరోగా మను ఆనంద్ దర్శకత్వంలోవచ్చిన 'ఎఫ్ఐఆర్' చిత్రం ఉగ్రవాదం నేపథ్యంలో సాగుతుంది. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'ఎఫ్ఐఆర్ 2'ని ప్రకటించారు విష్ణు విశాల్. కాగా గత ఏడాది విడుదలైన 'విక్రమ్' సినిమాలో కమల్‌హాసన్, 'సర్దార్'లో కార్తీ రా (రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ వింగ్) ఏజెంట్స్‌గా నటించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాలకు సీక్వెల్స్ రానున్నాయి.


● గౌతమ్ కార్తీక్



● సల్మాన్


● షారుక్


● సారా

బాలీవుడ్‌లో అయితే స్పై బ్యాక్‌డ్రాప్ ఫిల్మ్స్‌కు కొదవే లేదు. ఇప్పటికే 'టైగర్ జిందా హై', 'ఏక్తా టైగర్' వంటి స్పై బ్యాక్‌డ్రాప్ ఫిల్మ్స్‌లో నటించిన సల్మాన్ ఖాన్ ఈ ఫ్రాంచైజీలోనే తాజాగా 'టైగర్ 3' సినిమా చేస్తున్నారు. మనీష్ శర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈ ఏడాదే రిలీజ్ కానుంది. అలాగే స్పై బ్యాక్‌డ్రాప్‌లో సౌత్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్న 'జవాన్' సినిమాలో హీరోగా నటిస్తున్నారు షారుక్ ఖాన్. ఈ ఏడాది జూన్ 2న 'జవాన్' విడుదల కానుంది. మరోవైపు కథానాయిక సారా అలీ ఖాన్ 'ఆయే వతన్.. మేరే వతన్' అనే మూవీ చేస్తున్నారు. కన్నన్ అయ్యర్ దర్శకత్వం వహిస్తున్నారు. క్విట్ ఇండియా ఉద్యమం నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. ఓ కాలేజీ విద్యార్థిని స్వాతంత్య్ర సంగ్రామంలో ఎలా పాల్గొంది? అన్నదే ఈ సినిమా కథ. అలాగే దేశ విభజన నాటి అంశాల నేపథ్యంలో 'లాహోర్: 1947' అనే సినిమా రూపుదిద్దుకోనుంది. 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి హిట్ సినిమాల తర్వాత హీరో సన్నీ డియోల్, దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషి కాంబినేషన్‌లో ఈ సినిమా రూపొందనుంది. ఇక దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ రీసెంట్‌గా స్పై బ్యాక్‌డ్రాప్ సినిమాలు చేస్తున్నారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన తాజా స్పై ఫిల్మ్ 'పఠాన్' థియేటర్స్‌లో ఉంది. కాగా 'వార్' తర్వాత హృతిక్ రోషన్‌తో 'ఫైటర్' చేస్తున్నారు సిద్ధార్థ్ ఆనంద్. ఇది కూడా స్పై బ్యాక్‌డ్రాప్ ఫిల్మ్ అట. అలాగే హీరో ప్రభాస్‌తో కూడా సిద్ధార్థ్ ఓ స్పై బ్యాక్‌డ్రాప్ ఫిల్మ్ చేస్తారని టాక్. ఇక హీరో జాన్ అబ్రహాం కూడా 'టెహ్రాన్' అనే స్పై ఫిల్మ్ చేస్తున్నారు. ఈ కోవలో మరికొన్ని బాలీవుడ్ సినిమాలు ఉన్నాయి.

నేను ఇక్కడే ఉంటానురా..


● వెంకటేశ్

''**నే**ను ఇక్కడే ఉంటానురా.. ఎక్కడికెళ్లను.. రమ్మను' అంటూ సీరియస్‌గా వార్నింగ్ ఇస్తున్నారు వెంకటేశ్. ఆయన హీరోగా నటించనున్న తాజా చిత్రానికి 'సైంధవ్' అనే టైటిల్ ఖరారు చేశారు. 'హిట్' ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తారు. కాగా ఈ చిత్రం టైటిల్ పోస్టర్, వెంకటేశ్ గ్లింప్స్‌ని బుధవారం విడుదల చేశారు. ఒక మెడిసన్ వయాల్ (ఔషధ సీసా) ఉన్న కూల్ బాక్స్‌తో చంద్రప్రస్థ అనే ఓడ రేవు ప్రాంతంలోకి వెంకటేశ్ ఎంటరై, అక్కడి కంటైనర్ నుంచి తుపాకీని బయటకు తీసుకొచ్చి, గూండాల గ్యాంగ్‌ని ఉద్దేశించి 'నేనిక్కడే ఉంటానురా.. ఎక్కడికెళ్లను... రమ్మను..' అంటూ హెచ్చరించడం గ్లింప్స్‌లో కనిపిస్తుంది. ''వెంకటేశ్ నటించనున్న 75వ చిత్రం 'సైంధవ్'. ఆయన కెరీర్‌లో భారీ బడ్జెట్ మూవీ ఇది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియాగా రూపొందనుంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభిస్తాం'' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: సంతోష్ నారాయణన్, కెమెరా: ఎస్. మణికందన్, సహనిర్మాత: కిషోర్ తాళ్లూరు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్. వెంకటరత్నం (వెంకట్).

థ్రిల్లింగ్ నక్షత్రం

మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మీప్రసన్న కలిసి నటించిన తొలి చిత్రం 'అగ్ని నక్షత్రం'. వంశీకృష్ణ మళ్ళ దర్శకత్వం వహించారు. లక్ష్మీప్రసన్న పిక్చర్స్, మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మి నిర్మించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వంశీకృష్ణ మళ్ళ మాట్లాడుతూ– ''సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'అగ్ని నక్షత్రం'. ఇందులోని ఫైట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. సినిమా అన్ని వర్గాల ఆడియన్స్‌కి నచ్చేలా ఉంటుంది'' అన్నారు. సముద్ర ఖని, సిద్ధిక్, విశ్వంత్, చైత్రా శుక్ల తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: అచ్చు రాజామణి, కెమెరా: గోకుల్ భారతి.


● లక్ష్మి, మోహన్‌బాబు, విశ్వంత్

ఆ తపనతో ఈ సినిమా చేశారు

– పరుచూరి గోపాలకృష్ణ


● పరుచూరి గోపాలకృష్ణ, రవీంద్ర గోపాల్

''అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్'.. ఇలా స్వాతంత్య్ర సమరయోధుల పాత్రలంటే అన్న ఎన్టీఆర్‌గారే గుర్తొస్తారు. అలాంటిది 'దేశంకోసం భగత్ సింగ్' సినిమాలో రవీంద్ర గోపాల్ ఏకంగా 14 మంది స్వాతంత్య్ర సమర యోధుల పాత్రలు చేయడం గొప్ప విషయం'' అని ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ అన్నారు. 'అన్నల రాజ్యం, నాగమ నాయుడు, రాఘవేంద్ర మహత్యం' లాంటి సినిమాలను నిర్మించిన నాగలక్ష్మి ప్రొడక్షన్స్ అధినేత రవీంద్ర గోపాల లీడ్ రోల్‌లో నటించి, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'దేశం కోసం భగత్‌సింగ్'. ప్రమోద్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రం ఆడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ–' 'స్వాతంత్య్ర సమర యోధుల గొప్పతనాన్ని ప్రపంచానికి తెలపాలన్న తపనతో ఈ సినిమా చేశాడు రవీంద్ర. ఈ సినిమా చూశా.. బాగుంది'' అన్నారు. ''ఫిబ్రవరి 3న మా సినిమాని రిలీజ్ చేయనున్నాం'' అన్నారు రవీంద్ర గోపాల్.

సాక్షి బిజినెస్
గురువారం
26-1-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	773	60,205
నిఫ్టీ ▽	226	17,892

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ఫ్లస్' చూడండి

విదేశీ సూచీలు (బుధవారం రాత్రి 8.30 గంటలకు)		
నాస్‌డాక్	11,113	▽ 222
డోజోన్స్	33,465	▽ 269
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,732	▽ 27
డాక్స్	15,056	▽ 37
షాంఘై (శుక్రవారం ముగింపు)	3,265	△ 25
నికాయ్	27,395	△ 96

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై	
బంగారం (99.9 స్వచ్ఛత) 57,138	▽ 184
బంగారం (99.5 స్వచ్ఛత) 56,909	▽ 183
వెండి (కిలో) 67,894	▽ 283

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్		80.85	82.52
£	బ్రిటన్ పౌండ్		87.51	90.58
€	యూరో		99.03	102.34
¥	జపాన్ ఎన్ (100)		61.61	63.63
AUS	ఆస్ట్రేలియా డాలర్		56.87	59.30
S$	సింగపూర్ డాలర్		60.99	63.00
SAR	సౌదీ రియాల్		20.76	22.43
UAE D	యూఏఈ దిర్హామ్		21.32	23.11
¥	చైనా యువాన్		10.90	12.98

లాభాల్లోకి టాటా మోటార్స్

న్యూఢిల్లీ: ఆటో రంగ దేశీ దిగ్గజం టాటా మోటార్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2022–23) మూడో త్రైమాసికంలో టర్న్‌అరౌండ్ ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో నష్టాలను వీడి లాభాల్లోకి ప్రవేశించింది. రూ. 3,043 కోట్ల నికర లాభం ఆర్జించింది. గతేడాది(2021–22) ఇదే కాలంలో రూ. 1,451 కోట్ల నికర నష్టం ప్రకటించింది. విభిన్న మార్కెట్లలో అమ్మకాలు ఊపందుకోవడం ఇందుకు దోహదపడింది. మొత్తం ఆదాయం సైతం రూ. 72,229 కోట్ల నుంచి రూ. 88,489 కోట్లకు ఎగసింది. కాగా.. స్టాండెలోన్ నికర లాభం దాదాపు మూడు రెట్లు జంప్‌చేసి రూ. 506 కోట్లను తాకింది. గత క్యూ3లో కేవలం రూ. 176 కోట్లు ఆర్జించింది.

జేఎల్‌ఆర్ జూమ్

ప్రస్తుత సమీక్షా కాలంలో టాటా మోటార్స్ లగ్జరీ కార్ల విభాగం జాగ్వార్ ల్యాండ్ రోవర్(జేఎల్‌ఆర్) ఆదాయం 28 శాతం పుంజుకుని 600 కోట్ల పౌండ్లకు చేరింది. మెరుగుపడ్డ సరఫరాలు, పటిష్ట మోడళ్లు, వీటికి తగిన ధరలు ఉత్తమ పనితీరుకు కారణమైనట్లు కంపెనీ పేర్కొంది. వెరసి 26.5 కోట్ల పౌండ్ల పన్నుకుముందు లాభం ఆర్జించింది.



గతేడాది క్యూ3లో 9 మిలియన్ పౌండ్ల పన్నుకు ముందు నష్టం ప్రకటించిన సంగతి తెలిసిందే. చైనాలో లాక్‌డౌన్ల కారణంగా హోల్‌సేల్ అమ్మకాలు ప్రభావితమైనట్లు కంపెనీ పేర్కొంది. జనవరి నుంచి పరిస్థితులు మెరుగుపడగలవని అంచనా వేసింది. చిప్‌ల కొరత తగ్గడం, ఉత్పత్తి, హోల్‌సేల్ అమ్మకాలు పుంజుకోవడం కంపెనీ టర్న్‌అరౌండ్‌కు దోహదం చేసినట్లు జేఎల్‌ఆర్ తాత్కాలిక సీఈవో అడ్రియన్ మార్డెల్ పేర్కొన్నారు.

ఫలితాల నేపథ్యంలో టాటా మోటార్స్ షేరు ఎన్ఎస్ఈలో 1 శాతం నష్టంతో రూ.419 వద్ద ముగిసింది.

అదానీ గ్రూప్‌లో అకౌంటింగ్ మోసాలు!

- షేర్ల ధరల్లో అవకతవకలు
- హిండెన్‌బర్గ్ ఆరోపణలు
- ఖండించిన అదానీ గ్రూప్

న్యూఢిల్లీ: దేశీ దిగ్గజం అదానీ గ్రూప్ రూ. 20,000 కోట్ల భారీ ఫాలో ఆన్ ఇష్యూకు (ఎఫ్‌పీవో) వస్తున్న తరుణంలో అమెరికాకు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ షాకిచ్చింది. అదానీ గ్రూప్ .. అకౌంటింగ్ మోసాలకు, షేర్ల ధరల విషయంలో అవకతవకలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. దీనితో బుధవారం అదానీ గ్రూప్ షేర్లు భారీగా నష్టపోయాయి. హిండెన్‌బర్గ్ ఆరోపణలను అదానీ గ్రూప్ ఖండించింది. వివరాల్లోకి వెడితే.. అదానీ గ్రూప్ దశాబ్దాలుగా అకౌంటింగ్ మోసాలు, షేర్ల రేట్లకు సంబంధించి మోసాలకు పాల్పడుతోందని హిండెన్‌బర్గ్ ఒక నివేదికలో పేర్కొంది. కరీబియన్ దేశాలు మొదలుకుని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వరకు వివిధ దేశాల్లో అదానీ కుటుంబ సారథ్యంలోని షెల్ కంపెనీలు ఒక పద్ధతి ప్రకారం పని చేస్తున్నాయని హిండెన్‌బర్గ్ తెలిపింది. లిస్టెడ్ కంపెనీల నిధులను దారి మళ్లించేందుకు, మనీ లాండరింగ్, అవినీతి, పన్ను ఎగవేతలకు పాల్పడేందుకు వీటిని ఉపయోగించారని ఆరోపించింది. 'అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌతమ్ అదానీ 120 బిలియన్ డాలర్లకు పైగా సంపద సమకూర్చుకున్నారు. ఇందులో 100 బిలియన్ డాలర్లు, గ్రూప్‌లో భాగమైన ఏడు కీలకమైన లిస్టెడ్ కంపెనీల షేర్ల రేట్లు పెరగడం ద్వారా గత మూడేళ్లలోనే పోగుపడ్డాయి. ఈ వ్యవధిలో ఆయా సంస్థల షేర్లు సగటున 819 శాతం మేర ఎగిశాయి' అని ఒక నివేదికలో పేర్కొంది. ఈ నివేదిక పరిశోధనలో భాగంగా అదానీ గ్రూప్‌లోని పలువురు మాజీ సీనియర్ ఉద్యోగులతో పాటు డజన్ల కొద్దీ వ్యక్తులతో మాట్లాడి, వేల కొద్దీ డాక్యుమెంట్లను సమీక్షించి, అరడజను పైగా దేశాల్లో సైట్ విజిట్లు చేశామని హిండెన్‌బర్గ్ వివరించింది. భారీ వేల్యుయేషన్లతో ట్రేడవుతున్న 7 కంపెనీల ఫండమెంటల్స్ బట్టి చూస్తే కనీసం 85 శాతం వరకు షేరు పతనమయ్యే అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించింది. అమెరికాలో ట్రేడయ్యే బాండ్లు, ఇతరత్రా డెరివేటివ్ సాధనాల ద్వారా అదానీ గ్రూప్ కంపెనీల్లో తాము షార్ట్ పొజిషన్స్ తీసుకున్నట్లు వెల్లడించింది.



అదానీ గ్రూప్ ఖండన...

హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌ను అదానీ గ్రూప్ ఖండించింది. వాస్తవాలను తెలుసుకునేందుకు తమను సంప్రదించేందుకు ఎటువంటి కనీస ప్రయత్నమూ చేయకుండా నివేదికను విడుదల చేయడం షాక్‌కు గురి చేసిందని వ్యాఖ్యానించింది. భారతదేశ అత్యున్నత న్యాయస్థానాలు కూడా తోసిపుచ్చిన నిరాధార ఆరోపణలు, తప్పుడు సమాచారంతో దీన్ని రూపొందించారంటూ ఒక ప్రకటనలో ఆక్షేపించింది. సరిగ్గా ఎఫ్‌పీవోకు సిద్ధమవుతున్న తరుణంలో దీన్ని విడుదల చేయడం వెనుక గల ఉద్దేశాలను ప్రశ్నించింది. 'అదానీ గ్రూప్ ప్రతిష్టను, ఇష్యూను దెబ్బతీయాలనే ప్రధాన లక్ష్యంతోనే ఇలా చేసినట్లు స్పష్టం అవుతోంది' అని వ్యాఖ్యానించింది. దేశీయంగా అతి పెద్ద పబ్లిక్ ఇష్యూగా పరిగణిస్తున్న ప్రతిపాదిత ఎఫ్‌పీవో జనవరి 27న ప్రారంభమై 31న ముగియనున్న సంగతి తెలిసిందే.

షేర్లకు షాక్..

హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ గ్రూప్ స్టాక్స్‌లో కొన్ని బుధవారం పది శాతం వరకూ క్షీణించాయి. దీంతో ఒక దశలో అదానీ సంపద దాదాపు 6 బిలియన్ డాలర్ల మేర పడిపోయిందని వార్తలు వచ్చాయి. అయితే, ఆ తర్వాత షేర్లు కొంత కోలుకున్నాయి. మొత్తం మీద అదానీ ట్రాన్స్‌మిషన్ షేరు సుమారు 9 శాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 6%, అదానీ టోటల్ గ్యాస్ 5.5%, అదానీ విల్మర్.. అదానీ పవర్ .. ఎన్‌డీటీవీ తలో 5%, అదానీ గ్రీన్ ఎనర్జీ 3%, ఇటీవల కొనుగోలు చేసిన అంబుజా సిమెంట్స్, ఏసీసీ కూడా 7% పైగా క్షీణించాయి.

సెన్సెక్స్ 774 పాయింట్లు క్రాష్

- సూచీలకు భారీ నష్టాలు
- 18 వేల దిగువకు నిఫ్టీ
- అన్ని రంగాల షేర్లలో అమ్మకాలు
- రిపబ్లిక్ డే సందర్భంగా నేడు మార్కెట్‌కు సెలవు

ముంబై: దేశీయ స్టాక్ సూచీలు బుధవారం ఒకశాతానికిపైగా నష్టపోయాయి. అన్ని రంగాల షేర్లలో విక్రయాలు వెల్లువెత్తడంతో సెన్సెక్స్ 774 పాయింట్లు పతనమై 60,205 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 226 పాయింట్లు క్షీణించి 18వేల దిగువన 17,892 వద్ద నిలిచింది. ఉదయం ప్రతికూలంగా మొదలైన సూచీలు ట్రేడింగ్ ఆద్యంతం అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 898 పాయింట్లు క్షీణించి 60,081 వద్ద, నిఫ్టీ 272 పాయింట్లు నష్టపోయి 17,846 వద్ద ఇంట్రాడే కనిష్టాను నమోదు చేశాయి. సెన్సెక్స్ సూచీలో ఏడు షేర్లు మాత్రమే లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు 1.50%, ఒకశాతం నష్టపోయాయి. రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నేడు ఎక్స్ఛేంజీలకు సెలవు. డాలర్ మారకంలో రూపాయి విలువ 2 పైసలు క్షీణించి 81.65 స్థాయి



వద్ద స్థిరపడింది. విదేశీ ఇన్వెస్టర్లు రూ.2394 కోట్ల షేర్లను విక్రయించగా, దేశీయ ఇన్వెస్టర్లు రూ.1378 కోట్ల విలువైన షేర్లను కొన్నారు. సెన్సెక్స్ ఒక శాతానికి పైగా నష్టపోవడంతో ఇన్వెస్టర్లు రూ.3.66 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతున్నాయి.

నష్టాలు ఎందుకంటే

దేశీయ ప్రధాన ప్రైవేట్ గ్రూప్ అదానీ కంపెనీ షేర్లలో భారీ అమ్మకాలు మార్కెట్ వర్గాలను కలవరపెట్టాయి. రిపబ్లిక్ డే సెలవు నేపథ్యంలో వీక్లీ, వారాంతాపు ఎక్స్‌పైరీ బుధవారమే జరిగింది. దేశీయ అతిపెద్ద ఎఫ్‌పీఓ(అదానీ ఎంటర్‌ప్రైజస్) ప్రారంభం, టీ1 సెటిల్‌మెంట్ అమల్లోకి రానుండటం, వచ్చేవారం(బుధవారం) కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న పరిణామాల నేపథ్యంలో లిక్విడిటీ కోసం ట్రేడర్లు తమ పొజిషన్లను విక్రయించాయి. ఎఫ్ఐఐలు భారత ఈక్విటీల నుంచి ఈ నెలలో ఇప్పటివరకు రూ. 17 వేల కోట్లకు పైగా నిధులను ఉపసంహరించుకున్నారు. బలహీన అంతర్జాతీయ సంకేతాలు, బడ్జెట్ అంచనాలు, ముడి చమురు ధరలు పెరగడం వంటి పరిణామాలు మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి.

మార్కెట్లో మరిన్ని సంగతులు

- నష్టాల మార్కెట్లోనూ టీవీఎస్ కంపెనీ షేరు దూసుకెళ్లింది. డిసెంబర్ త్రైమాసికంలో మెరుగైన ప్రదర్శన కనబరచడంతో ఈ షేరుకు కొనుగోళ్ల మద్దతు లభించింది. బీఎస్ఈలో 5.50 శాతం పెరిగి రూ. 1,038 వద్ద స్థిరపడింది.
- క్యూ3లో ఆకర్షణీయ ఫలితాలను సాధించినప్పటికీ., ఎస్‌బీఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ షేరు విక్రయాల ఒత్తిడికి లోనైంది. నాలుగు శాతం నష్టంతో రూ.715 వద్ద ముగిసింది.
- ఇండస్ టవర్స్ షేరు రెండేళ్ల కనిష్టాన్ని తాకింది. మూడో క్వార్టర్ ఫలితాలు నిరాశపరచడం షేరుకు ప్రతికూలంగా మారింది. బీఎస్ఈలో 7.19% నష్టపోయి రూ. 158.20 వద్ద ముగిసింది.

విమాన టికెట్ డౌన్‌గ్రేడ్ చేస్తే రీయింబర్స్‌మెంట్

ఫిబ్రవరి 15 నుంచి కొత్త నిబంధనలు



న్యూఢిల్లీ: ప్రయాణికులు బుక్ చేసుకున్న టికెట్లను ఎయిర్‌లైన్స్ ఏకపక్షంగా డౌన్‌గ్రేడ్ చేస్తుండటంపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో విమానయాన రంగ నియంత్రణ సంస్థ డీజీసీఏ కొత్త నిబంధనలు రూపొందించింది. వీటి ప్రకారం టికెట్‌ను డౌన్‌గ్రేడ్ చేస్తే, దేశీ రూట్లలో ప్రయాణాలకు సంబంధించి టికెట్ ఖర్చులో 75 శాతం మొత్తాన్ని ప్యాసింజర్లకు ఎయిర్‌లైన్స్ చెల్లించాల్సి ఉంటుంది. అంతర్జాతీయ రూట్ల విషయంలో ప్రయాణ దూరాన్ని బట్టి టికెట్ ఖర్చుల్లో 30–75 శాతం వరకు (పన్నులు సహా) రీయింబర్స్ చేయాలి. ఇవి ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వస్తాయని డీజీసీఏ సీనియర్ అధికారి బుధవారం తెలిపారు. ప్యాసింజర్లు నిర్దిష్ట తరగతిలో ప్రయాణించేందుకు బుక్ చేసుకున్న టికెట్‌ను విమానయాన సంస్థలు వివిధ కారణాలతో దిగువ తరగతికి డౌన్‌గ్రేడ్ చేస్తున్న ఉదంతాలు ఇటీవల పెరిగిన సంగతి తెలిసిందే.

డాక్టర్ రెడ్డీస్ లాభం రూ. 1,247 కోట్లు

- క్యూ3లో 77 శాతం అప్..
- కొత్త ఔషధాలు, సానుకూల ఫారెక్స్ ఊతం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో దేశీ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ (డీఆర్ఎల్) నికర లాభం రూ. 1,247 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం క్యూ3లో నమోదైన రూ. 706 కోట్లతో పోలిస్తే ఇది 77 శాతం అధికం. విదేశీ మారకంపరంగా సానుకూలతలు, కొత్త ఔషధాలను ప్రవేశపెట్టడం తదితర అంశాలు ఇందుకు దోహదపడ్డాయని సంస్థ సీఎఫ్‌వో పరాగ్ అగర్వాల్ వెల్లడించారు. సమీక్షాకాలంలో ఆదాయం 27 శాతం పెరిగి రూ. 5,320 కోట్ల నుంచి రూ. 6,770 కోట్లకు పెరిగినట్లు వివరించారు. గతేడాది సెప్టెంబర్‌లో అమెరికా మార్కెట్లో ప్రవేశపెట్టిన రెవ్‌లిమిడ్ ఔషధం .. కంపెనీ ఆదాయాలకు అర్థవంతమైన రీతిలో తోడ్పడుతోందని ఆయన పేర్కొన్నారు. మూడో త్రైమాసికంలో అయిదు కొత్త ఔషధాలను ప్రవేశపెట్టామని, పూర్తి ఆర్థిక సంవత్సరంలో ఉత్తర అమెరికా మార్కెట్లో 25 కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టే అవకాశం ఉందని వివరించారు. ధరలపరమైన తగ్గుదల ధోరణులు దాదాపుగా గత రెండు త్రైమాసికాల్లో చూసిన విధంగానే ఉన్నట్లు సంస్థ సీఈవో ఎరెజ్ ఇజ్రేలీ పేర్కొన్నారు. అమెరికా, రష్యా మార్కెట్లలో వృద్ధి తోడ్పాటుతో పటిష్టమైన ఆర్థిక పనితీరు కనపర్చగలిగామని డీఆర్ఎల్ కో–చైర్మన్ జి.వి. ప్రసాద్ తెలిపారు.



ఫలితాల్లో ఇతర ముఖ్య విశేషాలు..

- కొత్త ఔషధాల ఆవిష్కరణ, ఉత్పత్తుల రేట్ల పెంపుతో భారత్ మార్కెట్లో ఆదాయం 10 శాతం పెరిగి రూ. 1,130 కోట్లకు చేరింది.
- కీలకమైన ఉత్తర అమెరికా మార్కెట్లో ఆదాయం 64 శాతం వృద్ధి చెంది రూ. 3,060 కోట్లుగా నమోదైంది. వర్ధమాన మార్కెట్లలో ఆదాయం 14 శాతం, యూరప్‌లో అమ్మకాలు ఆరు శాతం పెరిగాయి.
- క్యూ3లో పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలపై రూ. 480 కోట్లు వెచ్చించారు. పెట్టుబడి వ్యయాలపై కంపెనీ రూ. 1,500 కోట్లు వెచ్చించనుంది.

భవిత

టీఎస్‌పీఎస్సీ గ్రూప్–1 స్టడీమెటీరియల్, సిలబస్, ప్రీవియస్ పేపర్స్, మోడల్ పేపర్స్, గైడెన్స్, బిట్‌బ్యాంక్, కరెంట్ అఫైర్స్, ఆన్‌లైన్ టెస్టులు మొదలైన వాటి కోసం www.sakshieducation.com చూడొచ్చు.

- గ్రూప్1, గ్రూప్2 ప్రత్యేకం ఇండియన్ పాలిటీ కోసం

ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

విద్య, ఉద్యోగ సమాచారం

నిక్‌మార్, హైదరాబాద్‌లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలు

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐసీఎంఆర్).. ఫుల్‌టైం ఆన్–క్యాంపస్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

కోర్సుల వివరాలు

- » అడ్వాన్స్‌డ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్‌లో రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్.
- » ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్.
- » సస్టైనబుల్ ఎనర్జీ మేనేజ్‌మెంట్‌లో రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్.
- » లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్‌లో రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్.
- » క్వాంటిటీ సర్వేయింగ్ అండ్ కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్‌లో ఏడాది పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్.
- » హెల్త్ సేఫ్టీ అండ్ ఇన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్‌లో ఏడాది పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్.
- » **అర్హత:** బ్యాచిలర్స్ డిగ్రీ(ఇంజనీరింగ్/ఆర్కిటెక్చర్/ప్లానింగ్ ఉత్తీర్ణులై ఉండాలి). డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.
- » **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:**01.02.2023.
- » **ప్రవేశ పరీక్ష, బృంద చర్చలు,ఇంటర్వ్యూ తేదీలు:** 20.02.2023 నుంచి 26.02.2023 వరకు
- » **ప్రవేశ ఫలితాల వెల్లడి తేది:** 06.03.2023.
- » **వెబ్‌సైట్:** www.nicmar.ac.in

ఆర్‌జీయూకేటీ, బాసరలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు

బాసరలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ).. గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **విభాగాలు:** సివిల్, మెకానికల్, ఇంజనీరింగ్, మ్యాథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లిష్.
- » **అర్హత:** సంబంధిత స్పెషలైజేషన్‌ను అనుసరించి బీఈ/బీటెక్, ఎంటెక్/ఎంఈ/మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి.
- » **వేతనం:** నెలకు రూ.30,000 చెల్లిస్తారు.
- » **ఎంపిక విధానం:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- » **ఇంటర్వ్యూ వేదిక:** ఆర్‌జీయూకేటీ–బాసర క్యాంపస్, బాసర, నిర్మల్ జిల్లా, తెలంగాణ.
- » **ఇంటర్వ్యూ తేది:** 28.01.2023 (ఉదయం 10 గంటల నుంచి)
- » **వెబ్‌సైట్:** www.rgukt.ac.in

గ్రూప్2.. కీలక మార్పులు ఇవే!

- » ఏపీపీఎస్సీ గ్రూప్–2 పరీక్ష విధానంలో మార్పులు
- » అభ్యర్థులపై భారం తగ్గించే దిశగా నిర్ణయం
- » మెయిన్స్‌లో 300 మార్కులకు రెండు పేపర్లు
- » యథాతథంగా స్క్రీనింగ్ టెస్ట్
- » సరైన వ్యూహంతో చదివితే విజయం ఖాయం

ఏపీపీఎస్సీ గ్రూప్–2 సర్వీసులు.. ప్రభుత్వ ఉద్యోగార్థులు ఎంతో ఆసక్తి చూపే ఉద్యోగాలు! గ్రూప్–2 ఎంపిక ప్రక్రియలో విజయం సాధించేందుకు లక్షల మంది అహర్నిశలు కృషి చేస్తున్న పరిస్థితి! నోటిఫికేషన్ కోసం వేచి చూడకుండా.. పరీక్ష ఎప్పుడు జరిగినా జాబ్ కొట్టాలనే లక్ష్యంతో రేయింబవళ్లు పుస్తకాలతో కుస్తీపడుతుంటారు! ఇలాంటి వారికి మేలు చేసేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా గ్రూప్ 2 పరీక్ష విధానంలో కీలక మార్పులు ప్రకటించింది. అన్ని నేపథ్యాల అభ్యర్థులకు అనుకూలంగా ఉండేలా .. గ్రూప్–2 మెయిన్ విధానంలో మార్పులు చేసింది. ఈ నేపథ్యంలో.. ఏపీపీఎస్సీ గ్రూప్–2 పరీక్ష విధానంలో తాజా మార్పులు, సిలబస్ అంశాలు, వాటిపై పట్టు సాధించడమెలాగో తెలుసుకుందాం...

'గ్రూప్–2 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఒకే సబ్జెక్ట్‌ను స్క్రీనింగ్, మెయిన్స్ రెండింటికీ చదవాల్సి వస్తోంది. దీంతో వారికి విలువైన సమయం వృథా అవుతోంది. ఏపీ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో అభ్యర్థులపై ఒత్తిడి తగ్గడమే కాకుండా.. వారు ప్రిపరేషన్‌కు సరైన సమయం కేటాయించుకునే ఆస్కారం లభిస్తుంది' -ఇది ఏపీపీఎస్సీ గ్రూప్–2 మెయిన్ పరీక్షలో మార్పులపై నిపుణుల అభిప్రాయం.

నిపుణుల కమిటీ సిఫార్సులు

గ్రూప్–2 మెయిన్ పరీక్ష సిలబస్, టాపిక్స్, పేపర్ల విషయంలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలు, అభ్యర్థుల్లో నెలకొన్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న ఏపీపీఎస్సీ.. ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ సిఫార్సుల ప్రకారం–గ్రూప్–2 మెయిన్ పరీక్షలో మార్పులు చేస్తూ ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేసింది.

గ్రూప్–2 మెయిన్.. ఇక రెండు పేపర్లే

- ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం–గ్రూప్–2 ఎంపిక ప్రక్రియలో రెండో దశ అయిన మెయిన్ ఎగ్జామినేషన్‌లో కీలక మార్పులు చేశారు.
- ఇంతకాలం 3 పేపర్లుగా నిర్వహిస్తున్న మెయిన్ పరీక్షలో ఇక నుంచి రెండు పేపర్లే ఉంటాయి.
- కొత్త విధానం ప్రకారం–ప్రతి పేపర్‌కు 150 మార్కులు చొప్పున మొత్తం 300 మార్కులకు మెయిన్ నిర్వహిస్తారు. అంటే ఇకపై రెండు పేపర్లు పేపర్1, పేపర్2 మాత్రమే ఉంటాయి.
- మెయిన్ పేపర్–1లో 2 సెక్షన్లు ఉంటాయి. మొదటి సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్ సామాజిక చరిత్ర, సాంస్కృతిక ఉద్యమాలు; రెండో సెక్షన్‌లో భారత రాజ్యాంగ సమీక్ష సబ్జెక్ట్‌లు ఉంటాయి.
- అదేవిధంగా పేపర్–2 మొదటి విభాగంలో..భారత, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ; రెండో విభాగంలో సైన్స్ అండ్ టెక్నాలజీ సబ్జెక్ట్‌లు ఉంటాయి.
- ఇలా రెండు పేపర్ల నేపథ్యంలో.. ఒక్కో పేపర్‌కు 150 మార్కులు చొప్పున మొత్తం 300 మార్కులకు మెయిన్ ఎగ్జామినేషన్‌ను నిర్వహిస్తారు.

మూడో పేపర్ తొలగింపు

గ్రూప్–2 మెయిన్ తాజా మార్పుల కోణంలో కీలకమైన అంశం.. ఇప్పటి వరకు ఉన్న మూడో పేపర్‌ను తొలగించడం. ఈ పేపర్‌లో ప్లానింగ్ ఇన్ ఇండియా, ఇండియన్ ఎకానమీ, సమకాలీన సమస్యలు, ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వంటి అంశాలున్నాయి. ఈ పేపర్ పూర్తిగా అకడమిక్‌గా ఎకనామిక్స్ నేపథ్యం ఉన్న వారికి అనుకూలంగా ఉందని.. దీని వల్ల ఇతర నేపథ్యాల విద్యార్థులకు అవకాశాలు సన్నగిల్లుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది. వీటిని పరిగణనలోకి తీసుకున్న ఏపీపీఎస్సీ నిపుణుల కమిటీ.. మూడో పేపర్ అవసరం లేదని పేర్కొంది. ఈ పేపర్‌ను తొలగించొచ్చని సిఫార్సు చేసింది. దీంతో ఈ మూడో పేపర్‌ను పూర్తిగా తొలగించారు. అయితే దీనికి బదులుగా కొత్తగా పేర్కొన్న పేపర్–2లో భారత్, ఏపీ ఆర్థిక వ్యవస్థలను చేర్చారు.

స్క్రీనింగ్ టెస్ట్.. యథాతథం

గ్రూప్–2 ఎంపిక ప్రక్రియలో తొలి దశగా పేర్కొనే స్క్రీనింగ్ టెస్ట్‌లో మాత్రం ఎలాంటి మార్పులు లేవు. ప్రస్తుతమున్న విధానంలో స్క్రీనింగ్ టెస్ట్ ఒక పేపర్‌గా జనరల్ స్టడీస్ అండ్ మెంటల్ ఎబిలిటీ సబ్జెక్ట్‌లలో 150 మార్కులకు ఉంటుంది.

రెండుసార్లు చదవాల్సిన శ్రమ లేకుండా

- ఏపీపీఎస్సీ గ్రూప్–2 మెయిన్ పరీక్షలో మార్పులు తీసుకోవడానికి ప్రధాన కారణం.. పలు అంశాలు.. తొలి దశ స్క్రీనింగ్ టెస్ట్‌తోపాటు, మెయిన్ ఎగ్జామ్‌లోనూ పునరావృతం అవుతుండడమే. అభ్యర్థులు కూడా ఆయా టాపిక్స్‌ను స్క్రీనింగ్ టెస్ట్‌కు, మెయిన్ ఎగ్జామ్‌కు రెండుసార్లు చదవాల్సి వస్తోంది. దీంతో సమయం సరిపోక ఇబ్బంది పడుతున్నారు.
- పాత విధానంలో స్క్రీనింగ్ టెస్ట్‌లో జనరల్ స్టడీస్ పేపర్.. మెయిన్ పరీక్షలోనూ ఉంది. సిలబస్ అంశాలు కూడా ఒకే విధంగా ఉన్నాయి.
- దీంతో అభ్యర్థులు జనరల్ స్టడీస్‌ను రెండుసార్లు అధ్యయనం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీనివల్ల సమయం వృథా అవడమే కాకుండా.. అప్పటికే స్క్రీనింగ్ టెస్ట్‌లో ఈ అంశాలపై నిర్వహించిన పరీక్షలో విజయం సాధించిన వారికి.. రెండో దశలో మళ్లీ ఇవే టాపిక్స్ పరీక్ష అవసరం లేదనే ఉద్దేశంతో జనరల్ స్టడీస్‌ను తొలగించినట్లు తెలుస్తోంది.

సైన్స్ అండ్ టెక్నాలజీకి చోటు

- గ్రూప్–2 మెయిన్ ఎగ్జామినేషన్ మార్పుల్లో మరో ముఖ్యమైన అంశం.. రెండో పేపర్‌లో సెక్షన్–2గా సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాన్ని కొత్తగా చేర్చడం. ప్రస్తుత ఆధునిక సాంకేతిక పరిస్థితుల నేపథ్యంలో అభ్యర్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై అవగాహన తప్పనిసరిగా మారింది. దీంతో కొత్తగా ఈ అంశాన్ని చేర్చారు. ఇప్పటివరకు ఉన్న విధానంలో ఏ పేపర్‌లోనూ సైన్స్ అండ్ టెక్నాలజీ టాపిక్‌కు చోటు లేదు. తాజా నిర్ణయంతో అభ్యర్థులు ఇక సైన్స్ అండ్ టెక్నాలజీపైనా దృష్టి పెట్టాల్సి ఉంటుంది.
- మొత్తంగా చూస్తే.. గ్రూప్–2 పరీక్ష విధానంలో మార్పులు చేస్తూ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభ్యర్థులపై ఒత్తిడిని తగ్గించడమే కాకుండా.. పరీక్షకు సన్నద్ధమయ్యే వారు తమ సమయాన్ని సమర్థంగా వినియోగించుకునే అవకాశం లభిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకే టాపిక్‌ను మరోసారి అధ్యయనం చేయాల్సిన అవసరం లేకుండా.. ఆ సమయాన్ని వేరే టాపిక్‌కు కేటాయించుకునే వెసులుబాటు కూడా కల్పిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

గ్రూప్–2 కొత్త ఎంపిక విధానం

- **మొదటి దశ స్క్రీనింగ్ టెస్ట్:** గ్రూప్–2లో మొదటి దశగా స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుంది. జనరల్ స్టడీస్ అండ్ మెంటల్ ఎబిలిటీ అంశాలతో 150 మార్కులకు నిర్వహిస్తారు.
- **రెండో దశ మెయిన్ ఇలా:** స్క్రీనింగ్ టెస్ట్‌లో పొందిన మార్కులు, ప్రతిభ ఆధారంగా.. 1:50 నిష్పత్తిలో రెండో దశ మెయిన్‌కు ఎంపిక చేస్తారు. మెయిన్ పరీక్ష రెండు పేపర్లుగా 300 మార్కులకే ఉంటుంది. పరీక్ష పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో బహుళైచ్ఛిక ప్రశ్నలతో ఉంటుంది.

పేపర్	సబ్జెక్ట్	మార్కులు
1	సెక్షన్–1: సోషల్ హిస్టరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రదేశ్‌లోని సామాజిక, సాంస్కృతిక ఉద్యమాలు) సెక్షన్–2: భారత రాజ్యాంగం సమీక్ష	150
2	సెక్షన్–1: భారత్, ఏపీ ఆర్థిక వ్యవస్థ సెక్షన్–2: సైన్స్ అండ్ టెక్నాలజీ	150
	మొత్తం	300

పట్టు సాధించడానికి మార్గాలివే

హిస్టరీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్ర, సంస్కృతికి సంబంధించిన అంశాలపై పట్టు సాధించాలి. ప్రాచీన చరిత్ర మొదలు ఆధునిక చరిత్ర వరకూ.. ముఖ్యమైన అంశాలపై అవగాహన పెంచుకోవాలి. జాతీయోద్యమంలో ఆంధ్రప్రదేశ్ పాత్ర గురించి అధ్యయనం చేయాలి. భారతదేశ చరిత్రకు సంబంధించిన అంశాలపైనా అవగాహన పెంచుకోవాలి. అదే విధంగా.. భారత జాతీయోద్యమంపై ప్రధానంగా దృష్టి పెట్టాలి. ఆంధ్ర ప్రాంత ఉద్యమాలకు సంబంధించి ఆంధ్ర జనసంఘం, ఆంధ్రమహాసభల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తుల గురించి తెలుసుకోవాలి. వారి ఆధ్వర్యంలో జరిగిన సభలు, సమావేశాలపై అవగాహన ఏర్పరచుకోవాలి. విశాలాంధ్ర ఉద్యమానికి సంబంధించి పెద్దమనుషుల ఒప్పందంలోని కీలక అంశాలు తెలుసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ప్రాచీన చరిత్రకు సంబంధించి శాతవాహనుల కాలం నుంచి తూర్పు చాళుక్యుల వరకు.. అన్ని రాజ వంశాల కాలంలో ముఖ్య ఘట్టాలు, కళలు, సాహిత్యాభివృద్ధికి చేసిన కృషి, ముఖ్యమైన నిర్మాణాలు–వాటి విశిష్టత (ఉదా: బౌద్ధ స్థూపాలు) గురించి పూర్తిగా అవగాహన పెంచుకోవాలి.

పాలిటీ: గ్రూప్–2 మెయిన్ పేపర్–2లో సెక్షన్–2గా పేర్కొన్న భారత రాజ్యాంగ సమీక్ష విషయంలో పాలిటీపై పట్టు సాధించాలి.భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాలు; ప్రవేశిక; ప్రాథమిక విధులు; ప్రాథమిక హక్కులు; ఆదేశిక సూత్రాలు; భారత సమాఖ్య; విశిష్ట లక్షణాలు; కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల విభజన; శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థ పాత్రలపై నిర్దేశిత సిలబస్ ప్రకారం–లోతుగా అధ్యయనం చేయాలి. పంచాయతీరాజ్ వ్యవస్థ; 73,74 రాజ్యాంగ సవరణలు; వాటి ప్రాముఖ్యత; తేదీలు వంటి వాటిపై దృష్టి సారించాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య శాసన, కార్యనిర్వాహక విధుల విభజన, కేంద్ర–రాష్ట్ర సంబంధాలు గురించి రాజ్యాంగంలో పేర్కొన్న అధికరణలను అధ్యయనం చేయాలి. కేంద్ర–రాష్ట్ర సంబంధాల విషయంలో అవసరమైన సంస్కరణలు, ఆయా కమిషన్ల సిఫార్సులు(ఉదా: రాజ్‌మన్నార్ కమిటీ, సర్కారియా కమిషన్ తదితర)అధ్యయనం చేయాలి.ఆయా రాజ్యాంగ పదవులు(రాష్ట్రపతి,గవర్నర్), నియామకం తీరుతెన్నులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. తాజాగా రాజ్యాంగ సవరణల ద్వారా రూపొందిన కొత్త చట్టాలపై అవగాహన మేలు చేస్తుంది.

భారత్, ఏపీ ఆర్థిక వ్యవస్థ

గ్రూప్–2 మెయిన్ పేపర్–2లో సెక్షన్–1గా ఉన్న ఈ అంశానికి సంబంధించి భారత్‌లో పంచవర్ష ప్రణాళికల నుంచి ప్రారంభించి తాజా ఆర్థిక పరిణామాల వరకు.. అన్ని అంశాలను అధ్యయనం చేయాలి. 1956 నుంచి అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, ఆర్‌బీఐ ఏర్పాటు, నూతన విదేశీ వాణిజ్య విధానం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల గురించి తెలుసుకోవాలి దేశంలో సహజ వనరుల లభ్యత, ఆర్థికాభివృద్ధి దిశగా అవి దోహదపడుతున్న తీరుపై అధ్యయనం చేయాలి. కోర్ ఎకానమీకి సంబంధించి ద్రవ్యం, బ్యాంకింగ్, పబ్లిక్ ఫైనాన్స్‌ల నిర్వచనాలు–సిద్ధాంతాలు తెలుసుకోవాలి. అదే విధంగా జాతీయాదాయ భావనలు, జీడీపీ, తలసరి ఆదాయం వంటి బేసిక్ కాన్సెప్ట్‌లపై పరిపూర్ణ అవగాహన అవసరం. వీటికితోడు ఆర్థిక రంగంలో తాజా పరిణామాల గురించి కూడా చదవాలి. ఆర్థిక సంఘం సిఫార్సులు, తాజా బడ్జెట్ గణాంకాలు వంటి వాటిపై అవగాహన పొందాలి.

ఆంధ్రప్రదేశ్ ఎకానమీకి సంబంధించి సహజ వనరుల లభ్యత మొదలు సామాజిక ఆర్థిక సంక్షేమ పథకాల వరకూ..అన్నింటినీ అధ్యయనం చేయాలి. ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలోని ముఖ్యమైన వనరులు, అవి లభించే ప్రాంతాలు, పంటలు–దిగుబడి కారకాల గురించి తెలుసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో పంచవర్ష ప్రణాళికల అమలు తీరుతెన్నులపై అధ్యయనం చేయాలి. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, లబ్ధిదారులు, బడ్జెట్ కేటాయింపులపై అవగాహన ఏర్పరచుకోవాలి.



సైన్స్ అండ్ టెక్నాలజీ

గ్రూప్–2 మెయిన్స్‌లో పేపర్2లో కొత్తగా చేర్చిన టాపిక్.. సైన్స్ అండ్ టెక్నాలజీ. దీనిపై పట్టు సాధించడం కోసం అభ్యర్థులు భారత అభివృద్ధిలో సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర; మోడ్రన్ ట్రెండ్స్ ఇన్ లైఫ్ సైన్సెస్; అభివృద్ధి, వాతావరణ సమస్యలపై అవగాహన పెంచుకోవాలి. కోర్ సైన్స్ అంశాలపైనా పట్టు సాధించాలి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయలాజికల్ సైన్సెస్‌లో ఆయా అంశాలకు సంబంధించి ప్రాథమిక భావనలు, వాటి అనువర్తనాలు, ప్రమాణాల గురించి తెలుసుకోవాలి. దేశ శాస్త్ర సాంకేతిత రంగంలో తాజా పరిణామాలపై అవగాహన పెంచుకోవాలి.ఇస్రో ప్రయోగాలు, డీఆర్‌డీఓ,క్షిపణి వ్యవస్థ, ఆయుధ వ్యవస్థల గురించి తెలుసుకోవాలి.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.